RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

17 వ వసంతంలోకి దిగ్విజయంగా

అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను..

తెలంగాణ వ్యాప్తంగా వెలువడుతున్న "తెలంగాణపత్రిక" కు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలకు అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను. ఎలాంటి టార్గెట్స్ ఉండవు.ఆసక్తిగల వారి నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నాం... వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 8919586239

కరీంనగర్ | సంపుటి : 17 | సంచిక : 37 | ఎడిటర్ : బి. వెంకటేశం | శుక్రవారం, మే, 23, 2025 | పేజీలు : 12 | వెల : రూ. 5 /-

# అయ్యా ఇదేమి విధి నిర్వహణ సారు..!?

## కార్యాలయం వదిలి దండుకున్నందుకు సిద్ధపడ్డావా ?

రోజురోజుకు బయటపడుతున్న మాయల పకీరు లీలలు !

కార్యాలయంలో కాసులు ముట్టవని మండలాలపై పడ్డ అధికారి ?

నకిలీ డి టి సివిల్ సప్లై అధికారిపై చర్యల శూన్యమైనా !

కలెక్టర్ గారు ఈ నకిలీలపై విచారణ జరిపించండి... ప్రజలు




12లో..

## వాషింగ్టన్‌లో ఉగ్రదాడి..




**న్యూఢిల్లీ,మే 22:**అగ్రరాజ్యం అమెరికాలో ఉగ్రదాడి కలకలం రేపింది. వాషింగ్టన్ డీసీ లోని ఇజ్రాయెల్ ఎంబసీ ఉద్యోగులపై ఉగ్రవాదులు దాడి చేశారు. సిబ్బందిపై కాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో ఇద్దరు ఇజ్రాయెల్ రాయబార కార్యాలయం సిబ్బంది మృతి చెందారు.అమెరికా హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ సెక్రటరీ క్రిస్టి నోయెమ్ తెలిపిన వివరాల ప్రకారం.. కేపిటల్ జెవిష్ మ్యూజియంసమీపంలో బుధవారం సాయంత్రం ఈ ఘటన చోటు చేసుకుంది. మ్యూజియంలో జరిగిన ఓ కార్యక్రమానికి హాజరైన సిబ్బందికి అతి సమీపంగా వచ్చిన ముష్కరులు కాల్పులు జరిపారు.

## కెసిఆర్‌తో హరీష్‌రావు మరోసారి భేటీ



**హైదరాబాద్,మే 22:**కాళేశ్వరం కమిషన్ నోటీసుల నేపథ్యంలో బిఆర్ఎస్ అధినేత, మాజీ సిఎం కెసిఆర్‌తో మాజీ మంత్రి హరీష్‌రావు మరోసారి భేటీ అయ్యారు. విచారణలో భాగంగా మాజీ సిఎం, బిఆర్ఎస్ అధినేత కెసిఆర్‌తో పాటు మాజీ మంత్రులు హరీష్‌రావు,ఈటల రాజేందర్‌కు మంగళవారం జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే.రెండు రోజుల మాజీ సిఎం కెసిఆర్‌తో ఎర్రవల్లి నివాసంలో హరీష్‌రావు సమావేశం గురువారం మరోసారి భేటీ అయ్యారు. కాళేశ్వరం కమిషన్ నోటీసులపై కెసిఆర్, హరీష్‌రావు సుదీర్ఘంగా చర్చించినట్లు తెలిసింది. నోటీసులకు ఎలా స్పందించాలన్న అంశంపై ఇరువురు మంతనాలు జరిపినట్లు సమాచారం. అయితే, కమిషన్ ముందు కెసిఆర్, హరీష్‌రావులు విచారణకు హాజరవుతారా..? లేదా లేక తమ ప్రతినిధి ద్వారా కమిషన్‌కు సమాధానం ఇస్తారా%ఔ%అనేది తెలియాల్సి ఉంది.

## రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని వైభవంగా నిర్వహించాలి

### సీఎస్ రామకృష్ణారావు

**హైదరాబాద్,మే 22:** జూన్ 2 న రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని వైభవంగా నిర్వహించాలని ఉన్నతాధికారులను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణా రావు ఆదేశించారు. ఈ వేడుకలకు కావలసిన ఏర్పాట్లపై గురువారం ఉన్నతాధికారులతో డా.బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో సమావేశమై సీఎస్?సమీక్షించారు. రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్స్ లో ఘనంగా నిర్వహించనున్నట్లు సీఎస్ తెలిపారు. ముఖ్యమంత్రి ముందుగా అసెంబ్లీ ముందున్న గన్ పార్క్‌ను సందర్శించి తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద అమరవీరుల కు నివాళులర్పించిన అనంతరం పరేడ్ గ్రౌండ్ వేడుకల్లో పాల్గొంటారన్నా రు. ఈ సందర్భంగా పరేడ్ గ్రౌండ్ వద్ద చేపట్టాల్సిన ఏర్పాట్ల పై అధికారులకు సీఎస్ దిశానిర్దేశం చేశారు. ఈ వేడుకల ఏర్పాట్లపై ప్రతి శాఖ నుంచి ఒక నోడల్ అధికారి నియమించి సమన్వయంతో పని చేయా లని సూచించారు. ప్రముఖులు ప్రయాణించే మార్గాలలో అవస రమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని, ముఖ్యంగా పరేడ్ గ్రౌండ్‌కు వచ్చే వాహనాలకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా పార్కింగ్ ఏర్పాట్లు చేసి ట్రాఫిక్ రూట్ మ్యాప్‌ను సిద్ధం చేసి ట్రాఫిక్‌కు అంతరాయం కలుగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని పోలీసు శాఖను ఆదేశించారు. వర్షాలను దృష్టిలో పెట్టుకొని వాటర్ ప్రూఫ్ షామియానాలు, బారికేడింగ్ , సైనేజెస్ ఏర్పాటు చేయాలని ఆర్ అండ్ బీ శాఖను ఆదేశించారు. సభా ప్రాంగణం, పరిసర ప్రాం తాల్లో పారిశుద్ధ్య పనుల నిర్వహణ తోపాటు తాగునీటి సౌకర్యాలు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారు లను సీఎస్ ఆదేశించారు. ఓ పండుగ వాతావరణాన్ని తలపించేలా కళాకారులతో ప్రదర్శనలు ఏర్పాటు చేయాలని సాంస్కృతిక శాఖను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆదేశించారు. రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను విస్తృతంగా ప్రచారం చేసేందుకు లైవ్ టెలికాస్ట్ ఏర్పాట్లు చేయాలని సమాచార పౌర సంబంధాల శాఖ కమిషనర్‌ను ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు సమ న్వయంతో పనిచేసి రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలని సూచించారు. ఈ సమావేశంలో డిజిపి జితేందర్, రోడ్లు, భవనాల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్, హోం శాఖ ప్రత్యేక



ప్రధాన కార్యదర్శి రవి గుప్తా, రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్, జిహెచ్ఎంసి కమిషనర్ కర్ణన్, సమాచార పౌర సంబంధాల కమిషనర్ హరీష్, పాల్గొన్నారు.

## నేను ఎలాంటి తప్పు చేయలేదు : సిఎం రేవంత్



**హైదరాబాద్,మే 22:**ఎన్నికల కోడ్ ఉల్లం ఘించారంటూ తనపై పోలీసులు చేసిన ఆరోపణలు అవాస్తవాలని, తానేం తప్పు చేయలేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోర్టుకు తెలిపారు. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో కోడ్ ఉల్లంఘించారని గతంలో నమోదైన కేసులో గురువారం రేవంత్ రెడ్డి నాంపల్లి మనోరంజన్ కోర్టుకు హాజరయ్యారు. ఎన్నికల కోడ్ బ్రేక్ చేశారని మెదక్, బేగంబజార్, నల్గొండ, మెదక్ పోలీస్ స్టేషన్‌లలో రేవంత్ రెడ్డిపై కేసులు నమోదు అయ్యాయి. ఈ కేసు విచారణలో భాగంగా గురువారం కోర్టుకు హాజరైన రేవంత్ రెడ్డి తాను ఎలాంటి తప్పు చేయలేదని పోలీసులు చెబుతున్నవి అవాస్తవాలని ఆయన చెప్పారు.పిసిసి అధ్యక్షుడిగా ఉన్న సమయంలో ఈ తప్పుడు కేసులు పనమోదు చేసినట్లు ఆయన కోర్టుకు తెలిపారు. ఈ క్రమంలో రేవంత్ రెడ్డి వాంగ్మూలాన్ని నమోదు చేసుకున్న కోర్టు జూన్ 12న తీర్పు ప్రకటిస్తామని పేర్కొంది. కాగా, ముఖ్యమంత్రి హోదాలో కోర్టుకు హాజరుకావడం రేవంత్ రెడ్డికి ఇది రెండోసారి. మూడు కేసుల్లో వ్యక్తిగతంగా హాజరు కావాలని గతంలో కోర్టు ఆదేశించడంతో ఫిబ్రవరి 20వ తేదీన సిఎం హోదాలో మొదటిసారి కోర్టుకు సిఎం రేవంత్ హాజరయ్యారు.

## వరల్డ్ క్లాస్ విధానాలతో తెలంగాణ జూ పార్కులు నడపాలి

### - మంత్రి కొండా సురేఖ

**హైదరాబాద్,మే 22:**ప్రపంచ స్థాయి విధానాలను అవలంభించి రాష్ట్రంలోని జూ పార్కులను నడపాలని తెలంగాణ రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు. రాష్ట్రంలోని జూ పార్కుల్లో జంతువుల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు అవసరమని అభిప్రాయపడ్డారు. తెలంగాణలోని అన్ని జూ పార్కులతో పాటు, అర్బన్ ఫారెస్ట్ పార్కులను మెరుగైర సౌకర్యాలతో తీర్చిదిద్దాలని మంత్రి సురేఖ సూచించారు. జూ లలో మెరుగైన సౌకర్యాలు కల్పిస్తే సందర్శకులు పెద్ద సంఖ్యలో వస్తారని అన్నారు. గురువారం తెలంగాణ రాష్ట్ర సచివాలయం కాన్ఫరెన్స్ హాలులో మంత్రి కొండా సురేఖ నేతృత్వంలో జూస్ అండ్ పార్క్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ (జపాట్) 14వ గవర్నింగ్ బాడీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో అటవీశాఖ ముఖ్య కార్యదర్శి అహ్మద్ నదీమ్, పిసిసిఎఫ్ డాక్టర్? సువర్ణ (హెచ్ఓఎఫ్ఎఫ్), చీఫ్ వైల్డ్ లైఫ్ వార్డెన్ ఏలుసింగ్ మేరు, సిసిఎఫ్ లు ప్రియాంక వర్గీస్, రామలింగం, డైరక్టర్ జూ పార్క్స్ సునీల్ ఎస్. హేరామత్, పలువురు డిఎఫ్ఓలు పాల్గొన్నారు.సురేఖ మాట్లాడుతూ.. సందర్శకుల అభిరుచుల మేరకు, పర్యావరణానికి ఏమాత్రం ఇబ్బంది కలగకుండా, అటవీశాఖకు ఆదాయం సమకూరే విధంగా పకడ్బందీ ప్రణాళికలతో జూస్ అండ్ పార్క్స్ అథారిటీ ఆఫ్ ఇండియా పని చేయాలని ఆదేశించారు. తెలంగా ణలోని అన్ని జూ పార్కులతో పాటు, అర్బన్ ఫారెస్ట్ పార్కులను మెరుగైర సౌకర్యాలతో తీర్చిదిద్దాలని మంత్రి సురేఖ సూచించారు. జూ లలో మెరు గైన సౌకర్యాలు కల్పిస్తే సందర్శకులు పెద్ద సంఖ్యలో వస్తారని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా జూ పార్కుల్లో అవలంబిస్తున్న విధానాలను అమలు చేయాల్సిన అవసరం ఉందని ఆమె అభిప్రాయపడ్డారు. రాష్ట్రంలోని నెహ్రూ జూ పార్క్, కాకతీయ జూ పార్క్, పిల్లలమర్రి మినీ జూపార్క్, లోయర్ మానేరు డీర్ పార్క్, కిన్నెరసాని డీర్ పార్క్ జంతు సంరక్షణ చర్యలు, కేబీఆర్, మృగవని, మహవీర్ హరిణ వసన్థలి ఇతర అర్బన్ ఫారెస్ట్ పార్కుల్లో సందర్శకుల సంఖ్య పెరిగినట్టు అధికారులు



మంత్రి కొండా సురేఖ కు వివరించారు. కాగా, సందర్శకులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా చూడాలని ఆమె సూచించారు. అదనపు సౌకర్యాలపై దృష్టి సారించాలని, అందుకు సంబంధించి శాఖ ఉన్నతాధికారులకు మంత్రి పలు సూచనలు చేశారు. కాగా, గత ఏడాది జూ పార్కుల తాలుకూ నిర్వహణ బడ్జెట్ అనుమతులను మంత్రి నుంచి అధికారులు తీసుకున్నారు.

## ఏపీ, తెలంగాణకు కృష్ణా జలాలు.. కేఆర్ఎంబీ కీలక నిర్ణయం !



**హైదరాబాద్,మే 22:**కృష్ణా నదీ యాజమాన్య బోర్డు (కేఆర్ఎంబీ) కీలక నిర్ణయం తీసుకుంది. వేసవి దృష్ట్యా పెరుగుతున్న తాగునీటి అవసరాలను పరిగణలోకి తీసుకుని.. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు కృష్ణా జలాలను విడుదల చేయాలని బోర్డు నిర్ణయించింది. ఈ మేరకు శ్రీశైలం, నాగార్జున సాగర్ ప్రాజెక్టుల నుంచి నీటిని విడుదల చేయాలని ఆదేశిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఉత్తర్వుల ప్రకారం, ఆంధ్రప్రదేశ్‌కు 4 టీఎంసీలు, తెలంగాణ రాష్ట్రానికి 10.26 టీఎంసీల నీటిని విడుదల చేయనున్నారు. ఈ నీటి వినియోగానికి సంబంధించి ప్రాజెక్టులలో నీటిమట్టాల పరిమితిని కూడా కేఆర్ఎంబీ స్పష్టంచేసింది. శ్రీశైలం జలాశయంలో 800 అడుగుల వరకు, నాగార్జున సాగర్ ప్రాజెక్టులో 505 అడుగుల వరకు నీటిని వినియోగించుకోవడానికి అనుమతి ఇచ్చింది. ఏపీ అవసరాల కోసం నాగార్జున సాగర్ కుడి కాలువ ద్వారా రోజుకు 5,500 క్యూసెక్కుల నీటిని విడుదల చేయాలని తెలిపింది. ఇదిలా ఉండగా, శ్రీశైలం జలాశయంలో నీటి మట్టాన్ని జూలై చివరి వరకు కనీసం 800 అడుగుల నీటిమట్టాన్ని కొనసాగించాలని కేఆర్ఎంబీ ఉత్తర్వుల్లో తేల్చి చెప్పింది. ఈ నిర్ణయాలు తక్షణమే అమల్లోకి వస్తాయని అధికారులు తెలిపారు. వేసవిలో తాగునీటి సమస్యల నుంచి ప్రజలకు కొంత ఉపశమనం లభిస్తుందన్న అంచనాలు ఉన్నాయి.

## బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు కవిత సంచలన లేఖ

హైదరాబాద్, మే 22: తెలంగాణ రాజకీయాల్లో సంచలన పరిణామం చోటు చేసుకుంది. బీఆర్ఎస్ అధినేత, తన తండ్రి కేసీఆర్ తీరుపట్ల ఎమ్మెల్సీ కవిత ధిక్కార స్వరం వినిపించారు. పార్టీ తీరుపై నేరుగా కేసీఆర్‌కే ప్రశ్నలు సంధించారు కవిత. తన సందేహాలను వ్యక్తం చేస్తూ గురువారం నాడు కేసీఆర్‌కు సంచలన లేఖ రాశారు కవిత. ఈ లేఖలో బీజేపీతో బీఆర్ఎస్ దోస్తీ వ్యవహారాన్ని పరోక్షంగా ప్రస్తావించారు కవిత. ఇంకా ఈ లేఖలో ఆమె ఏమన్నారు.. కేసీఆర్‌కు ఎలాంటి ప్రశ్నలు సంధించారనే వివరాలను ఇప్పుడు తెలుసుకుందాం.. బీఆర్ఎస్ నిర్ణయాలు, వ్యవహారాలపై సూటిగా ప్రశ్నలు సంధిస్తూ పార్టీ అధినేత కేసీఆర్‌కు లేఖ రాశారు ఎమ్మెల్సీ కవిత. పార్టీ లీడర్స్‌కి యాక్సెస్ ఇవ్వడం లేదంటూ కవిత తన లేఖలో ఆరోపించారు. మై డియర్



డాడీ అంటూ కేసీఆర్‌కు లేఖ రాసిన కవిత.. బీజేపీతో బీఆర్ఎస్ వ్యవహరిస్తున్న తీరుపై తన సందేహాలను వ్యక్తం చేశారు. బీజేపీతో పొత్తు అంశంపై సిల్వర్ జూబ్లీ సభలో కూడా క్లారిటీ ఇవ్వలేదన్నారు. బీజేపీ మీద రెండు నిమిషాలే మాట్లాడారని.. ఆ పార్టీపై ఇంకా బలంగా మాట్లాడాల్సిందని కవిత అభిప్రాయపడ్డారు. బీజేపీతో బీఆర్ఎస్ పొత్తు పెట్టుకుంటారేమో అనే చర్చ మొదలైందన్నారు కవిత. తాను సఫర్ అయ్యాను కదా.. బహుశా అందుకని కావొచ్చు అని కవిత తన లేఖలో పేర్కొన్నారు. బీజేపీని ఇంకొంచెం టార్గెట్ చేయాల్సిందని కవిత తన అభిప్రాయాన్ని వ్యక్త పరిచారు. కాంగ్రెస్‌పై గ్రాస్‌రూట్స్‌లో నమ్మకం పోయిందన్న కవిత.. బీజేపీ ఆల్టర్‌నేటివ్ అనే ఆలోచనను మన కేడర్ చెబుతోందన్నారు. 'ఎమ్మెల్సీ ఎన్నికల్లో మనం పోటీ చేయకుండా.. బీజేపీకి హెల్ప్ చేశామనే మెసేజ్ కాంగ్రెస్ బలంగా తీసుకెళ్లింది. కేసీఆర్ యాక్సెస్ దొరకడం లేదని, సెలెక్టివ్ యాక్సెస్ అని జడ్పీటీసీ, జడ్పీ చైర్మన్లు, ఎమ్మెల్యే స్థాయి నేతలు బాధపడుతున్నారు.

## శ్రీ భక్తాంజనేయ స్వామి హనుమాన్ జయంతి వేడుకలు



గొల్లపల్లి మే 22 తెలంగాణా పత్రిక :గొల్లపల్లి మండలం లోని దమ్మన్నపేట గ్రామంలోని శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయంలో నిర్వహించిన 16 వ వార్షికోత్సవ మహోత్సవంలో పాల్గొని స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్, మాజీ మంత్రి వర్యులు జీవన్ రెడ్డి, అనంతరం కీ.శే పాదం పోసయ్య వేంకటవ్వ స్మారకర్తం దమ్మన్నపేట లో నిర్వహించిన క్రికెట్ టోర్నీ బహుమతి విజేతలుగా నిలిచిన జట్టు సభ్యులకు నగదు బహుమతితో పాటు ట్రోఫీని అందజేసారు ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ భీమ సంతోష్, వైస్ చైర్మన్ పుర పాటి రాజిరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముస్కు నిశాంత్ రెడ్డి మాజీ సర్పంచ్ మిల్కూరి చంద్రయ్య మాజీ ఎంపీటీసీలు నాయకులు బొలిశెట్టి నరేష్ ,కార్యకర్తలు యువకులు హనుమాన్ దీక్షాపరులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం పర్యటన ఏర్పాట్లు పూర్తి ఎస్పీ



జహీరాబాద్ తెలంగాణ పత్రిక మే 22 జహీరాబాద్ కు సీఎం పర్యటన ఏర్పాట్లు పూర్తి సీఎం కు ఘనంగా స్వాగతం పలుకుదాం వైద్య ఆరోగ్య ,కుటుం బ సంక్షేమ, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా ఈనెల 23 న సీఎం పర్యటన ఏర్పాట్లు పూర్తి అయినట్లు మంత్రి దామోదర్ రాజనర్సింహ తెలిపారుజహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ షట్కార్ ,జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు, శాసనసభ్యులు సంజీవరెడ్డి తో కలిసి ఏర్పాట్లను పరిశీలించారు హెలిపాడ్ ను,సీఎం చేతుల మీదుగా ప్రారంభించే బసవేశ్వర విగ్రహం, నిమ్జ్ రోడ్, కేంద్రీయ విద్యాలయ భవనం,సభ స్థలంను పరిశీలించారు ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ హెలిప్యాడ్ పనులు, ప్రజా వేదిక సభ వేదిక, వి ఐ పి గ్యాలరీ, మీడియా గ్యాలరీ ,వాహనాల పార్కింగ్ పనులు, రూట్ల వారీగా ఏర్పాటు చేసిన పార్కింగ్ ప్రణాళిక వివరాలు, గ్రీనరీ, స్టేజి ఏర్పాట్లు, స్టేజి అలంకరణ, పరిశుభ్రత, మిషన్ భగీరథ త్రాగునీరు, టాయిలెట్స్ అన్ని పనులు పూర్తి అయ్యాయన్నారు. సభకు హాజరయ్యే ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు ఈ కార్యక్రమంలో మంత్రి వెంట ఎస్పీ పంకజ్ పరితోష్, అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్ మాధురి ఆర్డీవోలు,జిల్లా అధికారులు ప్రజా ప్రతినిధులుపాల్గొన్నారు

## ఉపాధ్యాయుల శిక్షణా తరగతులు ప్రయోగశాల వంటివి



వనపర్తి జిల్లా మే 22 తెలంగాణ పత్రిక: పెబ్బేరు మండల కేంద్రంలో అయిది రోజుల శిక్షణ తరగతులు జరుగుతున్నాయి, ఉపాధ్యాయులకు శిక్షణ తరగతులు ఒక ప్రయోగశాల వంటివని ఎంఈఓ జయరాములు అన్నారు. పెబ్బేరు మండల కేంద్రంలో నిర్వహిస్తున్న ఐదు రోజుల ఉపాధ్యాయుల వృత్తాంతర శిక్షణ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి ఉపాధ్యాయుడు శిక్షణ కార్యక్రమంలో చురుకుగా పాల్గొని, ఇక్కడ నిర్వహిస్తున్న శిక్షణ తరగతులు పూర్తిగా అవగాహన చేసుకుని విద్యార్థులకు ఎఫ్ఎల్ విధానంలో బోధన నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీలు, ఎల్ఎఫ్ఎల్ ప్రధానోపాధ్యాయులు, మండలంలో వివిధ ఉపాధ్యాయులు, సిఆర్పిలు, తదితరులు పాల్గొన్నారు.

## 2029 లో రాహుల్ గాంధీ ప్రధాన మంత్రి కావడం ఖాయం :- విరాభిమాని జాగిరి వెంకటేష్

బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, మే, 22) రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన పథకాల వల్ల రాహుల్ గాంధీ కి జనంలో మంచి ఆదరణ వస్తుందని బిజెపి భయపడి రాహుల్ గాంధీ పై కేసులు పెడితే భయపడం అని రాహుల్ గాంధీ వీరాభిమాని జాగిరి వెంకటేష్ అన్నారు 2029లో రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అవడం ఖాయం ఇప్పటికే జనం నుంచి మంచి ఆదరణ వస్తుంది కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం ప్రజల అభివృద్ధి, కాంగ్రెస్ కోసం రాహుల్‌గాంధీ ని ప్రధాన మంత్రి ని చేయడంప్రాణాలే పోయిన ఏనుకాడేదిలేదు అంటున్న విరాభిమాని రాహుల్ గాంధీ సోషల్ మీడియా ఇంచార్జి జాగిరి వెంకటేష్.

## ఆర్మూర్ హౌసింగ్ బోర్డు కాలనీలో ఇళ్లలోకి చేరిన నీళ్లు

నిజామాబాదు జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) మే 22:ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో ఆర్మూర్ పట్టణంలోని హౌసింగ్ బోర్డు కాలనీ లో పలు ఇళ్లలోకి వర్షం నీరు చేరింది.దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఎక్కువ ఎత్తులో బీటీ రోడ్డు నిర్మాణం చేపట్టడం, రోడ్డు కింది నుంచి కల్వర్టులను నిర్మించకపోవడంతో మూడు కాలనీల నుంచి వస్తున్న వరద నీరు రోడ్డు వద్ద నిలిచిపోయి ఇళ్లలోకి నీరు చేరుతోంది. గతంలోనూ ఇదే తరహాలో ఇళ్లలోకి వర్షం పరిశీలించిన అధికారులు ఇప్పటివరకు శాశ్వత పరిష్కారం చూపించకపోవడంపై కాలనీవాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి భారీఎత్తున కల్వర్టులను ఏర్పాటు చేయాలని కాలనీవాసులు కోరుతున్నారు.

# అర్హత కలిగిన పేద కుటుంబాలకు మాత్రమే ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలి

### - శ్రీరంగాపురం మండలంలో కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆకస్మిక తనిఖీ





వనపర్తి జిల్లా ప్రతినిధి మే 22 తెలంగాణ పత్రిక: అర్హత కలిగిన పేద కుటుంబాలకు మాత్రమే ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలి. అర్హత లేని వారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసినట్లు అయితే సంబంధిత అధికారులపై చర్యలు తప్పవు. హెచ్చరించిన వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి. ఇందిరమ్మ ఇండ్ల మంజూరులో కింది స్థాయి ఉద్యోగులు పారదర్శకంగా విధులు నిర్వహించాలని అర్హత కలిగిన వారికి ఇండ్లు మంజూరుకు సిఫారసు చేయాలని వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల జాబితా ప్రకారం క్షేత్ర స్థాయిలో పరిశీలించెందుకు శ్రీరంగాపురం మండలంలో ఆకస్మిక తనిఖీ చేశారు. ముందుగా శ్రీరంగాపురం మండలం కంబలాపూర్ గ్రామంలో వడ్ల భారతమ్మ శైలజ ఇండ్లను పరిశీలించారు. అప్లోడ్ చేసే సమయంలో ప్రస్తుతం ఉంటున్న ఇంటి ఫోటోలు దిగిన ఫోటోలు ఉండడంతో అనుమానం వచ్చిన వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి స్వయానవెళ్లి శీలించారు. ఉన్న ఇల్లు శతలఅవస్థలో ఉండడంతో భారతమ్మ ఇల్లు కూలగొట్టుకోవడం చూసిన కలెక్టర్ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేశారు. శైలజా సైతం ఇందిరమ్మ ఇంటికి అర్హురాలిగా నిర్ధారించారు.శేరుపల్లి గ్రామంలో పర్యటించిన వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి. పక్క గృహాలలో ఉంటున్న వారికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు సిపారసు చేసినట్లు గుర్తించారు. క్షుణ్ణంగా పరిశీలించకుండా అర్హత లేని వారి పేరును అర్హత లేని వారి పేరును ఇందిరమ్మ ఇంటికి సిఫారసు చేసిన గ్రామపంచాయతీ కార్యదర్శి షోకాజ్ నోటీసులు జారి చేయాలని వనపర్తి జిల్లా జడ్పీ సీఈఓ ఇంచార్జు లోకల్ బాడీస్ స్థానిక సంస్థల కలెక్టర్ యాదయ్య కు ఆదేశించారు. కింది స్థాయి ఉద్యోగి చేసిన సిపారసు ను పరిశీలించకుండా అప్లోడ్ చేసినందుకు మండల అభివృద్ధి అధికారి పై ఆగ్రహం ఎక్కడ చేశారు. ఉద్యోగులు పారదర్శకంగా పని చేయాలని క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించాక ప్రతిపాదనలు సిఫారసు చేయాలని లేని పక్షంలో చర్యలు తప్పవని హెచ్చరించారు. చిత్రంలో వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి. వనపర్తి జిల్లా జడ్పీ సీఈఓ ఇంచార్జ్ అదునపు లోకల్ బాడీస్ స్థానిక సంస్థల కలెక్టర్ యాదయ్య. వనపర్తి జిల్లా మీడియా పౌర సమాచార అధికారి సీతారాం నాయక్. వనపర్తి జిల్లా డి ఆర్ డి ఏ పి. ఉమాదేవి. గృహ నిర్మాణ శాఖ డి ఈ విటోబా. తాసిల్దార్ మురళి. ఎంపీడీవో రవినారాయణ. తదితరులు ఉన్నారు.

## జాతీయ ఆరోగ్య కార్యక్రమాల్లో జిల్లాను ముందంజలో ఉంచాలి

### జిల్లా వైద్యా ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి రవి రాథోడ్




మహబూబాబాద్ మే22(తెలంగాణ పత్రిక):గురువారం ఐ.డి.ఓ.సి లోని జిల్లా వైద్యారోగ్య శాఖ కార్యాలయంలో డాక్టర్ బి రవి రాథోడ్ , డిప్యూటీ డి ఎం హెచ్ ఓ, ప్రోగ్రామ్ ఆఫీసర్స్, ఎపిడమిక్ టీం తో రాబోయే వర్షాకాలంలో తీసుకోవలసిన ముందు జాగ్రత్తల పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధికారి మాట్లాడుతూ, సీజనల్ వ్యాధులు ప్రభలకుండా మండల పరిధిలో ఎపిడమిక్ టీమ్ లను ఏర్పాటు చేసుకోవాలని, ముందస్తుగా యాక్షన్ ప్లాన్ తయారు చేయాలని, మూడు నెలల ముందు మందులు తెప్పించుకోవాలని, స్టాఫ్ అంతా సన్నద్ధంగా ఉండాలని అన్నారు. జాతీయ కార్యక్రమాలు మెటర్నల్ చైల్డ్ హెల్త్, విస్తృత వ్యాధి నిరోధక టీకాలు, సమీక్షిస్తూ జిల్లాలో డెలివరీ పాయింట్స్ ఏర్పాటు చేయాలని, సాధారణ ప్రసవాలు ప్రోత్సహించాలని, సి సెక్షన్ రేట్ తగ్గించాలని, వర్షాకాలంలో వచ్చు వ్యాధులు మలేరియా, డెంగ్యూ, చికెన్ గునియా, ఫైలేరియా వ్యాధులు రాకుండా ఫ్రైడే డ్రై డే కార్యక్రమంలలో ప్రజల భాగస్వామ్యం పెంపొందించాలని పేర్కొన్నారు.ఆయుష్ డిస్పెన్సరీ వైద్యాధికారులు,ఫార్మ సిస్టులు, స్టాఫ్ తో సమీక్షించి మాట్లాడుతూ, అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఆయుష్ డిస్పెన్సరీ స్టాఫ్ అందరు కూడా సమయపాలన పాటించాలని ఆయుష్ మందులను కూడా పంపిణీ చేస్తూ, ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు.ఈ కార్యక్రమములో డిప్యూటీ డి ఎం హెచ్ ఓలు డాక్టర్ ప్రమీల, డాక్టర్ సుధీర్ రెడ్డి, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ సారంగం, డాక్టర్ లక్ష్మీనారాయణ, డాక్టర్ నాగేశ్వరరావు, డిప్యూటీ మాస్ మీడియా ఆఫీసర్ ప్రసాద్, హెల్త్ ఎడ్యుకేటర్స్ కె.వి.రాజు,పురుషోత్తం, శారద, సబ్ యూనిట్ ఆఫీసర్ రామకృష్ణ, శ్రీరామ్,సిసి అనిల్, హెచ్ వో లు లోకియా, స్వామి, డిపిఓ నీలోహన, డి డి ఎం రాజ్ కుమార్, ఎపిడి మాలోజిస్ట్ రవి,సపోర్టింగ్ స్టాఫ్ అందరు కూడా పాల్గొన్నారు.

## రామాంజనేయ కాలనీ మరియు వెంకటేశ్వర కాలనీ గ్రామపంచాయతీలలో పర్యటించిన జిల్లా కలెక్టర్



కొత్తగూడెం ఆర్ సి మే 22 (తెలంగాణ పత్రిక) భద్రాది కొత్తగూడెం జిల్లా. చుంచుపల్లి మండల కేంద్రంలోని. ఉమ్మడి గ్రామపంచాయతీలో కలెక్టర్,రామాంజనేయ కాలనీ మరియు వెంకటేశ్వర కాలనీ గ్రామపంచాయతీలలో పర్యటించిన సందర్భంలో ఉమ్మడి చుంచుపల్లి పంచాయితీ నేటి వెంకటేశ్వర కాలనీ పంచాయితీ ఊరికి దూరంగా కొండల మధ్య నెలకొన్న ప్రాంతం.. ఊరు పుట్టినప్పటి నుండి నేటి వరకు కలెక్టర్ స్థాయి అధికారులు ఎవరూ కూడా మా ఊరిని సందర్శించి మాకు న్యాయం చేస్తామన్న భరోసాని కల్పించిన అధికారులు లేరు కానీ నేడు జిల్లా కలెక్టరే స్వయంగా మా ఊరికి రావడం అదృష్టంగా భావిస్తున్నాం. కలెక్టర్ రాకతో మా ఊరి తలరాత మారుతుందని ఊరి ప్రజలంతా ఎంతో ఆశాభావంతో ఎదురుచూస్తున్నారు మా ఆశలకి అనుగుణంగా కలెక్టర్ గారు అక్కడికక్కడే నిర్ణయాలు తీసుకోవడం మాకు ఎంతో ఆనందాన్ని కలిగించింది.. కలెక్టర్,రాకకు కారణమైన తెలంగాణ ఉప ముఖ్యమంత్రి వర్యులు శ్రీ మల్లు భట్టి విక్రమార్క వెంకటేశ్వర కాలనీ తరపున హృదయపూర్వక నమస్సుమాంజలు తెలియజేస్తున్నాము, మాకు అన్ని విధాలుగా ప్రోత్సహించి అన్ని విధాలుగా మా పేదల పక్షాన నిలబడిన టీపీసీసీ,సభ్యులు మరియు రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ జేబి శౌరికి మా వెంకటేశ్వర కాలనీ ప్రజల పక్షాన హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాము. అజ్మీర సురేష్ నాయక్ ఎన్ ఎస్ యు ఐ. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు. తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యమైన విత్తనాలను ఎరువులను రైతులకు అందుబాటులో ఉంచాలి



కోదాడ : మే 22 (తెలంగాణ పత్రిక )ఖరీఫ్ సీజన్ మొదలవుతున్నందున నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, క్రిమిసంహారక మందులను రైతాంగానికి కొరత లేకుండా అందుబాటులో ఉంచాలని తెలుగు రైతు సంఘం రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి కొల్లు వెంకటేశ్వరరావు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ. రాష్ట్రంలో ప్రతియేటా నకిలీ విత్తనాలు, పురుగు మందుల వల్ల రైతులు నష్టపోతున్నారని ఆందోళన వ్యక్తం చేసారు. వ్యవసాయ శాఖ అధికారుల ఉదాశీనత నిర్లిప్తత వల్ల ఫర్టిలైజర్స్, ఫెస్టిసైడ్స్ వ్యాపారులు నకిలీ విత్తనాలు, ఎరువులు, పురుగు మందులను అమాయకులైన రైతులకు అంటగట్టి మోసం చేస్తున్నారని ఆరోపించారు. ఫర్టిలైజర్స్, ఫెస్టిసైడ్స్ షాపులపై వ్యవసాయ శాఖ అధికారుల పర్యవేక్షణ నిరంతరం కొనసాగుతుండేలా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. నకిలీ విత్తనాలను రైతులకు అమ్మక ముందే ఆయా కంపెనీల విత్తనాల నమూనాలను షాపుల నుండి సేకరించి ల్యాబ్ లకు పంపించి పరీక్షలు చేయించాల్సిన వ్యవసాయ శాఖ అధికారులు ఈనాటి వరకు ఆప్రక్రియను ప్రారంభించిన దాఖలాలు లేవని ఆరోపించారు. అడపాదడపా వ్యవసాయ శాఖ అధికారులు తనిఖీలు చేస్తున్నట్లు ఫోటోలకు ఫోజులు ఇవ్వటం తప్పితే, ఇంతవరకు నకిలీ విత్తనాలను పట్టుకున్నట్లు ఒక్కటంటే ఒక్క సంఘటన లేదని హేళన చేసారు. నకిలీ విత్తనాలు, పురుగు మందుల వల్ల రైతులు నష్టపోయిన సందర్భాల్లో షాపు యజమానితో పాటు ఆప్రాంత వ్యవసాయ శాఖ అధికారిపై కూడా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు.

## ఆవులకు మత్తు మందు ఇంజక్షన్ లు ఇచ్చి దొంగిలించే ముఠా గుట్టు రట్టు



నిజామాబాదు జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) మే 22: నిజామాబాదు పోలీస్ కమీషనర్ పి.సాయి చైతన్య ఉత్తర్వుల మేరకు నిజామాబాదు సీసీఎస్ ఇన్స్పెక్టర్ సురేష్ మరియు తన సిబ్బంది యాదగిరి,సుభాష్, నీలేష్,నరేష్ లతో కలిసి నిజామాబాద్ పోలీస్ కమిషనరెట్ పరిధిలో ఆవులకు మత్తు మందు ఇంజక్షన్లు ఇచ్చి వాటిని ఇన్నోవా వెహికల్ మరియు ఇతర వాహనాలలో దొంగతనంగా తరలించే ముఠాను పట్టుకోవడానికి నాందేడ్ కి వెళ్లి రెండు రోజులు వారి గురించి గాలించి అట్టి ముఠా సభ్యులైన ,సయ్యద్ ఉమర్ , సయ్యద్ అమీర్ ,అబ్దుల్ కలిమ్ ,సయ్యద్ షోహిబ్,నాందేడ్ ,సమీర్ ఆలీ ఖురేషి,ముంబై... ,మహబూబ్,ముంబై... లను పట్టుకొని వారు వాడుతున్న ఇన్నోవా కార్ అట్టి కారుని వారు ప్రెస్ మరియు పోలీస్ బోర్డులు పెట్టుకొని దొంగ నెంబర్ ప్లేట్లు పెట్టి సీట్లు తీసేసిన కారుని సీజ్ చేసి తదుపరి చర్య నిమిత్తము దెగ్లూర్ పోలీస్ లకు అప్పగించినారు.

## హనుమాన్ జయంతి సందర్భంగా వేములవాడ రాజన్న గుడిలో భక్తుల సందడి





వేములవాడ, మే,22, తెలంగాణ పత్రిక.:హనుమాన్ జయంతి సందర్భంగా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయంలో గురువారం భక్తుల సందడి నెలకొంది.స్వామివారిని దర్శించుకున్న హనుమాన్ మాల ధరించిన భక్తులు. హనుమాన్ స్వాములు ముందుగా ధర్మగుండంలో స్నానాలు ఆచరించి స్వామివారికి ఇష్టమైన కోడెమొక్కులు చెల్లించుకొని స్వామివారిని దర్శించుకుని కొండగట్టుకు బయలుదేరారు.

## నిజామాబాద్ జిల్లాలో కురుస్తున్న వర్షాలకు తడిసిన వరి ధాన్యం



నిజామాబాదు జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) మే 22: నిజామాబాద్ జిల్లాలో ధాన్యం రైతుల పరిస్థితి దయనీయంగా మారింది. వరిపంటలు కోసి నెలరోజులు గడుస్తున్నా ధాన్యం కొనుగోళ్లు మాత్రం పూర్తికావడం లేదు. కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం ఎండకు ఎండుతూ వర్షానికి తడుస్తోంది. జిల్లాలో 11 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం వస్తుందని అంచనా వేసిన అధికారులు 8 లక్షల మెట్రిక్ టన్నులు కొనుగోలు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.

## పోయిన బంగారాన్ని గంటలో బాధితులకు అప్పజెప్పిన బూర్గంపాడు ఎస్సై రాజేష్..

కొత్తగూడెం ఆర్ సి మే 22 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం సారపాక లో ఈస్ట్ గేటు ప్రాంతంలో బంగారాన్ని పోగొట్టుకున్న బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేసిన వెంటనే రంగంలోకి దిగి బూర్గంపాడు ఎస్సై రాజేష్ వారి సిబ్బంది విచారణ చేశారు. సుమారు 25 తులాల బంగారం బండి పై వెళ్తూ పోగొట్టుకున్న బాధితుడికి అండగా నిలిచి వారి బంగార వస్తువులను గంట సమయంలో అందజేయడం జరిగింది.ఈ క్రమంలో ఎస్సై రాజేష్ కి, బంగారం విచారణలో సహకరించినటువంటి ఐటిసి హెచ్ఆర్ శ్యామ్ కిరణ్ కి, ప్రముఖ కాంట్రాక్టర్ పాకాల దుర్గాప్రసాద్ కి ధన్యవాదాలు బాధితులు తెలియజేశారు. పోలీసులంటే భరోసా... పోలీసులంటే నమ్మకం... నాల్గవ సింహం.... తన సొత్తు గంటలో చేదించి అందించినందుకు ఆ కుటుంబం వీరందరికీ ఎంతో రుణపడి ఉన్నట్లు హర్షం వ్యక్తం చేస్తూ ఉన్నారు.



# సంపాదకీయం

## అగ్నికీలలు మింగేస్తున్నా పాఠాలు నేర్వమా!

హైదరాబాద్‌లో ఇటీవల సంభవించిన ఘోర అగ్ని ప్రమాదం, ఎనిమిది మంది చిన్నారులతో సహా పదిహేడు నిండు ప్రాణాలను బలిగొంది. వేగంగా విస్తరిస్తున్న పట్టణ ప్రాంతాలు అగ్ని ప్రమాదాలకు కేంద్రాలుగా ఎలా మారుతున్నాయో ఈ దుర్ఘటన మరోసారి స్పష్టం చేసింది. వ్యవస్థాపక లోపాలు, మౌలిక సదుపాయాల కొరత, సమిష్టి బాధ్యతలో ఉన్న వైఫల్యాల కారణంగా పదే పదే సంభవిస్తున్న దుస్థితికి ఇది నిదర్శనం. ఇలాంటి ప్రమాదాలు యాదృచ్ఛికంగా జరుగుతాయనుకుంటే పొరపాటే. తరచుగా ఇవి నిబంధనల ఉల్లంఘనలు, మౌలిక లోపాలు, భద్రత పట్ల నిర్లక్ష్యం వంటి పలు అంశాల పర్యవసానమే. ఈ విపత్తుల విష వలయం నుండి బయటపడాలంటే, మన నగరాలు ఎందుకు అగ్నికి ఆహుతవుతున్నాయో సమగ్రంగా విశ్లేషించి, భవనాలను నిర్మించే, నియంత్రించే, నివసించే విధానంలో సమూల మార్పులు తీసుకురావాలి. నిర్లక్ష్యపు నిప్పు రవ్వలు మంటలు చెలరేగడానికి ముఖ్య కారణాలు చూస్తే, భవనాల్లో ఎక్కువగా దారితీసేవి విద్యుత్ సంబంధిత లోపాలే. నాసిరకం విద్యుత్ వైరింగ్, నిర్వహణ సరిగా లేని పాత వ్యవస్థలు, అధిక లోడు మోస్తున్న సర్క్యూట్లు, అర్హత లేనివారితో చేయించిన తాత్కాలిక మరమ్మతులు%ా%షార్ట్ సర్క్యూట్లు, వైరింగ్ కాలిపోవడానికి ప్రధాన కారణాలుగా నిలుస్తాయి. ముఖ్యంగా పురాతన భవనాలలో, నిబంధనలకు విరుద్ధంగా విస్తరించిన నిర్మాణాలలో ఈ సమస్య తీవ్రం. ఇది నివాస, వాణిజ్య స్థలాలను క్షణంలో అంటుకునే పదార్థాలుగా మారుస్తుంది. వంట గ్యాస్ సిలిండర్ల లీకేజీలు, లోపభూయిష్టమైన రెగ్యులేటర్లు, గ్యాస్ పైప్‌లైన్లు కూడా ప్రమాదకరమే. సులభంగా మంటలు అంటుకునే పెయింట్లు, రసాయనాలు, ప్లాస్టిక్ వంటి వాటిని అజాగ్రత్తగా నిల్వ చేయడం, మానవ నిర్లక్ష్యం కూడా ఇటువంటి ప్రమాదాలకు తోడవుతున్నాయి. అజాగ్రత్తగా వదిలేసిన సిగరెట్లు, వంట చేసేటప్పుడు శ్రద్ధ వహించకపోవడం, సరిగా పర్యవేక్షించకుండా హీటింగ్ పరికరాలు వాడటం వంటివి చిన్నగా మొదలై పెద్ద విపత్తులుగా రూపాంతరం చెందుతాయి. కనీస భద్రతా వ్యవస్థలు లేని ప్రదేశాలలో ఈ లోపాలు ప్రాణాంతకంగా మారతాయి. ప్రణాళికాబద్ధం కాని వేగవంతమైన పట్టణీకరణ అధిక జనసాంద్రతకు దారితీసింది. వాణిజ్య, నివాస స్థలాలు పక్కపక్కనే ఉండటం, ఒకే భవనాన్ని వివిధ అవసరాలకు వినియోగించడం అగ్ని ప్రమాదాల తీవ్రతను పెంచుతుంది. అనేక నగర చారిత్రక కేంద్రాలు ఇరుకైన వీధులు, ఒకదానికొకటి ఆనుకుని ఉండే భవనాలతో నిండి ఉంటాయి. ఇవి ఆధునిక అగ్నిమాపక వాహనాలు, రెస్క్యూ పరికరాలు సంఘటనా స్థలానికి చేరుకోవడానికి, పనిచేయడానికి తీవ్ర ఇబ్బంది కలిగిస్తాయి. చిన్న మంటలు కూడా నియంత్రణకు అందని మహా విషాదాలుగా మారతాయి. అక్రమ నిర్మాణా లతో పాటు ఆక్రమణలు అత్యవసర మార్గాలను మూసి వేస్తాయి. ప్రాణాలను కాపాడే అవకాశాలను తగ్గిస్తాయి. సరైన నిష్క్రమణ మార్గాలు లేకపోవడం వల్ల మంటలు చెలరేగిన పుడు భవనం నుండి బయటపడటం కష్టమవుతుంది. సమస్యకు మరో కీలక కోణం ఏమిటంటే, మన దేశంలో అగ్ని భద్రతా నియమాలు ఉన్నప్పటికీ, వాటి అమలులో తీవ్ర లోపాలున్నాయి. నేషనల్ బిల్డింగ్ కోడ్, వివిధ రాష్ట్రాల అగ్నిమాపక సేవల చట్టాలు భవన నిర్మాణంలో భద్రతా ప్రమాణాలైన ఫైర్-రెసిస్టెంట్ మెటీరియల్ వాడకం, అత్యవసర నిష్క్రమణ మార్గాలు, ఫైర్ డిటెక్షన్, అణచివేత వ్యవస్థలు, తప్పనిసరి ఆడిట్‌లు, నిరభ్యంతర ధృవీకరణ పత్రం తప్పనిసరి చేస్తాయి. అయినప్పటికీ వీటి ఆచరణలో అనేక లోపాలున్నాయి. తగినంత మంది శిక్షణ పొందిన ఇన్‌స్పెక్టర్లు లేకపోవడం, నియంత్రణ సంస్థలలో వనరుల కొరత, తనిఖీ అనుమతి ప్రక్రియలో జాప్యం, అవినీతి, భద్రతా నియమాలను ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకోకపోవడం, బాధ్యులను న్యాయస్థానాలకు అప్పగించే ప్రక్రియలో లోపం%ా%నిర్లక్ష్యాన్ని ప్రోత్సహిస్తున్నాయి. అనేక భవనాలు, ముఖ్యంగా పెద్ద నివాస, వాణిజ్య సముదాయాలు కూడా, సరైన అగ్నిమాపక అనుమతులు లేకుండా లేదా కాలం చెల్లిన భద్రతా వ్యవస్థలతో పనిచేస్తున్నాయి. అంతేకాకుండా, అగ్ని భద్రత పట్ల విస్తృతమైన ప్రజా అవగాహన లేకపోవడం, సౌలభ్యం ఖర్చులకు ప్రాధాన్యత ఇచ్చే సంస్కృతి కూడా ఈ సమస్య తీవ్రతరం చేస్తున్నాయి. భవనాలలో నివసించే వారికి, పని చేసే వారికి ప్రాథమిక అగ్ని భద్రతా పద్ధతులు, అత్యవసర నిష్క్రమణ మార్గాలు ఎక్కడ ఉన్నాయో తెలియదు. అగ్నిమాపక పరికరాలు ఎలా వాడాలో అవగాహన ఉండదు. ప్రైవేట్ భవనాలలో అగ్నిమాపక డ్రిల్స్ నిర్వహించడం చాలా అరుదు. ఓవర్‌లోడ్ అయిన ఎలక్ట్రికల్ సాకెట్లు, అడ్డంగా ఉన్న మెట్ల మార్గాలు వంటి చిన్న చిన్న భద్రతా లోపాలను ఒక పెద్ద ప్రమాదం జరిగే వరకు పట్టించుకోని ధోరణి ఎక్కువగా ఉంటుంది. ఈ బహుముఖ సమస్యను పరిష్కరించడానికి పటిష్టమైన, సమగ్ర వ్యూహం అవసరం. దీనికి ప్రభుత్వ నిబద్ధత, కఠినమైన అమలు, మౌలిక సదుపాయాల కల్పన, ప్రజా భాగస్వామ్యం తప్పనిసరి. కేవలం చట్టాలు ఉండటం కాదు. వాటిని అమలు చేసే యంత్రాంగం బలంగా ఉండాలి. వాణిజ్య, నివాస, పారిశ్రామిక, ప్రభుత్వ భవనాలకు తప్పనిసరిగా నిర్ణీత కాల వ్యవధిలో అగ్ని భద్రతా ఆడిట్‌లు నిర్వహించాలి. వీటిని స్వతంత్ర, అర్హత కలిగిన థర్డ్ పార్టీల ద్వారా చేయించాలి. నిబంధనలు పాటించని వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. అవసరమైతే ప్రాంగణాలను సీల్ చేయాలి. ప్రమాదం జరిగితే క్రిమినల్ బాధ్యత వహించేలా చట్టాలు బలంగా ఉండాలి. అనుమతి ప్రక్రియను పారదర్శకంగా, అవినీతి రహితంగా, సాంకేతిక ఆధారితంగా మార్చాలి. రెండవది, అగ్నిమాపక విభాగాన్ని బలోపేతం చేయడానికి గణనీయమైన పెట్టుబడి పెట్టాలి. పట్టణ సవాళ్లకు అనుగుణంగా ఆధునిక పరికరాలు, శిక్షణ పొందిన సిబ్బంది సంఖ్యను పెంచడం, కమ్యూనికేషన్ వ్యవస్థలు మెరుగుపరచడం, నీటి వనరుల లభ్యత (ఫైర్ హైడ్రెంట్లు) వంటివి వారికి తప్పనిసరిగా అందించాలి. పట్టణ ప్రణాళికలోనే అగ్ని భద్రతను ఒక భాగంగా చూడాలి. పాత భవనాలకు ఆధునిక భద్రతా సదుపాయాలను కల్పించడానికి ప్రోత్సాహకాలు ఇచ్చి, క్రమంగా వాటిని తప్పనిసరి చేయాలి. మూడవది, భవనాల యజమానులు, ఆపరేటర్లు, నిర్వాహకులు తమ ప్రాంగణాలలో అగ్ని భద్రతా ప్రమాణాలను పాటించే బాధ్యతను చట్టపరంగా వహించాలి. విద్యుత్ వ్యవస్థలు, అగ్నిమాపక పరికరాలు, అత్యవసర నిష్క్రమణ మార్గాలను క్రమం తప్పకుండా తనిఖీ నిర్వహణ చేయడం విధిగా మారాలి. చివరగా, విస్తృతమైన అవగాహన కార్యక్రమాలు ప్రాథమిక శిక్షణ ద్వారా పౌరులను అగ్ని భద్రతపై చైతన్యపరచాలి. ప్రమాదకర పరిస్థితులను ఎలా గుర్తించాలి. అగ్నిమాపక పరికరాలను ఎలా ఉపయోగించాలి, సురక్షితంగా ఎలా బయటపడాలి వంటి విషయాలపై ప్రజలకు అవగాహన కల్పించాలి. నిబంధనలు పాటించని వారిపై ఫిర్యాదు చేయడానికి సులభ మార్గాలను అందుబాటులో ఉంచడం కూడా పౌర పర్యవేక్షణను పెంచుతుంది. అగ్ని భద్రతకు సంబంధించిన నియమాలు, నిబంధనలు, నిపుణుల సూచనలు అన్నీ అందుబాటులో ఉన్నాయి. కావలసింది ఏమిటంటే, ప్రభుత్వంలో అత్యున్నత స్థాయిల నుండి సాధారణ పౌరుల వరకు అందరిలో నిబద్ధత.

## ఆంజనేయుడిలా అసాధ్యాన్ని సుసాధ్యం చేసే తెగువ అందరిలో రావాలి:త్రీటౌన్ సిఐ శివప్రసాద్



కొత్తగూడెం ఆర్ సి మే 22 (తెలంగాణ పత్రిక ):భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని. రైతు బజార్ వద్ద హనుమాన్ జయంతి సర్వంచ్ సందర్భంగా పాల్గొని మాట్లాడుతూ. ఉన్నతమైన ఆలోచనా విధానం, అసాధ్యాన్ని సుసాధ్యం చేసే తెగువ ఆంజనేయుడదని ఆ స్వామినీ నమ్ముకున్న వారికి ఎలాంటి భయం అవసరం లేదని త్రీటౌన్ సిఐ శివప్రసాద్ అన్నారు. హనుమాన్ జయంతి సందర్భంగా గురువారం ఉదయం రైతు బజార్ వద్ద చత్రపతి శివాజీ మహారాజ్ సేవా సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన హనుమాన్ జయంతి కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అసాధారణ కార్యదక్షత, భయాన్ని, నిరాశ నిస్పృహలను దరిచేరనివ్వని ధీశక్తి ఆంజనేయుడి సొంతం అన్నారు. హనుమాన్ జయంతి సందర్భంగా ఆ శ్రీరామ భక్తుడి ఆశీస్సులతో దేశంలోని ప్రజలందరూ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో ఆనందంగా జీవించాలని కోరుకుంటున్నానని అన్నారు.కమిటీ నిర్వాహకులు సిఐను శాలువాతో సన్మానించించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు రేఖ రాజు, నమ్మి జగదీశ్, సుంకు కనకరాజు, పెద్దిరెడ్డి గోపి, అత్తులూరి అరుణ్, తెలంగాణ సురేష్, సుదర్శన్, నారాయణ సింగ్, ఏమునూరి శివ కృష్ణ, శీలం సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో పారిశుద్ధ్యం మెరుగుకు తక్షణం చర్యలు తీసుకోవాలి

### అదనపు కలెక్టర్ రెవెన్యూ వీరారెడ్డి



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి మే 22 (తెలంగాణ పత్రిక):పల్లెలు పచ్చదనంతో వెలసిల్లెందుకు గ్రామాల్లో పారిశుద్ధ్యం మెరుగుకు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని అదనపు కలెక్టర్ రెవెన్యూ వీరారెడ్డి తెలిపారు.గురువారం కలెక్టర్ కార్యాలయంలోని తన ఛాంబర్ లో పారిశుధ్యం మెరుగుకు చేపట్టవలసిన పలు అంశాలను సంబంధిత అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ... వ్యక్తిగత మరుగుదొడ్లకు, వ్యక్తిగత సోక్ పిట్స్, కమ్యూనిటీ సోకు ఫిట్స్, డ్రైనేజ్ సోక్ పిట్స్ లక్ష్యాలను పూర్తి చేయాలన్నారు.జిల్లాలోని 428 గ్రామపంచాయతీల్లో కమ్యూనిటీ సోక్ పిట్స్ తప్పని సరిగా నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని, ఇప్పటి వరకు 11 మంజూరు చేసినందున ఈ మాసంలో పూర్తిచేయాలన్నారు. జిల్లాలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్లకు కూడా వ్యక్తిగత సోక్ పిట్ లను మంజూరు చేయాలన్నారు. 4997 సోక్ పిట్ లను మంజూరు చేయగా 112 మాత్రమే మంజూరు కావడం జరిగిందన్నారు.స్వచ్ భారత్ మిషన్ క్రింద 12 కమ్యూనిటీ టాయిలెట్ కాంప్లెక్స్ మంజూరు చేశామని సత్వరమే పూర్తి చేయించాలన్నారు.ఎంపీడీఓ లు పంచాయతీ సెక్రటరీ లతో నిర్మాణపనులపై సమీక్షిస్తూ ప్రగతి సాధించాలన్నారు.ఈ సమీక్ష సమావేశంలో జడ్పీ సీఈవో శోభారాణి డిఆర్డిఓ నాగిరెడ్డి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## భాగ్యరెడ్డి వర్మ జయంతిని రాష్ట్ర పండుగగా గుర్తించడం హర్షణీయం

### భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి మే 22 (తెలంగాణ పత్రిక):దళిత వైతాళికుడిగా ప్రసిద్ధి చెందిన భాగ్యరెడ్డి వర్మ జయంతిని తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర పండుగగా గుర్తించడం ఎంతో హర్షణీయం అని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు.గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జయంతి ఉత్సవాల్లో రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరా రెడ్డి తో కలిసి జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఆయన చిత్ర పటానికి పూల మాల వేసి జ్యోతి ప్రజ్వలన చేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహనీయులు శ్రీ భాగ్యరెడ్డివర్మ 137వ జయంతి ఉత్సవములు జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు.దళిత వైతాళికుడుగా ప్రసిద్ధి చెందిన భాగ్యరెడ్డివర్మ (మే 22,1888 ఫిబ్రవరి 18, 1939) సంఘ సంస్కర్త, ఆది ఆంధ్ర సభ స్థాపకుడని, 1906-1933 మధ్య హైదరాబాదు సంస్థానంలో 26 దళిత బాలికల పాఠశాలలను స్థాపించి,వారి అభ్యున్నతికి గట్టి పునాదులు వేశారన్నారు.జగన్మిత్ర మండలి,మన్య సంఘం,సంఘ సంస్కార నాటకమండలి, అహింసా సమాజంలను స్థాపించి హైదరాబాదు ప్రాంతములో సంఘ సంస్కరణలకై ఎంతో కృషి చేశారు.ఇలాంటి సంఘ సంస్కర్త జయంతి మన తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర పండుగగా గుర్తించడం హర్షణీయం అని తెలిపారు.కార్యక్రమంలో భువనగిరి ఆర్డీఓ కృష్ణారెడ్డి, జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి వసంత కుమారి,అన్ని శాఖల జిల్లా అధికారులు,సంఘ నాయకులు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.


## బిఆర్ఎస్ పార్టీ న్యాయవాదుల పక్షపాతి...

### - కొత్తగూడెం న్యాయవాదులతో ముఖాముఖి లో పాల్గొన్న. ఏనుగుల రాకేష్ రెడ్డి..




కొత్తగూడెం ఆర్ సి మే 22 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. కొత్తగూడెం (లీగల్) : బిఆర్ఎస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లీగల్ సెల్ ఆహ్వానం మేరకు బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిఆర్ఎస్ బిఆర్ఎస్ అభ్యర్థి గా పోటీ చేసిన అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి కొత్తగూడెం బార్ అసోసియేషన్ కు విచ్చేశారు. అనంతరం సంకుబాపన అనుదీప్ ఆధ్వర్యంలో జరిగిన న్యాయవాదులతో ముఖాముఖి కార్యక్రమంలో రాకేష్ రెడ్డి, లక్కినేని సత్యనారాయణ, మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో న్యాయవాదుల సంక్షేమానికి బిఆర్ఎస్ పార్టీ కట్టుబడి ఉందని,ముఖ్యంగా న్యాయవాద వృత్తి లో ప్రతిష్ఠను నిలుపుకోవడానికి, వారి ఆరోగ్య భద్రతను, ఆర్థిక స్థిరతను దృష్టిలో ఉంచుకొని అనేక సంక్షేమ పథకాలను తీసుకువచ్చిందని అన్నారు ముఖ్యంగా, న్యాయవాదుల కోసం ప్రత్యేక హెల్త్ కార్డుల అమలు ద్వారా, వైద్య సేవలకు అందుబాటులో కల్పించడమే కాకుండా, కుటుంబ సభ్యుల ఆరోగ్య భద్రతకు మేరుగైన భరోసా ఇచ్చిందని నాటి ముఖ్యమంత్రి కేసిఆర్ ఈ పథకాన్ని ప్రవేశపెట్టి ఇది రాష్ట్రవ్యాప్తంగా వేలాది మంది న్యాయవాదులకు మరియు వారి కుటుంబాలకు ఎంతో ఉపయోగకరంగా మారిందన్నారు. కోవిడ్-19 మహమ్మారి సమయంలో, దేశం మొత్తం లాక్‌డౌన్ లో ఉండగా, న్యాయవాదులు తీవ్ర ఆర్థిక సంక్షోభానికి గురైన సందర్భంలో, నాటి బిఆర్ఎస్ ప్రభుత్వం, నాటి ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రత్యేకంగా స్పందించి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అందరు న్యాయవాదులకు రెండు పర్యాయాలు ఆర్థిక సహకారం అందించారని ఇది అప్పట్లో దేశంలో మరెక్కడా జరుగని విధంగా ఒక మైలురాయిగా నిలిచిందన్నారు. ఈ చర్యలన్నీ న్యాయవాద వృత్తి పట్ల బిఆర్ఎస్ ప్రభుత్వ దృఢమైన పక్షపాతం, నిబద్ధత, గౌరవం అనే దానికి నిదర్శనంగా నిలుస్తున్నాయని గుర్తు చేశారు. న్యాయవాదుల సంక్షేమాన్ని ప్రభుత్వ విధానాల్లో భాగం చేసుకొని, న్యాయవాదులకు వంద కోట్ల రూపాయలతో నిధితో అడ్వకేట్స్ వేల్ఫేర్ ట్రస్టును ఏర్పాటు చేసి వారి అభివృద్ధికి తోడ్పడిన ఏకైక ప్రభుత్వం టబిఆర్ఎస్ ప్రభుత్వం అని ధైర్యంగా చెప్పవచ్చు అని అన్నారు. ఈ నేపథ్యంలో,న్యాయవాద సంఘాలు,న్యాయవాదులు, ఈ సేవలను గుర్తుంచుకొని, బిఆర్ఎస్ పార్టీ చేసిన సేవలకు గుర్తింపు ఇవ్వాల్సిన అవసరం ఉందని న్యాయవాదుల మద్దతు బిఆర్ఎస్ కు అందించాలని న్యాయవాదులను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ, ఉపాధ్యక్షులు జనపరెడ్డి గోపి కృష్ణ, బిఆర్ఎస్ లీగల్ సెల్ సినియర్ న్యాయవాదులు వై.బాబురావు, తోగరు రాజశేఖర్, యస్.విజయ భాస్కర్ రెడ్డి, బార్ అసోసియేషన్ సినియర్ న్యాయవాదులు ఆర్.విజయ్ కుమార్, వి.నాగిరెడ్డి, వి.కోటం రాజు, జే.పద్మనాభరావు, జీ.రాంమూర్తీ, అంబటి రమేష్, మహమ్మద్ సాదిక్ పాషా, యర్ర కామేష్, బండ్ల రాజశేఖర్, డి. రాజేందర్, బిఆర్ఎస్ లీగల్ సెల్ భాధ్యులు సంకుబాపన అనుదీప్, సామంత్, దేవేంద్ర వర ప్రసాద్, అంకుష్ పాష, మునికోటి రాకేష్, లావుడ్య రమేష్, థరవత్ ముజిబ్ ఉల్లా, మహేష్ ఆనంద్, మహిళా న్యాయవాదులు ఆడపాల మహాలక్ష్మి, కాకాటి నీలివేణి, జ్యోతి విశ్వకర్మ, అరుణ లత, బేబి షామిలి, ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకై ఉద్యోగులు మరియు ప్రయాణికులు తమవంతు కృషి చేయాలీ



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) మే 22:నిజామాబాదు రైల్వే స్టేషన్ లో ప్రారంభ మైన ప్రపంచ పర్యావరణ అవగాహన దినోత్సవ కార్యక్రమాలు.ప్రపంచం పర్యావరణ పై అవగాహనా దినోత్సవకార్యక్రమ లలో భాగంగా దక్షిణ మధ్య రైల్వే హైదరాబాద్ డివిజన్ లో ని నిజామాబాదు రైల్వే స్టేషన్ లో వైద్యధికారిని దీప ఆధ్వర్యంలో లో ప్రారంభ మయ్యాయి. ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణకై ఉద్యోగులు మరియు ప్రయాణికులు తమవంతు కృషి చేయాలని కోరారు. మొదటిరోజు కార్యక్రమాలలో పర్యావరణ ప్రాముఖ్యత పై రైల్వే ఉద్యోగులకు మరియు ప్రయాణికుల అవగాహన నిమిత్తం సంతకాల సేకరణ, సెల్ఫీ బూత్, ర్యాలీ, పర్యావరణ పరిరక్షణకై తాము కృషి చేస్తాము అని రైల్వే ఉద్యోగులు, మరియు ప్రయాణికులు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమాలు ఈ నెల 22 వతేదీ నుండి జూన్ 5 వ తేదీ వరకు కొనసాగుతాయి అని నిజామాబాదు రైల్వే స్టేషన్ హెల్త్ ఇన్స్పెక్టర్ శ్రీ ప్రేమ సాగర్ పేర్కొన్నారు. మొదటి రోజు ప్రారంభ కార్యక్రమం లో వైద్యాధికారి దీప, స్టేషన్ మేనేజర్ సదా శివుడు, కమర్షియల్ ఇన్స్పెక్టర్ లక్ష్మణ్, సీనియర్ సెక్షన్ ఇంజనీర్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల నమోదు శాతాన్ని పెంచాలి



గుండాల, తెలంగాణ పత్రిక: ప్రభుత్వ పాఠశాలలో నమోదు శాతాన్ని పెంచి నాణ్యమైన విద్య అందించాలని తద్వారా ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం అవుతాయని మండల విద్యాధికారి మన్నె అగ్గి రాములు అన్నారు. విద్యాశాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఉపాధ్యాయులకు ఐదు రోజుల శిక్షణా కార్యక్రమంలో భాగంగా మూడోరోజు గణిత శాస్త్రం పై నిర్వహించిన శిక్షణలో మాట్లాడారు.ఉపాధ్యాయులు బోధన విధానాన్ని మరింత మెరుగుపరచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గుండాల మండల సిఆర్పిలు దేవన బోయిన లింగయ్య, బసవ .లింగం ఆర్పీలు ఇట్టబోయిన నరేష్ కుమార్, ఆవుల మచ్చ గిరి, ఎమ్మార్సీ సిబ్బంది నరేష్,, ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## హిందూ ఏక్తాయాత్రకు భారీగా తరలి వెళ్లిన ప్రజానీకం




గంభీరావుపేట తెలంగాణ పత్రిక మే 22 :రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల బిజెపి మండల అధ్యక్షులు కోడె రమేష్ ఆధ్వర్యంలో కరీంనగర్ లో జరగబోయే హిందూ ఏక్తయాత్రకు భారీగా తరలి వెళ్లారు ఏక్తాయాత్రను ఉద్దేశించి రమేష్ మాట్లాడుతూ కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం హిందూ ఏక్తాయాత్ర నిర్వహిస్తారు ఈ హిందూ ఏక్తాయాత్రకు దేశంలో హిందువులపై జరుగుతున్నటువంటి దాడులను దృష్టిలో పెట్టుకొని బండి సంజయ్ కొన్ని సంవత్సరాల నుండి ప్రతి హనుమాన్ జయంతి రోజున కరీంనగర్ లో పెద్ద ఎత్తున హిందువుల ఐక్యత కొరకు హిందూ ఏక్తా యాత్ర నిర్వహిస్తున్నారు ఈ యాత్రలో కరీంనగర్ పార్లమెంటు పరిధిలో ఉన్నటువంటి ప్రజలే కాకుండా తెలంగాణ నలుమూలల నుండి పెద్ద ఎత్తున హాజరవుతూ ఉంటారు పార్టీలకతీతంగా కులాలకు అతీతంగా హిందువులందరం ఐక్యంగా ఉండాలని ఉద్దేశంతో ఈరోజు మండలం నుండి పెద్ద ఎత్తున తరలి వెళ్లడం జరుగుతుందని రమేష్ అన్నారు

## జొన్న కొనుగోళ్లను వేగవంతం చేయండి. మార్క్ఫెడ్ డిఎం ప్రవీణ్ రెడ్డి



బోథ్, మే 22,తెలంగాణ పత్రిక:బోథ్ మార్కెట్ యార్డ్ లో జొన్న కొనుగోళ్లను మార్క్ ఫెడ్ డిఎం ప్రవీణ్ రెడ్డి బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బొడ్డు గంగారెడ్డి తో కలిసి పరిశీలించారు.ప్రస్తుతవాతావరణ పరిస్థితుల దృష్ట్యా జొన్న కొనుగోళ్లను వేగవంతం చేయాలనీ సొసైటి సిబ్బంది కి సూచించారు.ఈ నెల చివరి వరకు కొనుగోళ్లు జరుగుతాయాని రైతులు పండించిన పంటను ఈ నెల చివరి వరకు మార్కెట్ కి తీసుకొచ్చి మద్దతు ధర పొందాలని తెలిపారు. ఈ సందర్భంగా మార్కెట్ కు పంటను అమ్ముకోవడానికి వచ్చే రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వారి ఆకలి తీరుస్తున్న మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గొర్ల రాజు యాదవ్ ను అభినందించారు.ఈ కార్యక్రమం లో సొసైటీ సిబ్బంది, రైతులు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## ఆంజనేయ జయంతిని పురస్కరించుకుని ప్రత్యేక పూజలు

వనపర్తి పెబ్బేరు మే 22 తెలంగాణ పత్రిక: పెబ్బేరు మండల పరిధిలో సూగూరు గ్రామంలో శ్రీ కోదండ రామాలయ ఆవరణంలో గల శ్రీ ఆంజనేయ స్వామి వారి గుడి యందు శ్రీరామ భంటు అయిన ఆంజనేయ జయంతిని పురస్కరించుకుని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం భక్తులకు దర్శనం, తీర్థ ప్రసాదాలు వితరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమాలలో పూజారి కౌండిన్య శర్మ, శ్రీవారి సేవకులు సితార వెంకటేశ్వర్లు, శ్రీనివాసులు, మాధవుడు, వెంకటేశ్ సాగర్, వేణుగోపాలు, బార్గవ్, బుచ్చన్న, మహిళ భక్తులలు తదితరులు పాల్గొన్నారు.



## ప్రభాకర్ రెడ్డి కుమార్తె వివాహ వేడుకల్లో పాల్గొన్న రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల



కొత్తగూడెం ఆర్ సి మే 22( తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. పాల్వంచ మండలం పరిధిలోని జగన్నాధపురం కాంగ్రెస్ నాయకులు,పెండ్లి ప్రభాకర్ రెడ్డి, కుమార్తె,రిషితా రెడ్డి,ఉపేందర్ రెడ్డిలలి వివాహ వేడుకల్లో,రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు,పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఎర్రం శెట్టి ముత్తయ్య, కొండం వెంకన్న, బాలినేని నాగేశ్వరరావు, బాదర్ల జోషి, బాలాజీ, వై వెంకటేశ్వర్లు (రిటైర్డ్ ఏ డి ఈ ), కాపా శ్రీను, కందుకూరి రాము, పులి సత్యనారాయణ, ఉండేటి శాంతి వర్ధన్, పరిమి శివ తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ జయంతి సందర్భంగా పాల్వంచ లోని పలు దేవాలయాల్లో జరిగిన పూజల్లో పాల్గొన్న రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డెరెకర్ కొత్వాల



కొత్తగూడెం ఆర్ సి మే 22 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. పాల్వంచ పట్టణంలోని పలు దేవాలయాల్లో జరిపిన పూజల్లో రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, పాల్గొని పూజలు చేశారు. అయ్యప్ప స్వామి దేవాలయం ప్రాంగణంలోని అభయాంజనేయ స్వామి దేవాలయంలో పూజారి బృందావనం నరసింహమూర్తి, ఆధ్వర్యంలో జరిగిన,ఆకు పూజ, కార్యక్రమంలో,కొత్వాల, పాల్గొన్నారు. పాత పాల్వంచలోని ఆంజనేయ స్వామి దేవాలయంలో జరిగిన పూజల్లో,కొత్వాల, పాల్గొని పూజలు చేశారు. ఈ సందర్భంగా జరిగిన అన్నదానాల్లో,కొత్వాల, పాల్గొన్నారు. ఈ కార్యక్రమాల్లో వందలాదిమంది భక్తులు పూజలు చేశారు, కాంగ్రెస్ నాయకులు కందుకూరి రాము, పులి సత్యనారాయణ, ఉండేటి శాంతి వర్ధన్, సుంకర వీరభద్రం తదితరులు పాల్గొన్నారు .

## నాటు సారాని పట్టుకున్న ఎక్సైజ్ పోలీసులు



పినపాక, మే 22(తెలంగాణ పత్రిక): పినపాక మండలం జానంపేట గ్రామ శివారులో వాహన తనిఖీలు నిర్వహించు చుండగా ఒక వ్యక్తి అనుమానా స్పదంగా రావడం గమనించి, అతనిని ఆపి తనిఖీ చేయగా, అతని వద్ద (08) లీటర్ల నాటు సారా పట్టుబడినది. అతనిని విచారించగా, అతని పేరు భూక్య రామారావు అని,అతను పినపాక మండలం దుగినేపల్లి గ్రామస్తుడని తెలిపారు. అతనిని అదుపులోకి తీసుకొని, నాటు సారా ని మరియు నాటు సారా రవాణా కి ఉపయోగించిన ద్విచక్ర వాహనం ని స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేయబడినది. మణుగూరు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో ఎవరైనా నాటుసారా తయారు చేసినా, విక్రయించినా మరియు నాటుసారా తయారీకి ఉపయోగించే బెల్లం, పటిక అమ్మినా, సరఫరా చేసినా కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటాము. ఎవరు చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడకూడదని తెలియజేయుచున్నాము. ఉదయం నిర్వహించిన తనిఖీలలో సిఐ రాజిరెడ్డి, కానిస్టేబుల్ లు శ్రీను, ఆంజనేయులు, సతీష్ మరియు ప్రసన్న కుమార్ లు పాల్గొన్నారు.

## ఈ నెల 23 న మహాత్మా బసవేశ్వర విగ్రహ ఆవిష్కరణనీ విజయవంతం చేయాలి:సంగారెడ్డి కాంసెన్సీ

(తెలంగాణ పత్రిక) మే 22: జహీరాబాద్ లో ఈ నెల 23 న జరగబోయే విశ్వగురు మహాత్మా బసవేశ్వర విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి జిల్లా అధ్యక్ష, కార్యవర్గానికి ఆహ్వానించిన రాష్ట్రీయ బసవదల్ అధ్యక్షుడు శంకర్ పాటిల్, జహీరాబాద్ సమాజ బాధ్యులు అగురి శివరాజ్ సంగారెడి జిల్లా సమాజానికి ఆహ్వానించారు. ఆహ్వానించిన మేరకు జిల్లా సమాజం నుండి పెద్ద ఎత్తున తరలి వస్తామని జిల్లా అధ్యక్షులు ఇప్పపల్లి నర్సిములు , సమాజ పెద్దలు తెలిపారు. మురలి కృష్ణ ఆలయం లో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు సులుగంటి సిద్దేశ్వర్, కార్యనిర్వాహక అధ్యక్షులు పట్లోళ్ళ చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి కొంక రాజేశ్వర్ , సులుగంటి సత్యవ్రత్ , రిటైర్డ్ శివప్రసాద్ , గండిగే రాజు, పారామిలటరీ సంగమేశ్వర్, యువజన అధ్యక్షులు బుగ్గన్న గారి మల్లికార్జున్, ప్రధాన కార్యదర్శి నవీన్ రామోజీ, నాగరాజు, పోలీస్ ప్రవీణ్ పాటిల్, డైరెక్టర్ శివకుమార్, నీలకంఠం, సదాశివుడు శివకుమార్ స్వామి, నవీన్ , నగేష్, సంగమేశ్వర్, తదితరులు పాల్గొన్నారు. ?



# కన్నుల పండగగా శ్రీశ్రీశ్రీ శ్రీ సీతారాముల కళ్యాణ మహొాత్సవం



మందమర్రి టౌన్ మే 22 (తెలంగాణ పత్రిక):పంచముఖి ఆంజనేయ స్వామి దేవాలయ హనుమాన్ జయంతిని పురస్కరించుకొని, మందమర్రి పట్టణంలోని శ్రీ పంచముఖి హనుమాన్ దేవాలయం రజతొత్సవ వేడుకలను త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్న జీయర్ స్వామి పర్యవేక్షణలో శ్రీ సీతారాముల కళ్యాణ మహొత్సవ వేడుకలు ఘనంగా జరిపించారు. ఈ వేడుకలను తిలకించేందుకు హాజరైన భక్తులు పూజా కార్యక్రమాలను అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఆరు రోజులుగా కొనసాగుతున్న మహా పూర్ణాహుతి సంపూర్ణం చేశారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు కృష్ణ కాంత్ చార్యుల నేతృత్వంలో రజతోత్సవ వేడుకలలో భాగంగా శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్న జీయర్ స్వామి, శ్రీశ్రీశ్రీ దేవానంద రామానుజ స్వామి 108 అనుభవజ్ఞులైన వేద పండితుల మంత్రోచ్ఛరణల నడుమ శ్రీ సీతారాముల పట్టాభిషేకం కల్యాణ మహొత్సవ ఘట్టాలను కనుల పండుగలా నిర్వహించారు. కళ్యాణ వేడుకలను 5 వేలకు పైగా భక్తులు తిలకించారు. అనంతరం అన్నదాన ప్రసాదాన్ని స్వీకరించి ఆ సీతా రామాంజనేయ కృపకు పాత్రులైనారు. ఈ కార్యక్రమంలో యాజ్ఞికులు సముద్రాల శ్రీనివాస చార్యులు, అనంతచారీ, కుమారాచార్యులు, డింగరి కృష్ణ చైతన్య చార్యులు, శ్రీకాంతా చార్యులు, నవీన్ చార్యులు, నరసింహ చార్యులు, సింగరేణి డైరెక్టర్ ఈఅండ్ఎం, సోలార్ ఎనర్జీ డైరెక్టర్లు, ఏరియా జనరల్ మేనేజర్ జి దేవేందర్ దంపతులు, ఆలయ ధర్మకర్త కీర్తిశేషులు కల్వకుంట్ల సురేందర్ రావు కుటుంబ సభ్యులు, సీఐ శశిధర్ రెడ్డి ఎస్సై రాజశేఖర్ ఆలయ కమిటీ సభ్యులు శంకర్రావు, నల్వల సమ్మయ్య యాదవ్, హనుమాన్ దీక్ష స్వాములు, మహిళా సేవా సభ్యులు పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాల తో రైతులను మోసం చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటాం:సిఐ సాయి రమణ



నర్సంపేట మే 22 (తెలంగాణ పత్రిక): దుగ్గొండి మండలంలో పురుగు మందులు విత్తనాల షాపులలో ,నకిలీ విత్తనాలు రైతులకు అమ్ముతున్నారా అని తనిఖీ చేసిన డివిజన్ వ్యవసాయ అధికారి దామోదర్ దుగ్గొండి సిఐ సాయి రమణ దుగ్గొండి మండలంలోని విత్తనాల షాపులను దుగ్గొండి సీఐ సాయి రమణ నర్సంపేట వ్యవసాయ అధికారి దామోదర్ ఆధ్వర్యంలో ఉమ్మడిగా తనిఖీలు చేయడం జరిగినది. ఎరువుల దుకాణాల యజమానులకు ఎలాంటి నకిలీ విత్తనాలు, పత్తి గింజలు మీరు పగింజలు మొక్కజొన్నలు పెసర్లు రైతులకు సంబంధించిన విత్తనాలు నకిలీవి అమ్మినచో రైతుల మోసం చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడును అని హెచ్చరించడం జరిగినది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వానకాలం పంటల సాగుకై నకిలీ విత్తనాలు రైతులను మోసం చేసే కంపెనీలు వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకుంటామని నకిలీ విత్తనాలు ఎరువులు విక్రయించే వ్యాపారులపై కఠిన చర్యలు తప్పవని అన్నారు. అలాగే రైతులు కూడా విత్తన ప్యాకెట్లు కొనేటప్పుడు తప్పకుండాప్యాకెట్లు పంటకాలం ముగిసేంతవరకు భద్రపరచుకోవాలని సూచించారు.అగ్రికల్చర్ డిపార్ట్మెంట్ పోలీస్ డిపార్ట్మెంట్ ఉమ్మడి తనిఖీలలో దుగ్గండి ఎస్ఐ నీలోజు వెంకటేశ్వర్లు, నర్సంపేట వ్యవసాయ అధికారి క్రిష్ణ కుమార్, దుగ్గొండి మండల వ్యవసాయ అధికారి కోరిక మాధవి, చెన్నారావుపేట్ మండల వ్యవసాయ అధికారి గోపాల్ రెడ్డి, దుగ్గొండి ఏఈఓ వైజయంతి, దుగ్గొండి పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## 26 నుండి సర్వేయర్లకు శిక్షణ తరగతులు

### : జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్



భద్రాద్రి కొత్తగూడెం క్రైమ్ 22మే ( తెలంగాణ పత్రిక) భూభారతి చట్టంలో రిజిస్ట్రేషన్ల ప్రక్రియకు భూమి సర్వే చేయడం కోసం లైసెన్సు సర్వేయర్లుగా ఎంపికైన వారికి ఈనెల 26 నుండి జూలై 26 వరకు శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. కొత్తగూడెం మైనింగ్ కళాశాలలో లైసెన్స్ సర్వేయర్ల శిక్షణ కోసం జరుగుతున్న ఏర్పాట్లను గురువారం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన కళాశాలలో తరగతి గదులు, డ్రాయింగ్ రూమ్ లు పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 426 అభ్యర్థులకు 50 రోజుల పని దినాలలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ శిక్షణలో భాగంగా అభ్యర్థులకు ఉదయం 9 గంటలకు క్షేత్రస్థాయిలో శిక్షణ మరియు 10 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు థియరీ మరియు ప్రాక్టికల్స్ నిర్వహించడం జరుగుతుందన్నారు. శిక్షణ కోసం అవసరమైన ప్రొజెక్టర్లు, బోర్డులు తదితర అన్ని పరికరాలు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. భూభారతి చట్టం అమలులో సర్వేయర్ల పాత్ర కీలకమని కాబట్టి శిక్షణ తరగతులలో అభ్యర్థులకు భూభారతి చట్టంపై పూర్తి అవగాహన కల్పించాలన్నారు. ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట ఉమ్మడి ఖమ్మం జిల్లా మైనింగ్ కళాశాలల ఏడి శ్రీనివాస్, డిప్యూటీ ఇన్స్పెక్టర్ డి.శ్రీనివాస్ మరియు మైనింగ్ కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి చదరంగం పోటీలకు ఎంపికైన జీనియస్ చెస్ క్రీడాకారులు

### -క్రీడాకారులనుఅభినందించిన మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్పాయ్



కరీంనగర్ టౌన్,మే22 (తెలంగాణ పత్రిక):హైదరాబాదులోని లాల్ బహదూర్ స్టేడియంలో ఈనెల 23 నుండి 25 వరకు జరగనున్న రాష్ట్రస్థాయి చదరంగ పోటీలకు ఎంపికైన కరీంనగర్ జీనియస్ చెస్ క్రీడాకారులు బాలుర విభాగం, ఉమాంగ్ సోనీ, దేవేంద్ర సింగ్, శ్రీ వాస్తవ్ , శ్రీహన్, బాలికల విభాగం, శ్రీహంసిని, తాన్వి లను గురువారం రోజున కరీంనగర్ మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్పేయ్ అభినందించారు. ఈ సందర్భంగా జీనియస్ చెస్ అకాడమీ వ్యవస్థాపకులు కంకటి కనకయ్య మాట్లాడుతూ ఈనెల 11 గోదావరిఖనిలో జరిగిన అండర్ 9 చరంగం పోటీలో జీనియస్ చెస్ అకాడమీ క్రీడాకారులు బాలుర విభాగంలో ఉమాంగ్ సోనీ, దేవేంద్ర సింగ్ శ్రీ వాస్తవ్ , శ్రీహన్ బాలికల విభాగం మొదటి స్థానం శ్రీ హంసిని రెండవ స్థానం తాన్వి ఎంపికయ్యారని తెలిపారు. రాష్ట్రస్థాయి చదరంగా పోటీలకు ఎంపికైన క్రీడాకారులు ఈనెల 23 నుండి 25 వరకు హైదరాబాదులోని లాల్ బహుదూర్ స్టేడియంలో జరిగే పోటీలలో పాల్గొననున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జీనియస్ చెస్ అకాడమీ కోఆర్డినేటర్ సృజన్, డైరెక్టర్ సీనియర్ కోచ్ కంకటి అనుప్ కుమార్ ,అకాడమీ బాధ్యులు అభిరామ్,రేవిక్ ,అరుణ్ ,నితిన్ ప్రభు, చంద్ర ,శ్రీనిజ ,స్వాతి, వరుణ్ క్రీడాకారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## వ్యవసాయ ఆధారిత పరిశ్రమలకు ప్రత్యేక పథకాలు



### - యూనియన్ బ్యాంక్ రీజినల్ హెడ్ గంటి.కమలాకర్

నర్సంపేట మే 22 (తెలంగాణ పత్రిక): వ్యవసాయ ఆధారిత పరిశ్రమలకు ప్రత్యేక రుణ పథకాలు అందజేయనున్నట్లు యూనియన్ బ్యాంక్ రీజినల్ హెడ్ గంటి. కమలాకర్ తెలిపారు.యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వ్యవసాయ రంగ అభివృద్ధిని లక్ష్యంగా చేసుకొని "అగ్రికల్చర్ రైజ్" పేరిట రాష్ట్ర వ్యాప్తంగా ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఈ కార్యక్రమంలో భాగంగా వరి మిల్లులు, తడి పొడి ప్రాసెసింగ్ యూనిట్లు, కోల్డ్ స్టోరేజ్‌లు, గ్రేడింగ్, ప్యాకింగ్ ఇతర వ్యవసాయ ఆధారిత చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు తక్కువ వడ్డీ రేటుతో ప్రత్యేక రుణాలు మంజూరు చేయబోతున్నది. ఈ నేపథ్యంలో నర్సంపేట యూనియన్ బ్యాంకు మేనేజర్ జీ బాలాజీ ఆధ్వర్యంలో మిల్లర్ల సంఘ భాద్యులతో, వర్తక సంఘాలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా యూనియన్ బ్యాంక్ అధికారులు మాట్లాడుతూ "వ్యవసాయ రంగానికి విలువ జోడించే పరిశ్రమల ప్రోత్సాహంతో రైతులకు మెరుగైన ధరలూ, ఉపాధి అవకాశాలూ అందుతాయన్నారు. ఈ క్రమంలోనే రుణాల ప్రక్రియను వేగవంతం చేసి, సులభంగా రుణాలు అందుబాటులోకి తెస్తున్నట్లు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రీజినల్ హెడ్ గంటి. కమలాకర్, డిప్యూటీ రీజినల్ హెడ్ మహేష్, బ్రాంచ్ మేనేజర్ జీ.బాలాజీ, ఫీల్డ్ ఆఫీసర్ శుశాంత్, రైస్ మిల్లర్ల అసోసియేషన్ అధ్యక్షులు గోనెల రవీందర్, ఇరుకు కొటేశ్వర్, కిరాణా వర్తక సంఘం అధ్యక్షులు దాసరి నర్సింహ రెడ్డి,బ్యాంక్ మిత్ర అడ్డగట్ల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్



మల్లాపూర్ మే 22 (తెలంగాణ పత్రిక):మల్లాపూర్ మండల కేంద్రంలోని రైతు వేదికలో 12,56000/- పన్నెండు లక్షల యాభై ఆరువేళ రూపాయల విలువగల 45 సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల బీ ఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రజా ప్రతినిధులు యువకులు పాల్గొన్నారు

## ఘనంగా భాగ్యరెడ్డి వర్మ జయంతి వేడుకలు



కరీంనగర్ తెలంగాణ పత్రిక మే 22 : దళితుల అభ్యున్నతికి విశేషంగా కృషి చేసిన ఎం.భాగ్యరెడ్డి వర్మ జయంతి వేడుకలను గురువారం కరీంనగర్లో ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ మాతా శిశు సంరక్షణ కేంద్రం వద్దగల భాగ్యరెడ్డి వర్మ విగ్రహానికి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దళితుల అభ్యున్నతికి, దళిత మహిళల విద్య, అభివృద్ధి కోసం భాగ్యరెడ్డి వర్మ ఎనలేని కృషి చేశారని గుర్తు చేశారు. భాగ్యరెడ్డి వర్మ 1906-1933 మధ్య హైదరాబాదు సంస్థానంలో 26 దళిత బాలికల పాఠశాలలను స్థాపించి, వారి అభ్యున్నతికి గట్టి పునాదులు వేశారని కొనియాడారు. భాగ్యరెడ్డి వర్మ జయంతిని అధికారికంగా నిర్వహించుకోవడం ఆనందంగా ఉందన్నారు. మహనీయులను గౌరవించుకోవడంతో పాటు వారి స్ఫూర్తితో సమాజ హితం కోసం ముందుకు సాగేందుకు ఈ వేడుకలు దోహదపడతాయని అన్నారు. భాగ్యరెడ్డి వర్మ అడుగుజాడల్లో నడుస్తూ, ఆయన ఆశయాల సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ డివిజనల్ అధికారి మహేశ్వర్, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి పవన్ కుమార్, వివిధ శాఖల అధికారులు, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## ఎలక్ట్రిసిటీ పోల్స్ - స్ట్రీట్ లైట్లు పరిశీలించిన ఏఈ శ్రీనివాస్





మందమర్రి టౌన్ మే 22 (తెలంగాణ పత్రిక):చెన్నూర్ శాసనసభ్యులు వివేక్ వెంకటస్వామి గత రెండు రోజుల క్రితం శ్రీపతి నగర్ లో పర్యటించిన సందర్భంగా వార్డు ప్రజలు కరెంట్ ఫోల్స్,వీది దీపాలు కరెంటు సమస్య ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వెళ్లడం జరిగింది. వెంటనే వివేక్ వెంకటస్వామి స్పందించి ఎలక్ట్రికల్ ఏఈ శ్రీనివాస్ ని ఆదేశించిన సందర్భంలో శ్రీపతి నగర్ లో ఏ ఈ శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ వార్డు సభ్యులు శ్రీపతి నగర్ లో పర్యటించి ప్రజల వద్దకు వెళ్లి కరెంటు సమస్యలను తెలుసుకొని కరెంట్ పోల్స్ స్ట్రీట్ లైట్స్ ఎన్ని అవసరం ఉ ంటుందో తెలుసుకొని తొందరలోనే పనులు జరిగే విధంగా చూస్తానని ఏఈ శ్రీనివాస్ తెలిపారు కాంగ్రెస్ పార్టీ వార్డు సభ్యులు, పైడిమర్ల నర్సింగ్, మంద తిరుమల్ రెడ్డి, ఎద్దు వెంకటాద్రి, భోగి వెంకటేశ్వర్లు, కుండే రామకృష్ణ, రామస్వామి, సోమయ్య, పాల్గొన్నారు

## కొండగట్టు ప్రసిద్ధి పుణ్యక్షేత్రమైన ఆలయంలో అంజన్న జయంతి ఉత్సవాలు

కొడిమ్యాల మే 22: తెలంగాణ పత్రిక. కొండగట్టులో హనుమాన్ జయంతి ఉత్సవాలు ఉదయం ఆలయ అర్చకులు ఉత్సవ మూర్తులను యాగశాలలో ప్రతిష్టించి ప్రత్యేక పూజా నిర్వహించారు.అనంతరం ఆంజనేయ స్వామి వారికి ప్రత్యేకంగా పూజలు నిర్వహించి కళాకారులతో పాటుగా భక్తులు, ఆలయ సిబ్బంది భక్తి పారవశ్యంతో నృత్యాలు ఆకట్టుకున్నాయి. ఇతర రాష్ట్రాల నుండి వివిధ జిల్లాల నుండి పెద్ద ఎత్తున భక్తులు తరలి రావడంతో కొండపై కాషాయ రంగులు ఆంజనేయ స్వామి దీక్ష పరులు భక్తులు శ్రీ రామ జయరామ జయజయ రామ అంటూ చేసిన నినాదాలతో ఆలయ పరిసరాలు మారూ మోగాయి. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో శ్రీకాంత్ రావు, ఉత్సవ కమిటీ చైర్మన్ ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, భక్త జనులు దీక్షా స్వాములు మహిళలు భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



## హనుమాన్ జయంతిని పురస్కరించుకుని ప్రత్యేక పూజలు



గంభీరావుపేట తెలంగాణ పత్రిక మే 22:రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంతోపాటు వివిధ గ్రామాలలో ఆంజనేయ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి మండల కేంద్రంలోని రాచర్ల పార్థ సారథి శర్మ ఆధ్వర్యంలో రావిచెట్టి ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు ఉదయం నుండే శ్రీరామ బంటు శ్రీ ఆంజనేయస్వామి ఆలయాలకు పూల అలంకరణ చేశారు జయంతి సందర్భంగా భక్తులు పెద్ద ఎత్తున ఆంజనేయుని దర్శించుకుని వారి మొక్కులు చెల్లించుకుంటూ వారు కోరుకున్న కోరికలు నెరవేర్చేల ఆంజనేయుని వేడుకున్నారు అన్ని ఆంజనేయ దేవాలయాలు భక్తులతో కిటకిట లాడుతూ కనబడ్డాయి

## ధాన్యం కొనుగోలు సమస్యల పరిష్కారానికి టోల్ ఫ్రీ 18004253424 కాల్ చేయండి : కలెక్టర్ డాక్టర్ సత్య శారద




వరంగల్, జిల్లా మే 22 (తెలంగాణ పత్రిక) జిల్లాలో ధాన్యం కోనుగొలు చేసే సమయంలో ఉత్పన్నమయ్యే సమస్యల పరిష్కారానికి కాల్ సెంటర్ ను ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద నేడోక ప్రకటనలో తెలిపారు.ధాన్యం కొనుగొలు ప్రక్రియ, ధాన్యం సేకరణ, రవాణా, మద్దతు ధర, సమాచారం కోసం, ఇతర ఫిర్యాదులు, ఇబ్బందుల పరిష్కారానికి రైతులు తమ సమస్యలను టోల్ ఫ్రీ నెం.1800425 3424 నెంబర్ కు ఫోన్ చేయవచ్చని తెలిపారు. దాన్యం కొనుగోలు ప్రక్రియ, రవాణా వంటి అంశాల్లో సమస్య ఉత్పన్నమైతే వెంటనే ఫిర్యాదు చేయాలని కలెక్టర్ తెలిపారు. రైతులు ఈ కాల్ సెంటర్ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాల పరిశీలన



గుండాల, తెలంగాణ పత్రిక: మండలంలోని పెద్దపడిశాల, అంబాల, సీతారాంపురం, కొమ్మాయిపల్లి గ్రామాల్లో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను గురువారం తహశీల్దార్ ఎస్. హరిక్రిష్ణ పరిశీలించారు. ఈ సందర్భంగా ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలని నిర్వాహకులను ఆదేశించారు. అనంతరం సంబంధిత రిజిస్టర్ లను పరిశీలించి సలహాలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శ్రీనివాసులు, ఏపిఎం ఎం. అంజయ్య ఐకెపి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## హిందూ ఏక్తా యాత్ర ర్యాలీకి పటిష్ట బందోబస్తు

### - కరీంనగర్ పోలీసు కమిషనర్ గౌష్ ఆలం



కరీంనగర్ టౌన్,మే22(తెలంగాణ పత్రిక) హనుమాన్ జయంతిని పురస్కరించుకొని గురువారంనాడు కరీంనగర్ నగరంలో నిర్వహించనున్న హిందూ ఏక్తా యాత్ర ర్యాలీ కోసం పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు కరీంనగర్ పోలీసు కమిషనర్ గౌష్ ఆలం తెలిపారు. ఈ సందర్భంగా ర్యాలీ విధుల్లో పాల్గొనే పోలీసు అధికారులకు ఆయన బ్రీఫింగ్ నిర్వహించారు. సుమారు 400 మంది పోలీసు అధికారులు బందోబస్తు విధుల్లో పాల్గొంటున్నారని ఆయన పేర్కొన్నారు. సున్నితమైన ప్రాంతాల్లో స్టాటిక్ ఫోర్స్, స్ట్రైకింగ్ ఫోర్స్, రూఫ్‌టాప్ నిఘా, మొబైల్ పెట్రోలింగ్ పార్టీలు వంటి పలు రకాలవిధులనుకేటాయించినట్లు కమిషనర్ తెలిపారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా అవసరమైన అన్ని చోట్ల దారి మళ్లింపు చర్యలు చేపట్టినట్లు వివరించారు. హిందూ ఏక్తా యాత్ర శోభాయాత్రకు సంబంధించి పోలీసు శాఖ తరపున అవసరమైన అన్ని భద్రతా చర్యలు చేపట్టినట్లు కరీంనగర్ పోలీసు కమిషనర్ గౌష్ ఆలం స్పష్టం చేశారు.



# భాగ్యరెడ్డి వర్మ సేవలు చిరస్మరణీయం

### జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్



భద్రాద్రి కొత్తగూడెం క్రైమ్ 22 మే( తెలంగాణ పత్రిక):దళిత వైతాళికులు, సంఘ సంస్కర్త ఎం.వి.భాగ్యరెడ్డి వర్మ చేసిన సేవలు చిరస్మరణీయమని, ఆయన జీవితం భావితరాలకు ఆదర్శం అని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ కొనియాడారు. షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో గురువారం ఐ డి ఓ సి కార్యాలయంలోని సమావేశ మందిరంలో సంఘసంస్కర్త ఎం.వి.భాగ్యరెడ్డి వర్మ 137 వ జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్ తో కలిసి భాగ్యరెడ్డి వర్మ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. భాగ్యరెడ్డి వర్మ హైదరాబాద్ కేంద్రంగా దళిత ఉద్యమానికి దారి చూపిన ఉద్యమకారుడు, హక్కుల కార్యకర్త అన్నారు. దళిత పాఠశాలలు స్థాపించి బాల్య వివాహాలు, అంటరానితనం వంటి దురాచారాలపై ఉద్యమించారన్నారని ప్రశంసించారు. అహింస సమాజాన్ని స్థాపించి సంఘ సంస్కరణలకు, దళితుల అభ్యున్నతికి గట్టి పునాది వేశారన్నారు. మద్యపాన నిషేధం, గ్రంథాలయాలు ఏర్పాటు వంటి కార్యక్రమాలలో తనదైన ముద్ర వేశారని ఆయన పేర్కొన్నారు. దళితుల అభ్యున్నతికి చేసిన కృషిని స్మరించుకుందామన్నారు. ఈ కార్యక్రమంలో సి పీ ఓ సంజీవరావు, షెడ్యూల్ కులాల సంక్షేమ శాఖ అధికారి అనసూయ, బీసీ సంక్షేమ అధికారి ఇందిరా, ఏ ఓ రామకృష్ణ, డిప్యూటీ డిఎంహెచ్వో జయలక్ష్మి మరియు వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.


# భాగ్యరెడ్డి వర్మ సేవలు చిరస్మరణీయం

### జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్.





భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి మే 22 (తెలంగాణ పత్రిక ) కొత్తగూడెం : దళిత వైతాళికులు, సంఘ సంస్కర్త ఎం.వి.భాగ్యరెడ్డి వర్మ చేసిన సేవలు చిరస్మరణీయమని, ఆయన జీవితం భావితరాలకు ఆదర్శం అని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ కొనియాడారు. షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో గురువారం ఐ డి ఓ సి కార్యాలయంలోని సమావేశ మందిరంలో సంఘసంస్కర్త ఎం.వి.భాగ్యరెడ్డి వర్మ 137 వ జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్ తో కలిసి భాగ్యరెడ్డి వర్మ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. భాగ్యరెడ్డి వర్మ హైదరాబాద్ కేంద్రంగా దళిత ఉద్యమానికి దారి చూపిన ఉద్యమకారుడు, హక్కుల కార్యకర్త అన్నారు. దళిత పాఠశాలలు స్థాపించి బాల్య వివాహాలు, అంటరానితనం వంటి దురాచారాలపై ఉద్యమించారన్నారని ప్రశంసించారు. అహింస సమాజాన్ని స్థాపించి సంఘ సంస్కరణలకు, దళితుల అభ్యున్నతికి గట్టి పునాది వేశారన్నారు. మద్యపాన నిషేధం, గ్రంథాలయాలు ఏర్పాటు వంటి కార్యక్రమాలలో తనదైన ముద్ర వేశారని ఆయన పేర్కొన్నారు. దళితుల అభ్యున్నతికి చేసిన కృషిని స్మరించుకుందామన్నారు. ఈ కార్యక్రమంలో సి పీ ఓ సంజీవరావు, షెడ్యూల్ కులాల సంక్షేమ శాఖ అధికారి అనసూయ, బీసీ సంక్షేమ అధికారి ఇందిరా, ఏ ఓ రామకృష్ణ, డిప్యూటీ డిఎంహెచ్వో జయలక్ష్మి మరియు వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.


# మురికి కాల్వ ధ్వంసం... అధికారులు చోద్యం.!?



గజ్వేల్ ప్రతినిధి, మే 22,(తెలంగాణ పత్రిక):గజ్వేల్ నియోజకవర్గం కుకునూరుపల్లి మండల కేంద్రంలో రాజీవ్ రహదారికి ఆనుకొని ఉన్న మురికి కాల్వ పైకప్పు పగిలిపోవడంతో అందులోని మురుగు నీరు బయటకు వచ్చి రాజీవ్ రహదారిపై నిల్వ ఉంటుంది. అలా ఆ నీరు నిల్వ ఉ ండడంతో వాహనాల వెళ్లే క్రమంలో ఆ నీరు పాదచారులపై పడుతుందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పైకప్పు పగిలి నెల రోజులు గడుస్తున్న సంబంధిత శాఖ అధికారులైన పంచాయతీ అధికారులు అటు వైపు కన్నెత్తి కూడా చూడడం లేదు. పక్కనే ఉన్న కార్ గ్యారేజ్ షెడ్డుల యజమానులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పక్కనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఉ ండడంతో అక్కడికి వచ్చి పోయేవారంతా మురుగు నీటి దుర్వాసనతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మండల కేంద్రం, మేజర్ గ్రామపంచాయతీలో ఇలా ఉండడం ఏంటని ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై ఎన్ని సార్లు కుకునూరుపల్లి పంచాయతీ కార్యదర్శి దృష్టికి తీసుకెళ్లిన స్పందించిన దాఖలాలు కనిపించడం లేదు. పరిసరాల పరిశుభ్రత, స్వచ్ఛ గ్రామం, స్వచ్ఛ ఆరోగ్యం అని గోడల మీద రాతలు రాయడం కాదు, ప్రభుత్వం పారిశుద్ధ్యం పట్ల చేపడుతున్న కార్యక్రమాలు అమలు కావాలంటే ప్రజల భాగస్వామ్యంతో పాటు అధికారుల సక్రమ విధి కూడా అవసరం. ఇక్కడ పంచాయతీ కార్యదర్శి కార్యాలయం వదిలి బయటకు వచ్చి సమస్యలను క్షేత్ర స్థాయిలో పరిశీలన చేయకపోవడం పై చాలా విమర్శలు వస్తున్నాయి. చూడాలి మరి ఇకనైనా అధికారులు స్పందించి, ఈ సమస్య విషయంలో ఎలాంటి పరిష్కారం చూపుతారో చూడాలి మరి.

# అకాల వర్షంతో తడిసిన ధాన్యాన్ని బాయిల్డ్ రైస్ గా పరిగణించి ప్రభుత్వం కొనుగోలు చేయాలి

### మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ని కోరిన ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి



నర్సంపేట మే 22 (తెలంగాణ పత్రిక): రాష్ట్ర ఆహార పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ని గురువారం నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి కలిసి నియోజకవర్గంలో అకాల వర్షంతో దాదాపు 4 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం తడిసిందని , అట్టి ధాన్యాన్ని బాయిల్డ్ రైస్ గా పరిగణించి ప్రభుత్వం కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి సానుకూలంగా స్పందించారని తెలిపారు.కార్యక్రమంలో నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్,వరంగల్ జిల్లా కాంగ్రెస్ కిసాన్ సెల్ అధ్యక్షుడు బొంపెల్లి దేవేందర్ రావు పాల్గొన్నారు.

# భారతీయ రైల్వేలో సరికొత్త అధ్యాయానికి నాంది

### కేంద్ర వారి ఉక్కు పరిశ్రమల శాఖ మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ



వరంగల్ జిల్లా మే 22 (తెలంగాణ పత్రిక): వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గ ప్రాంత ప్రజలు సుదూర ప్రాంతాలకు వెళ్లడానికి అనుకూలంగా ఉన్నటువంటి వరంగల్ రైల్వే స్టేషన్ ని అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద ?25.41 కోట్ల వ్యయం తో అత్యాధునిక సౌకర్యాలతో అభివృద్ధి చేసిన వరంగల్ రైల్వే స్టేషన్‌ను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గురువారం రోజు ఉదయం 11:00 గంటలకు వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా లికేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ , మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ మహబూబ్ నగర్ పార్లమెంట్ సభ్యురాలు డి.కె. అరుణ బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి, మాజీ శాసనసభ్యులు రాష్ట్ర క్రమశిక్షణ సంఘ చైర్మన్ మార్తినేని ధర్మారావు, బిజెపి వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్, మాజీ పార్లమెంట్ సభ్యులు అజ్మీర సీతారాం నాయక్, వన్నాల శ్రీరాములు, డాక్టర్ టి రాజేశ్వరరావులతో కలిసి పాల్గొన్న బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి.కేంద్రమంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ కామెంట్స్ భారత ప్రధాని గా నరేంద్ర మోడీ బాధ్యతలు చేపట్టాక భారతదేశాన్ని ఉన్నత స్థాయికి తీసుకెళ్లడానికి తీవ్ర కృషి చేస్తున్నారు..అందులో భాగంగా రైల్వే శాఖను అభివృద్ధి చేయాలనే దృఢ సంకల్పంతో నరేంద్ర మోడీ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలో మూడు రైల్వే స్టేషన్లను నూతన హంగులతో అన్ని సౌకర్యాలతో ఏర్పాటు చేసాం..రైల్వే స్టేషన్లో అమృత్ భారత్ రైల్వే స్టేషన్ పథకం ద్వారా సామాన్యులందరికీ అన్ని సదుపాయాలని కల్పించే విధంగా రైల్వే స్టేషన్ పునరుద్ధరించారు. 2014కు ముందు రైల్వే బడ్జెట్కు కేటాయించిన బడ్జెట్ కంటే ఇప్పుడు కేటాయించిన బడ్జెట్ చాలా ఎక్కువ..కేంద్ర ప్రభుత్వం అభివృద్ధి వైపు నడిపిస్తున్న నేపథ్యంలో ప్రజలు నాయకత్వాన్ని అభినందించాల్సిన అవసరం ఉంది..ఉమ్మడి రాష్ట్రంగా ఉన్న సమయంలో ఇక్కడి నాయకులతో కలిసి పనిచేసిన బంధం, అనుభవం నాకుందని అన్నారు.వరంగల్ ప్రజలకు మరొకసారి రైల్వే స్టేషన్ ప్రారంభోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.పార్లమెంట్ సభ్యులు డి.కె. అరుణ, ఈటల రాజేందర్ మాట్లాడుతూ..నరేంద్ర మోదీ నాయకత్వంలో భారత్ ఎంత వేగంగా అభివృద్ధి చెందుతుందో దానికి సజీవ సాక్ష్యం ఈరోజు పునఃప్రారంభమైన మన వరంగల్ రైల్వే స్టేషన్. ఎయిర్పోర్టులను తలపించే పద్ధతిలో రైల్వే స్టేషన్ అభివృద్ధి చెందుతున్నాయి. స్వతంత్రం వచ్చినప్పుడు నుండి 2014 వరకు ఎంత అభివృద్ధి జరిగిందో ఈ పది సంవత్సరాల కాలంలో అంతకంటే వేగంగా అభివృద్ధి చెందుతుంది అని చెప్పడానికి సజీవ సాక్ష్యం ఈరోజు పునఃప్రారంభమైన బేగంపేట్, కరీంనగర్, వరంగల్ ఇలా 103 రైల్వే స్టేషన్లు.రాష్ట్రాలు అభివృద్ధి చెందితే దేశం అభివృద్ధి చెందదు. రాష్ట్రాలలో ప్రభుత్వాలు ఏవైనా ఉండొచ్చు కానీ అన్ని రాష్ట్రాలు సమగ్రంగా అభివృద్ధి చెందితే దేశం బాగుపడుతుందని చెప్పి మోదీ భావిస్తున్నారు. వరంగల్ రైల్వే స్టేషన్ ను ప్రజలకు అంకితం చేస్తున్నందుకు ప్రతి ఒక్కరికి శు భాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి బిజెపి జిల్లా అధ్యక్షులు, మాజీ అధ్యక్షులు, రాష్ట్ర, జిల్లా నాయకులు , మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పిడుగు పడి రెండు పాడి ఆవులు మృతి



చేర్యాల, మే 22( తెలంగాణ పత్రిక)పిడుగుపాటుకు రెండు పాడి ఆవులు మృతి చెందిన సంఘటన మండలంలోని ఆకునూరు గ్రామంలో చోటుచేసుకుంది. ఆకునూరు గ్రామానికి చెందిన సోమిరెడ్డి యశ్వంత్ రెడ్డి అనే రైతుకు చెందిన రెండు పాడి ఆవులను పొలం వద్ద మేపుతూ ఉన్నాడు.బుధవారం వర్షం పడుతున్న సమయంలో పిడుగు పాటుకు ఆవులు మృతి చెందాయి. ఈ సందర్భంగా యశ్వంత్ రెడ్డి మాట్లాడుతూ.రెండు పాడి ఆవులు సుమారు రూ.60 వేలతో కొనుగోలు చేసి జీవనం సాగిస్తున్నట్లు తెలిపాడు. పిడుగుపాటుకు ఆవులు మృతి చెందడంతో ఇకపై జీవనం ఎలా సాగించాలంటూ బోరున విలపించాడు. ప్రభుత్వం తరపున యశ్వంత్ రెడ్డిని ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

## గణేష్ నగర్ లో ఘనంగా హనుమాన్ జయంతి



కరీంనగర్ మే 22 తెలంగాణ పత్రిక: కరీంనగర్ లోని గణేష్ నగర్ ప్రసన్న ఆంజనేయ స్వామి దేవాలయంలో హనుమాన్ జయంతి ఘనంగా నిర్వహించారు . సందర్భంగా ఆలయ అర్చకులు మండలేముల అనిల్ శర్మ స్వామి వారికి పంచామృతాభిషేకం, ప్రత్యేక పూజలు చేశారు.వివిధ రకాల పూలదండలు, వడ మాలలతో స్వామివారిని విశేషంగా అలంకరించారు. అనంతరం స్వామివారికి మంగళహారతి ఇచ్చి భక్తులకు తీర్థప్రసాదాలు వితరణ చేశారు. గురువారం ఆంజనేయస్వామి భక్తులకు విశేష అలంకరణలో దర్శనమిచ్చారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ ఈ వో తగిన ఏర్పాటు చేశారు

## వాసవి క్లబ్ విజయం ఆధ్వర్యంలో ప్రసాదాల పంపిణీ



కోదాడ : మే 22 (తెలంగాణ పత్రిక )హనుమాన్ జయంతి ఉత్సవాల సందర్భంగా గురువారం శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో వాసవి క్లబ్ విజయం ఆధ్వర్యంలో ప్రసాదాల పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కోదాడ వాసవి క్లబ్ విజయం ప్రెసిడెంట్ జల్లా జనార్దన్ రావు,సెక్రటరీ సోమిశెట్టి సతీష్, కోశాధికారి కనుమర్లపూడి శ్రీహరి, జోనల్ చైర్మన్ గుండా ప్రవీణ్ కుమార్, ఆర్ సి పైడిమర్రి సతీష్,ఐపిసి, ఆర్ఎస్, డిస్టిక్ ఇంచార్జ్ వాసవి క్లబ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల నమోదును పెంచాలి

తుర్కపల్లి ,మే 22 (తెలంగాణ పత్రిక):ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదును పెంచాలని జిల్లా విద్యాధికారి కే. సత్యనారాయణ అన్నారు. గురువారం తుర్కపల్లి మండలం ములకలపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయుల ఐదు రోజుల ఎఫ్ ఎల్ ఎన్ శిక్షణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు శిక్షణ ద్వారా నేర్చుకున్న అంశాలను తమ పాఠశాలలో అమలు చేయాలని, ప్రాథమిక పాఠశాలలో విద్యనభ్యసించే విద్యార్థులు చతుర్విధ ప్రక్రియలు చేయాలని అన్నారు. బోధనా సామర్థ్యాలకు అనుగుణంగా ఉపాధ్యాయులు బోధన చేయాలని అన్నారు. శిక్షణ కార్యక్రమానికి జిల్లా రిసోర్స్ పర్సన్ వనం వెంకటేశ్వర్లు శిక్షణ తరగతులను పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి వి. మాలతి ,మండల రిసోర్స్ పర్సన్లు అశోక్, సైదులు, సంపత్ రెడ్డి, ఎంఆర్సి సిబ్బంది, సిఆర్పిలు పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు -డీఏవో రాధిక

నంగునూరు మే 22 (తెలంగాణ పత్రిక): నకిలీ విత్తనాలను అమ్మ కూడదని, ఒకవేళ అమ్మితే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని సిద్దిపేట జిల్లా వ్యవసాయ అధికారి రాధిక హెచ్చరించారు. గురువారం సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రంలోని విత్తనాలు, ఎరువుల దుకాణాలను తనిఖీలు చేశారు. అనంతరం మండల కేంద్రంలోని ఆగ్రోస్ రైతు సేవా కేంద్రంలో రాయితీపై రైతులకు పచ్చిరొట్ట ఎరువులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డీఏవో మాట్లాడుతూ భూసారాన్ని పెంపొందించి, నేల యొక్క చౌడుదనం తగ్గించే జనుము, జీలుగ వంటి పచ్చిరొట్ట ఎరువులు 50 శాతం రాయితీపై నంగునూరు ఆగ్రోస్ రైతు సేవా కేంద్రంలో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. రైతులు పచ్చిరొట్ట పంటలను సాగుచేసి భూసారం పెంచుకోవాలని తెలియజేశారు. జనుము 40 కిలోల సంచి ధర రూ.5,020 ల రాయితీ పోనూ రైతు రూ.2,510లు, జీలుగ 30 కిలోల సంచి ధర రూ.4,275రాయితీ పోనూ రైతు రూ. 2,137.5లు చెల్లించాలని అని చెప్పారు. జనుము, జీలుగ కావలసిన రైతులు వ్యవసాయ విస్తరణ అధికారి ద్వారా ధృవీకరించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి గీత, వ్యవసాయ విస్తరణ అధికారి సాయి వర్మ , రైతులు పాల్గొన్నారు.

## అంగడిపేట హనుమాన్ దేవాలయంలో హనుమాన్ జయంతి ఉత్సవాలు



గజ్వేల్ టౌన్,మే22,(తెలంగాణ పత్రిక):హనుమాన్ జయంతి సందర్భంగా ఆలయ అర్చకులు విటాల కృష్ణమూర్తి శర్మ ఆధ్వర్యంలో గజ్వేల్ – ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో గురువారం అంగడిపేట హనుమాన్ దేవాలయంలో వేదమంత్రాలతోప్రత్యేక పూజలు నిర్వహించారు. హనుమాన్ విగ్రహానికి పంచామృత అభిషేకం చేశారు. అనంతరం వచ్చిన భక్తులందరికీ అన్న ప్రసాదం అందించారు. ఈ కార్యక్రమంలో విటాల మోహన్ శర్మ, గుడాల దామోదర్, దూబకుంట లక్ష్మన్, యెలగందుల ప్రభాకర్, కైలాస శ్రీనివాస్, గాడిపల్లి విజయ్ , బెజగామ రాంచందర్, గౌరిశెట్టి హరి, సూరజ్ సాల్యన్ ,గంగిశెట్టి ప్రవీణ్, నేతి రాజమౌళి,యన్ సి శ్రీనివాస్, మచ్చ శ్రీనివాస్, చికోటి మహేష్, వేదానంద్, పెద్ద ఎత్తున భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండువగా గరుడ ఆంజనేయ స్వామి ప్రాణ ప్రతిష్ట మహోత్సవం







నంగునూరు, మే 22 (తెలంగాణ పత్రిక):సిద్దిపేట జిల్లాలోని తిమ్మాయిపల్లి, కోనాయిపల్లి, బందారం శివార్లలో తెలంగాణ రాష్ట్రంలోని అతి పెద్దదైన 74 అడుగుల గరుడ ఆంజనేయ స్వామి ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం గురువారం కన్నుల పండువగా సాగింది. వేద పండితుడు శ్రీపాద శర్మ ఆధ్వర్యంలో ఉదయం కాళీమాత పూజ, కాళీమాత ఆవాసనం, గరుడా ఆంజనేయ ప్రాణప్రతిష్ట వేద మంత్రాల మధ్య నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూర్ణాహుతి కార్యక్రమం వేదోక్తంగా జరిపారు. అనంతరం భక్తులందరికి తీర్థ ప్రసాదాలను, అన్నప్రసాదాలు అందించారు. అనంతరం వీర ధర్మజస్వామిచే ప్రవచనం చేశారు. గుడి విశిష్టత, హైందవ ధర్మం విశిష్టతను భక్తులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త బెజగామ నర్మద, రవీంద్ర ప్రసాద్, పురోహితులు శ్రీపాద శర్మ పలు గ్రామల మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## తూకం వేసిన ధాన్యాన్ని వెంటనే రైస్ మిల్ కు తరలించాలి



ఎల్లారెడ్డి, మే22(తెలంగాణ పత్రిక):అకాల వర్షాల వలన వరి ధాన్యం తడిసి పోకుండా తూకం వేసిన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించాలని అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వి.విక్టర్ అన్నారు. గురువారం సదాశివనగర్ మండలం అడ్లూరు ఎల్లారెడ్డి గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాలకు ధాన్యం తడిసి పోకుండా రైతులు టార్ఫాలిన్ లను వినియోగించాలని తెలిపారు. ఆకాల వర్షం కారణంగా ధాన్యం తడిసిపోవడం జరుగుతుందని అన్నారు. తూకం వేసిన వరి పంటను లారీలలో మిల్లులకు నేను వెంటనే తరలించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం మానిటీరింగ్ అధికారి సాయిలు,సీఈఓ బైరయ్య,రైతులు ఉన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే కందాళ

పాలేరు నియోజకవర్గం కూసుమంచి మండలం మంగళ్ తండా తేజావత్ అమ్మి – హర్యా కుమారుడు శ్యామ్ సుందర్ – చామంతి లను అక్షింతలు వేసి ఆశీర్వదించిన పాలేరు మాజీ శాసనసభ్యుల కందాళ ఉపేందర్ రెడ్డి ఈ కార్యక్రమంలో కూసుమంచి మండల మాజీ ప్రజాప్రతినిధులు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు



# ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కేటీఆర్

తంగళ్ళపల్లి తెలంగాణ పత్రిక మే 22 :తంగళ్ళపల్లి మండలం మండేపల్లి గ్రామానికి చెందిన మంద మహేష్ జీవనోపాధి నిమిత్తం సౌదీ వెళ్ళగా. సౌదీలో ప్రమాదవశావస్తు 15 రోజుల క్రితం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో తనతో పాటు ప్రయాణిస్తున్న 8 మంది మృతి చెందగా మహేష్ ఒక్కడే తీవ్ర గాయాలతో బయటపడ్డాడు. దీనితో దిక్కులేని పరిస్థితులు మధ్య ఉన్న మహేష్ పరిస్థితిని ఇండియాలో గ్రామంలోని కుటుంబ సభ్యులకు వివరించారు. ఈ విషయమై మాజీ మంత్రి కెటి రామారావు దృష్టికి తీసుకువెళ్లగా కేటీఆర్ మండేపల్లి గ్రామంలో పర్యటించి గాయపడిన మహేష్ కుటుంబ సభ్యులను ఓదార్చి వారికి మనోధర్యం చెప్పి మీ బాబుని ఎలాగైనా ఇండియాకు తీసుకొచ్చి మంచి వైద్యం కల్పించే బాధ్యత నాది అని సౌదీలో ఉన్న మహేష్ తో సెల్ఫీ వీడియో ద్వారా మాట్లాడి తమకు కావాల్సిన వైద్య సహాయం అందిస్తానని తనకు ధైర్యం చెప్పిన కేటీఆర్. గాయపడిన మహేష్ తనను స్వదేశానికి వచ్చేలా చేయమని మాజీ మంత్రి కేటీ రామారావును వేడుకున్నారు ఈ విషయమై మహేష్ కి ధైర్యం చెప్పి ఆదుకుంటానని భరోసా ఇచ్చారు. అనంతరం కేటీ రామారావు ప్రత్యేక చొరవ తీసుకొని మహేష్ నీ ఇండియాకు తీసుకువచ్చి ప్రత్యేక ట్రీట్మెంట్ ఇప్పిస్తానని అంగీకరిస్తూ సౌదీ లోని కేటీఆర్ సంబంధించిన వ్యక్తులను పంపించి వారితో మాట్లాడి ఎలాగైనా ప్రమాదంలో గాయపడ్డ వ్యక్తి పంపించాలని అక్కడ వైద్యుల దృష్టికి తీసుకువెళ్లగా సౌదీలోని ప్రభుత్వ ఆసుపత్రికి హైదరాబాదులోని కిమ్స్ హాస్పిటల్ యజమాన్యం లేఖ రాశారు. దీనిపై కేటీ రామారావు చెప్పినట్లుగానే సౌదీ నుంచి నేడు స్వదేశానికి చేరుకున్న మహేష్ ఎయిర్ పోర్ట్ నుంచి నేరుగా



మహేష్ ని కిమ్స్ ఆసుపత్రిలో చేర్పించిన స్థానిక నాయకులు. కెటి రామారావు చెప్పడంతో మండలంలోని మాజీ ఎంపీపీ భర్త అయినా బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పడిగెల రాజు, పాక్స్ చైర్మన్ బండి దేవదాస్, గజబింకర్ రాజన్న తదితరులు మహేష్ ను తీసుకువెళ్లి కిమ్స్ ఆసుపత్రిలో చేర్పించారు. మెరుగైన వైద్యం చేయాలని డాక్టర్ల బృందానికి కేటీ రామారావు ప్రత్యేకంగా తెలియజేశారు. తమ కొడుకు ప్రమాదవశావాస్తు గాయపడి దిన పరిస్థితులు ఉన్న వాడి పై ప్రత్యేక శ్రద్ధ వహించి ఇండియాకుతీసుకురావడానికికృషి చేసిన మాజీ మంత్రి కేటీ రామారావుకి మహేష్ కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# పేదలకు అండగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఉంటుంది

### పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి

పరకాల నియోజకవర్గం మే 22 (తెలంగాణ పత్రిక): గీసుగోండ మండల కేంద్రంలోని కొనయమాకుల రైతు వేదికలో గురువారం రోజు గీసుగోండ,సంగెం మండలాల 15,16,17 డివిజన్ల కు చెందిన 74 మంది లబ్ధిదారులకు 74లక్షల 8వేల584 రూ విలువ గల కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...పార్టీలకు అతీతంగా కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేస్తున్నామని,పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్షమని అన్నారు.ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత సంక్షేమ పథకాలకి ఇస్తుందని,ప్రభుత్వం సంక్షేమ పథకాల పేరుతో గత బిఆర్ఎస్ ప్రభుత్వం దోచుకుందని అన్నారు.నిరుద్యోగులు రాజీవ్ యువ వికాసం పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఇందిరమ్మ ఇళ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,రెండు లక్షల లోపు రైతు రుణమాఫీ, 200 యూనిట్ల ఉచిత కరెంట్, 500రూ గ్యాస్ సిలిండర్, సన్న బియ్యం పంపిణీ, ఇందిరమ్మ ఆత్మీయ, రేషన్ కార్డులు పంపిణీ,భరోసా తదితర సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామన్నారు. పేద ప్రజల సంక్షేమం,అభివృద్ధి కోసం ఇచ్చిన హామీలను



అమలుపరిచే దిశగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ముందుకెళ్తున్నట్లు తెలిపారు.ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి సంక్షేమ పథకాలను ప్రజలు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు.నిరుపేదలకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుందని,పరకాల నియోజకవర్గ ప్రజల తరపున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు అనంతరం శ్రీ హనుమాన్ జన్మ దినోత్సవం సందర్భంగా గీసుగోండ మండలం కోనాయమాకుల గ్రామంలోని శ్రీ శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి దేవాలయంలో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కలిసి ప్రత్యేక పూజలను నిర్వహించారు

# వర్షాన్ని సైతం లెక్కచేేయకుండా

## నర్సంపేటలో దేశం కోసం మనమై సాగిన తిరంగా యాత్ర

### - జెండా ఊపి తిరంగ యాత్రను ప్రారంభించిన జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాపరెడ్డి

నర్సంపేట మే 22 (తెలంగాణ పత్రిక) ఉగ్రవాద మూకల మదిలో అలజడి సృష్టించేలా, నగర నడిబొడ్డున కళకళలాడిన నర్సంపేట, భరతమాత కు జేజేలు కొడుతున్న జనసంద్రపు అలల నడుమ ఉప్పొంగిన దేశభక్తి, జాతీయవాదం. నర్సంపేట నియోజకవర్గ వాసుల అడుగు చప్పుడుతో దద్దరిల్లిన ఉగ్రవాదం! ఆపరేషన్ సింధూర్ తో పాకిస్తాన్ ఉగ్రవాదులను మట్టుబెట్టి, పాకిస్తాన్ దాడిని తిప్పి కొట్టి, తమ ప్రాణాలను సైతం లెక్క చేయకుండా భారత దేశ క్షేమం కోసం, భారతీయుల రక్షణ కోసం పోరాడిన వీర సైనికులకు కృతజ్ఞతలు తెలుపుతూ, వందే మాతరం అంటూ తల్లి భరతమాత పాదాలను ముద్దాడిన నర్సంపేట వాసులు. ఈ సందర్భంగా ర్యాలీలో పాల్గొన్న వారు మాట్లాడుతూ.. మోడీ సర్కార్ పాకిస్తాన్ కు గట్టి సమాధానం చెప్పిందన్నారు. ఆ దాడిలో వందమందికి పైగా టెర్రరిస్టులు హతమయ్యారు. ఆపరేషన్ సింధూర్ సక్సెస్ అయ్యిందని చెప్పారు. భారత్‌పై కన్నేసిన ఉగ్రవాదులకు ఆపరేషన్ సింధూర్‌తో బుద్ధి



చెప్పిన తర్వాత దేశ సమైక్యత, సమగ్రతను చాటి చెప్పేందుకు ఈ తిరంగా ర్యాలీ చేపట్టినట్లు పేర్కొన్నారు. ఉగ్రవాదులు భారత్ వైపు కన్నెత్తి చూడకుండా జవాబిచ్చారన్నారు. భారత్‌పై దాడులు చేస్తే ఊరుకోమని, తరమితరిమి కొడుతామని హెచ్చరించారు. దేశ భద్రత, దేశ ప్రజల రక్షణ కోసం సరిహద్దుల్లో కవచంగా మారి కాపలా కాస్తున్న వారికి మేం అండగా ఉన్నామని పేర్కొన్నారు.మువ్వన్నెల జెండాలు, పౌరుల భారత్ మాతాకి జై అంటూ చేస్తున్న నినాదాలతో నర్సంపేట ప్రధాన రహదారులు దేశభక్తికి చిహ్నంగా మారిపోయాయి. ఈ కార్యక్రమంలో భారత మాజీ సైనికులు, రాజకీయ నాయకులు, విద్యావేత్తలు, ప్రముఖ వ్యాపారవేత్తలు, యువకులు భారీ ఎత్తున పాల్గొని విజయవంతం చేశారు.

# నకిలీ పత్రాలు సృష్టించి అమాయకులను మోసం చేసే వారిపై జిల్లా పోలీసుల ఉక్కుపాదం

### ఆదిలాబాద్ టూ టౌన్ సీఐ సిహెచ్ కరుణాకర్ రావు

తెలంగాణ పత్రిక–బోథ్ ఆర్సీ– మే 22 :– ఆదిలాబాద్ పట్టణంలోని మహాలక్ష్మి వాడకు చెందిన ఆరే సుదర్శన్ కు చెందిన ప్లాట్ కు నకిలీ దస్తావేజులను సృష్టించి, స్థలాన్ని కాజేయాలని దురుద్దేశంతో ఉన్న సందర్భంలో ఆదిలాబాద్ రెండవ పట్టణ పోలీస్ స్టేషన్లో బాధితుని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయగా ఆదిలాబాద్ పట్టణానికి చెందిన ముగ్గురి ప్రమేయం ఉందని తెలిసిందని, ఈ ముగ్గురిపై కేసు నమోదు అయిందని ఆదిలాబాద్ టు టౌన్ ఇన్స్పెక్టర్ సిహెచ్ కరుణాకర్ రావు తెలిపారు. నకిలీ పత్రాలు సృష్టించి అమాయకులను మోసం చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటూ వారిపై జిల్లా పోలీసులు ఉక్కు పాదం మోపుతారని హెచ్చరించారు. ఆదిలాబాద్ రెండవ పట్టణ పోలీస్ స్టేషన్లో బాధితుడు ఆరే సుదర్శన్ ఫిర్యాదు మేరకు క్రైమ్ నెంబర్ 189/25తో కేసు నమోదు అయిందని అందులో భాగంగానే ఆదిలాబాద్ పట్టణానికి చెందిన వారు ఏ1) పవార్ నవనీత్ ఏ2) గంద్రత్ మహేందర్ ఏ3) పడాల చేతన్ కుమార్ (పరారీ) లపై కేసు నమోదు చేసి అందులో ఇద్దరిని అరెస్టు చేయడం జరిగింది అని తెలిపారు. ఆదిలాబాద్ రెండవ పట్టణ సీఐ సిహెచ్ కరుణాకర్ రావు అరెస్టు చేసి ఈరోజు కోర్టు నందు హాజరు పరచగా కోర్టు జ్యుడీషియల్ రిమాండ్ కు అదిలాబాద్ జిల్లా జైలుకు పంపడం జరిగిందని తెలిపారు. కేసు దర్యాప్తునందు మహాలక్ష్మి వాడలోని 122 స్క్వేర్ యార్డ్స్ భూమిని కాజేయాలని ఉద్దేశంతో ఏ1 నవనీత్ కొనుగోలుదారుగా అలాగే ఏ3 పడాల చేతన్ కుమార్ అమ్మిన వ్యక్తిగా రిజిస్ట్రేషన్ ఆఫీసు నందు ఏ2 గంద్రత్ మహేందర్ సహాయంతో రిజిస్ట్రేషన్ చేయించుకుని నకిలీ పత్రాలను సృష్టించి, సృష్టించిన పత్రాలు ఆధారంగా మున్సిపాలిటీ నందు డోర్ నెంబర్ను సేకరించడం జరిగిందని తెలిపారు. మేరకు క్రైమ్ నెంబర్ 189/25తో కేసు నమోదు అయిందని అందులో




భాగంగానే ఆదిలాబాద్ పట్టణానికి చెందిన వారు ఏ1) పవార్ నవనీత్ ఏ2) గంద్రత్ మహేందర్ ఏ3) పడాల చేతన్ కుమార్ (పరారీ) లపై కేసు నమోదు చేసి అందులో ఇద్దరిని అరెస్టు చేయడం జరిగింది అని తెలిపారుతదుపరి మున్సిపాలిటీ అధికారులు డోర్ నెంబర్ ను రద్దు చేయడం జరిగింది.

నకిలీ పత్రాలను సృష్టించి అధికారులను మోసం చేయడం జరిగిందని తెలిపారు. అందుకుగాను ఆదిలాబాద్ టూ టౌన్ పోలీస్ స్టేషన్లో క్రైమ్ కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. నకిలీ పత్రాలు సృష్టించి రిజిస్ట్రేషన్ చేసుకునే వారిపై కఠిన చర్యలు ఉంటాయని ప్రజలందరూ జాగ్రత్తలు వహించాలని తెలిపారు. విచారణలో ఎవరైనా డోర్ నెంబర్ వచ్చే విధంగా కానీ నకిలీ పత్రాలను సృష్టించే విధంగా కానీ ప్రభుత్వ అధికారులు సహకరించినట్లయితే వారిపై చర్యలు తీసుకోబడతాయని తెలిపారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించినా నాయకులు...



తెలంగాణ పత్రిక–బోథ్ ఆర్సీ– మే 22 :–ఇచ్చోడ మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొమరం సత్యవతి కోటేశ్వర్ దంపతుల మొదటి కూతురు వివాహ మహోత్సవానికి హాజరై వధూవరులను ఆశీర్వదించి భోజనం తాంబూలాలు స్వీకరించిన కాంగ్రెస్ పార్టీ బోథ్ నియోజకవర్గం ఇంచార్జ్ ఆడే గజేందర్ అలాగే వారితో పట్టు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భోడ్డు గంగారెడ్డి , కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గొర్ల రాజు యాదవ్, సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ బత్తుల రమేష్, రైతు నాయకులు గడ్డల నారాయణ,కోట్టల గంగరేడ్డి, పడిగేల భోజన్న తదితరులు పాల్గొన్నారు.

## రెచ్చిపోతున్న మోటార్ దొంగలు



తల్లాడ , (తెలంగాణ పత్రిక) మే :22 తల్లాడ మండలం లోనీ పాత పినపాక గ్రామంలో రైతుల యొక్క వ్యవసాయవిద్యుత్ మోటార్ వైర్లను దొంగలిస్తున్న గుర్తు తెలియని వ్యక్తులు.. పినపాక గ్రామానికి చెందిన పలువురి రైతుల మోటార్లను వాటి యొక్క వైర్లను గుర్తు తెలియని వ్యక్తులు చోరీ చేయడం జరిగింది... గుడిపూడి చంద్రయ్య. నంబూరు మోహన్ రావు . వజ్రాల లక్ష్మారెడ్డి. వజ్రాల వేమారెడ్డి .. కోపల బాలశౌరి అనే రైతు కౌలుకు చేస్తున్న వ్యవసాయ భూమిలో మూడు మోటర్ల యొక్క వైర్లను గుర్తు తెలియని వ్యక్తులు చోరీ చేయడం జరిగింది...

మరియు ఇతర రైతుల పొలాల్లో గల విద్యుత్ మోటార్ యొక్క వైర్లను దొంగలించారు గతంలో పినపాక కి సంబంధించి ఓ రైతు వ్యవసాయ విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ లో ఆయిల్ చోరీ చేయడం జరిగింది.. పినపాక గ్రామం లో జరగటం వలన రైతులు చుట్టుపక్కల ఉన్నరైతులను అప్రమత్తంగా ఉండాలని సదరు రైతులకు తెలియజేశారు...

## కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమ ప్రభుత్వం



గంభీరావుపేట తెలంగాణ పత్రిక మే 22: రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు హమీద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కొమ్మిరిశెట్టి విజయ తిరుపతి మాట్లాడుతూ వడ్ల కొనుగోలు కేంద్రం వద్ద కొనుగోలు చేసి మిగిలిన ధాన్యాన్ని తడిచి మొలకెత్తిన కూడా మాకాంగ్రెస్ ప్రభుత్వం ఆ ధాన్యాన్ని మిల్లర్లకు పంపించడం జరిగింది మండలంలోని అన్ని గ్రామాలలో వరి ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు రైతులు ఎలాంటి ఆందోళన చెందడం అవసరం లేదని చివరి గింజ వరకు వరి ధాన్యాన్ని కొనుగోలు చేస్తామన్నారు మా కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వం ప్రజా పాలనలో ఏ ఒక్క రైతు కంటనీరు పెట్టకూడదని ఉద్దేశంతో ఎప్పటికప్పుడు తగు చర్యలు చేపడుతూ ఎవరిని ఇబ్బంది పెట్టకుండా పరిష్కార మార్గం చూపుతూ ప్రతి ఒక్కరిని కాపాడుకునే విధానంగా మా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు నడుస్తుందని మరోసారి రుజువైంది రైతు కళ్ళల్లో ఆనందం కనబడడం కోసం మా ప్రభుత్వం ఎప్పుడూ ముందుంటుందని తెలిపారు రైతు చిలక స్వామి మాట్లాడుతూ మొలకెత్తిన వరి ధాన్యాన్ని సైతం కొనుగోలు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి తహసిల్దార్ మారుతి రెడ్డి తోపాటు నా వెన్నంటు ఉంటూ నాకు మనోధైర్యాన్ని కల్పించి ముందుకు నడిపిన నాతోటి రైతు సోదరులకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు తెలిపారు

## ఉపాధ్యాయులు ఇంగ్లీష్ మాధ్యమంపై నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలి :డిఆర్పీ నూనె సుదర్శన్

తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ మే 22:మిర్యాలగూడ మండలం లోని జి.ప బాలికల ఉన్నత పాఠశాల యందు నిర్వహిస్తున్న ఐదు రోజుల ఉపాధ్యాయుల వృత్యంతర శిక్షణనుడిఆర్పీ నూనె సుదర్శన్ సందర్శించి ఉపాధ్యాయులు అందరూ తరగతి గదిలో ఆంగ్ల భాష బోధన చేయడంలో సలహాలు సూచనలు అందించారు. ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలల్లో కూడా ఇంగ్లీష్ మీడియంలో బోధన జరుగుతుంది కాబట్టి ఉపాధ్యాయులు ఆ దిశగా తమ నైపుణ్యాలను పెంపొందించుకొనే విధంగా శిక్షణలు నిర్వహిస్తున్నారని తెలిపారు. పాఠశాలల్లో విద్యార్థులు కూడా చాలా సులభంగా ఆంగ్ల భాష నేర్చుకొనే విధంగా బోదనాభ్యసన ప్రక్రియలు ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి బాలు నాయక్ ఆర్పీలు గులాం అహ్మద్, మక్బూల్ అహ్మద్, మచ్చ రఘు, సాగరయ్య, సైది రెడ్డి, తులసిరాం, అంబటి శ్రీను, శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.



# అన్నదాతను కలచి వేస్తున కుండ పోత వర్షం




మే 22 (తెలంగాణ పత్రిక) డివిజన్ మెదక్: మెదక్ జిల్లాలో రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు, వివిధ గ్రామాలలో పంట చేతికొచ్చిన సమయంలోనే భారీ వర్షాలు కురవడంతో కొనుగోలు కేంద్రాలలో ఆరబోసిన వరి ధాన్యం కల్లలలో నుంచి కొట్టుకపోవడంతో ఆరుగాలం శ్రమించి పండించి చేతికి వచ్చిన పంట కళ్ళముందే, కొట్టుకపోవడంతో,రైతు బిక్ బీక్ మంట్టు,అన్నదాత కనిరు కరిస్తున్నాడు,బుధవారం ఉదయం కూడా వర్షం పడడంతో అన్నదాత అగం, రైతులు మాట్లాడుతూ రోహిణి కార్తె రాకముందే ఇలవర్షలు వస్తాయి అనుకోలేదు దయచేసి అన్నదాతలను ప్రభుత్వమే ఆదుకోవాలని తీవ్ర ఆందోళన వ్యక్తపరుస్తున్నారు, మరొకసారి ప్రభుత్వాన్ని కోరుతున్నది, ఒక్కటే నష్టపోయిన ప్రతి రైతులను ప్రభుత్వామే ఆదుకోవాలని వారు కోరారు,

# మాజీ ఎంపీ బిబి పటేల్ శివశక్తి జిల్లా అధ్యక్షులు ఎంపీ శ్యాం రావు శివ పాల్గొన్న

జహీరాబాద్ తెలంగాణ పత్రిక మే 22 జహీరాబాద్ లో తిరంగా జెండా పండుగ బిజెపి కార్యకర్తలు మరియు మాజీ సైనిక అధికారులు రిటైర్డ్ ఉద్యోగులు వ్యాపారస్తులు కలిసి ఘనంగా నిర్వహించడం జరిగినది కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి జిల్లా అధ్యక్షులు గోదావరి అదేవిధంగా మాజీ పార్లమెంట్ సభ్యులు బిబి పటేల్ పాల్గొన్నారు శివశక్తి జిల్లా అధ్యక్షులు ఎంపీ శ్యాం రావు శివ శక్తి కార్యకర్తలు పాల్గొనడం జరిగినది



# పరిసరాల్లో చెత్తాచెదారం లేకుండా చూడండి

**- ఆరోగ్య జాగ్రత్తలు తప్పకుండా తీసుకోవాలి**
**-ఇంకుడు గుంతల నిర్మాణంతో భూగర్భ జలాలు పెరుగుతాయి**
**- ఎంపీఓ వెంకటేశ్వరరావు**



పినపాక, మే 22(తెలంగాణ పత్రిక)ఇంటి పరిసరాల్లో చెత్తాచెదారం లేకుండా చూసుకోవాలని పంచాయతీ ట్రాక్టర్ వచ్చినప్పుడు వాటిని అందించాలని పినపాక ఎంపీఓ వెంకటేశ్వరరావు తెలియజేశారు. గురువారం పినపాక మండలం ఈ బయ్యారం గ్రామపంచాయతీలో సెక్రటరీ జైపాల్ రెడ్డితో కలిసి ఆయన డ్రైనేజీలను పరిశీలించారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకున్నప్పుడే ఆరోగ్యం గా ఉంటారని తెలిపారు. ప్రతి ఒక్కరూ గ్రామపంచాయతీ అధికారులకు సహకరించాలని కోరారు. ప్రతి ఇంటికి భగీరద నీరు అందుతుందని తెలిపారు. నీరు వృధాగా పోకుండా చర్యలు తీసుకోవాలని , నీటి వృధాను తగ్గించాలని కోరారు. అలాగే ఈ బయ్యారం గ్రామపంచాయతీలో నిర్మిస్తున్న ఇంకుడు గుంతలను పరిశీలించారు. ఇంకుడు గుంతల ఉపయోగాలను గ్రామస్తులకు ఆయన స్వయంగా వివరించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు 100% ఇంకుడు గుంతలు నిర్మిస్తామని తెలిపారు. భూగర్భ జలాలు ఇంకుడు గుంతలతో పెరుగుతాయి అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# దెబ్బకొట్టిన వాన అన్నదాత ఆవేదన తడిసిన ధాన్యం కొనుగోలు కేంద్రం పోన్కల్ వద్ద మహాధర్నా

మామడ మండల్ రిపోర్టర్ మే 22( తెలంగాణ పత్రిక)మామడ పంట చేతికొచ్చే వేల వానొస్తే రైతు గుండెల్లో తుపాన్ అలజడులే రైతు భార్యకు పురిటి నొప్పుల్లో పుట్టిన బిడ్డను ఎలాగా కాపాడుకుంటాడో అలాగే రైతు వేసిన పంటను అలాగే కాపాడుకుంటాడు అలాంటి సమయంలో తన కళ్ళ ముందే పంట నాశనమైపోతుంటే ఆ గుండె ఎలా తట్టుకుంటుందో అకాల వర్షాలకు నష్టపోయిన రైతుల ఆవేదన అంతా ఇంత కాదు ఇటీవల కురిసిన వర్షాలకు మామడ మండల్ పోన్కల్ గ్రామంలో వర్షంలో తడిసిన వరి ధాన్యాన్ని కొనుగోలు చేయాలంటూ గురువారం రోజున ఐకెపి పోన్కల్ కొనుగోలు కేంద్రం సెంటర్ వద్ద రైతులు ధర్నా చేపట్టారు వారు పత్రికేయులతో మాట్లాడుతూ తక్షణమే తడిసిన వరి ధాన్యమును కొనుగోలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ



ధర్నాలో గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు రైతులు పార్టీలకు అతీతంగా నాయకులు తదితరులు పాల్గొన్నారు

# పినపాక ఇంచార్జ్ తాహసిల్దార్ గా గొంది బాలకృష్ణ

పినపాక, మే 22(తెలంగాణ పత్రిక) పినపాక ఇంచార్జ్ తహసిల్దార్ గా గొంది గోపాలకృష్ణ గురువారం బాధ్యతలు స్వీకరించారు. రెవెన్యూ సిబ్బంది తాసిల్దార్ గా బాధ్యతలు స్వీకరించడంతో ఘనంగా స్వాగతం పలికారు. గతంలో పినపాక మండలంలో రెండు పర్యాలుగా పనిచేయడంతో మళ్లీ తిరిగి ఇంచార్జిగా బాధ్యతలు స్వీకరించడంతో మండల ప్రజలు, రాజకీయ నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



# విద్యార్థుల అభ్యున్నతికి విశేషంగా కృషి చేసిన భాగ్యరెడ్డి వర్మ జయంతి వేడుకలు ఘనంగా

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) మే 22: దళిత మహిళలు, విద్యార్థుల అభ్యున్నతికి విశేషంగా కృషి చేసిన ఎం.భాగ్యరెడ్డి వర్మ జయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని ప్రధాన సమావేశ మందిరంలో భాగ్యరెడ్డి వర్మ చిత్రపటానికి అదనపు కలెక్టర్ అంకిత్ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అంతకుముందు జ్యోతి ప్రజ్వలన చేసి జయంతి ఉత్సవాలకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ, దళితుల అభ్యున్నతికి దళిత మహిళల విద్యార్జన కోసం భాగ్యరెడ్డి వర్మ ఎనలేని కృషి చేశారని గుర్తు చేశారు. భాగ్యరెడ్డి వర్మ 1906-1933 మధ్య హైదరాబాదు సంస్థానంలో 26 దళిత బాలికల పాఠశాలలను స్థాపించి, వారి అభ్యున్నతికి గట్టి పునాదులు వేశారని ఆయన సేవలను కొనియాడారు. భాగ్యరెడ్డి వర్మ జయంతిని అధికారికంగా నిర్వహించుకోవడం ఆనందంగా ఉందన్నారు. మహనీయులను గౌరవించుకోవడంతో పాటు వారి స్ఫూర్తితో సమాజ హితం కోసం ముందుకు సాగేందుకు



ఈవేడుకలుదోహదపడతాయని అన్నారు. భాగ్యరెడ్డి వర్మ అడుగుజాడల్లో నడుస్తూ, ఆయన ఆశయాల సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా సాంఘిక సంక్షేమ అభివృద్ధి శాఖ అధికారిణి నిర్మల, వివిధ శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# భారీ వర్షంలో తడిసిన ధాన్యం...

**- వడ్లు చేతిలో పట్టుకున్న రైతులలులి**
**- బిక్కుబిక్కుమంటూ గోడును వెళ్ళబోసుకుంటున్న రైతులు**
**- ఇది ఐకెపి లేదా పీఎస్సీఎస్ సెంటర్ల నిర్లక్ష్యమా?**
**- లేక అధికార యంత్రాంగం నిర్లక్ష్యమా?**




నిర్మల్ జిల్లా: ప్రతినిధి మే 22 తెలంగాణ పత్రిక బుధవారం రాత్రి లక్ష్మణ చందా మండలంలో కురిసిన భారీ వర్షం కారణంగా రైతులు తమ ధాన్యం పూర్తిగా తడిసి నీటిమట్టం అయిందని బిక్కుబిక్కుమంటు ఏడుస్తున్నారు తడిసిన ధన్యన్ని చేసూలతో పట్టుకొని ఆవేదన వ్యక్తం చేస్తున్న రైతులు, రోజులు గడుస్తున్న సకాలంలో ధాన్యాన్ని తూకం వేసి లారీలో తరలించడానికి ఆలస్యం చేసిన సెంటర్లు,వారికి కావాల్సినంత గోని సంచులను ఇవ్వలేదని తమ యొక్క ధాన్యం పూర్తిగా తడిసి నీటిలో ఎరులై పారుతుందని తమబోడును వెల్లుబోసుకుంటున్నారు ఇకనైనా తక్షణమే అధికారులు స్పందించి తమ న్యాయం చేసి వెంటనే వారి ధాన్యాన్ని కొనుగోలు చేయగలరని విజ్ఞప్తి చేస్తున్నారు మళ్ళీ కూడా వర్షం ఉందని సూచన రావడంతో రైతులు భయాందోళనకు గురవుతున్నారు ఆకాశం వైపు చూస్తూ మన చేతిలో ధాన్యాన్ని పట్టుకొని ఏం చేయాలో అర్థం కాని పరిస్థితిలో ఉన్నరు, లక్ష్మణ్ చందా మండలంలో ఒక రైతు కొన్ని ఎకరాలు కవులు చేస్తుండగా తన పండించిన అందాజ 30 నుంచి 50 డాక్టర్ల ధాన్యం నేలపాలైందని ఒక తల్లి ఆవేదన వ్యక్తం చేస్తున్నాది

# భారీ వర్షానికి తడిసిన ధాన్యం అన్నదాత ఆవేదన

మే 22 (తెలంగాణ పత్రిక) ధర్మపురి రూరల్ ధర్మపురి మండలంలో కురిసిన భారీ వర్షం కారణంగా రైతులు తమ ధాన్యం పూర్తిగా తడిసి నీటి పాలు అయిందని ఆవేదన వ్యక్తం చేశారు. తడిసిన ధాన్యం చేతులతో పట్టుకొని ఆవేదన వ్యక్తం చేస్తున్న రైతులు.రోజులు గడుస్తున్న కొద్దీ సకాలంలో ధాన్యాన్ని తూకం వేసి లారీలో తరలించడానికి ఆలస్యం చేసిన సెంటర్లు.వారికి కావాల్సినంత గోనే సంచులను ఇవ్వలేదని తమ యొక్క ధాన్యం పూర్తిగా తడిసి నీటిలో ఏరులై పారుతుందని తమ గోడును వెల్లబోసుకున్నారు.ఇకనైనా తక్షణమే అధికారులు స్పందించి తడిచిన ధాన్యాన్ని కొనుగోలు చేయగలరని విజ్ఞప్తి చేస్తున్నారు మళ్ళీ కూడా వర్షం ఉందని సూచన రావడంతో రైతులు భయాందోళనకు గురవుతున్నారు ఆకాశం వైపు చూస్తూ చేతిలో ధాన్యాన్ని పట్టుకొని ఏం చేయాలో అర్థం కాని పరిస్థితిలో ఉన్నారు.




# హనుమాన్ జయంతి వేడుకల్లో పాల్గొన్న జిల్లా కాంగ్రెస్ నాయకులు పసుమర్తి

కల్లూరు, మే 22 (తెలంగాణ పత్రిక) హనుమాన్ జయంతి సందర్భంగా కల్లూరు పెద్ద చెరువు కట్ట ఆంజనేయ స్వామి దేవాలయం లో గురువారం జరిగిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు పసుమర్తి చందర్ రావు, స్థానిక ఎమ్మార్వో పులి సాంబశివుడు. పాల్గొని అనంతరం భక్తులకు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు పసుమర్తి చందర్ రావు ని శాలువాతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెద్ద చెరువు కట్ట ఆంజనేయ స్వామి ఆలయ కమిటీ చైర్మన్ లక్కినేని నరసింహారావు, మేకల కృష్ణ, మందపాటి మాధవరెడ్డి, వలసాల సూర్యనారాయణ, వలసాల నరేంద్రబాబు, వలసల మోహన్ రావు, తలపరెడ్డి రాంరెడ్డి, పుచ్చకాయల సత్తిరెడ్డి, బొల్లం రామారావు, బయ్యవరపు నరేందర్ తదితరులు పాల్గొన్నారు..



# అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన అదనపు కలెక్టర్

కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక):గౌరవ జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) రాజీవ్ యువ వికాసం పథకం గురించి మండల ప్రత్యేక అధికారి / జెడ్పీ సీఈవో , ఈ డి ఎస్సి కార్పొరేషన్, ఎల్ డి ఎం తో మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆసిఫాబాద్ నందు సమీక్ష సమావేశం మంగళవారం నిర్వహించినారు. తగు సూచనలు జారీ చేసినారు. మండల ప్రజా పరిషత్ ఆసిఫాబాద్ యొక్క రాజీవ్ యువ వికాసం పథకానికి సంబంధించిన డెస్క్ వెరిఫికేషన్ , బ్యాంక్ సిబిల్ స్కోర్ ను సమీక్షించారు. సదరు కార్యక్రమానికి ఎంపీడీవో ఆసిఫాబాద్ ,మున్సిపల్ కమీషనర్ ఆసిఫాబాద్ ,మండల కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



# బాల్య వివాహాలను నిర్మించాలి

**- జువైనల్ జస్టిస్ బోర్డ్ చైర్ పర్సన్ అనంతలక్ష్మి**

కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక):బాల్య వివాహాలను జిల్లాలో నిర్మించడానికి అందరూ కృషి చేయాలని జువైనల్ జస్టిస్ బోర్డ్ చైర్పర్సన్ అనంతలక్ష్మి అన్నారు. జువైనల్ జస్టిస్ బోర్డ్ చైర్పర్సన్ శ్రీమతి అనంతలక్ష్మి అధ్యక్షతన నల్స చైల్డ్ ఫ్రెండ్లీ లీగల్ సర్వీసెస్ ఫర్ చిల్డ్రన్ స్కీం 2024 పైన జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ సెక్రటరీ యువ రాజా తో కలిసి సమన్వయ సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీమతి అనంతలక్ష్మి మాట్లాడుతూ జిల్లాలో బాల్య వివాహాల నిర్మూలనకు తీసుకుంటున్న చర్యలను డిసిపిఓ బూర్ల మహేష్ ను అడిగి తెలుసుకున్నారు. బాల్య వివాహ నిషేధ చట్టం 2006 సెక్షన్ 13 ప్రకారం బాల్య వివాహాల నిలుపుదలకు ఇక నుండి జూనియర్ సివిల్ జడ్జిగా తాను ఇంజక్షన్ ఆర్డర్లను జారీ చేస్తానని, ప్రతి బాల్య వివాహాన్ని ఇంజక్షన్ ఆర్డర్ల ద్వారా నిలుపుదల చేసేందుకు నా దృష్టికి తీసుకురావాలని ఆదేశించారు. అనంతరం జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ సెక్రటరీ యువరాజ మాట్లాడుతూ... బాల్య వివాహాలు, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, పిల్లలపైన లైంగిక దాడుల నిర్మూలన కు పగడ్బందీ చర్యలు తీసుకోవాలనీ బాల్యాన్ని బంధి చేసి వారి హక్కులకు భంగం కలిగించే ఎలాంటి చర్యలనైనా ఉపేక్షించరాదని , వారి హక్కుల రక్షణకు అన్ని శాఖల సమన్వయంతో కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిసిపిఓ బుర్ల మహేష్, చైల్డ్ హెల్ప్ లైన్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు



# కాల్వ పూడిక తీత పనులు పకడ్బందీగా పూర్తి చేయాలి





**- చివరి ఆయకట్టు వరకు నీటి ప్రవాహం చేరుకునేలా పనులు చేపట్టాలి**
**- సుల్తానాబాద్, ఓదెల మండలాల్లో ఎస్సారె-స్పీ కాలువలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

పెద్దపల్లి, ప్రతినిధి ,మే 22 ( తెలంగాణ పత్రిక) జిల్లాలో ఉన్న కాలువల పూడికతీత పనులు ఉపాధి హామీ పథకం క్రింద చేపట్టి పకడ్బందీగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. గురువారం సుల్తానాబాద్ మండలంలోని సుద్దాల గ్రామంలో,ఓదెల మండల కేంద్రం లో ఉన్న ఎస్సారెస్పీ కాలువలను జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,సుల్తానాబాద్ మండలంలోని సుద్దాల గ్రామంలో కాల్వలను వర్షా కాలం లోగా మేయిన్ కేనాల్ తో పాటు డిస్ట్రిబ్యూటరీ కాలువలు కూడా పూర్తి స్థాయిలో శుభ్రం చేయాలని, రాబోయే 20 రోజుల లోగా కాల్వల పనులు పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. అనంతరం ఓదెల మండలంలో ఉన్న దాదాపు 40 కిలోమీటర్ల మేర ఎస్సారెస్పీ కాలువలు, ఇతర నీటిపారుదల కాలువలు పూడికతీత, చెత్త తొలగింపు, పిచ్చి మొక్కల తొలగింపు వంటి పనులు ఉపాధి హామీ పథకం కింద చేపట్టాలని, అవసరమైన చోట కాల్వ మరమ్మత్తు పనులు కూడా చేయాలని కలెక్టర్ తెలిపారు. గ్రామాలలో ఉపాధి హామీ కూలీలను అధిక సంఖ్యలో నియమించి వర్షాకాలం లోపు కాల్వ పూడికతీత పనులు పూర్తి చేయాలని, కాల్వ చివరి ఆయకట్టు వరకు నీటి ప్రవాహం చేరుకునేలా పనులు జరగాలన్నారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం. కాళిందిని, సుల్తానాబాద్ ఎంపీడీవో దివ్య దర్శన్ రావు, ఓదెల ఎంపీడీవో తిరుపతి, ఎంపీ ఓ షబ్బీర్, ఏపిఓ రమేష్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మర్యాదపూర్వకంగా టీఎన్జీవో సంఘం అధ్యక్షులు కలిశారు



సంగారెడ్డి మే 22 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి.... తాజాగా సంగారెడ్డి జిల్లా తాసిల్దార్ గా బదిలీపై వచ్చిన జయరామ్ ను టీఎన్జీవో సంఘం అధ్యక్షులు జావిద్ అలీ, సెక్రెటరీ రవి మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా అభివృద్ధి ప్రభుత్వ సేవల ప్రాధాన్యత, ప్రజల మేలు కోసం కలిసి పని చేయాలని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. జయరాం గతంలో నిర్వహించిన పరిపాలనకు విశేషమైన గుర్తింపు లభించిందని, ఆయన అనుభవం సంగారెడ్డి ప్రజలకు ఉపయోగపడుతుందని నాయకులు అభిప్రాయపడ్డారు. తాసిల్దార్గా ఆయన నియమకం జిల్లా పరిపాలనను మరింత బలోపేతం చేసే విధంగా పనిచేస్తారని వారు బీమా వ్యక్తం చేశారు. జయరాం తాసిల్దార్ మాట్లాడుతూ, అందరి సహకారం ఉంటే ప్రభుత్వం ద్వారా వచ్చినటువంటి నిధులు గాని పనులు గాని అన్ని ప్రజలు మెచ్చేలా ప్రజలకు అవసరపడేలా అభివృద్ధికి ప్రభుత్వ సేవలను ప్రాధాన్యత ఇస్తూ పని చేస్తానని ఆయన ధీమా వ్యక్తం చేశారు. నేను చేసిన అనుభవంతో పనిచేస్తానని ఆయన ప్రజలకు అనుగుణంగా ప్రజలకు ఉపయోగపడేలా ఇన్ని సంవత్సరాల అనుభవం ఉన్నందుకు పరిపాలనను మరింత బలోపేతం చేస్తానని ఆయన తెలిపారు.

# కరెంట్ షాక్ తో ఆవు మృతి..



తెలంగాణ పత్రిక మే 22 దండేపల్లి దండేపల్లి మండలంలోని తాళ్లపెట్ గ్రామానికి చెందిన గొల్ల తిరుపతి అనే రైతు యొక్క పిల్లతల్లి ఆవు గురువారం కరెంటు షాక్ తగిలి మృతి చెందింది సుమారు దీని విలువ 50.000 యాభైవేలు వరకు ఉంటుంది తెలిపారు ఘటన స్థలానికి వచ్చిన కరెంటు సిబ్బంది తీరుపై మండిపడ్డా గ్రామ ప్రజలు అక్కడ ఇనుప స్థంభం దగ్గర కరెంటు షాక్ వస్తుంది అని చెప్పిన కరెంటు సిబ్బంది పట్టీంచుకోలేదు ఇకనైన ఇనుప స్థంబాలు తొలగించి సిమెంట్ స్తంభాలు ఏర్పాటు చేయాలని గ్రామ రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఇకనైనా విద్యుత్ అధికారులు వెంటనే స్పందించి ఇలాంటివి మళ్లీ పునరావతం కాకుండా చూడాలని కోరుతున్నారు,,

# శ్రీరామ్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు

**- ప్రత్యేక పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన తమ్ముడు అభిరామ్‌లి**



బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, మార్చి, 22)రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం కోదురుపాక గ్రామం తెలంగాణ పత్రిక రిపోర్టర్ మైలారం మహేష్ కొడుకు మైలారం శ్రీరామ్ కు పుట్టినరోజు సందర్భంగా ఈ రోజు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన కుటుంబ సభ్యులు నానమ్మ తాతయ్య కీ.శే మైలారం దేవయ్య, గంగవ్వ, అమ్మమ్మ తాతయ్య దేవమ్మ, చంద్రయ్య, (అమ్మ నాన్న విజయ మహేష్ తెలంగాణ పత్రిక రిపోర్టర్), పిన్ని బాబాయ్ లక్ష్మినారాయణ అఖిల,తమ్ముడు అభిరామ్, చెల్లెల్లు శ్రీహర్షిణి, లక్ష్మిప్రసన్న, తమ్ముడు వర్షిత్,లు శు భాకాంక్షలు తెలియజేసారు.

# కలెక్టరేట్ లో ఘనంగా భాగ్యరెడ్డి వర్మ జయంతి వేడుకలు...



నిర్మల్ జిల్లా:- ప్రతినిధిమే 22 తెలంగాణ పత్రి దళిత మహిళలు, విద్యార్థుల అభ్యున్నతికి విశేషంగా కృషి చేసిన మహనీయుడు ఎం.భాగ్యరెడ్డి వర్మ 137వ జయంతి వేడుకలను గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం, వర్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, దళితుల అభ్యున్నతికి, ముఖ్యంగా దళిత మహిళల విద్యాభివృద్ధికి భాగ్యరెడ్డి వర్మ చేసిన కృషి అపూర్వమన్నారు. ఆయన స్థాపించిన బాలికల పాఠశాలలు, విద్యాసంస్థలు దళితులకు వెలుగుల పతాకంగా నిలిచాయని కొనియాడారు. మహనీయుల జయంతులను అధికారికంగా నిర్వహించడం గర్వకారణమని, వారి ఆశయాల సాధనలో ప్రతి ఒక్కరు భాగస్వాములవ్వాలని పిలుపునిచ్చారు. వీటి ద్వారా యువతలో సమాజ సేవా స్ఫూర్తి పెంపొందుతుందని అభిప్రాయపడ్డారు. వర్మ ఆశయాలను నెరవేర్చే దిశగా చొరవ చూపాల అదనపు కలెక్టర్ కోరారుఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అభివృద్ధి శాఖల అధికారులు రాజేశ్వర్ గౌడ్, శ్రీనివాస్, శంకర్, మోహన్ సింగ్, నరసింహ రెడ్డి, దళిత సంఘాల నాయకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో గుర్తుతెలువని మృతదేహం...



సంగారెడ్డి మే 22 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి...%ా%సంగారెడ్డి ప్రభుత్వ దావకాన దగ్గర ఒక గుర్తు తెలియని మగ వ్యక్తి చనిపోయి ఉన్నారు వయసు సుమారు 50 నుండి 60 సంవత్సరాలు కలిగి ఉంటాడని భావించారు. ప్రభుత్వ దావకాన సిబ్బంది అట్టి వ్యక్తిని చూసి పోలీస్ స్టేషన్కు సమాచారం ఇవ్వగా, అట్టి వ్యక్తి శవాన్ని ప్రభుత్వ దావకాన మార్చ్యూరులో గుర్తింపు కోసం భద్రపరిచినారు. గుర్తుతెలియని వ్యక్తి ఎక్కడి నుండో వచ్చి సంగారెడ్డి ప్రభుత్వ దావకాన చుట్టుపక్కల రోజువారి బిక్షటన చేస్తూ గత చాలా రోజుల నుండి దావకాన పరిసర ప్రాంతాల్లో ఉంటున్నట్లు స్థానికులు సమాచారం తెలపడం జరిగినది. అట్టి గుర్తి తెలియని వ్యక్తి గురించి ఎవరికైనా తెలిసిన యెడల సంగారెడ్డి పట్టణ పోలీస్ స్టేషన్కు సమాచారం ఇవ్వవలసిందిగా సంగారెడ్డి పట్టణ ఎస్సై రమేష్ తెలిపారు.

# బాధిత కుటుంబానికి పూర్వ విద్యార్థుల అపన్న హస్తం



మల్లాపూర్ మే 22 (తెలంగాణ పత్రిక) మల్లాపూర్మండలంలోని గొర్రెపల్లి గ్రామానికి చెందిన మాధం నాగరాజు ఇటీవల ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తో మృతిచెందగా ఆయన కుమార్తె శ్రీవిద్య పేరు మీద కేడీసీసీ బ్యాంక్ లో 47 వేల రూపాయలను 2006-07 చెందిన పూర్వ విద్యార్థులు జమ చేసి ఫిక్స్ డిపాజిట్ చేసి డిపాజిట్ పత్రాన్ని వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. స్నేహితుడి కుటుంబానికి అన్ని విధాలుగా ఆదుకుంటామని హామీని ఇచ్చారు. ఇక్కడ పూర్వ విద్యార్థులు ముత్యాల రమేష్, పడాల రాజశేఖర్,చేదలు హరీష్, జిట్టవేణి నరసయ్య, కనక రాజశేఖర్, కట్ట వీరేంద్ర చారి, దేవ రమేష్, బ్యాంకు సిబ్బంది వినాయక్, నాగేంద్ర తదితరులున్నారు.

# నూతన దేవాలయాలను దర్శించుకున్న వంటెద్దు.



మఠంపల్లి, మే 22(తెలంగాణ పత్రిక ) సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం హనుమంతుల గూడెం గ్రామంలో నెలకొల్పిన శ్రీ సీతారామ లక్ష్మణ అభయాంజనేయ స్వామి దేవాలయాన్ని బి ఆర్ ఎస్ పార్టీ హుజుర్ నగర్ నియోజకవర్గ సమన్వయ కర్త వంటెద్దు వేణుగోపాల్ రెడ్డి గురువారం సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన వెంట హుజుర్ నగర్ మాజీ జడ్పీటిసి కొప్పుల సైదిరెడ్డి, డాక్టర్ కె యల్ యన్ రెడ్డి, గ్రామ సర్పంచ్ బారెడ్డి రజిత సీతారాంరెడ్డి,మండల పార్టీ మాజీ అధ్యక్షులు కొలహలం కృష్ణంరాజు, బారెడ్డి రవీందర్ రెడ్డి, బారెడ్డి నరసింహారెడ్డి, గుమ్మిత సైదిరెడ్డి, జనార్దన్ రెడ్డి, మట్టారెడ్డి, వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆగి ఉన్న లారీని ఢీకొట్టిన బైక్....

**- యువకుడి మృతి**



తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ- మే 22 :-నేరడిగొండ మండలం లోని జాతీయ రహదారి పైన ఆగి ఉన్న లారీని బైక్ తో డీ కొట్టి ఘటన స్థలంలో యువకుడు మృతి చెందాడు. ఎస్ ఐ శ్రీకాంత్ వివరాల ప్రకారం.. ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని కే ఆర్ కే కాలనీకి చెందిన ఆరేల్లి శాంతి స్వరూప్ (17) బుధవారం ద్విచక్ర వాహనం పై నిజామాబాద్ వెళ్లి వస్తున్న క్రమంలో ఆరేపల్లి గ్రామ సమీపాన కంటైనర్ లారీని ఢీకొనడంతో తలకు బలమైన గాయాలు కాగా నిర్మల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందాడని డాక్టర్ నిర్ధారించారు.

# తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలి:
## బీజేపీ జిల్లా అధ్యక్షులు దినేష్ కులాచారి




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) మే 22:అకాల వర్షాల కారణంగా తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేశ్ కులాచారి గురువారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియలో కాంగ్రెస్ నాయకులు, ఎమ్మెల్యేలు తలదూర్చడం, సేకరణ కేంద్రాలను అనుభవం లేని వారికి అప్పగించడంతో తీవ్ర ఆలస్యమై రైతులు నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ధాన్యం తడిసిముద్దమవుతున్నా అధికారులు తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ధాన్యం, పంట నష్టపోయిన రైతులకు వెంటనే నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు.

# మున్సిపల్ సిబ్బంది బాధ్యతతో పనిచేయాలి



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) మే 22:నిజామాబాద్ మున్సిపల్ సిబ్బంది బాధ్యతతో నగరంలో పనిచేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్ ఆదేశించారు. గురువారం నగరంలోని పలు లోతట్టు ప్రాంతాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వర్షాకాలం నేపథ్యంలో అధికారులంతా అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. మురికి కాలువలు ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని,ఇంటింటి చెత్త సేకరణ పక్కాగా జరపాలని సూచించారు. వర్షాకాలంలో వ్యాధులు సంక్రమించకుండా ఉండాలంటే మున్సిపల్ సిబ్బంది బాధ్యతతో పనిచేయాలని స్పష్టం చేశారు. అలాగే ఇంజినీరింగ్ విభాగం అధికారులు లోతట్టు ప్రాంతాల్లో పర్యటించాలని ఆదేశాలు జారీ చేశారు. కమిషనర్ వెంట మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ సానిటరీ ఇన్స్పెక్టర్లు, జవాన్లు తదితరులు ఉన్నారు.

# భారీ వర్షానికి తడిసిన ధాన్యం అన్నదాత ఆవేదన



మల్లాపూర్ మే 22 (తెలంగాణ పత్రిక) మ ల్లాపూర్ మండలంలోని వేంపల్లి గ్రామంలో కురిసిన భారీ వర్షం కారణంగా రైతులు తమ ధాన్యం పూర్తిగా తడిసి నీటి పాలు అయిందని ఆవేదన వ్యక్తం చేశారు. తడిసిన ధాన్యం చేతులతో పట్టుకొని ఆవేదన వ్యక్తం చేస్తున్న రైతులు. రోజులు గడుస్తున్న కొద్దీ సకాలంలో ధాన్యాన్ని తూకం వేసి లారీలో తరలించడానికి ఆలస్యం చేసిన సెంటర్లు. వారికి కావాల్సినంత గోనే సంచులను ఇవ్వలేదని తమ యొక్క ధాన్యం పూర్తిగా తడిసి నీటిలో ఏరులై పారుతుందని తమ గోడును వెల్లబోసుకున్నారు. ఇకనైనా తక్షణమే అధికారులు స్పందించి తడిచిన ధాన్యాన్ని కొనుగోలు చేయగలరని విజ్ఞప్తి చేస్తున్నారు మళ్ళీ కూడా వర్షం ఉందని సూచన రావడంతో రైతులు భయాందోళనకు గురవుతున్నారు ఆకాశం వైపు చూస్తూ చేతిలో ధాన్యాన్ని పట్టుకొని ఏం చేయాలో అర్థం కాని పరిస్థితిలో ఉన్నారు.

# డ్రంకన్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన ముగ్గురికి జైలు శిక్షా , 11 మందికి జరిమానా



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) మే 22 : మద్యం తాగి వాహనాలు నడిపినటువంటి 14 మందికి ట్రాఫిక్ ఏసీపీ మస్తాన్ అలీ ఆదేశానుసారం ఇన్స్పెక్టర్ పి.ప్రసాద్ గురువారం కౌన్సిలింగ్ నిర్వహించారు. అనంతరం సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ నూర్ జాన్ ఎదుట హాజరుపరచగా 11 మందికి 20500 / రూపాయల జరిమానా విధించి ( 1 ) షేక్ అల్తాఫ్ తండ్రి బాబు ఎల్లమ్మ గుట్ట వ్యక్తికి ఒక రోజు జైలు శిక్ష ( 2 )గుంజరి అంకం రాజు తండ్రి వెంకటేశ్వరరావు నివాసం నరసాపూర్ (3) రేంజర్ల వడ్డెన్న తండ్రి పోతన నివాసము చంద్ర నగర్ అను వ్యక్తులకు రెండు రోజుల జైలు శిక్ష విధించారు.

# హనుమాన్ జయంతి వేడుకల్లో పాల్గొన్న మట్టా దయానంద్



తల్లాడ, మే 22 (తెలంగాణ పత్రిక) హనుమాన్ జయంతి సందర్భంగా తల్లాడ మండలం, అంజనాపురం గ్రామం లో జరిగిన ప్రత్యేక పూజ కార్యక్రమాల్లో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ భక్తులతో కలిసి పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమంలో తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్, తల్లాడ మండలం, తల్లాడ గ్రామం, అంజనాపురం గ్రామం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు...

# ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు



తెలంగాణ పత్రిక మే 22 దండేపల్లి దండేపల్లి మండలంలోని మేదరి పేట ఆంజనేయ స్వామి ఆలయంలో గురువారం 108 హనుమాన్ చాలీసా పారాయణనీ ఆలయ కమిటీ సభ్యులఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. హనుమాన్ చాలీసా పారాయణానికి దండేపల్లి మండలం నుండి కాకుండా మంచిర్యాల జిల్లా కేంద్రం నుండి భగవద్గీత భక్తులు రావడం జరిగింది హనుమాన్ చాలీసా ఉదయం 4:00 నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు పూర్తిచేసి 121వ రోజు హనుమాన్ మాల పూర్తి చేసుకున్న కురిసేంగ అరుణ్ గురు స్వామికి సన్మానం చేశారు అనంతరం భక్తులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు గ్రామస్తులు భక్తులు పాల్గొన్నారు

# భాగ్య రెడ్డి వర్మ పోరాట స్ఫూర్తి మనందరికీ ఆదర్శం కలెక్టర్ సత్య ప్రసాద్



మే 22 (తెలంగాణ పత్రిక)జగిత్యాల పట్టణం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన మ్యాదరి భాగ్యరెడ్డి వర్మ 137వ జయంతి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ భాగ్య రెడ్డి వర్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ మాట్లాడుతూ భాగ్యరెడ్డి వర్మ దళిత వైతాళికుడిగా ప్రసిద్ధి చెందారు, హైదరాబాద్ సంస్థానంలో 26 దళిత బాలికల పాఠశాలలను స్థాపించి , వారి అభ్యున్నతికి గట్టి పునాదులు వేశాడని మన్యసంఘం, సంఘ సంస్కార నాటకమండలి , అహింస సమాజం లను స్థాపించి హైదరాబాద్ ప్రాంతంలో సంఘ సంస్కరణలకై కృషి చేసాడని పేర్కొన్నాడు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ బిఎస్ లత ఎస్సీ సంక్షేమ అధికారి రాజ్ కుమార్, దళిత సంఘ నాయకులు జిల్లా అధికారులు, కలెక్టరెట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడ మున్సిపాలిటీ పరిధిలో రెండో విడత ఇందిరమ్మ ఇండ్ల మంజూరి ఉత్తర్వులు...

**- జిల్లా కలెక్టర్ తో కలిసి పంపిణీ చేసిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్.**



వేములవాడ, మే,22, తెలంగాణ పత్రిక.వేములవాడ మున్సిపాలిటీ పరిధిలో రెండో విడత క్రింద 484 ఇందిరమ్మ ఇండ్ల మంజూరి ఉత్తర్వులు ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ తో కలిసి వేములవాడ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ, ఇండ్లు లేని నిరు పేదలకు మొదటి విడతలో ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తుందని అన్నారు. గతంలో అనేకసార్లు దరఖాస్తు చేసుకున్నప్పటికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల రాలేదని అన్నారు. రాబోయే 4 సంవత్సరాల పాటు ప్రతి సంవత్సరం అసెంబ్లీ నియోజకవర్గానికి 3,500 చోప్పున ఇందిరమ్మ ఇండ్ల ప్రభుత్వం మంజూరు చేస్తుందని అన్నారు.ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మనం ప్రాంతంలో వేయి కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు సీఎం చేతుల మీదుగా శంకుస్థాపన చేసుకున్నామని తెలిపారు. గతంలో పాలకులు వేములవాడ ఆలయానికి 100 కోట్లు విడుదల చేస్తామని మోసం చేశారని, నేడు ప్రజా ప్రభుత్వంలో వేములవాడ ఆలయ అభివృద్ధి చేస్తున్నామని అన్నారు.వర్షాకాలం ముగిసిన తర్వాత 3వ బ్రిడ్జి నిర్మాణం చేపట్టి పూర్తి చేస్తామని అన్నారు.గుడి చెరువు లో మురుగు నీరు నీల్వకుండా 9 కోట్ల ఖర్చు చేసి నివారణ చర్యలు చేపట్టామని అన్నారు. మూల వాగు శుభ్రం చేస్తున్నామని అన్నారు. వేములవాడ ఆలయ విస్తరణకు పకడ్బందీగా చర్యలు చేపట్టామని, ఆలయం మూసివేస్తామని అపోహలు సృష్టిస్తున్నారని, భక్తులు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ప్రతి నిత్యం స్వామివారికి నిత్యకృత్యం అభిషేకాలు ప్రత్యేక పూజలు యధావిధిగా జరుగుతాయని అన్నారు.గత ప్రభుత్వం సృష్టించిన ఆర్థిక విధ్వంసాన్ని సరిచేస్తూ ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని, రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితి 10 లక్షలకు పెంపు, మహిళలకు ఆర్టిసి బస్సులో ఉచిత బస్సు ప్రయాణం , 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయల గ్యాస్ సిలిండర్ సరఫరా చేస్తున్నామని, రైతులకు 2 లక్షల వరకు పంట రుణ మాఫీ, సన్న వడ్లకు క్వింటాళ్ల 500 బోనస్, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రెసిడెన్షియల్ పాఠశాలలో 40% డైట్ చార్జీలు, 200 శాతం కాస్మోటిక్ చార్జీల పెంపు, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణం వంటి అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల చేపట్టామని అన్నారు.ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద లబ్ధిదారులకు 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందిస్తున్నామని అన్నారు. 400 గజాల నుంచి 600 గజాల లోపు ఏంటి నిర్మాణం జరిగితే 4 దశలో గ్రీన్ చానల్ ద్వారా 5 లక్షల సహాయం అందుతుందని అన్నారు. బేస్మెంట్ దశలో 1లక్ష రూపాయల, గోడల దశలో 1లక్ష వేలు, స్లాబ్ దశలో 2లక్షలు ఇంటి నిర్మాణం పూర్తయిన తర్వాత మరో లక్ష రూపాయలు ఆర్థిక సహాయం అందుతుందని అన్నారు.ఇంటి జాగా లేని నిరు పేదలకు కూడా రెండవ దశలో ఇండ్లు తప్పకుండా ఇస్తామని, ఎవరు ఆందోళన పడాల్సిన అవసరం లేదని అన్నారు. గతంలో పేదలకు అసైన్మెంట్ భూముల పంపిణీ చేసింది తమ హయంలో మాత్రమేనని, గత 10 సంవత్సరాల కాలంలో అసైన్మెంట్ కమిటీలు లేవని, నేడు మరోసారి భూ భారతి లో ఎమ్మెల్యేల ఆధ్వర్యంలో అసైన్మెంట్ కమిటీలు ఏర్పాటు చేసి నిరుపేదలకు ఇంటి స్థలాలు అందిస్తామని అన్నారు. రాజీవ్ యువ వికాసం క్రింద 4 వేల మంది యువతకు త్వరలో స్వయం ఉపాధి యూనిట్ల ఏర్పాటు సబ్సిడీ విడుదల చేస్తామని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పూర్తి స్థాయి సహకారం అందిస్తామని, ప్రభుత్వం తరపున ఉచితంగా ఇసుక సరఫరా చేస్తామని తెలిపారు.జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ, భూమి లేని నిరు పేదలకు అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూమ్



ఇండ్ల పూర్తి చేసి అందించేందుకు స్థానిక ఎమ్మెల్యే తో కలిసి ప్రణాళికలు తయారు చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వం రాబోయే రోజుల్లో భూమి లేని నిరు పేదలకు ఇంటి పట్టాల పంపిణీ చర్యలు తీసుకుంటుందని అన్నారు.వేములవాడ పట్టణ పరిధిలో నేడు పంపిణీ చేసిన 484 ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులు ఇంటి నిర్మాణ పనులు 30 రోజుల లోగా ప్రారంభించాలని అన్నారు. ఇంటి నిర్మాణంలో పేదలకు పూర్తి సహకారం అందిస్తామని, పెట్టుబడి లేని పేదలకు లక్ష రూపాయలు స్వయం సహాయక మహిళా సంఘాల ద్వారా అందిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో పిడి హౌసింగ్ శంకర్, మున్సిపల్ కమిషనర్ అన్వేష్, మార్కెట్ కమిటీ చైర్మన్ రాజు వైస్ చైర్మన్ రాకేష్ సెస్ డైరెక్టర్ ఉమా ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దు...

**- ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది.**
**- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ**

నిర్మల్ జిల్లా:- ప్రతినిధి మే 22 తెలంగాణ పత్రికనిన్న కురిసిన భారీ వర్షం కారణంగా ఖానాపూర్ మార్కెట్‌యార్డ్‌లో తడిసిన ధాన్యాన్ని గురువారం జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్‌లతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వరి రైతులు నష్టపోకుండా అన్ని చర్యలు తీసుకుంటామని తెలిపారు. వర్షంతో ధాన్యం తడవడంతో రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని కోరారు. ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, రైతులు నష్టపోకుండా తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అధిక తూకం తో కొనుగోళ్లు జరిపితే సంబంధిత నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ధాన్యం శుభ్రపరిచి, ఎండబెట్టే ఏర్పాట్లు చేయాలని, కొనుగోళ్లను వేగవంతం చేసి వెంటవెంటనే మిల్లులకు తరలించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఎంఎల్ఏ బొజ్జు పటేల్ మాట్లాడుతూ, వర్షాలతో ధాన్యం తడవడం బాధకరమని, కొనుగోళ్లను వేగవంతం చేయాలనీ అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం పూర్తిగా రైతుల పక్షాన నిలుస్తుందని తెలిపారు. అధిక తూకాలు వేయడం, తక్కువ ధరలకు కొనుగోలు చేయడం వంటి పరిస్థితులు తలెత్తకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. మార్కెట్‌యార్డ్‌లో తడిసిన ధాన్యాన్ని పరిశీలించి, తక్షణ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.ఈ పరిశీలనలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, ఆర్డీఓ రత్నాకళ్యాణి, సివిల్ సప్లై డి ఎం సుధాకర్, తహసీల్దార్ సుజాత, వ్యవసాయ అధికారులు, రైతులు పాల్గొన్నారు..



# హింసకు గురవుతున్న మహిళలకు సఖీ సెంటర్ ద్వారా సేవలు

**- రంగంపల్లి లోని సఖీ సెంటర్ ను పరిశీలించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

పెద్దపల్లి, ప్రతినిధి మే 22 ( తెలంగాణ పత్రిక)హింసకు గురవుతున్న మహిళలకు సఖీ సెంటర్ ద్వారా సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రంగంపల్లి లోని సఖీ సెంటర్ ను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,హింసకు గురవుతున్న మహిళలకు సఖీ సెంటర్ ద్వారా రిలీఫ్ రావాలని,ఇటువంటి కెసుల పై ఆధిక శ్రద్ధ వహించాలని కలెక్టర్ సూచించారు. సఖీ సెంటర్ కు వచ్చిన మహిళల సమస్య పరిష్కారానికి కృషి చేసి వారిని రెగ్యులర్ గా ఫాలో అప్ చేయాలని కలెక్టర్ తెలిపారు సఖి సెంటర్ కు వచ్చే బాధితులకు అవసరమైన కౌన్సిలింగ్ అందించాలని, వివిధ కేసులలో అవసరమైన సందర్భంలో న్యాయ సలహా సైతం అందించాలని కలెక్టర్ సూచించారు. గోదావరిఖని లో ఒక మహిళను, ఆమె



పిల్లలను 3 సంవత్సరాల పాటు అక్రమంగా నిర్బంధించిన మెస్త్రీ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ గోదావరిఖని ఏసిపి ని ఆదేశించారు.ప్రస్తుతం ప్రతినెల దాదాపు 20 మంది మహిళలు సఖి సెంటర్ ను ఆశ్రయిస్తున్నారని , గ్రామాలలో విస్తృతంగా పర్యటిస్తూ



సఖీ సెంటర్ ద్వారా అందించే సేవల గురించి ప్రచారం కల్పించి ,సఖి సెంటర్ కు వచ్చే బాధితుల సంఖ్య పెంచాలని కలెక్టర్ అన్నారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా సంక్షేమ అధికారి వేణుగోపాల్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నవసమాజాన్ని బాగు చేసేది ప్రాథమిక స్థాయి బోధించే ఉపాధ్యాయులు

**సమాజ నిర్మాతలే ప్రాథమిక స్థాయి విద్య బోధించే ఉపాధ్యాయులు**

జిల్లా విద్యాశాఖ అధికారి పి రామారావు3వరోజు లి వడ్యాల్ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న శిక్షణ కార్యక్రమాన్ని ఆకస్మికంగా సందర్శించిన లిజిల్లా విద్యాశాఖ అధికారి పి .రామారావులిఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఉపాధ్యాయులకు విద్యావ్యవస్థ అభివృద్ధికి తగు సూచనలు చేశారు ఉపాధ్యాయులు పాఠశాలకు సమయానికి హాజరు కావాలని సూచించారు. విద్యార్థుల నమోదు పెంచడానికి,విద్యార్థుల తల్లిదండ్రులకు ఉపాధ్యాయులపై నమ్మకం పెంచే ప్రయత్నం చేయాలి, దీనికిగాను విద్యార్థులకు గుణాత్మక విద్యను అందించాలి ప్రైవేటు పాఠశాలకు, ప్రభుత్వ పాఠశాలకు తేడాలు తెలియజేయాలి, ఆడపిల్లలకు డబ్బులు పొదుపు ఎలా చేయాలో తెలియజేయాలి,పాఠశాలలో ఉపాధ్యాయులు బెస్ట్ ప్రాక్టీస్ ను ఎస్సీఈఆర్టీ వెబ్సైట్ లో అప్లోడ్ చేయాలి శిక్షణలో నేర్చుకున్నవి పాఠశాల స్థాయిలో అమలుపరచాలి గతంలో జరిగిన ఉపాధ్యాయ శిక్షణలకు ,ఇప్పుడు జరగబోయే శిక్షణ



కార్యక్రమాలకు తేడాలు అడిగి తెలుసుకోవడం జరిగింది.ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ బోధనపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి, డిజిటల్ విద్య వైపు ప్రభుత్వ బడులు ముందుకెళు ్తన్నాయని విషయాన్ని ప్రతి ఇంటికి చేరవేయాలని సూచించారు.ఈ నేపథ్యంలోనే ఉపాధ్యాయులకు ప్రాథమిక శిక్షణ చేపడుతున్నామని తెలిపారు వివిధ మార్గాల్లో వృతి నైపుణ్యాన్ని పెంచుకోవాలని టీచర్లకు సూచించారు.అంకితభావం ఉంటే అన్ని సాధ్యమేనని పేర్కొన్నారు నాణ్యమైన బోధన నైపుణ్యమున్న ఉపాధ్యాయులు ప్రభుత్వ బడుల్లోనే ఉన్నారని వాస్తవాన్ని విద్యార్థుల తల్లిదండ్రులకు అర్థమయ్యేలా చెప్పాలని సూచించారు,కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి ఆర్ .అశోక్ వర్మ ,మండల రిసోర్స్ పర్సన్లు అర్చన, శివరాణి మోహన్ ,చంద్రమోహన్ ,తేజ ,సాయన్న ,గంగాధర్ ,క్లస్టర్ రిసోర్స్ పర్సన్లు,మహేందర్ ,సుధాకర్ ,మండల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది.

# నిరుపేదలకే ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలి

**- ఇండ్ల కేటాయింపులో అధికారపార్టీ నాయకుల జోక్యాన్ని నివారించాలి**
**- గౌని ఐలయ్య,మండల వెంకన్న.**



డోర్నకల్ మే 22(తెలంగాణ పత్రిక)ప్రభుత్వ పథకాలలో పారదర్శకతను, ప్రమాణాలను పాటించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై వుంటుందని,ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపులో ప్రజాప్రతినిధుల, అధికార పార్టీ నేతల జోక్యాన్ని నివారించాలని సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య డిమాండ్ చేశారు. ఈరోజు ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో జరుగుతున్న అవినీతి అవకతవకలను అరికట్టాలని కోరుతూ మహబూబాబాద్ కలక్టర్ కార్యాలయం ముందు సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా ఐలయ్య మాట్లాడుతూ రేవంత రెడ్డి ప్రభుత్వం నిర్వహించిన సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వే ప్రాతిపదికగా నిరుపేదలకు ప్రాధాన్యతా క్రమంలో ఇందిరమ్మ ఇండ్లను గ్రామసభల ఆమోదం తో కేటాయించాలని డిమాండ్ చేశారు. అధికార యంత్రాంగాన్ని నామినల్ చేస్తూ కాంగ్రెస్ పార్టీ ఏకపక్షంగా చేసే ఎంపిక ప్రక్రియను రద్దు చేయాలన్నారు. ప్రజాపాలన పేరుతో అమలు చేస్తున్న పక్షపాత ఏకపక్ష విధానాలకు స్వస్తి పలకాలని,ఇందిరమ్మ ఇండ్ల కమిటీలను రద్దు చేసి ఇండ్ల ఎంపిక బాధ్యతను అధికారులకు అప్పగించాలని , పదేళ్ళ టిఆరెస్ పాలన అవినీతి అక్రమాలతో సాగిందని, తాము అధికారంలోకి వస్తే పారదర్శకమైన ప్రజాపాలన అందిస్తామని హామీయిచ్చి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత మాట మార్చి గత ప్రభుత్వాలను తలదన్నే విధంగా ఏక పక్షంగా వ్యవహరిస్తున్నదని అన్నారు. పేదలందరికీ ఇందిరమ్మ యిండ్లు యిస్తామని చెప్పిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆ పథకాన్ని కాంగ్రెస్ పార్టీ స్వంత పథకంగా మార్చివేసిందని, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో ఇందిరమ్మ ఇండ్ల కమిటీలను వేసి ఎలాంటి ప్రమాణాలు, పద్ధతులు పాటించకుండా ఇష్టారాజ్యంగా ఇండ్ల కేటాయింపులు చేస్తున్నారని, సమగ్ర ఇటింటి కుటుంబ సర్వే చేసి ఇందిరమ్మ ఇండ్లకు అర్హులైన వారి పేర్లను పంచాయతీ గ్రామ సభలలో చదివి ఆ లిస్టులను ఆన్లైన్ చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆ సర్వే ప్రకారం నిరు పేదలైన వారికి ప్రాధాన్యతా క్రమంలో ఇందిరమ్మ ఇండ్లను కేటాయించకుండా గుట్టు చప్పుడు కాకుండా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో పేర్లు రాయించుకొని ఎమ్మెల్యే, ఇన్ చార్జ్ మంత్రుల సిఫారసులతో లిస్టు ఫైనల్ చేస్తున్నారని విమర్శించారు. ఇప్పటికే నియోజక వర్గానికి 3500 ఇండ్ల చొప్పున లబ్దిదారుల లిస్టు ఫైనల్ అయిందని, 2వ, 3వ దశ లిస్టులు కూడా ఫైనల్ అవుతున్నాయని రాష్ట్ర మంత్రులు ప్రకటిస్తున్నారని అన్నారు. కోరారు. ఈధర్నాలో ఏఐకేఎంఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మండల వెంకన్న మాట్లాడుతూఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో భారీగా అవినీతి, అశ్రిత పక్షపాతం చోటు చేసు కొంటున్నాయని అన్నారు. గతంలో టీఆరిస్ ప్రభుత్వం డబుల్ బెడ్రూం ఇండ్లను ఎమ్మెల్యేల ద్వారా కేటాయింపులు చేయటంపై పెద్ద ఎత్తున విమర్శలు, వ్యతిరేక రావటం, కోర్టుకూడా జోక్యం చేసుకోవటంతో వెనక్కి తగ్గి లాటరీ పద్ధతిలో ఇండ్లను ఎంపిక చేసే విధంగాజీవో నెంబర్ 12ను తీసుకొచ్చిందని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కనీసం ఆ పద్ధతిని కూడా పాటించకుండా ఇష్టాను సారంగా, ఏకపక్షంగా ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపుకు పాల్పడుతున్నదని ఆరోపించారు. ప్రతిపక్ష ఎమ్మెల్యేలకు కూడా అవకాశం యివ్వకుండా ఇన్ చార్జ్ మంత్రి ఆమోదంతోనే ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక జరగాలని నిబందన పెట్టిందని,ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రభుత్వ పథకంగా కాకుండా పూర్తిగా కాంగ్రెస్ పార్టీ స్వంత పథకంగా అమలు చేసుకోవటానికి కాంగ్రెస్ ప్రభుత్వం పూనుకొంటున్నదని విమర్శించారు.న్యూడెమోక్రసీ మహబూబాబాద్ డివిజన్ కార్యదర్శి నందగిరి వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ఈధర్నాలో సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర, జిల్లా నాయకులు బండారి ఐలయ్య, మోకాళ్ళ మురళీకృష్ణ, నందగిరి వెంకటేశ్వర్లు, ఊకె పద్మ,జడ సత్యనారాయణ,హలావత్ లింగ్యా, గుజ్జు దేవేందర్, శివారపు శ్రీధర్,గుగులోత్ సక్రు,బట్టు చైతన్య,గజ్జి లింగన్న తిరుపతమ్మ,యాకన్న,నేతకాని రాకేశ్,మాదంశెట్టి నాగేశ్వరరావు,బోనగిరి మధు, సామ పాపయ్య పర్వత కోటేష్ తెలబోయిన లక్ష్మయ్య ఎండి జబ్బార్ తదితరులు పాల్గొన్నారు.ధర్నా అనంతరం పార్టీ నాయకత్వం కలెక్టర్ కలిసి వినతి పత్రం సమర్పించారు.

## మల్లాపూర్ లోని ఎరువుల మరియు విత్తనాల దుకాణాల తనిఖీలు



మల్లాపూర్ మే 22 (తెలంగాణ పత్రిక)కోరుట్ల ఏడిఎ దండ రమేష్ మల్లాపూర్ మండలంలోని ముత్యంపేట్ సాతారం వేంపల్లి మల్లాపూర్ లోని ఎరువుల మరియు విత్తనాల దుకాణాలను తనిఖీలు నిర్వహించారు. ఏ డి ఏ దండ రమేష్ మాట్లాడుతూ రైతులు తప్పనిసరిగా గుర్తింపు పొందిన కంపెనీ విత్తనాలను అధికృత డీలర్ల వద్ద కొనుగోలు చేసి తప్పనిసరిగా బిల్లును తీసుకొని పంటకాలం పూర్తయ్యేంతవరకు భద్రపరచుకోవాలి. భూమి ఉన్న ప్రతి రైతు తనకు ఉన్న భూములకు సంబంధించిన వివరములతో ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి. రెవెన్యూ శాఖ ద్వారా సేకరించిన భూ యాజమాన్య వివరాలను ఆధార్ కార్డుతో అనుసంధానం చేసి ఫార్మర్ ఐడి కేటాయించడం జరుగుతుంది.కేంద్ర ప్రభుత్వ పథకాలకు ఈ ఫార్మర్ ఐడి అనుసంధానం చేయబడుతుంది. కావున పీఎం కిసాన్ లబ్ధిదారులు తర్వాత వచ్చే విడత పొందాలంటే తప్పనిసరిగా ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి.ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవడానికి రైతులు ఆధార్ కార్డు పట్టాదార్ పాస్ పుస్తకం ఆధార్ తో లింకు చేయబడిన ఫోను తీసుకొని సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారి వద్ద చేయించగలరని తెలిపారు.అతని వెంట వ్యవసాయ అధికారి లావణ్య ఉన్నారు.

## గ్రామ పంచాయతీ నిధులు స్వాహా



**- పిర్యాదు చేసిన పట్టించుకోని అధికారులు**
**- అధికారుల తీరుపై మండిపడుతున్న గ్రామస్తులు**
**- జిల్లా స్థాయి అధికారులు స్పందించాలని గ్రామస్తులవినతి**
**- లేకుంటే చలో కలెక్టరెట్ ముట్టడి**

మఠంపల్లి, మే 22(తెలంగాణ పత్రిక )సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం రఘునాథపాలెం గ్రామ పంచాయతీ నిధులను పంచాయతీ కార్యదర్శి స్వాహా చేసిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఇందుకు సంబంధించి గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం పంచాయతీ కార్యదర్శి దారావత్ లక్ష్మణ్ నాయక్ గ్రామ పంచాయతీ సిబ్బంది వేతనాలు మూడు నెలల జీతాలు చెల్లింపులు ఉండగా ఐదు నెలలు వేతనాలు సిబ్బందికీ ఇవ్వాలని ప్రభుత్వానికి తప్పుడు సమాచారం ఇచ్చి సుమారు నాలుగు లక్షల రూపాయల నిధులను తన స్వంతానికి వాడుకోడంతో గ్రామస్తులు కొందరు పూర్తి ఆధారాలతో జిల్లా పంచాయతీ అధికారికి పిర్యాదు చేసి నెల రోజులు గడుస్తున్న ఇప్పటి వరకు గ్రామంలో విచారణ చేపట్టకుండా ఎం పి డి ఓ గారు పంచాయతీ కార్యదర్శి ని, పిర్యాదు దారులను తన కార్యాలయంలోని ఛాంబర్ కు పిలిపించుకొని తూతు మంత్రంగా విచారణ చేపట్టినట్లు సమాచారం.కానీ అట్టి నివేదిక ఇప్పటి వరకు జిల్లా అధికారులకు చేరలేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. జిల్లా అధికారులు వెంటనే స్పందించి పంచాయతీ కార్యదర్శి ని సస్పెండ్ చేస్తూ స్వాహా చేసిన నిధులను రికవరీ చేయాలనీ లేనియెడల జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ఆందోళన చేస్తామని తెలిపారు.

# మహిళా సంఘాలు ప్రభుత్వ పథకాల పై అవగాహన కలిగి ఉండాలి

**- మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించాలి**
**- నూతనంగా ఏర్పాటు చేసిన స్వశక్తి మహిళా సంఘాలకు ప్రభుత్వ పథకాల పై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**





పెద్దపల్లి, ప్రతినిధి మే 22 ( తెలంగాణ పత్రిక) కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేసే వివిధ పథకాల పై మహిళ సంఘాల సభ్యులు అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో స్వశక్తి మహిళా సంఘాల పై సంబంధిత అధికారులతో నిర్వహించిన రివ్యూ సమావేశంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూమహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు వీలుగా ప్రభుత్వం మహిళా సంఘాలకు ఇందిరా మహిళా శక్తి ప్రోగ్రాం క్రింద ప్రతి సంవత్సరం దాదాపు 20 వేల కోట్ల రూపాయలు వడ్డీ లేని రుణాలు అందిస్తుందని, వీటిని సద్వినియోగం చేసుకుంటూ వివిధ వ్యాపార, వాణిజ్య రంగాల్లో మహిళలు రాణించాలని కలెక్టర్ సూచించారు.మహిళల సంక్షేమం కోసం వివిధ ప్రభుత్వ శాఖలు చేపట్టిన వివిధ ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలపై అవగాహన కల్పించేందుకు మహిళా సంఘాల సభ్యులకు ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేశామన్నారు.మహిళా సంఘాల సభ్యులకు పథకాల పై వివరాలతో కూడిన బుక్ లెట్అందించామన్నారు. మహిళా స్వయం సహాయక సంఘాల రుణాలతో పాటు రాజీవ్ యువ వికాసం, ఎస్సి సబ్ ప్లాన్, కేంద్ర ప్రభుత్వం అందించే పిఎంఈజిపి, పిఎంఎఫ్ఎంఈ వంటి వివిధ పథకాలను సమన్వయం చేసుకుంటూ ప్రత్యేక యూనిట్ స్థాపనకు ముందుకు రావాలని కలెక్టర్ సూచించారు. హార్టికల్చర్, వ్యవసాయ శాఖ లేదా ఇతర వాణిజ్య కార్యకలాపాల రూపకల్పన పై ఎటువంటి సందేహాలు ఉన్నా అధికారులు పూర్తి స్థాయిలో సహాకారం అందిస్తారని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ పథకాల పట్ల అవగాహన పెంచుకోని, వీటి ద్వారా ఆర్థికంగా ఎదిగేందుకు కార్యాచరణ తయారు చేసుకోవాలని అన్నారు. త్వరలో మండల స్థాయిలో కూడా మహిళా సంఘాలకు ప్రభుత్వ పథకాల పై అవగాహన కల్పిస్తామన్నారు.ఈ సమావేశంలో జడ్పీ సీఈఓ నరేందర్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం.కాళిందిని, డి డబ్ల్యు ఓ, వేణుగోపాల్, జిల్లా ఇరిగేషన్ అధికారి శ్రీనివాస్, డి ఎం %డ% హెచ్. ఓ .డా. అన్న ప్రసన్న కుమారి, బీసీ వెల్ఫేర్ అధికారి రంగారెడ్డి, ఎస్సీ వెల్ఫేర్ వినోద్ కుమార్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్‌లో ఘనంగా భాగ్యరెడ్డి వర్మ జయంతి వేడుకలు



నిర్మల్ జిల్లా:- ప్రతినిధి మే 22 తెలంగాణ పత్రిక దళిత మహిళలు, విద్యార్థుల అభ్యున్నతికి విశేషంగా కృషి చేసిన మహనీయుడు ఎం.భాగ్యరెడ్డి వర్మ 137వ జయంతి వేడుకలను గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం, వర్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, దళితుల అభ్యున్నతికి, ముఖ్యంగా దళిత మహిళల విద్యాభివృద్ధికి భాగ్యరెడ్డి వర్మ చేసిన కృషి అపూర్వమన్నారు. ఆయన స్థాపించిన బాలికల పాఠశాలలు, విద్యాసంస్థలు దళితులకు వెలుగుల పతాకంగా నిలిచాయని కొనియాడారు. మహనీయుల జయంతులను అధికారికంగా నిర్వహించడం గర్వకారణమని, వారి ఆశయాల సాధనలో ప్రతి ఒక్కరు భాగస్వాములవ్వాలని పిలుపునిచ్చారు. వీటి ద్వారా యువతలో సమాజ సేవా స్పూర్తి పెంపొందుతుందని అభిప్రాయపడ్డారు. వర్మ ఆశయాలను నెరవేర్చే దిశగా చొరవ చూపాల అదనపు కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అభివృద్ధి శాఖల అధికారులు రాజేశ్వర్ గౌడ్, శ్రీనివాస్, శంకర్, మోహన్ సింగ్, నరసింహ రెడ్డి, దళిత సంఘాల నాయకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## నూతన బాధ్యతలు చేపట్టిన ఎమ్మార్వో కు సన్మానం



హుజురాబాద్ మే 22 (తెలంగాణ పత్రిక) జమ్మికుంట నూతనంగా ఎమ్మార్వో బాధ్యతలు చేపట్టిన నల్ల వెంకట్ రెడ్డి ని ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ దేశిని స్వప్న కోటి, జమ్మికుంట కౌన్సిలర్లు బొంగోని వీరన్న,మారేపల్లి బిక్షపతి ,పొనుగంటి సారంగం ,మేడిపల్లి రవీందర్, దేశిని రాధా సదానందం, గుల్లి పూలమ్మ మొగిలి, బిట్ల కళావతి మోహన్,రాయి కంటి రాజకుమార్,పిట్టల శ్వేత రమేష్ పాల్గొన్నారు.

# కేసుల దర్యాప్తునందు నాణ్యత ప్రమాణాలను పాటించాలి.

**- యూఐ కేసులను పరిష్కరించేలా ప్రత్యేక డ్రైవ్**
**-జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్.**






తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ- మే 22 :-ఆదిలాబాద్ సబ్ డివిజనల్ పోలీస్ అధికారులతో అండర్ ఇన్వెస్టిగేషన్ కేసుల మేళాసాధ్యమైనంత వరకు పక్కా ప్రణాళికతో సబ్ డివిజనల్ పరిధిలో దాదాపు 300 కేసుల పరిష్కరించేలా చర్యలు. ఆదిలాబాద్ సబ్ డివిజనల్ పరిధిలో దీర్ఘకాలింగాకంగా పెండింగ్ లో ఉన్న అండర్ ఇన్వెస్టిగేషన్ కేసులను వీలైనంత త్వరగా సరైన సమయంలో, సరైన దర్యాప్తును నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ దర్యాప్తును పూర్తిచేసి ప్రజలకు న్యాయం చేకూరాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహజాన్ ఐపీఎస్ తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఆదిలాబాద్ సబ్ డివిజనల్ పరిధిలో మూడు పట్టణ పోలీస్ స్టేషన్ లు, మూడు సర్కిల్ కార్యాలయాలు, మొత్తం 12 పోలీస్ స్టేషన్లో పరిధిలో దాదాపు 300 కేసులనుసాధ్యమైనంత వరకు పక్కా ప్రణాళిక బద్ధంగా పూర్తి చేయాలని సూచించారు. బాధితులకు సరైన న్యాయం అనగా నేరస్తులకు శిక్షలు పడడమే అని తెలియజేశారు. ఒక్కో సర్కిల్ కార్యాలయ అధికారితో ప్రత్యేకంగా విడివిడిగా ఒక్కొక్క కేసుపై క్షుణ్ణంగా కేసు దర్యాప్తు, ప్రస్తుత పరిస్థితి పై ఆరా తీశారు. పెండింగ్లో ఉన్న కేసులను పూర్తి చేయాలని సూచించారు. ముఖ్యంగా పెండింగ్లో ఉన్న కేసులలో ఎంసి రిపోర్టులు, పీఎంఈ రిపోర్టు, ఎంవిఐ రిపోర్టులు, ఫైర్ అధికారి కార్యాలయంలో ఉన్న పెండింగ్ రిపోర్టులు, అగ్రికల్చర్ కార్యాలయంలో ఉన్న రిపోర్టులు లాంటి చిన్నచిన్న వాటిని త్వరగా సంబంధిత అధికారులతో మాట్లాడి పూర్తి చేయాలన్నారు. ముఖ్యంగా ఎక్సైజ్ కేసులో నందు వారం రోజుల లోపు స్వాధీనం చేసుకున్న వాటిని ఫారెన్సిక్ లాబరేటరీ కి పంపాలని సూచించారు. 41 ఎ నోటీసులను వీలైనంతవరకు పూర్తిచేసి కేసు నమోదు అయిన వారికి అందజేయాలన్నారు. ఈ అవకాశాన్ని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకొని పెండింగ్లో ఉన్న కేసులను పూర్తి చేయాలని సూచించారు. రైటర్లకు మరియు కోర్టు డ్యూటీ అధికారులకు జవాబుదారితనం అలవర్చుకోవాలని సూచించారు. కేసుల పూర్తిలో ఎలాంటి తప్పులు లేకుండా అన్ని రకాల జాగ్రత్తలు పాటిస్తూ ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి, సిఐలు బి సునీల్ కుమార్, సిహెచ్ కరుణాకర్ రావు, కె ఫణిదర్, వెంకటేశ్వరరావు, స్వామి, ఎస్సైలు పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నిజామాబాద్ జిల్లాలో 33 సెం.మీల వర్షపాతం నమోదు



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) మే 22:నిజామాబాద్ జిల్లాలో రెండు రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా అన్నదాతలు ఆగమవుతున్నారు. ధాన్యం ఆరబోసి కాంటా కోసం ఎదురు చూస్తున్న రైతన్న వరిధాన్యం కుప్పలు రెండు రోజులుగా కురుస్తున్న వర్షానికి తడుస్తున్నాయి.ధాన్యం బస్తాల్లో నింపి ఉంచిన వరి ధాన్యం కూడా వర్షానికి పూర్తిగా తడిసిపోవడంతో ఆరబెట్టుకునే అవకాశం కూడా లేకుండా వెనువెంటనే వర్షాలు పడుతుండటంతో రైతులు ఆందోళనకు గురవుతున్నారు.జిల్లాలో బాల్కొండ నియోజకవర్గంలోని మెండోర మండలం లో 78.6 మి మీల వర్షపాతం నమోదు కాగా,అత్యల్ప వర్షాపాతం సిరికొండలో 10.6 మి.మీలుగా నమోదైంది.మండలాల వారీగా బుధవారం రాత్రి నుండి గురువారం తెల్లావారే వరకు జిల్లాలో మండలాల వారీగా నమోదైన వర్షపాతం వివరాలు అధికారులు తెలిపిన ప్రకారం ఇలా ఉన్నాయి.ఏయే మండలాల్లో ఎంత మేర వర్షపాతం నమోదు..మెండోర లో 83.0 మి.మీలు, బాల్కొండ లో 78.6, ముప్కాల్ లో 64.4 మి.మీలు,యెరుగట్ల 64.4,వర్ని లో 62.0,రుద్రూర్ లో 48.2, ఆర్మూర్ లో 45.2, బోధన్ లో 38.4, చందూర్ లో 37.6, కోటగిరిలో 36.8, మోర్తాడ్ లో 30.4, నవీపేట్ లో 30.0, జక్రాన్ పల్లిలో 29.0, భీంగల్ లో 28.6, వేల్పూర్ లో 26.2, నందిపేట్ లో 25.8, కమ్మర్ పల్లి లో 24.2, మాక్లూర్ లో 22.8, ఇందల్ వాయిలో 22.4, యెడపల్లిలో 21.0, మోస్రా లో 16.2, నిజామాబాద్ నార్త్ లో 15.8, నిజామాబాద్ సౌత్ లో 15.8, ముగ్పాల్ లో 15.2, నిజామాబాద్ రూరల్ లో 14.2, డిచ్పల్లిలో 13.6,5 రెంజల్ లో 12.2, మి.మీల వర్షపాతం నమోదైంది

# ధాన్యం నిల్వలను గిడ్డంగులకు వేగవంతంగా తరలించాలి

**- బియ్యం నిల్వలను వేగంగా తరలించాలి**
**- గిడ్డంగులను సందర్శించిన కలెక్టర్**
**- కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు ఆదేశం**

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) మే 22: నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని మార్కెట్ యార్డులో గల మార్కెట్ కమిటీ గిడ్డంగులతో పాటు గుండారం శివారులోని స్టేట్ వేర్ హౌజ్ కార్పొరేషన్ కు చెందిన గిడ్డంగులను కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు గురువారం సందర్శించారు. గోడౌన్లలో బియ్యం నిల్వలు, ధాన్యం బస్తాలను భద్రపరుస్తున్న తీరును గమనించారు. ఎన్ని రైస్ మిల్లుల నుండి ఎంత పరిమాణంలో మిల్లింగ్ జరిగిన బియ్యం నిల్వలు గోడౌన్లకు చేరాయి, ఇంకా ఎన్ని నిల్వలు రావాల్సి ఉంది, వాటి నాణ్యత పరిశీలన, లాటింగ్ ప్రక్రియలను ఎలా నిర్వహిస్తున్నారు తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. నిబంధనలకు అనుగుణంగా వ్యవహరిస్తూ, బియ్యం, ధాన్యం నిల్వలను గిడ్డంగులకు వేగవంతంగా తరలించాలని అధికారులను ఆదేశించారు. వర్షాలు కురుస్తున్నందున మిల్లుల వద్ద, కొనుగోలు కేంద్రాలలో బియ్యం, ధాన్యం బస్తాలు తడిసిపోకుండా యుద్ధప్రాతిపదికన వాటిని గోడౌన్లకు తరలించేలా పకడ్బందీ పర్యవేక్షణ జరపాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గోడౌన్లలో లీకేజీలు లేకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. లోడింగ్, అన్లోడింగ్ ప్రక్రియలో జాప్యానికి తావులేకుండా సరిపడా సంఖ్యలో హమాలీలను అందుబాటులో ఉంచాలని, లారీల కొరత నెలకొనకుండా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని అన్నారు. ఆయా గిడ్డంగులలో అందుబాటులో ఉన్న స్థలం పూర్తి స్థాయిలో సద్వినియోగం అయ్యేలా చూడాలని, బియ్యం, ధాన్యం బస్తాల తరలింపు సమయంలో వర్షాల వల్ల తడిసిపోకుండా టార్పాలిన్లు తప్పనిసరిగా వినియోగించాలని సూచించారు. కాగా, గిడ్డంగుల వద్ద బియ్యం నిల్వలను అన్లోడింగ్ చేయించడంలో కాంట్రాక్టర్ అలసత్వ వైఖరిని గమనించిన కలెక్టర్



ఆగ్రహం వ్యక్తం చేశారు. సదరు కాంట్రాక్టరుపై నిబంధనలకు అనుగుణంగా చర్యలకు సిఫార్సు చేయాలని పౌర సరఫరాల శాఖ అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట డీఎస్ఓ అరవింద్ రెడ్డి, సివిల్ సప్లయిస్ డీ.ఎం శ్రీకాంత్ రెడ్డి, నిజామాబాద్ మార్కెట్ కమిటీ సెక్రెటరీ అపర్ణ, గోడౌన్ మేనేజర్ చంద్రశేఖర్ తదితరులు ఉన్నారు.

# రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు...

**- ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన రైతులకు సాగు నీటి.వివిధ అంశాల అవగాహన**

కొడిమ్యాల మే 22. తెలంగాణ పత్రిక.కొడిమ్యాల మండలం శ్రీరాములపల్లి గ్రామంలో ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం,జగిత్యాల శాస్త్రవేత్తలు,ఏరువాక కరీంనగర్ శాస్త్రవేత్తలు మరియు అగ్రికల్చర్ డిపార్ట్మెంట్ తో అనుసంధానమై రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం శ్రీరాముల పల్లి గ్రామములో నిర్వహించడం జరింగింది. డా.శ్రీలత, ఎ డి ర్,శాస్త్రవేత్త, ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం, జగిత్యాల ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ రైతులకు సాగు నీటి యాజమాన్యం, పంట మార్పిడి మరియు చెట్లను పెంచడం హార్యవరణాన్ని కాపాడడం మొదలగు అంశాల మీద అవగాహన కల్పించారు.వరి పంటలో నీటి తడులు పంట ఏ ఏ దశలలో ఇస్తే అధిక దిగుబడులు సాధించి నీటిని ఆదా చేయవచ్చు అనే అంశం మీద రైతులకు వివరించారు. పంట మార్పిడి చేయడం వలన చేకూరే లాభాలను మరియు పర్యావరణాన్ని కాలుష్యం కాకుండా చెట్లు పెంచడం ద్వారా పర్యావరణాన్ని ఏ విధంగా కాపాడవచ్చు అని అంశాల మీద అవగాహన కల్పించారు.డా.కె. మదన్ మోహన్ రెడ్డి శాస్త్రవేత్త, ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం, కరీంనగర్ మాట్లాడుతూ రైతులకు



యూరియా మరియు ఇతర ఎరువుల వాడకం, తెగుళ్ళ మరియు పురుగు మందుల వాడకం, రశీదు తీసుకోవడం, విత్తన శుద్ధి చేసుకోవడం మొదలగు అంశాల మీద అవగాహన కల్పించారు.సూచించిన మేరకు మాత్రమే యూరియా వాడాలని లేని యెడల పురుగులు,తెగుళ్ళ ఉధృతి పెరగడమే కాకుండా పర్యావరణ కాలుష్యంతో పాటుగా పెట్టుబడులు పెరిగిపోతాయని సూచించారు. విత్తన శుద్ధి ప్రాముఖ్యత, లాభాలు మరియు వివిధ పంటల్లో విత్తన శుద్ధి చేసుకునే విధానాలు, విత్తన శుద్ధికి పంటల వారిగా వాడవలసిన మందులు వాటి మోతాదుల గురించి వివరించారు.మండల వ్యవసాయ అధికారి. పి.జ్యోతి రైతులు వరి



మొక్కజొన్న పంటలనే కాకుండా పామాయిల్ పంటను వేసుకోవడం వల్ల అధిక ఆదాయం పొందే అవకాశం ఉంటుందని తెలిపారు. వివిధ పంటల యాజమాన్యం, ప్రభుత్వ పథకాలు మరియు కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఫార్మర్ రిజిస్ట్రీ లో గూర్చి వివరిస్తూ ప్రతి రైతు ఫార్మర్ రిజిస్ట్రీ నందు నమోదు చేసుకోవాలని,కేంద్ర ప్రభుత్వం నుంచి అమలు పరిచే వ్యవసాయ పథకాలకు అందుకోవాలని వివరించడం జరిగింది.చివరగా గ్రామంలో ఉసిరి చెట్లు నాటి కార్యక్రమం ముగించడం జరిగింది.ఈ కార్యక్రమంలో రీసెర్చ్ అసోసియేట్ వేణు, ఏఈవో రాజేష్ మరియు అభ్యుదయ రైతులు , వ్యవసాయ కళాశాల విద్యార్థులు మరియు ఇతర రైతులు హాజరు కావడం జరిగింది.

## ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు



తెలంగాణ పత్రిక జుక్కల్ ప్రతినిధి :పిట్లం మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీకి చెందిన బీఆర్ఎస్ నాయకులు గైనీ రమేష్ , గైనీ ప్రకాష్ మరియు గుడి తండాకి చెందిన హెచ్.బాల్ సింగ్ జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఎమ్మెల్యే గారు వారికి కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారుజుక్కల్ నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు చేస్తున్న కృషి మరియు కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు మరియు అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు.

# ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీకి ఎన్నికలు నిర్వహించాలి

**- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**
**- ఇండియన్ రెడ్ క్రాస్ సేవలు, ఎన్నికలు, సభ్యత్వాల నమోదు తదితర అంశాలపై సమీక్ష**

సిరిసిల్ల, మే22,(తెలంగాణ పత్రిక) రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీకి ఎన్నికలు నిర్వహించాలని జిల్లా రెడ్ క్రాస్ కమిటీ చైర్మన్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ (ఐ.ఆర్.సీ.ఎస్) సేవలు, ఎన్నికల నిర్వహణ ,సభ్యత్వాల నమోదు తదితర అంశాలపై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో గురువారం సమీక్ష సమావేశం నిర్వహించగా, కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో అందించిన సేవా కార్యక్రమాలు, రక్తదాన శిబిరాలు ఇతర అంశాలపై కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఉత్తమ సేవలు అందిస్తున్న సొసైటీ సభ్యులను అభినందించారు. అనంతరం కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ.. జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ కమిటీ గడువు తేదీ 8.5.2025 నాటికి ముగిసిన నేపథ్యంలో నూతన కమిటీ కోసం ఎన్నికలు నిర్వహించాలని తెలిపారు. వేములవాడ లోని ఏరియా హాస్పిటల్ ఆవరణలో బ్లడ్ బ్యాంక్ ఏర్పాటు కోసం స్థలం కేటాయించామని తెలిపారు. భవన నిర్మాణానికి నిధులు దాతల నుంచి సేకరించాలని, ఐఆర్సీఎస్ రాష్ట్ర చైర్మన్ గవర్నర్ దృష్టికి తీసుకువెళ్లాలని సూచించారు. అలాగే నూతన సభ్యత్వాలు చేయించాలని పేర్కొన్నారు.సమావేశంలో జిల్లా రెడ్ క్రాస్ సభ్యులు, ఉపాధ్యక్షులు రాష్ట్ర కమిటీ సభ్యుడు ప్రాయకరరావు వేణు కుమార్.ప్రధాన కార్యదర్శి తాటిపాముల శివప్రసాద్. కోశాధికారి



బుడిమె శివప్రసాద్. కమిటీ సభ్యులు సంగీతం శ్రీనివాస్. యెల్ల లక్ష్మీనారాయణ. దేవులపల్లి రాజమల్లు. చిదుర నాగ శంకర్. కమటాల రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## వాసవిమాత ఆలయంలో హనుమాన్ జయంతి ఉత్సవాలు



వనపర్తి జిల్లా మే 22 తెలంగాణ పత్రిక: పెబ్బేరు హనుమాన్ జయంతి సందర్భంగా పెబ్బేరులోని శ్రీశ్రీశ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో పెబ్బేరు పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు కిట్టు శర్మ స్వామి వారికి పంచామృతాభిషేకం, ప్రత్యేక పూజలు చేశారు. తమలపాకులతో పూజలు చేశారు. వివిధ రకాల పూలదండలు, వడ మాలలతో స్వామివారిని విశేషంగా అలంకరించారు. అనంతరం స్వామివారికి మంగళహారతి ఇచ్చి భక్తులకు తీర్థప్రసాదాలు వితరణ చేశారు. గురువారం ఆంజనేయస్వామి భక్తులకు విశేష అలంకరణలో దర్శనమిచ్చారు.



# కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన పెద్ది...

**- రైతులు పడుతున్న కష్టాన్ని చూస్తుంటే కళ్ళకు నీళ్లొస్తున్నాయి**
**- తడిసి మొలకెత్తిన ధాన్యాన్ని తక్షణమే ప్రభుత్వం కొనుగోలు చేయాలి**

నర్సంపేట మే 22 (తెలంగాణ పత్రిక)ఖానాపురం మండలంలోని వడ్ల కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ....ఈ సందర్భంగా మాట్లాడుతూ...కల్లాల వద్ద రైతులు పడుతున్న కష్టాన్ని చూస్తుంటే కళ్లకు నీళ్లు వస్తున్నాయి....భారీ వర్షం తో కల్లాలు పూర్తిగా జలమయమై 24 గంటలు గడుస్తున్న ఇటువైపు అధికారులు గానీ గెలిచిన ఎమ్మెల్యేగా ని రైతులను పరామర్శించకపోవడం దురదృష్టకరం...కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టాక అటు పాలనపై ఇటు రైతుల ధాన్యం కొనుగోలుపై చిత్తశుద్ధి లేదు కొనుగోలు కేంద్రాలు కాంగ్రెస్ నాయకులకు కమిషన్ల అడ్డాగా మార్చి రైతులను నిండా ముంచు తున్నారు..తడిసిన మొలకెత్తిన ధాన్యాన్ని తక్షణమే కొనుగోలు చేపట్టాలి .వర్షాలు ముందస్తుగా వస్తున్నావని సమాచారం ఉన్నప్పటికీ కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయకపోవడంతో నేడు రైతులు నష్టపోయే పరిస్థితి ఏర్పడింది ఇది పూర్తిగా ప్రభుత్వ వైఫల్యంజూట మాటలు, బోస్ మాటలకే పరిమితమైందిధాన్యం కొనుగోల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా ఫెయిల్ అయింది.వడగండ్ల వర్షం అకాల వర్షాలతో ఇప్పటికే 50% పంట రైతుల నష్టపోయారు .ప్రభుత్వం అధికార యంత్రాంగం వైఫల్యంతో రైతులు కళ్ళల్లో ఆరబోసిన ధాన్యంతో నిండా మునిగారు.420 హామీల్లో తడిసిన ధాన్యం సైతం కొంటామని నేడు చేతులెత్తేసిన కాంగ్రెస్ ప్రభుత్వం..రైతులు పండించిన ధాన్యంలో బస్తాకు ఐదు కేజీల కోత విధిస్తూ, ఒక క్వింటాకు 10 నుంచి 12 కిలోల ధాన్యాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు,మిల్లర్లు సిండికేట్లుగా మారి రైతుల సొమ్మును కష్టాన్ని పంచుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఖానాపురం మండల వ్యాప్తంగా కొనుగోలు ప్రక్రియ ప్రారంభమై నెల రోజులు కావస్తున్న కనీసం 50% ధాన్యాన్ని కొనుగోలు చేయకపోవడం చూస్తుంటే ప్రభుత్వ అసమర్థత స్పష్టంగా అర్థమవుతుంది.ఇంతవరకు మండల స్థాయిలో అధికారులు గానీ అధికార పార్టీ నాయకత్వం గానీ స్థానిక ఎమ్మెల్యేగాని తడిసిన ధాన్యాలను పరిశీలించకపోవడం సోషణీయం.కొనుగోలు కేంద్రాల వద్ద టార్పాలిన్ కవర్లు గానీ మయిచేర్ మిషన్లు గాని మౌలిక



వసతులను గాని కల్పించకపోవడంతో రైతుల ధాన్యం తడిసి ముద్దయింది..ఎలాంటి తరుగు లేకుండా మద్దతు ధరకు తడిసిన ధాన్యాన్ని తక్షణమే కొనుగోలు చేయాలని సందర్భంగా డిమాండ్ చేశారు..ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాజీ ఎంపీపీ మండల క్లస్టర్ బాధ్యులు మాజీ సర్పంచ్,లుఎంపీటీసీలు గ్రామ పార్టీ అధ్యక్షులు, అనుబంధ సంఘాల నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు..

# వేములవాడ 21 వార్డు లో 14 ఇందిరమ్మ ఇండ్లు మంజూరి ఉత్తర్వులు

వేములవాడ, మే,22, తెలంగాణ పత్రిక. వేములవాడ 21వ వార్డు ఇన్చార్జి కోయల్ కార్ మస్తాన్ మాట్లాడుతూ వేములవాడ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ 21వ వార్డులో 14 ఇందిరమ్మ ఇండ్లు మంజూరి ఉత్తర్వులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తో పాటు కోయల్ కార్ మస్తాన్ పంపిణీ చేయడం జరిగింది.ఇల్లు లేని నిరుపేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసిందని అన్నారు. గతంలో అనేకసార్లు దరఖాస్తు చేసుకున్నప్పటికీ డబల్ బెడ్ రూమ్ ఇండ్లు రాలేదని అన్నారు. కానీ మా కాంగ్రెస్ ప్రభుత్వం ఇండ్లు లేని నిరుపేదలకు విడతలో వారిగా ఇండ్లు మంజూరు చేస్తుందని అన్నారు. మా వార్డు ప్రజలు అందరూ శాసనసభ్యులు ఆది శ్రీనివాస కు రుణపడి ఉంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో వస్తాదు కృష్ణ, కూర దేవయ్య, సగ్గ పద్మ దేవరాజు, సుజాత, రాజు తదితరులు పాల్గొన్నారు.



# అయ్యా ఇదేమి విధి నిర్వహణ సారు..!?







మొదటి పేజీ తరువాయి

**తెలంగాణ పత్రిక :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు సివిల్ సప్లై విభాగంలో ఓ అధికారి సీనియర్ అసిస్టెంట్ గా 17- 5- 2023 సంవత్సరము నందు అప్పటి జిల్లా కలెక్టర్ అనుదీప్ దిరిశెట్టి అశ్వారావుపేట పట్టణ సమీపంలోని 1130. సర్వే నెంబర్ లోని ఓ రైతుకీ సంబంధించిన భూమి వివాదంలో 40 లక్షల రూపాయల వసూళ్లకు పాల్పడుతున్నారని సదర అధికారిని జిల్లా ప్రధాన కార్యాలయం నందు సివిల్ సప్లై విభాగంలోని సీనియర్ అసిస్టెంట్ గా కొనసాగాలని ఆదేశాలు జారీ చేయడంతో సదరు ఉద్యోగి కార్యాలయంలోని విధి నిర్వహణ కొనసాగించడం జరిగింది. ఇటువంటి సందర్భంలో ఉన్నత స్థాయి అధికారి అండదండలతో కొన్నాళ్లు గా ప్రధాన కార్యాలయంలోని అనేక వనులు చక్కబెట్టుకున్నట్లు విశ్వసనీయ సమాచారం. సదరు ఉద్యోగి అంతటితో ఆగకుండా మరింత దోపిడీకి పాల్పడేందుకు వ్యూహరచన చేసుకొని కార్యాలయం వదిలి కొత్త రకం నకిలీ సివిల్ సప్లై అధికారిగా దర్శనమెత్తి అనేక రకాలుగా వసూళ్లకు పాల్పడుతున్నట్లు విశ్వసనీయ సమాచారం. అంతేకాకుండా సీనియర్ అసిస్టెంట్ విధులు లో భాగంగా కేవలం కార్యాలయంలోని రోజులు తరబడి ఉండటం ఆదాయా నికి గండిపడటం వంటి పరిస్థితులు సంభవించడంతో జిల్లా ప్రధాన కార్యా లయం నందు ఒక ఉన్నత స్థాయి అధికారి తో సన్నిహితంగా నడుచుకుంటూ డి టి సివిల్ సప్లై అధికారిగా చలామణి అవటం ప్రారంభించి అనేక రకాలు దాడుల్లో పాల్గొని సంఘటన స్థలములో బాధితులు వద్ద నుండి భారీ స్థాయిలో ముడుపులు తీసుకోవడం వారిపై ఎలాంటి కేసులు సైతం నమోదు చేయకుండా ఉండేందుకు వ్యూహరచనలు రచించడం వంటి వాటిలో ఆయనకు సాటే లేదని రుజువు అవుతున్నట్లు గట్టిగానే గుసగుసలు వినిపిస్తున్నాయి. ఏది ఏమైనా జిల్లా ప్రధాన కార్యాలయం నందు ఓ అధికారి నకిలీ సివిల్ సప్లై అధికారిగా చలామణి అవుతుంటే అటువంటి అధికారిపై పై స్థాయి ఉద్యోగులు చర్యలు శూన్యమైనా!అంటూ ప్రజల సైతం ప్రశ్నించే స్థాయికి చేరుతుందని అయ్యా జిల్లా కలెక్టర్ గారు ఇటువంటి నకిలీలపై చట్టపరమైన చర్యలు తీసుకుంటారా!లేక సమర్థిస్తారా ! అంటూ యావత్తు జిల్లా ప్రజల సైతం ప్రశ్నిస్తున్నారు ?

**సదర ఉద్యోగి నకిలీ సివిల్ సప్లై అధికారి అవతారం ఎత్తి తనిఖీలు !**

జిల్లా ప్రధాన కలెక్టర్ కార్యాలయం నందు సివిల్ విభాగంలో సీనియర్ అసిస్టెంట్ అధికారిగా విధులు నిర్వహిస్తున్న సదరు ఉద్యోగి గత 16 ఏళ్లుగా రెవెన్యూ అధికారి మరియు సీనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహించటం జరుగుతున్న సమయంలో గత కొంతకాలం క్రితం తెలంగాణ రాష్ట్రంలో తనకంటే వీఆర్వోలు గా ఉన్న అధికారులు డిప్యూటీ తాసిల్దారులుగా పదవి ఉన్నత స్థాయిలో రావడంతో మనస్తాపం చెందిన సదరు ఉద్యోగి తను గోడు ను స్థాయి అధికారి వద్ద వెల్లడించడంతో ఆ అధికారి సుముఖంగా స్పందించడంతో సదరు ఉద్యోగి నకిలీ సివిల్ సప్లై అధికారికంగా దర్శనం ఎత్తటం ప్రారంభించిన ట్లు తేటతెల్లమవుతుంది. ఇటువంటి నకిలీ సివిల్ సప్లై అధికారి తెలంగాణ ఆంధ్ర సరిహద్దు ప్రాంతంలోని ధాన్యం తనిఖీల కేంద్రం వద్ద సివిల్ సప్లై అధికారిగా విధులు చలామణి అవటం దమ్మపేట మండలంలోని 35 క్వింటాల రేషన్ బియ్యం పట్టుకున్నట్లు దమ్మ పేట రెవెన్యూ కార్యాలయం నందు రికార్డులు తనిఖీలు భాగంగా డీ టీ సివిల్ సప్లై అధికారిగా చలామణి కాకుండా ఫుడ్ ఇన్స్పెక్టర్ అధికారులతో పాటు వివిధ రకాల దుకాణాలలో తనిఖీ అధికారులుగా మరియు ఇంధనం నెలవల కేంద్రాలను సైతం సివిల్ సప్లై అధికారిగా దర్శనమివ్వడం మండలంలో సంచలనం సృష్టిస్తుంది. నిజానికి అశ్వారావుపేట పట్టణంలోని సర్వే నెంబర్ 1130 సర్వే నెంబర్ సంబంధించిన వ్యక్తి వద్ద నుండి 40 లక్షల రూపాయలు డిమాండ్ చేసిన ఫిర్యాదు మేరకు అప్పుడు జిల్లా కలెక్టర్ అనుదీప్ దిరిశెట్టి ఆదేశాల మేరకు అశ్వారావుపేట నుండి సీనియర్ అసిస్టెంట్ గా జిల్లా ప్రధాన కార్యాలయానికి సివిల్ సప్లై విభాగం నందు విధులు నిర్వహించాల్సిందిగా ఉండగా సదరు ఉద్యోగి బుద్ధి మారకపోగా ఇటువంటి నకిలీ సివిల్ సప్లై అధికారిగా దర్శనం ఎత్తటం ఇటువంటి వాటిని జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని ఓ ప్రధాన ఉన్నత స్థాయి అధికారి అండదండలతో కొనసాగించడం రెవెన్యూ శాఖ లో చీడపురుగుల తయారయ్యారని యావత్తు జిల్లా ప్రజల సైతం కోడై కోస్తున్నారు.

**నకిలీ సివిల్ సప్లై అధికారి వెనక ఉన్నత స్థాయి అధికారి హస్తం !**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఓ సీనియర్ అసిస్టెంట్ నకిలీ సివిల్ సప్లై అధికారి అవతారమెత్తి రెండు మండలాల్లో ఆధిపత్యం చలాయిస్తూ భారీ స్థాయిలో కాసులు దండుకుంటున్న సదరు ఉద్యోగ వెనక జిల్లా ప్రధాన కార్యాలయం నందు ఓ ఉన్నత స్థాయి అధికారి హస్తం ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం ఇటువంటి సదరు ఉద్యోగి ప్రతి పనిని ఉన్నత స్థాయి అధికారి దృష్టికి తీసుకువెళ్లడం అధికారి నకిలీ సివిల్ సప్లై అధికారికి ఆదేశాల ఇవ్వటం

తదుపరి విధి నిర్వహణలు యదేచ్ఛగా కొనసాగించడం ఇట్టి వ్యవహారం జిల్లా కలెక్టర్ కి తెలియకుండా రహస్యంగా ఉంచటం ఇటువంటి ఘటనలు చూస్తుంటే అందర్నీ ఆశ్చర్యకరాన్ని గురిచేస్తుందని జిల్లా ప్రజలు ఆశ్చర్యకరాన్ని గురిచేస్తుంది. ఇప్పటికైనా ఉన్నత స్థాయి అధికారులు స్పందించి గత 8 నెలలుగా నకిలీ సివిల్ సప్లై అధికారిగా చలామణి అవుతున్న సీనియర్ అసిస్టెంట్ ఉద్యోగిని విధులు నుండి శాశ్వతంగా తొలగించాలని తనపై చట్టపరమైన చర్యలు చేపట్టే విధంగా కార్యక్రమాలు కొనసాగించాలని జిల్లా వాసులు కోరుకుంటున్నారు.

### వర్షాల కారణంగా ప్రజలు లోతట్టు ప్రాంతాలకు

# విద్యుత్ పరికరాలకు దూరంగా ఉండాలి

### ప్రజలకు ఆస్తి,ప్రాణ నష్టం జరగకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలి

### - జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



**తెలంగాణ పత్రిక,నల్లగొండ మే 22:** రానున్న మూడు రోజులపాటు సాధారణ, భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. జిల్లా నుండి మండల స్థాయి గ్రామ స్థాయి వరకు అధికారులు అందరూ వారి వారి కార్య స్థానాలలో ఉండాలని చెప్పారు. ఎక్కడైనా వర్షాల కారణంగా పిడుగులు పడి ప్రాణా నష్టం,ఆస్తి నష్టం వంటివి జరిగితె తక్షణమే సమాచారం అందించాలన్నారు. గురువారం ఆమె జిల్లా అధికారులతో వివిధ అంశాలపై టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు.

ప్రత్యేకించి మిషన్ భగీరథ, విద్యుత్తు, రెవెన్యూ అధికారులు అప్రమత్తంగా ఉండి తాగునీటి వ్యవస్థకు, విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగకుండా చూసుకోవాలని, లోతట్టు ప్రాంతాల వైపు ప్రజలు వెళ్లకుండా ముందుగానే అప్రమత్తం చేయాలని, పిడుగులు పడి పశువులు, మనుషులు చనిపోకుండా ముందు జాగ్రత్త. అవగాహన చర్యలు తీసుకోవాలని తెలిపారు.ముందస్తు సమాచారం లేకుండా, అనుమతి లేకుండా ఎవరు సెలవుల్లో వెళ్ళవద్దని ఆమె ఆదేశించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో వర్షానికి ధాన్యం తడవకుండా తక్షణమే ధాన్యాన్ని మిల్లులకు పంపించాలని, ఇంకా ఎక్కడైనా ధాన్యం వస్తున్నట్లయితే టార్పాలిన్లతో కప్పి ఉంచి దాన్యం తడవకుండా చర్యలు తీసుకోవాలన్నారు. రాజీవ్ యువ వికాసం దరఖాస్తులను బ్యాంకర్లు తక్షణమే పరిశీలించి ఎంపీడీవోలకు పంపించాలని ఆదేశించారు. వర్షం కారణంగా విద్యుత్ వైర్లు, ట్రాన్స్ఫార్మర్లకు ఇబ్బంది కలగకుండా విద్యుత్ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు .అలాగే చెరువులు, రోడ్లు ,ఇతర ప్రభుత్వ ఆస్తులకు ఎక్కడైనా నష్టం వాటిల్లినట్లైతే తక్షణం సమాచారం అందించాలని తెలిపారు.ఈ టెలికాన్ఫరెన్స్ కు జిల్లా అధికారులు, తదితరులు హాజరయ్యారు.

# రైతు కుటుంబానికి రక్షణ కరువు..?

**- బజారును ఆక్రమించి నిర్మాణం - తొలగించకుండా నిర్లక్ష్యం చేస్తున్న అధికారులు**
**- ట్రాక్టర్ నడవకుండా అడ్డుపడడం- అడుగుతే ఆయుధాలతో బెదిరించడం**
**- సిసి రోడ్డు కబ్జాదారులకు కొమ్ముకాస్తున్న అధికారులు**



తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ మే 22: అసలే చిన్న బజారు ఆ బజారులో 10 మీటర్ల సిసి రోడ్డు ఆ రోడ్డుపై నాలుగు మీటర్లు లో గోడ మెట్లు కబ్జా.నల్లగొండ జిల్లా వేములపల్లి మండలం ఆమనగల్లు గ్రామంలోని ఓ కాలనీలో మెరుగు జానీ (కాంగ్రెస్ పార్టీ తాజా మాజీ వార్డ్ నెంబర్ )నివాసం ఉంటున్న బజారులో 10 ఫీట్లు సీసీ రోడ్డు ప్రభుత్వం నిర్మిస్తే అదే బజారుకు చెందిన ఓ వ్యక్తి నాలుగు ఫీట్ల వరకు సీసీ రోడ్డుపై అక్రమంగా ప్రహరి గోడ,మెట్లు నిర్మించి కాలనీ వాసుల వెహికల్స్ వెళ్లకుండా ఇబ్బందులు పెడుతూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారని గత నెల 28వ తేదీన బాధితుడు మేరుగు జానీ అను వ్యక్తి బజారు రోడ్డుపై మెట్లు కట్టి నా ట్రాక్టర్ వెళ్లకుండా అడ్డుపడుతున్నారని సమస్యను పరిష్కరించి న్యాయం చేయాలని గ్రామపంచాయతీ కార్యదర్శి కి వినతి పత్రం అందచేశారు.అధికారులు సిబ్బందితో కలిసి రావడం సిసి రోడ్ కబ్జా చేసిన వ్యక్తులకు నోటీసులు జారీ చేసి వారాలు గడుస్తున్న సమస్య పరిష్కారం కావడం లేదు. సమస్యను పరిష్కారం చేయండి అని కార్యదర్శి అడుగగాపై అధికారులుఅడగమని చెప్పడంపై అధికారులను సంప్రదిస్తే ఇది మా పరిధి కాదు మేంచేయలేం అని ఎంపీడీవో అధికారి చేతులెత్తేయ డం చాలా ఆశ్చర్యకరంగా మారింది.గ్రామ కార్యదర్శి నుండి జిల్లా అధికా రుల వరకు నిర్లక్ష్యం చేస్తూ రైతు కుటుంబానికి వ్యవసాయం చేసుకోకుండా ట్రాక్టర్‌ను ఇంటి నుండి బయటకు వెళ్లకుండా అడ్డుపడి మరణాయుధాలతో భయభ్రాంతులకు గురిచేస్తున్న కబ్జాదారులపై ఇకనైనా ఉన్నతాధికారులు స్పందించి వారిపై తగు చర్యలు తీసుకొని రోడ్డుపై నిర్మించిన అక్రమ నిర్మాణాలను తొలగించి రైతు కుటుంబానికి,బజార్ బాటసారులకు న్యాయం చేయగలరని కోరారు.

# పెద్దపల్లిలో నేతల సైలెంట్...

కరీంనగర్, : పెద్దపల్లి జిల్లా అంటే గుర్తొచ్చేది ఇద్దరు నేతలు. ఒకరు గతంలో పదేళ్లపాటు బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా ఉన్న దాసరి మనోహర్ రెడ్డికాగా? మరొకరు ప్రస్తుత కాంగ్రెస్ ఎమ్మెల్యే విజయ రమణారావు.. గతంలో ఇద్దరూ ఇద్దరే అన్నట్లుగా వ్యవహరించేవారు. నువ్వెంత అంటే నువ్వెంత అంటూ ఇద్దరి మధ్య మాటల యుద్ధం నడిచేది.నీ అవినీతి బాగోతం బయటకు తీస్తా అంటే?నీ అవినీతి అవినీతి బాగోతం కూడా బయటకు తీస్తానంటూ ఇద్దరు నిత్యం ఉప్పు-నిప్పులా ఉండేవారు. వీరిద్దరి మధ్య ఆరోపణలు, సవాళ్లు, ప్రతిసవాళ్లతో జిల్లా రాజకీయాలు హీటెక్కేవి. ఇదంతా 2023కు ముందు ఇద్దరి మధ్య జరిగిన పొలిటికల్ వార్. సీన్ కట్ చేస్తే.. 2023లో గులాబీ పార్టీ దారుణంగా ఓడిపోయింది.పదేళ్లపాటు బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా జిల్లాను ఏకచక్రాధిపత్యంగా ఏలిన దాసరి మనోహర్ రెడ్డి ఓడిపోయారు. కాంగ్రెస్ నేత చింతపల్లి విజయ రమణారావు కాంగ్రెస్ ఎమ్మెల్యేగా ఘన విజయం సాధించారు.

కాలం మారింది. పదేళ్ల తర్వాత కాంగ్రెస్ గెలుపుతో పెద్దపల్లి జిల్లా రాజకీయాలు కూడా ఒక్కసారిగా మారిపోయాయి.అసెంబ్లీ ఎన్నికల ముందు వరకు కయ్యానికి సై అంటూ కత్తులు దూసుకున్న ఇద్దరు నేతలు ఇప్పుడు ఒక్కసారిగా సైలెంట్ అయ్యారు. పదేళ్ల పాటు బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా ఉన్న మనోహర్ రెడ్డి ఒక్కసారిగా దూకుడు తగ్గించారు. పార్టీ కార్యక్రమాలకు కూడా దూరంగా ఉంటున్నారట. ఏదైనా పార్టీ ప్రోగ్రామ్స్ ఉంటే అంటీముట్టనట్లుగా వ్యవహరిస్తున్నారంట. అంతేకాదు క్యాడర్ కు సైతం అందుబాటులో ఉండడంలేదట. రాజకీయంగా మునుపటిలా దూకుడును ప్రదర్శించడంలేదట.ప్రత్యర్థులపై చేసే విమర్శల్లో వాడీవేడి లేకుండా చప్పగా సాగుతున్నాయంట ఆయన ప్రెస్ మీట్లు. కనీసం పార్టీ కార్యక్రమాల్లో అయినా యాక్టీవ్ గా ఉంటున్నారంటే అదికూడా లేదట. ఒక్క ఓటమితో మనోహర్ రెడ్డి తీరులో ఇంతలా మార్పు వచ్చిందేంటి అంటూ పార్టీ వర్గాలు చర్చించుకుంటున్నాయి. బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా పదేళ్ల పాటు రాజ్యమేలిన మనోహర్ రెడ్డి.. ప్రస్తుత సిట్టింగ్ ఎమ్మెల్యే పైన గానీ, కాంగ్రెస్ ప్రభుత్వంపైగాని పల్లెత్తు మాట కూడా అనకుండా ఎందుకు సైలెన్స్ గా ఉంటున్నారనేదే ఇప్పుడు ఎవరికీ అంతుచిక్కడంలేదట.మాజీ ఎమ్మెల్యే సైలెన్స్ పైనే పార్టీ నేతలు తలా ఒకరకంగా చర్చించుకుంటున్నారట. 2023కు ముందు బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా ఉన్న మనోహర్ రెడ్డిపై.. చింతపల్లి విజయ రమణారావు నిత్యం ఏదో ఒక ఇష్యుపై ఆరోపణలు చేస్తుండేవారు.. భూ ఆక్రమణలు, అక్రమ దందాలపై బహిరంగంగానే విమర్శలు చేశారు. అయితే ఎన్నికల తరువాత ఇప్పుడు ఒక్కసారిగా సీన్ మారి పోయింది. పెద్దపల్లి ఎమ్మెల్యేగా చింతపల్లి విజయ రమణా రావు పెద్దపల్లి గెలవడంతో? మాజీ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మౌన ముద్రలోకి వెళ్లారు. అందుకు కారణం కూడా లేకపోలేదు అంటున్నాయి కాంగ్రెస్ వర్గాలు.ఎమ్మెల్యేగా గెలిచిన తరువాత కూడా మనోహర్ రెడ్డి భూ ఆక్రమణల భాగోతం బయట పెడతానంటూ ఎమ్మెల్యే విజయ రమణా రావు హెచ్చరించారు. బంధంపల్లి చెరువుతో పాటు, మనోహర్ రెడ్డికి సంబంధించిన స్కూళ్లు, హాస్టళ్ల లెక్కలు తీస్తానంటూ బహిరంగంగానే ప్రకటించారు. దీంతో అధికార పార్టీ ఎమ్మెల్యే పై విమర్శలు చేస్తే..తనకే నష్టం జరుగుతుందని భావించి మాజీ ఎమ్మెల్యే సైలెన్స్ అయ్యారనే గుసగుసలు జిల్లా రాజకీయవర్గాల్లో విన్పిస్తున్నాయి.ఎమ్మెల్యేగా గెలిచిన తరువాత మనోహర్ రెడ్డి భూ ఆక్రమాణలు బయట పెడతా.. విద్యా సంస్థలను కొలిపిస్తానంటూ హాట్ కామెంట్స్ చేసిన ఎమ్మెల్యే విజయ రమణరావు కూడా ఒక్కసారిగా సైలెన్స్ అయ్యారంట. మాజీ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డిపై ప్రస్తుత సిట్టింగ్ ఎమ్మెల్యే మౌనంపై వహించడం వెనుక ఏం జరిగి ఉంటుందన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ప్రతిపక్ష నాయకుడి నుండి అధికారం చేపట్టే వరకు విజయ రమణ హెచ్చరికలకే పరిమితమవడం వెనుకున్న మతలబు ఏంటనే సందేహాలు జిల్లా రాజకీయ నేతల్లో వ్యక్తమవుతున్నాయంట.ఇద్దరి మధ్య రాజీ ఏమైనా కుదిరిందా అంటూ రకరకాల పొలిటికల్ గాసిప్స్ సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయంట. మరి భూ ఆక్రమణదారుల భరతం పడతానంటూ ఎమ్మెల్యే చేసిన శపథం.. మాజీ ఎమ్మెల్యే సైలెన్స్‌గా ఉండేంత స్థాయికి వెళ్లడం వెనుక ఏదో మతలబు జరిగే ఉంటుందం టూ పెద్దపల్లి రాజకీయ వర్గాలు సెటైర్లు వేసుకుంటున్నారట.

### 12 ఎస్సీ గురుకుల జూనియర్ కళాశాలల

# మూసివేత నిర్ణయాన్ని ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలి

### - పాలడుగు నాగార్జున కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి



**తెలంగాణ పత్రిక,నల్లగొండ మే 22:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అనాలోచిత%శీ%గా తీసుకున్న నిర్ణయం సాంఘిక సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాల లను రాష్ట్రవ్యాప్తంగా 12 కళాశాలలను మూసివేయాలనే ప్రభుత్వ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కేవిపిఎస్) జిల్లాప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం గురుకుల జూనియర్ కళాశాలలో విద్యార్థులు లేరని సాకుతో జూనియర్ కళాశాల మూసివేయడం హేయమైన చర్య అని అన్నారు. ప్రభుత్వం అడ్మిషన్ల ప్రక్రియ జాప్యం వల్లనే గురుకుల జూనియర్ కళాశాలలో విద్యార్థులు చేరలేకపోతున్నారని అన్నారు. కళాశాలలో అడ్మిషన్లు విద్యా సంవత్సరం ప్రారంభంలోనే తక్షణ ప్రవేశాల విధానం అమలు చేయడం లేదని అన్నారు. దీని వలన ప్రైవేట్ కాలేజీలకు విద్యార్థులను దోచుకునేందుకు అవకాశం కల్పిస్తున్నారని అన్నారు. విద్యార్థులు లేరనే సాకు అసంబద్ధమై న్నాదని అన్నారు. బహిరంగవిచారణ కు సిద్ధామా అన్నారు. అడ్మిషన్లు జాప్యం చేయడం వలన గురుకుల జూనియర్ కళాశాలలో అడ్మిషన్ విద్యార్థులు పొందలేకపోతున్నారని అన్నారు. గురుకులల్లో జూనియర్ కళాశాలను మూసి వేయడం వల్ల పేద విద్యార్థులు విద్యకు దూరమయ్యే ప్రమాదం ఉందని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే రాష్ట్రవ్యాప్తంగా 12 జూనియర్ కళాశాల మూసివేత నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. లేనియెడల రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు.

### రోజూ బాదం తింటున్నారా..

# అయితే మధుమేహం అదుపులో ఉన్నట్టే!

న్యూఢిల్లీ: రోజూ బాదం తింటే ఆసియా భారతీయుల వంటి నిర్దిష్ట జనాభాల్లో మధుమేహం అదుపులోకి వస్తుందని తాజా పరిశోధన వ్యాసం తెలిపింది. బాదం, గుండె ఆరోగ్యంపై గతంలో ప్రచురితమైన పరిశోధనలను విశ్లేషించిన అంతర్జాతీయ బృందం.. బాదం చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించగలదని, ప్రయోజనకరమైన గట్ బ్యాక్టీరియాను పెంచగలదని పేర్కొంది. షార్ట్-చైన్ ఫ్యాటీ యాసిడ్ల ఉత్పత్తిని బాదం పెంచుతుందని చెప్పింది. ఈ తాజా వ్యాసం కరెంట్ డెవలప్‌మెంట్స్ ఇన్ న్యూట్రిషన్ జర్నల్‌లో ప్రచురితమైంది. రోజూ బాదం తినడం వల్ల చెడు కొలెస్ట్రాల్ 5 యూనిట్లు తగ్గినట్టు పరిశోధకులు గుర్తించారు. అలాగే డయాస్టోలిక్ రక్త పోటు స్వల్ప స్థాయిలోనైనా చెప్పుకోదగ్గ విధంగా 0.17-1.3 ఎంఎంహెచ్‌జీ మధ్య తగ్గినట్టు గుర్తించారు.

Editor, Printer,Publisher and Owned by B.VENKATESHAM, Printed at RAMANI WEB OFFSET PRINTERS, H.No. 8-82/11/1,Auto Nagar, Village: Bommakal, Mdl and District: Karimnagar - 505001, Telangana State. Published at H No.9-10/7A, Krishna Nagar, Bommakal Vill, Mdl and Dist : Karimnagar - 505001,Telangana State. Editor : B.VENKATESHAM, Cell : 8341110 143

## డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తం ఇంట్లోకి చేరిన వర్షపు నీరు



భీమారం తెలంగాణ పత్రిక మే 22జగిత్యాల జిల్లా భీమరం మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలోని పలు ఇండ్లలోకి కొద్దిపాటి వర్షానికి డ్రైనేజీ వ్యవస్థ పూర్తిగా దెబ్బతిని పలు ఇండ్లు మునిగాయి ప్రతి సంవత్సరం వర్షాకాలం వచ్చిందంటే డ్రైనేజీలు సక్రమంగా లేకపోవడంతో కాలనీవాసుల ఇండ్లలోకి నీరు వచ్చి చేరుతుంది ఎంతమంది అధికారులకు ప్రజాప్రతినిధులకు చెప్పిన సమస్య పట్టించుకోవడంలేదని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## వేద మంత్రాలతో మారుమోగిన శ్రీ గంగాధర క్షేత్రం



ఇల్లంతకుంట మే 22 తెలంగాణ పత్రిక ఇల్లంతకుంట మండల కేంద్రంలోని శ్రీ గంగాధర క్షేత్రం సప్తమ వార్షికోత్సవం సంధర్బంగా నవచండీ మహాయాగ సహీత శతరుద్రాభిషేకము. స్పటిక లింగానికి అభిషేకం నిర్వహించారు. వినాయకుడికి, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పురోహితులు చదివిన వేద మంత్రాలతో మారుమోగిన గంగాధర క్షేత్రం. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు మూగు నాగరాజు శర్మ, వేద పండితులు, భక్తులు పాల్గొన్నారు

## కాలనీవాసులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకున్న ఎమ్మెల్యే సంజయ్





మల్లాపూర్ మే 22 (తెలంగాణ పత్రిక) మల్లాపూర్ మండల కేంద్రంలోని దుర్గమ్మ కాలనీలో ఎస్సీ సబ్ ప్లాన్ ద్వారా మంజూరైన ఐదు లక్షల రూపాయల విలువగల సిసి రోడ్ డ్రైనేజ్ పనులు ప్రారంభమయ్యాయి. దీనిని స్తానిక బిఆర్ఎస్ పార్టీ నాయకులు గురువారము పరిశీలించారు. ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ నూతనంగా గెలుపొందిన తర్వాత మార్నింగ్ వాగులో భాగంగా మల్లాపూర్ మండల కేంద్రంలోని దుర్గమ్మ కాలనీలో మొదట మార్నింగ్ ప్రారంభించి కాలనీలో ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అప్పుడు ఇచ్చిన మాట ప్రకారం సిసి రోడ్డు, డ్రైనేజీ పనులు, ఎమ్మెల్యేగా గెలిచిన 16 నెలల్లోనే మంజూరు చేసారు. ఈ సందర్భంగా మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ అధికారం ఉన్న లేకున్నా ప్రజల సమస్యలే ఎజెండగా కల్వకుంట్ల సంజయ్ అభివృద్ధి అంటే ఏంటో చూపిస్తూ తనదైన శైలిలో ప్రజల బాగోగులు సమస్యలు తెలుసుకుంటూ ప్రజలకు ఏమి అవసరమో అవి గుర్తించి సమస్యలను పరిష్కరించడమే ఎమ్మెల్యే సంజయ్ లక్ష్యమని అధికారం కోసం పాకులాడే వ్యక్తి కాదని ప్రజల సమస్యని ప్రధాన ఎజెండగా ప్రజల్లో నిత్యం తిరుగుతూ సమస్యల పరిష్కరిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి, మల్లాపూర్ టౌన్ అధ్యక్షులు లింగస్వామి గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పెద్దిరెడ్డి లక్ష్మణ్, బద్దినపల్లి ప్రేమ్, డబ్బా రమేష్ రెడ్డి, కొమ్ముల జీవన్ రెడ్డి, కోడూరి బిక్షపతి, నల్ల రాజేశ్వర్, దళిత రాజు, బిట్టు, కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

ఇల్లంతకుంట మే 22 తెలంగాణ పత్రిక హనుమాన్ జయంతి సందర్భంగా మండలంలో హనుమాన్ దేవాలయాల్లో ఉదయాన్నే భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇల్లంతకుంట గ్రామంలోని పాటి మీది అంజన్న స్వామికి మకర తోరణాన్ని సొంత ఖర్చులతో ఎర్రోజు వెంకటేశ్వర్లు ఉమా రాణి దంపతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అంజన్న స్వామి భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు

# చేయూత పెన్షన్లను సక్రమంగా పంపిణీ చేయాలి

**-వర్షాలు వచ్చే కారణంగా గ్రామాలలో పారిశుధ్యం పై కార్యదర్శులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి**

**-పెన్షన్ల పంపిణీలో అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు**

**- జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**



తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ మే 22 వృద్ధులు, వికలాంగులు, వితంతువులు, ఒంటరి మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం చేయూత పథకం కింద పంపిణీ చేస్తున్న పెన్షన్లలో ఎలాంటి అక్రమాలు చోటు చేసుకోకూడదని, ఒకవేళ ఎవరైనా అక్రమాలకు పాల్పడినట్లు దృష్టికి వస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి హెచ్చరించారు. గురువారం నల్గొండ జిల్లా, మిర్యాలగూడ కళాభారతిలో చేయూత పథకం పై నిర్వహించిన డివిజన్ స్థాయి సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వివిధ రకాల పెన్షన్లకు సంబంధించి ఎంపీడీవోలు, పంచాయతీ సెక్రటరీల లాగిన్లలో ఉన్న వివరాలను ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలని ఆదేశించారు. అనారోగ్యం కారణంగా మంచానికి పరిమితమైన వారు, వివిధ కారణాలతో బయోమెట్రిక్ పడని వారికి మాత్రమే పంచాయతీ కార్యదర్శులు వారి బయోమెట్రిక్ ద్వారా పెన్షన్లు చెల్లించాలని, శాశ్వతంగా వలస వెళ్లినవారు, ఇతరుల పెన్షన్లను పి.ఎస్ ల బయోమెట్రిక్ ద్వారా పెన్షన్లను డ్రా చేసినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మూడు నెలలకు మించి శాశ్వతంగా వలస వెళ్లినవారు, అలాగే చనిపోయిన వారు ,ఇతర కేసులకు సంబంధించిన పూర్తి వివరాలను ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పరిశీలించి ఆన్లైన్లో అప్డేట్ చేయాలన్నారు .ప్రత్యేకించి వృద్ధాప్య పెన్షన్లలో చనిపోయిన వారి పేర్లను ఒకటికి రెండుసార్లు పరిశీలించి ఆన్లైన్ లో జాబితా నుండి తొలగించాలని, ఒకవేళ ఇతర ప్రాంతాలకు వలస వెళ్లినట్లు ఉంటే స్పష్టంగా పేర్కొనాలని ఆదేశించారు. జిల్లాలో సుమారు 29 వేల పెన్షన్లు శాశ్వతంగా వలస వెళ్లిన వారి జాబితాలో ఉన్నాయని, వాటన్నింటిని గత నెల నుండి క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి చనిపోయిన ,వలస వెళ్లిన పేర్లను తొలగించడం, చనిపోయిన వారి స్థానంలో వారి భార్య లేదా భర్తకు పెన్షన్ ఇవ్వడం వంటివి చేసిన తర్వాత ఈ సంఖ్య రెండువేలకు వచ్చిందని కలెక్టర్ తెలిపారు .ఈ వివరాలన్నింటినీ ఎంపీడీవోలు, పంచాయతీ కార్యదర్శులు ఎప్పటికప్పుడు ఆన్లైన్లో అప్డేట్ చేయాలని ఆదేశించారు.గ్రామాలలో తప్పనిసరిగా మరణ రిజిస్టర్ ను నిర్వహించాలని చెప్పారు.రానున్న మూడు రోజులు రాష్ట్రంలో వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో పంచాయతీ కార్యదర్శులు పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని ,రానున్న సీజన్లో వనమహోత్సవం కింద మొక్కలు నాటేందుకు స్థలాలను గుర్తించడంతో పాటు, మొక్కలను పెంచాలని,ఇందుకు సంబంధించి 2025- 26 సంవత్సరానికి గాను కార్యచరణ ప్రణాళిక రూపొందించి సమర్పించాలని ఆదేశించారు. నూతనంగా నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్లకు టాయిలెట్లను మంజూరు చేయడం జరుగుతుందని,అలాగే ప్రతి ఇంట్లో, ప్రతి ప్రభుత్వ సంస్థలో సోక్ పిట్ నిర్మాణం జరిగేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.ఈ అవగాహన సదస్సులో చేయూత



పెన్షన్ల అర్హత ,నియమ నిబంధనలు ,పెన్షన్ల పంపిణీలో పంచాయతీ కార్యదర్శుల పాటించాల్సిన నియమాలు, ఆథెంటికేషన్, తదితర అంశాలపై శిక్షణ ఇవ్వడం జరిగింది.ఇన్చార్జి రెవెన్యూ అదనపు కలెక్టర్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్,డి ఆర్ డి ఓ శేఖర్ రెడ్డి, రాష్ట్ర సెర్ప్ కార్యాలయ సోషల్ సెక్యూరిటీ పెన్షన్ల పంపిణీ సంచాలకులు గోపాలరావు, ఇన్చార్జి జెడ్పి సీఈఓ శ్రీనివాసరావు, మున్సిపల్ కమిషనర్లు, వేములపల్లి మండల ఎంపీడీవో శారదా దేవి,ఎంపీడీవోలు, పంచాయతీ కార్యదర్శులు, తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

# ఆపరేషన్ కగార్ పేరుతో మావోయిస్టులను కాల్చి చంపడంపై సీపీఐ(ఎం)ఖండన...

**- కేంద్రం ప్రభుత్వం శాంతిచర్చలు జరపాలి.**

**- సిపిఐ(ఎం) పార్టీ ఇల్లంతకుంట మండల కార్యదర్శి చెల్పూరి రాము**

హుజురాబాద్ మే 22 (తెలంగాణ పత్రిక)గురువారం రోజు ఇల్లంతకుంట మండల కేంద్రంలో మాట్లాడుతూ.చత్తీస్ఘడ్లోని నారాయణపూర్ అడవుల్లో మావోయిస్టు పార్టీ అగ్రనేత నంబాల కేశవరావుతోపాటు 27 మంది మావోయిస్టులను కేంద్ర బలగాలు కాల్చి చంపడాన్ని సీపీఐ(ఎం) పార్టీ తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ఒకవైపు మావోయిస్టులు చర్చలు జరుపుదాం, శాంతియుతంగా సమస్యను పరిష్కరిద్దాం, ఆయుధాల విషయాన్ని కూడా చర్చిద్దామంటూ కేంద్ర ప్రభుత్వానికి అనేకసార్లు విజ్ఞప్తి చేశారనీ, లేఖలు రాశారని గుర్తు చేశారు. అయినా కేంద్ర ప్రభుత్వం మూర□ంగా నక్సలైట్లను అదేవిధంగా ఆ పేరుతో గిరిజనులను కాల్చి చంపే నరహంతక చర్యలకు పాల్పడుతున్నదని విమర్శించారు. గత నాలుగు నెలల నుండి కేంద్ర బలగాలు చత్తీస్గడ్ జార□ండ్ తెలంగాణ మహారాష్ట్ర సరిహద్దుల్లో కుబింగ్ పేరుతో దాదాపు 500 మంది నక్సలైట్లను చంపినామని కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా ప్రెస్ మీట్ పెట్టడం అదేవిధంగా 2026 మార్చి 31 వరకు ఈ దేశంలో నక్సలైట్లను చంపుతామని డెడ్ లైన్ పెట్టడం సరైన విధానం కాదని మావోయిస్టులు ఈ దేశంలోనే అట్టడుగు వర్గాలకు వారి సమస్యలను పరిష్కరించాలని వారు అడవి బాట పట్టారని వారితో చర్చలు జరిపి ప్రజా సమస్యలు పరిష్కరించాలని పేర్కొన్నారు. మావోయిస్టు పార్టీ



ఆల్ ఇండియా కార్యదర్శి నంబాల కేశవరావు గారిని పట్టుకుని చంపి ఎన్కౌంటర్లు మృతి చెందారని తప్పుడు సంకేతాలు ఇస్తున్నారని చత్తీస్ఘడ్ అడవుల్లో కార్పొరేట్ సంస్థలకు అక్కడ ఉండే ఖనిజ సంపాదనంతా ధారాదత్తం చేయడానికి ఆటంకంగా ఉన్నది కాబట్టి ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నదని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఇప్పటికైనా మావోయిస్టుల చర్చల ప్రతిపాదనపై సానుకూలంగా స్పందించి శాంతియుత వాతావరణానికి కృషి చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా అమాయక ప్రజలపై సాగిస్తున్న నరమేధానికి స్వస్తి పలకాలని కోరారు.

# గ్రామ పాలన అధికారి పరీక్షను సజావుగా నిర్వహించాలి

**- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ**

**- గ్రామ పాలన అధికారి పరీక్షల నిర్వహణ పై సమావేశం నిర్వహించిన కలెక్టర్**

సిరిసిల్ల, మే22,(తెలంగాణ పత్రిక)గ్రామ పాలన అధికారి పరీక్షలను సజావుగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ తెలిపారు. గురువారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సమీకృత జిల్లా కలెక్టరేట్ లో గ్రామ పాలన అధికారి పరీక్షల నిర్వహణ పై ఎస్పీ మహేష్ బి గీతే తో కలిసి సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ, మే 25 ఆదివారం నాడు ఉదయం 10:30 నుంచి మధ్యాహ్నం 1:30 వరకు జరిగే గ్రామ పాలన అధికారి పరీక్షలకు సిరిసిల్ల జిల్లాలో 65 మంది అభ్యర్థులు హాజరవుతారని, గీత నగర్ లోని ప్రభుత్వ పాఠశాలలో పరీక్ష కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. రెవెన్యూ డివిజన్ అధికారి నోడల్ అధికారిగా ఈ పరీక్షలు జరుగుతాయని అన్నారు.పరీక్ష కేంద్రాలకు ఉదయం 8 గంటల వరకు ప్రశ్నాపత్రాలు చేరుకునేలా చర్యలు తీసుకోవాలని, పరీక్షా కేంద్రాలకు సెల్ ఫోన్%ఢ% చేతి గడియారాలు అనుమతి లేదని అన్నారు. పరీక్షల ముగిసిన తర్వాత అభ్యర్థుల జవాబు పత్రాలను సీజ్ చేసి ఎస్కార్ట్ తో కన్వీనర్ జేఎన్టీయూ హైద్రాబాద్ కు పంపాలని కలెక్టర్ తెలిపారు.పరీక్ష కేంద్రంలో ప్రతి బెంచ్ కు ఒక అభ్యర్థి ఉండేలా చూడాలని అన్నారు. పరీక్ష కేంద్రాల గేటు ఉదయం 10 గంటలకు మూసివేయడం జరుగుతుందని గేటు మూసివేసిన తర్వాత అభ్యర్థులను లోనికి అనుమతించవద్దని పరీక్షా సమయంలో నిరంతరాయంగా విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని కలెక్టర్ తెలిపారు.పరీక్ష కేంద్రాలలో గోడ గడియారాలు ఏర్పాటు చేయాలని,ప్రతి అరగంటకు అభ్యర్థులకు సమయం తెలిసేందుకు మోగాలని , పరీక్ష కేంద్రాల



పరిసరాల్లో న జిరాక్స్ షాపులను మూసివేయాలని, 144 సెక్షన్ అమలు చేయాలని కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో కలెక్టరేట్ ఏవో రామ్ రెడ్డి, జిల్లా ఆడిట్ అధికారి శ్రీనివాస్ ప్రిన్సిపల్ శారద ఎం.డి.సెస్ శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రంగాపురం భక్తాంజనేయ స్వామిని దర్శించుకున్న వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి శారదా రెడ్డి దంపతులు

వనపర్తి జిల్లా ప్రతినిధి మే 22 తెలంగాణ పత్రిక: వనపర్తి నియోజకవర్గంలో చివరి ప్రాంతమైన పెబ్బేరు మండలం రంగాపురం భక్తాంజనేయ స్వామి అంజన్న ఆశీస్సులతో నియోజకవర్గమంతా పచ్చటి పంట పైర్లతో కళకళలాడుతున్నాయని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. హనుమజ్జయంతిని పురస్కరించుకొని గురువారం పెబ్బేరు మండలం రంగాపురం గ్రామంలోని భక్తాంజనేయ స్వామి ఆలయంలో ఆంజనేయ స్వామికి వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి శారదారెడ్డి, దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి గ్రామంలో ఆంజనేయుడు ఉంటాడని ఆంజనేయస్వామి ఉన్న గ్రామం సుఖశాంతులతో ఉంటుందన్నారు. సంకల్ప సిద్ధికి నమ్మకానికి అపూర్వ స్నేహానికి సాధనకి నిదర్శనం హనుమంతుడు ఆంజనేయుడు అన్ని విధాలుగా మనకు అండగా నిలుస్తూ ప్రతి ఒక్కరి పనిలోనూ విజయం సాధించేలా ఆశీర్వదించాలని కోరుకుంటూ వనపర్తి నియోజకవర్గ ప్రజలందరికీ అనుమ జయంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్, మండల అధ్యక్షులు ఎద్దుల విజయవర్ధన్



రెడ్డి, పెబ్బేరు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కారుపాకుల వెంకట్రాములు, నాయకులు సురేందర్ గౌడ్, గంధం రంజిత్ కుమార్, యాపర్ల రాంరెడ్డి, దయాకర్ రెడ్డి, జగదీశ్వర్ రెడ్డి, మధుసూదన్ గౌడ్, రంగాపురం గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు కావలి చిన్నోడు, బాపనపల్లి రమేష్, మాజీ ఉప సర్పంచ్ పులేందర్ రెడ్డి, సాయి రెడ్డి, గొడుగు పెద్ద ఎల్లస్వామి, దాది శేఖర్, దాది రాముడు, పిట్ట మన్నెం, అలేటి నాగరాజు, కమ్మరి బ్రహ్మయ్య, కాంగ్రెస్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం రైతు బలి



జైనథ్ మే 22(తెలంగాణ పత్రిక )విద్యుత్ అధికారుల నిర్లక్ష్యానికి రైతు బలి అయ్యారు.జైనథ్ మండలం సాంగి గ్రామానికి చెందిన బోయర్ దాము (50) పొలంలో విద్యుత్ తీగలు వేలాడుతున్నాయని పలుమార్లు విద్యుత్ అధికారులకు చెప్పాడు. గురువారం గాలి వాన భీబాష్టానికి విద్యుత్ తీగలు తెగిపడి దాముపై పడటం తో అక్కడికక్కడే మృతి చెందాడు. విద్యుత్ అధికారులు వచ్చేవరకు మృతదేహాన్ని తరలించమని కుటుంబసభ్యులు పట్టుబట్టారు.పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు చెపట్టారు.

# కాళేశ్వరం-22వ ప్యాకేజీతో లక్ష ఎకరాలకు సాగునీరు..

## గరీబోళ్లకు తినడానికి తిండి, త్రాగడానికి నీళ్లు,ఉండటానికి అందిచడమే లక్ష్యం

### -ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు

ఎల్లారెడ్డి, మే22(తెలంగాణ పత్రిక):బీడు భూములకు సస్యశ్యామలం చేసేందుకు చేపట్టిన కాళేశ్వరం 22వ ప్యాకేజీ పనులను సకాలంలో పూర్తి చేసి లక్ష ఎకరాలకు సాగునీరు అందిస్తామని ఎల్లారెడ్డి నియోజకవర్గ శాసనసభ్యులు మదన్ మోహన్ రావు అన్నారు.గురువారం సదాశివనగర్ మండలం భూంపల్లి రిజర్వాయర్ ను ఆయన ఇరిగేషన్ శాఖ అధికారులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా రిజర్వాయర్ వద్ద ఏర్పాటుచేసిన సమావేశంలో శాసనసభ్యులు మాట్లాడుతూ....ఎల్లారెడ్డి నియోజకవర్గంలో లక్ష ఎకరాలకు సాగునీరు అందించడానికి కాళేశ్వరం ప్రాజెక్టు 22వ ప్యాకేజీ పనులకు రూ 23 కోట్ల నిధులు మంజూరైనట్లు అయన వెల్లడించారు.గత ప్రభుత్వ పాలకుల అసమర్ధత వలన మూడు సంవత్సరాలుగా 22 ప్యాకేజికు ఎటువంటి నిధులు లేక పనులు నిలిచిపోయయన్నారు.అసెంబ్లీ సమావేశాల్లో ఈ అంశాన్ని ఎత్తి చూపుతూ ఎల్లారెడ్డి ప్రజల తరపున కాళేశ్వరం 22వ ప్యాకేజీ పనులు తిరిగి ప్రారంభించాలని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి దృష్టికి ఈ సమస్యను తీసుకెళ్లి చీఫ్ ఇంజనీర్ సమీక్ష సమావేశాలు ఏర్పాటు చేసి పనులు తిరిగి ప్రారంభించేందుకు చర్యలు చేపట్టినట్లు ఎమ్మెల్యే తెలిపారు.కృషితో ప్రభుత్వం రూ.23 కోట్లు నిధులను మంజూరు చేసిందని అన్నారు.ప్రభుత్వం విడుదల చేసిన నిధులతో యాచారం పంప్ హౌస్,చందాపూర్,తాడ్వాయి,భూంపల్లి,లింగంపల్లి,ధర్మారావుపేట గ్రామాలలో కాలువల కోసం సేకరించిన భూములకు పరిహారం అందించడం జరుగుతుందని ఆయన తెలిపారు.అసెంబ్లీ సమావేశాల్లో ప్రతిసారి వెనుకబడిన ఎల్లారెడ్డి నియోజకవర్గ ప్రజల కొరకు తినడానికి తిండి,త్రాగడానికి మంచి నీళ్లు,ఉండటానికి ఇల్లు కొరకు ఎక్కువ మాట్లాడటం జరుగుతుందని అన్నారు.వెనుకబడని ఎల్లారెడ్డి నియోజకవర్గ అభివృద్ధి కోసం తాను అహర్నిశాలుగా పని చేయడం జరుగుతుందని అన్నారు.సాధ్యమైనంత త్వరగా భూంపల్లి రిజర్వాయర్ కు సాగునీరు వచ్చే విధంగా కృషి చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు.నియోజకవర్గంలోని సాగు రైతులకు రెండు పంటలు పండించే విధంగా నీళ్లను తేవడం కోసం తాను కృషి చేసి అన్నదాతలకు అండగా ఉంటానని అన్నారు.గాంధారి మండలంలో 13546ఎకరాలు, సదాశివనగర్ 24590,రామారెడ్డి 8664,తాడ్వాయి 20220,రాజంపేట 2593,లింగంపేట22934,ఎల్లారెడ్డి 3200,నాగిరెడ్డిపేట మండలంలో 3100 ఎకరాలకు సాగునీరు అందనుందని ఆయన వెల్లడించారు.నిజామాబాద్ జిల్లా కొండం చెరువు లింక్ 7 ద్వారా 11.5 టీఎంసీల నీటితో ఎల్లారెడ్డి ప్రాంతం సస్యశ్యామలం కానుందని తెలిపారు.చరిత్రలో నిలిచిపోయే ప్రాజెక్టును పూర్తి చేయడమే తన లక్ష్యమని ఎమ్మెల్యే అన్నారు.పోచారం ప్రాజెక్టు మట్టితో కూడుకుపోయిందని దీనిపై మంత్రితో మాట్లాడుతున్నానని చెప్పారు.5వేల మంది రైతులతో ముఖ్యమంత్రిని కలిసి ఫైనాన్స్ అప్రూవల్ తేవడం జరుగుతుందని అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో తెలంగాణ ప్రభుత్వం అన్ని రంగాలలో ముందుకు వెళ్తుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ అధికారులు,మండల పార్టీ అధ్యక్షుడు సంఘరెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ సంగ్యనాయక్,వైస్ చైర్మన్ రాజిరెడ్డి,సీడీసీ చైర్మన్ ఇర్షాదుద్దీన్, మాజీ వైస్ ఎంపీపీలు శ్రీనివాస్ రెడ్డి,రూపేందర్ రెడ్డి,సొసైటీ చైర్మెన్ గంగాధర్,మాజీ సర్పంచ్ రవీందర్ గౌడ్,భాస్కర్ రెడ్డి,సాయిలు,కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



## శ్రీ అభయాంజనేయ స్వామి ఆశీస్సులు ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలి:డాక్టర్ మట్టా



తల్లాడ, మే 22 (తెలంగాణ పత్రిక) తల్లాడ పట్టణంలోని గొల్లగూడెం రూట్లో గల గౌడ బజార్లో వేంచేసి ఉన్న శ్రీ అభయాంజనేయ స్వామి నూతన ఆలయ ప్రారంభోత్సవం, హనుమాన్ గుడి వద్ద హనుమాన్ జయంతి వేడుకల్లో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ హాజరై ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించారు. హనుమాన్ జయంతి సందర్భంగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ దయానంద్ విజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో పాడి పంటలతో ఎల్లప్పుడూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆ అభయాంజనేయ స్వామి ఆశీస్సులు ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, హనుమాన్ భక్తబృందం, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## వర్తమాన కాలానికి అనుగుణంగా బోధనలో మెలకువలు:కోర్స్ డైరెక్టర్ ఆరాధన



సోన్ మండల ప్రతినిధి మే 22 :( తెలంగాణ పత్రిక) సోన్ మండలంలోని ప్రాథమిక ఉపాధ్యాయుల శిక్షణ కార్యక్రమం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కడ్తాల్ నందు నిర్వహిస్తున్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా పిల్లలకు అర్థమయ్యే విధంగా బోధనలో మెలకువలు మెరుగుపరుచుకునేలా శిక్షణ కాలాన్ని ఉపయోగించుకోవాలని సోన్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు, కోర్స్ డైరెక్టర్ కస్తూరి. ఆరాధన తెలియజేశారు. మండలంలోని అన్ని ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు ఈ శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇట్టి కెపాసిటీ బిల్డింగ్ కార్యక్రమానికి వివిధ సబ్జెక్టులకు సంబంధించిన రిసోర్స్ పర్సన్స్ కుంట. సాయికుమార్, సిహెచ్ గోవర్ధన్, జి. రాందాస్, ఏ. విద్యాసాగర్ రెడ్డి రాజేశ్వర్, వికేష్, హేమలత, కే. కృష్ణవేణిలు శిక్షణ తరగతులను నిర్వహించారు.

## కరీంనగర్ హిందూ ఏక్తా యాత్ర ర్యాలీకి బయలుదేరిన హిందూ బంధువులు



కొడిమ్యాల మే22.తెలంగాణ పత్రిక) కొడిమ్యాల మండలములోని వివిధ గ్రామాల హిందూ సంఘాల నాయకులు కార్యకర్తలు పదాధికారులు కేంద్ర హోం శాఖ సహాయ మంత్రివర్యులు కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు శ్రీ బండి సంజయ్ పిలుపుమేరకు మేము సైతం కదలడం జరిగింది. కరీంనగర్లో నిర్వహించిన హనుమాన్ జయంతిని పురస్కరించుకొని గురువారంనాడు కరీంనగర్ నగరంలో హిందూ ఏక్తా యాత్ర లో యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొనడానికి బయలుదేరిన హిందూ బంధువులు. హిందూ సంఘాల కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్లో ఘనంగా జరిగిన భాగ్యరెడ్డి జయంతి

కామారెడ్డి ,మే 22,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) కామారెడ్డి జిల్లాలో షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో దళిత వైతాళికుడుగా ప్రసిద్ధి చెందిన భాగ్యరెడ్డి వర్మ గారి జన్మదినం సందర్భంగా పుష్పాలంకరణ తో కలెక్టరేట్ నందు అధికారికంగా జరుపబడినది. ఇట్టి కార్యక్రమాన్ని ఉద్దేశించి కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ప్రసంగిస్తూ భాగ్యరెడ్డి వర్మ జీవిత విషయాలను తెలుపుతూ వారు చేసిన సామాజిక కార్యక్రమాలను, ఆదిహిందూ ఉద్యమాన్ని ప్రారంభించి అణగారిన వర్గాల హక్కులు, గుర్తింపుల కోసం పోరాటం సాగించారనీ, గాంధీ తో కూడా సన్నిహిత సంబందాలు కలిగి వున్నారు అని , నిజాం ప్రభుత్వం లో అడ్వైసర్ కూడా పని చేశారు అని కొనియాడారు. ఇట్టి కార్యక్రమాని ఎస్సి కార్పొ రేషన్ దయానంద్ జిల్లా వ్యవసాయ అధికారి తిరుమల ప్రసాద్, జిల్లా మార్కెటింగ్ అధికారి రమ్య, ఇతర జిల్లా అధికారులు , జిల్లా పౌర సంబంధాల అధికారి ఎన్. భీమ్ కుమార్, సహాయ సంక్షేమ అధికారులు , వసతి సంక్షేమ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు

## ఖమ్మం అర్బన్ ఎమ్మార్వోను మర్యాదపూర్వకంగా కలిసిన బోడ శ్రావణ్ కాంగ్రెస్ నాయకులు

(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా మే 22): ఖమ్మం అర్బన్ ఎమ్మార్వో సైదులు ని కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువ కప్పి అభినందించారు బోడ శ్రావణ్ కుమార్ కాంగ్రెస్ నాయకులు రాంబాబు అశోక్ ఓంకార్ సంజయ్ మరికొందరు పాల్గొన్నారు



## ముఖ్య మంత్రి సంగారెడ్డి జిల్లా పర్యటన సందర్భంగా పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు..

సంగారెడ్డి కాంసెన్సీ : (తెలంగాణ పత్రిక) మే 22:ఎలిప్యాడ్, బసవేశ్వర చౌక్, కే.వి పాఠశాల, సభాస్థలాలను ప్రత్యేక్షంగా పరిశీలించిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్ రేపు తేదీ: 23న తెలంగాణ రాష్ట్ర మంత్రి శ్రీ అనుముల రేవంత్ రెడ్డి సంగారెడ్డి జిల్లాలోని జహీరాబాద్ నియోజకవర్గంలో పర్యటించి, జహీరాబాద్ పట్టణంలో బసవేశ్వర చౌక్, మాచునూర్ లో కే.వి పాఠశాల ప్రారంభోత్సవాలతో పాటు పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్న సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సుమారు 1100 మంది పోలీసులతో పటిష్ట బందోబస్తు ఏర్పాట్లను చేసినట్లు జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్ వివరించారు. ఈ సందర్భంగా ఎలిప్యాడ్, బసవేశ్వర చౌక్, కే.వి పాఠశాల, సభాస్థలాలను ఎస్పీ గారు ప్రత్యేక్షంగా సందర్శించి, బందోబస్తు ఏర్పాట్ల గురించి, అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం వివిధ జిల్లాల నుండి బందోబస్తు కు వచ్చిన అధికారులు, సిబ్బందికి బ్రీఫింగ్ ఇస్తూ.. తమకు కేటాయించిన డ్యూటీ ప్రదేశానికి నిర్ణీత సమయంలో చేరుకొని, విఐపి వెళ్ళే మార్గంలో ఎలాంటి ట్రాఫిక్ అంతరాయం లేకుండా చూడాలని అన్నారు. ఏవైన అవాంఛనీయ సంఘటనలు జరగడానికి అవకాశం ఉన్న సంభందిత సెక్టార్ అధికారులకు సమాచారం అందించాలని సూచించారు. తిరిగి విఐపి వెళ్లిపోయే వరకు డ్యూటీ ప్రదేశాన్ని విడిచి వెళ్లారాదని, విధి నిర్వాహణలో ఎలాంటి అలసత్వం ప్రదర్శించిన శాఖ పరమైన చర్యలుంటాయని అన్నారు.



మీటింగ్ కు వచ్చే ప్రజలు, ప్రజా ప్రతినిధులు తమకు కేటాయించిన పార్కింగ్ స్థలాలలో మాత్రమే వాహనాలు నిలాపాలని, బందోబస్తులో ఉన్న పోలీసు సిబ్బందికి సహరించవలసిందిగా సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎ.సంజీవ రావ్, డీటీసీ అదనపు ఎస్పీ శ్రీనివాస్ రావ్, జిల్లా డియస్పీ సైదా నాయక్, సత్యయ్య గౌడ్, ప్రభాకర్, వెంకట్ రెడ్డి, నరేందర్ జహీరాబాద్ ఇన్స్పెక్టర్స్ శివలింగం, హనుమంతు, ఎస్బి ఇన్స్పెక్టర్ విజయ్ కృష్ణ, సబ్-డివిజన్ పోలీసు అధికారులు, ఇతర శాఖలకు చెందిన అధికారులు ఉన్నారు.

## తెలంగాణకు జీవనాడి కాళేశ్వరం,ఇది దేశానికే గర్వకారణం - మాజీ ఎంపీ నామ



(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా మే 22): కాళేశ్వరం ప్రపంచంలోనే అతిపెద్ద ఎత్తిపోతల సాగునీటి పథకమని, దీని నిర్మాణంలో అక్రమాలు జరిగాయనే నిందారోపణలతో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కు నోటీసులు జారీ చేయడం రాజకీయ కక్ష సాధింపులో భాగమేనని బీఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు అన్నారు. దేశానికి గర్వకారణంగా, తెలంగాణ రాష్ట్రానికి జీవనాడిగా నిలిచిన ఈ ప్రాజెక్టు లక్షల ఎకరాల బీడు భూములకు సాగునీరందించి వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయడమే కాక ప్రజల దాహార్తి తీర్చిన ప్రాజెక్ట్ కాళేశ్వరం అని నామ వివరించారు. కేసీఆర్ దూరదృష్టితో నిర్మించిన కాళేశ్వరం ఎత్తిపోతల పథకం కేంద్ర ప్రభుత్వం నుండి అన్ని అనుమతులు సాధించి భారత దేశ నీటి పారుదల రంగంలో సరికొత్త రికార్డులు సృష్టించిందన్నారు. దీని వల్ల భూగర్భ జలాలు పెరగడంతో రైతులు మూడు పంటలు సాగుచేసే స్థితికి చేరుకున్నారన్నారు. ఈ ప్రాజెక్టు విశిష్టత గురించి తాను పలుమార్లు 17వ లోక్ సభ లో మాట్లాడటం జరిగిందని, దీనికి జాతీయ హోదా కల్పించి నిధులు కేటాయించాల్సిన అవరసం గురించి వివరించానని ఒక ప్రకటనలో నాగేశ్వరరావు పేర్కొన్నారు. దేశంలో నీటి కొరత రాకుండా నదుల అనుసంధానం విషయంలో జాతీయ స్థాయిలో ఒక విధానాన్ని తీసుకురావాలని తాను కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన విషయాన్ని ఈ సందర్భంగా నామ గుర్తు చేశారు. రైతన్నల కడగండ్లు తీర్చిన కాళేశ్వరం ప్రాజెక్ట్ సృష్టికర్త కేసీఆర్ పాలనలో రాష్ట్రం సాధించిన అభివృద్ధిని తక్కువచేసే ప్రయత్నాలు, కుట్రలను ప్రజలు ఆయన స్పష్టం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు ఇప్పుడు, ఇక ముందు కూడా తెలంగాణ రాష్ట్రానికి, ప్రజలకు గర్వ కారణంగా నిలుస్తుందని నామ నాగేశ్వరరావు వివరించారు.

## ఘనంగా శ్రీ అభయాంజనేయ జన్మదిన వేడుకలు

నేరేడుచర్ల మే 22 తెలంగాణ పత్రిక: నేరేడుచర్ల మండల పరిధిలోని పెంచికల్ దిన్నె గ్రామంలోని శ్రీ అభయాంజనేయ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శ్రీ సీతారామాంజనేయ జన్మదిన వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఉదయం ముందుగా విగ్నేశ్వర స్వామికి తొలి పూజ చేయగా శ్రీ అభయాంజనేయ స్వామివారికి పాలాభిషేకం తదనంతరం పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో సుమారు 2000 మందికి దాతల సహకారంతో మహా అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. స్వామివారి దర్శనానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించి సాయంత్రం హనుమాన్ చాలీసా పారాయణం భజన కార్యక్రమాలతో ఘనంగా ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు వల్లంశెట్ల లచ్చయ్య , వీరమాచనేని కృష్ణయ్య , ప్రసాద్ రావు , అల్వాల శ్రీధర్ , కట్టా రవి , వల్లంశెట్ల



రామయ్య , పెరుగు నాగరాజు , భార్గవ్ సైదులు, పిండెం హరిబాబు , నాగయ్య , మురళి , సైదులు , తదితరులు పాల్గొన్నారు.

## నూతన దంపతులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే రాగమయి దయానంద్

సత్తుపల్లి, మే 22 (తెలంగాణ పత్రిక) సత్తుపల్లి మండలం, రేజర్ల గ్రామం లోగురువారం జరిగిన సాలి పావని జ్యోతి వివాహ వేడుక కార్యక్రమం కు , రేజర్ల గ్రామంలో షేక్ ఖలీల్ రెహమాన్ కుమార్తె వివాహ వేడుక కార్యక్రమం లో సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమం లో సత్తుపల్లి ఏఎంసి చైర్మన్ దోమ ఆనంద్ బాబు, సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు, కమల్ పాషా,సత్తుపల్లి పట్టణం, మండలం, రేజర్ల గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ధాన్యాన్ని తడవకుండా రైస్ మిల్లులకు తరలించాలి

### అదనపు కలెక్టర్ విక్టర్



కామారెడ్డి ,మే 22,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) అకాల వర్షాల వలన వరి ధాన్యం తడిసి పోకుండా తూకం వేసిన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించాలని కామారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వి.విక్టర్ అన్నారు. గురువారం సదాశివనగర్ మండలం అడ్లూరు ఎల్లారెడ్డి, బీబీపేట్ మండలం మల్కాపూర్, దోమకొండ వరి ధాన్యం కొనుగోళ్ల కేంద్రాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వర్షాలకు ధాన్యం తడిసి పోకుండా టార్ఫాలిన్ లను వినియోగించాలని, రైతులకు టార్పాలిన్ లను అందించాలని తెలిపారు. ఆకాల వర్షాల కారణంగా ధాన్యం తడిసి పోవడం జరుగుతుందని, తూకం వేసిన వరి పంటను లారీలలో మిల్లులకు వెంటది వెంట తరలించాలని తెలిపారు.

## కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు




చర్ల మే 22(తెలంగాణ పత్రిక) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండల కేంద్రంలో గల తహశీల్దార్ కార్యాలయంలో గురువారం కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు చేతులమీదుగా 29 కుటుంబాలకు కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ చేసారు. మండలంలోని 29 కుటుంబాలకు రూ 3,364,000/- కళ్యాణ లక్ష్మి చెక్కులను మండల అధికారులు, మండల నాయకులు సమన్వయంతో లబ్ధిదారులకు ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు అందజేసారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శ్రీనివాస్, డీటీ, ముద్దరాజు, పీ ఎస్ సీ ఎస్ చైర్మన్ రవి, మార్కెట్ చైర్మన్ ఇర్ప శ్రీనివాస్, సీనియర్ నాయకులు, మండల నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## భూభారతి సర్వే పనులను వేగవంతం చేయాలి: కామారెడ్డి జిల్లా కలెక్టర్

కామారెడ్డి, మే 22 ,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) :భూ భారతి సర్వే పనులను వేగవంతం చేయాలని కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. గురువారం లింగం పేట్ మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయంలో భూ భారతి సర్వే డెస్క్ పనులను ఆయన సబ్ కలెక్టర్ తో కలిసి పరిశీలించారు. భూ భారతి పైలెట్ ప్రాజెక్ట్ కింద మండలంలోని 25 గ్రామాల్లో రైతు సదస్సులు నిర్వహించడం జరిగిందని , అట్టి సదస్సులలో పలు సమస్యలకు సంబంధించి 4225 దరఖాస్తులు రావడం జరిగాయని తెలిపారు. సదస్సులలో వచ్చిన దరఖాస్తులను రెవిన్యూ అధికారులు క్షేత్ర స్థాయిలో 4100 దరఖాస్తులను పరిశీలించి, సర్వే చేయడం జరిగాయని తెలిపారు. డెస్క్ వర్క్ ను త్వరగా పూర్తి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ కిరణ్మయి, ఎల్లారెడ్డి ఆర్డీఓ మన్నే ప్రభాకర్, తహసీల్దార్ సురేష్, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన తుంబురు.దయాకర్ రెడ్డి,భూక్యా సురేష్ నాయక్



(తెలంగాణ పత్రికా ప్రతినిధి ఖమ్మం జిల్లా మే 22): ఎదులాపురం మున్సిపాలిటీ, పెద్దతండా కి చెందిన బోడా.భద్రు(లేటు)%డ% బుజ్జి ల కుమారుడు రవి సుష్మ ల వివాహ వేడుక కార్యక్రమం పెద్దతండా నందు తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ మరియు సమాచార శాఖ మంత్రివర్యులు శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ కార్యాలయ ఇంచార్జ్ తుంబురు దయాకర్ రెడ్డి మరియు ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్ పాల్గొని నూతన వధూవరులకు పట్టు వస్త్రాలు బహుకరించి, నిండు నూరేళ్ళు చల్లగా ఉండాలని వధూవరు లను ఆశీర్వదించారు.వారితో పాటు పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ డైరెక్టర్ నాగార్జునపు ప్రద్యుమ్న చారి,ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు ధారా వత్.రామ్మూర్తి, ఎదులాపురం మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు బానోత్.కిషోర్, బానోత్.హరినాథ్, పూల్య ,సుమన్,నగేష్,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన సిపిఐ జిల్లా కార్యదర్శి. కామ్రేడ్ ఎస్.కె.సాబీర్ పాష



కొత్తగూడెం ఆర్ సి మే 22 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. హనుమాన్ జయంతి సందర్భంగా రామవరం సి అర్ పి క్యాంపు లోని హనుమాన్ ఆలయం వద్ద కమిటీ వారు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ సాబీర్ పాషా ప్రారంభించారు,ఈ సందర్భంగా సాబీర్ పాషా మాట్లాడుతూ గత 40 ఏళ్లుగా ఈ ఆలయ ప్రాంగణంలో కుల మతాలకు అతీతంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం ఎంతో అభినందనీయం అని కమిటీ వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ నాయకులు కంచర్ల జమలయ్య,పాటి మోహన్రావు మునిగడప వెంకటేశ్వర్లు,గుత్తుల శ్రీనివాస్,మర్రి గోపిక్రిష్ణ, సుధాకర్ రాజు,,అశోక్,దిలీప్ గుప్తా, సందబోయిన శ్రీనివాస్, కుమార్, సతీష్, జాన్,ఏసు, చిన్న, మిల్కీ మరియు యూత్ సభ్యులు పాల్గొన్నారు

## ప్రజల సంక్షేమం కోసం పనిచేసే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం



బోయినిపల్లి(తెలంగాణ పత్రిక,మే, 22):రాజన్న సిరిసిల్ల జిల్లా బోయిని పల్లి మండలం లోని అనంతపల్లి గ్రామం తొమ్మిదేళ్ల పాలన కెసిఆర్ గవర్నమెంట్ ఏం చేసిందంటే 100 ఎకరాల భూస్వాములకు రైతుబంధు ఇచ్చింది. పేదోళ్లకు భూమి లేని వాళ్లకు ఏమి చేయలేదు ఇప్పుడు కాంగ్రెస్ గవర్నమెంట్ వచ్చిన తరువాత సీఎం రేవంత్ రెడ్డి, మరి యు మరియు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం,కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పిన పథకాలు 500 గ్యాస్ సిలిండర్ మా అక్క చెల్లెళ్లకు ఆడబిడ్డలకు బస్సు ఫ్రీ పనికిహార పథకం పేదోళ్లకు మనిషికి 12,000 ఇస్తున్నారు పతి ఇంటింటికి కరెంటు బిల్లు ఫ్రీ ఇస్తున్నారు అనంతపల్లి గ్రామంలో ఇల్లు లేని వాళ్ల కోసం 180 ఇండ్ల సాంక్షన్ కావడం జరిగింది ఇందులో 40నుండి 50 ఇందిరమ్మ ఇండ్లు కట్టుకోవడం మొదలు పెట్టారు.అల్లాగే ఉగాది నుండి ప్రతి ఒక్కరికి సన్న బియ్యం ఇస్తామని చెప్పారు అటువంటి ఎన్నో మంచి పథకాలు పనులు చేస్తుంది కాంగ్రెస్ గవర్న మెంటు కాబట్టి రాబోయే రోజుల్లో కాంగ్రెస్ ను గెలిపించుకుంటే అనంతపల్లి గ్రామం ఇంకా అభివృద్ధి జరుగుతుందని బోయినిపల్లి మండల కాంగ్రెస్ కార్యదర్శి అలువాల ధర్మయ్య, అన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డికి సిపిఎం నేతల బహిరంగ లేక

సంగారెడ్డి మే 22 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి..... జిల్లాలో ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సీఎం రేవంత్ రెడ్డికి సిపిఎం నాయకులు గురువారం సంగారెడ్డిలో బహిరంగ లేక విడుదల చేశారు. జిల్లా కార్యదర్శి జయరాజ్ మాట్లాడుతూ కార్మికులకు ఈఎస్ఐ, పిఎఫ్ సమస్యలు పరిష్కరించాలని కోరారు. మంజీరా నదిపై ఎత్తిపోతల ప్రాజెక్టు ఏర్పాటు చేసిన జహీరాబాద్, నారాయణఖేడ్ ఆందోల్, సంగారెడ్డికి సాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. మియాపూర్ నుండి సంగారెడ్డి వరకు మెట్రోను విస్తరణ చేయాలని వారు డిమాండ్ చేశారు. వేలాది మంది కార్మికులు కాంట్రాక్టు వారు నిరాశలో ఉన్నారని వారిని పెర్మినెంట్ చేయాలని ఎదురుచూస్తున్నారని వారికి ఇళ్లస్థలాలు కూడా ఇచ్చే కార్యక్రమంలో ఉండాలని వారు తెలిపారు. పేదలు కూడా నిరాశ చెందుతున్నారు 2013 ప్రకారం వారికి న్యాయం చేసే విధంగా చూడాలని సీఎం గారికి లేఖలు పేర్కొన్నారు. జిల్లాకు వస్తున్నారు కాబట్టి ప్రత్యేకమైన నిధులు కేటాయించాలని జిల్లా అభివృద్ధి కోసం ఎక్కువ శాతం నిధులు కేటాయించాలని సిపిఎం తరుపున వారు కోరడం జరిగింది.




## భూంపల్లి రిజర్వాయర్ ను పరిశీలించిన ఎల్లారెడ్డి ఎమ్మెల్యే



కామారెడ్డి, మే 22,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి నియోజకవర్గంలో రైతులు పంటలపైనే ఆధారపడి జీవిస్తారు నేను ఎమ్మెల్యేగా గెలిచిన 14 రోజుల్లోనే ఇరిగేషన్ అధికారులతో కాళేశ్వరం పనులపై రివ్యూ చేసాను అని ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్మోహన్రావు అన్నారు ఆయన విలేకరులతో మాట్లాడుతూ తక్షణమే 23 కోట్లు మంజూరైతే 14500 ఎకరాలకు సాగునీరు ఇవ్వచ్చు అని అధికారులు చెప్పారు. ప్రాజెక్టు పనులపై రెండుసార్లు అసెంబ్లీ వేదికగా సమస్యను ప్రస్తావించాను. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని పలు దఫాలుగా కలిసి విన్నవించాను. కాటేవాడి, ధర్మారావుపేట, మోతె రిజర్వాయర్ల ద్వారా లక్ష ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందుతుంది. గాంధారి మండలంలో 13546 ఎకరాలు, సదాశివనగర్ 24590, రామారెడ్డి 8664, తాడ్వాయి 20220, రాజంపేట 2593, లింగంపేట 22934, ఎల్లారెడ్డి 3200, నాగిరెడ్డిపేట మండలంలో 3100 ఎకరాలకు సాగునీరు అందనుంది నిజామాబాద్ జిల్లా కొండం చెరువు లింక్ 7 ద్వారా 11.5 టీఎంసీల నీటితో ఈ ప్రాంతం సస్యశ్యామలం కానుంది. లక్ష ఎకరాలకు సాగునీరు వస్తే ధనిక రైతుల నియోజకవర్గంగా మారుతుంది. చరిత్రలో నిలిచిపోయే ప్రాజెక్టు ఇది.. ఈ ప్రాజెక్టు పూర్తి చేయడమే నా లక్ష్యం.పోచారం ప్రాజెక్టు మట్టితో కూడుకుపోయింది.. దీనిపై మంత్రితో మాట్లాడుతున్నాను. 5 వేల మంది రైతులతో సీఎంను కలిసి ఫైనాన్స్ అప్రూవల్ తీసుకొస్తాను అన్నారు 23 కోట్ల రూపాయల విడుదల కోసం 2024 జులై 1 న మంత్రి ఉత్తమ్ కు వినతిపత్రం అందించాను.. మొత్తం వివరాలు వెల్లడించాను. అసెంబ్లీలో పలుమార్లు ప్రస్తావించాను ఫలితంగానే 23 కోట్ల రూపాయలు మంజూరయ్యాయి ప్రాజెక్టు పూర్తి కావడానికి ఇంకా 3 వేల ఎకరాలు సేకరించాల్సి ఉంది. సాగునీరు ప్రాజెక్టు పనులు పూర్తి చేయడానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేసేలా కృషి చేస్తామన్నారు

## రాజీవ్ యువ వికాస పథకం దరఖాస్తుల పరిశీలన త్వరత గతిన పూర్తి చేయాలి

### అదనపు కలెక్టర్ వీరారెడ్డి




యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి మే 22 (తెలంగాణ పత్రిక):అర్హులైన లబ్ధిదారులు అందించిన దరఖాస్తులను రాజీవ్ యువ వికాస పథకం కు ఎంపిక త్వరగా పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ వీరారెడ్డి అధికారులను ఆదేశించారు.గురువారం కలెక్టర్ కార్యాలయంలోని అదనపు కలెక్టర్ తన ఛాంబర్ లో రాజీవ్ యువ వికాస పథకానికి అర్హులైన లబ్దిదారులను ఎంపిక పై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ... ముందుగా ఏ యూనిట్ ఏ శాఖ పరిధిలోకి వస్తున్నది అన్నది నిర్ధారించుకోవాలన్నారు.ప్రభుత్వ నిబంధనల మేరకు యూనిట్ కాస్టును అంచనా వేయాలని ఆయా ప్రాంతంలోని డిమాండ్ కు అనుగుణంగా నిర్ణయం తీసుకోవాలన్నారు.మరికొన్ని యూనిట్ల స్థాపనకు ఆయా గ్రామాల గ్రామపంచాయతీ అనుమతులు పట్టణంలో అయితే మునిసిపాలిటీ అనుమతులు తప్పనిసరిగా పొందాలన్నారు.మత్స్య, పశుసంవర్ధక, వైద్య ఆరోగ్య, వ్యవసాయ, ఉద్యాన, డి ఆర్ డి ఏ, తదితర విభాగాల కింద వచ్చే ప్రతి యూనిటును క్షుణ్ణంగా సమీక్షించాలి. అంతేకాకుండా ఉపాధిలో భాగంగా వివిధ రకాల వ్యాపారాలు, వాహనాల కొనుగోళ్లపై సమీక్షిస్తూ ఆయా కుటుంబాల స్థితిగతులను పరిగణలోకి తీసుకోవాలని ఇతరత్రా కార్యక్రమాల ద్వారా అవసరమైతే శిక్షణ కార్యక్రమాలు ఇప్పించాలని అధికారులకు సూచించారు.ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను నిర్ణీత వ్యవధి లోగా సాధించేందుకు అధికారులు అంకిత భావంతో పని చేయాలన్నారు. ఈ సమీక్ష సమావేశంలో జడ్పీసీఈఓ శోభారాణి డిఆర్డిఏ పిడి నాగిరెడ్డి, ఎస్సీ కార్పొరేషన్ ఈడి శ్యాంసుందర్, ఫిషరీస్ ఏడి రాజారామ్, పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ మోతిలాల్, బీసీ సంక్షేమ అధికారి యాదయ్య, వ్యవసాయ శాఖ ఉ ద్యాన శాఖ అధికారి సుభాషిణి, వైద్యశాఖ అధికారి డాక్టర్ మనోహర్,పరిశ్రమల శాఖ ఏడి విజయకుమార్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## కొత్తపల్లి సైదులుకు బ్లడ్ డోనర్, మోటివేటర్ 2025 అవార్డు ప్రధానం



తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ మే 22:మాతృదేవోభవ పితృదేవోభవ స్వచ్ఛంద సంస్థ చేత సామాజిక కార్యకర్త,రక్త ధాత కొత్తపల్లి సైదులు కు బ్లడ్ డోనర్,బ్లడ్ మోటివేటర్- 2025 అవార్డు తోపాటు ఘన సన్మానం చేయడం జరిగింది.భువనగిరి యాదాద్రి జిల్లా మోత్కూరు మండలం పాటిమట్ల గ్రామంలో మాతృదేవోభవ పితృదేవో భవ సంస్థ వ్యవస్థాపకులు కురుమేటి నవీన్ ఆధ్వర్యంలో రక్తదాతలకు ఘన సన్మానం జరిగింది.ఆ సంస్థ ఆరో వార్షికోత్సవం సందర్భంగా రక్త దాతలకు పురస్కారాన్ని అందజేయడం కొరకు సి.బి.ఐ మాజీ డైరెక్టర్ జేడీ లక్ష్మీనారాయణ,జనయిత్రి ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్.మునీర్ అహ్మద్ షరీఫ్ లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వారి చేతుల మీదుగా అవార్డు ప్రధానోత్సవం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా బ్లడ్ డోనర్ మోటివేటర్ 2025 అవార్డు గ్రహీత కొత్తపల్లి సైదులు మాట్లాడుతూ నాకు అవార్డు ఇచ్చిన మాతృదేవోభవ పితృదేవోభవ సంస్థ ఫౌండర్ నవీన్ కు మరియు అవార్డు ప్రధానం చేసిన సిబిఐ మాజీ డైరెక్టర్ అవినీతిపరుల గుండెల్లో సింహస్వప్నం జేడీ లక్ష్మీనారాయణ,జనయిత్రి ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ మునీర్ అహ్మద్ కు ప్రత్యేక ధన్యవాదాలు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంటికి ఒక రక్తదాత తయారు కావాలని,ప్రతి ఒక్క యువకుడి లో రక్తదానం పట్ల అవగాహన కలిగి ఉండాలని అప్పుడే రక్తం కొరత లేని సమాజం నిర్మాణం అవుతుందని సూచించారు. ఈ కార్యక్రమంలోపలువురు రక్తదాతలకు మెమొంటోలు ఇచ్చి,శాలువతో సన్మానం చేసి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భువనగిరి యాదాద్రి జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ నరసింహారెడ్డి,సర్దార్ సర్వాయి పాపన్న గీతా కార్మిక యువజన సంఘం ఆల్ ఇండియా అధ్యక్షులు కప్పల రవికుమార్ గౌడ్ లతోపాటు మాతృదేవోభవ, పితృదేవో భవ స్వచ్ఛంద సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

## బతికినంతవరకూ ఎల్లారెడ్డికి డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు తీసుకురావడమే నా లక్ష్యం

### ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్



కామారెడ్డి, మే 22 ,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) :తాను బతికున్నంత కాలం ఎల్లారెడ్డి నియోజకవర్గానికి ఎక్కువ మొత్తంలో ఇందిరమ్మ గృహాలు డబుల్ బెడ్ రూములు మంజూరు చేయడమే లక్ష్యంగా ముందుకు వెళ్తానని ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్ మోహన్ రావు అన్నారు బుధవారం ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేసిన స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎల్లారెడ్డి మండల పరిధిలోని గ్రామాలకు చెందిన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు సుమారు 350 కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కావడం జరిగింది. ఇందులో భాగంగా బుధవారం స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ మంజూరు పత్రాలు అందచేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్ మోహన్ మాట్లాడుతూ గత 20 సంవత్సరాల నుండి ఎల్లారెడ్డి నియోజకవర్గంలో పేదలు సొంత ఇంటి కల కలగానే మిగిలిపోయింది. గత ప్రభుత్వ అసమర్థ పాలన వల్ల ఎల్లారెడ్డి నియోజకవర్గానికి ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కూడా నిర్మించలేదు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 15 నెలల వ్యవధిలోనే నియోజకవర్గానికి 3500 డబుల్ బెడ్ రూమ్ ఇల్లు మంజూరు అయ్యాయి అని తెలిపారు. ప్రజలకు సొంత ఇంటి ఉండడం ఒక కల. ప్రజలు అందరు తమకు సొంత ఇల్లు ఉండాలని కోరుకుంటారు.ఎల్లారెడ్డి నియోజకవర్గంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడమే తన ధ్యేయమని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి గృహ నిర్మాణ శాఖ మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు.

## చిన్నపాటి వర్షానికే ప్రమాదకరంగా మారిన గంజి వాగు రోడ్డు




బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, మే, 22)రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం స్తంభంపెల్లి గంజి వాగు చిన్నపాటి వర్షానికే ప్రమాదకరంగా మారింది, స్తంభంపెల్లి హై లెవెల్ వంతెన వద్ద తాత్కాలికంగా ఏర్పాటుచేసిన గంజి వాగు పక్కన రోడ్డు.చిన్నపాటి వర్షానికి రాకపోకలకు ఇబ్బందిగా మారింది గత కొద్ది రోజులుగా వంతెనను పూర్తి చేయాలని ఎన్ని వినతిపత్రాలు ఇచ్చిన కూడా హైలెవల్ వంతెన పూర్తి కావడం లో ఆలస్యం జరుగుతుంది కాబట్టి మళ్లీ వర్షాకాలం ప్రయాణికులకు రైతులకు ఇబ్బందులు తప్పేలా లేవు ఈరోజు కురిసిన వర్షానికి రోడ్డు కొట్టుకుపోవడంతో అటుగా వస్తున్న కారు రోడ్డుపై ఏర్పడ్డ గుంతలో ఇరుక్కుపోవడంతో త్రుటి లో ప్రమాదం తప్పింది

## భాషాభివృద్ధికి మాతృభాష కీలకపాత్ర : ఎంఈఓ చందా రమేష్




యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి మే 22 (తెలంగాణ పత్రిక):భాషా అభివృద్ధికి మాతృ భాష కీలకమైన పాత్ర వహిస్తుందని రాజాపేట మండల విద్యాధికారి చందా రమేష్ అన్నారు.గురువారం మూడవ రోజు ఉపాధ్యాయ శిక్షణ శిబిరాన్ని ఉద్దేశించి మాట్లాడారు. ఉపాధ్యాయులు పాఠ్యపుస్తకాల తాత్విక అర్థం చేసుకొని బోధనాభ్యసన కార్యక్రమాలు నిబద్ధతతో నిర్వహించాలన్నారు. రిసోర్స్ టీచర్లు తెలుగు బోధన మెలకువలను వివరించారు. గ్రంథాలయాల నిర్వహించడం లోని మెలకువలు వివరించారు.పఠనము,లేఖనం, మూల్యాంకన ప్రగతి నమోదులద్వారా పిల్లలకు అభ్యాసన సామర్థ్యాల సాధన విషయాలను తరగతి లో చేపట్టే బోధనోపకరణాలుపై ఈ సందర్భంగా శిక్షణ జరిగింది. గణితోపకరణాలు,పాఠ్య పుస్తకాల, సాంస్కృతిక నేపథ్యంపై మెలకువలపై శిక్షణ జరిగింది. రిసోర్స్ పర్సన్స్ గా నమిల భరత్ కుమార్, కరుణాకర్, భాస్కర్ మహేందర్, సరిత నరేష్, రాజ రాజేశ్వరి,లు శిక్షణ నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు రాంనర్సయ్య,వంశీధర్,స్వరూప, అమృత, సత్తిరెడ్డి,నర్సింహులు ఉదయ్ కుమార్, ఉమా, కనకయ్య, ఉ పాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మెరుగైన చికిత్స కొరకు ఎల్ఓసి అందజేసిన ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి



అబ్దుల్లాపూర్ మెట్ మే 22 (తెలంగాణ పత్రిక):-అబ్దుల్లాపూర్ మెట్ మండలం లష్కర్ గూడ గ్రామానికి చెందిన యాట గౌతమ్ గత కొంత కాలంగా అనారోగ్యంతో నిమ్స్ హాస్పిటల్ లో చేరడం జరిగింది.నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి మెరుగైన చికిత్స కొరకు సీఎం సహాయ నిధి నుండి 2 లక్షల 50 వేల రూపాయల ఎల్ఓసి చెక్కును శుక్రవారం అందజేశారు.అనంతరం ఎల్ ఓ సి మంజూరు పత్రాన్ని మంజూరు చేసిన సీఎం రేవంత్ రెడ్డికి,చేయించిన ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి కి లబ్ధిదారుడి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ యొక్క కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి బింగి దేవదాస్ గౌడ్,గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నియోజకవర్గంలో నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు

### -ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి



అబ్దుల్లాపూర్మెట్ మే 22 (తెలంగాణ పత్రిక):-ఇబ్రహీంపట్నం నియోజకవర్గ పరిధిలోని అర్హులైన నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇస్తామని ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి అన్నారు.గురువారం అబ్దుల్లాపూర్ మెట్ మండలం,పెద్ద అంబర్ పేట మున్సిపాలిటీ పరిధిలోని 804 మంది ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం పేదల సంక్షేమం కోసం పనిచేస్తుందన్నారు.ఎన్నికలకు ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీ హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తుందని చెప్పారు.గత పదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క ఇల్లు మంజూరు చేసిన పాపాన పోలేదని విమర్శించారు.నియోజకవర్గంలో మొదటి దశలో 4500 ఇండ్లు మంజూరు చేసినట్లు తెలిపారు.రాబోయే నాలుగు సంవత్సరాలలో విడతలవారీగా అర్హులైన పేదవారందరికీ ఇండ్లు ఇస్తామని,ప్రతి గ్రామంలోని,ప్రతి పేదవాడికి ఎలాంటి రాజకీయ జోక్యం లేకుండా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని తెలిపారు.నిరుపేదలకు సొంతింటి కల నెరవేరబోతుందని,ఇళ్ల స్థలం ఉన్న ప్రతి ఒక్కరికి ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం నాలుగు విడుతలుగా రూ.5 లక్షలు ఇస్తుందన్నారు.వచ్చే విజయదశమి ఈ యొక్క కార్యక్రమంలో ఆర్డీవో అనంతరెడ్డి,తహసీల్దార్ సుదర్శన్ రెడ్డి,మున్సిపల్ కమిషనర్ రవీందర్ రెడ్డి,మున్సిపల్ మాజీ చైర్మన్ పండుగుల జయశ్రీ రాజు,మాజీ కౌన్సిలర్ లు వద్దేపల్లి విజేందర్ రెడ్డి,బొర్రా సురేష్,పసుల రాజేందర్ ముదిరాజ్,సిద్దెంకి క్రిష్ణ రెడ్డి,గంట లక్ష్మణ్,చెరుకూరి జగన్,సహకార బ్యాంకు డైరెక్టర్ గంట శ్రీనివాస్ పార్టీ నాయకులు యంజాల గిరి పాల్గొన్నారు.

## కొడిమ్యాల హనుమాన్ దేవాలయంలో జయంతి ఉత్సవాలు

కొడిమ్యాల మే 22. తెలంగాణ పత్రిక. కొడిమ్యాల మండల కేంద్రంలోని మన శ్రీ హనుమాన్ దేవాలయంలో హనుమాన్ జయంతి ఉత్సవాలలో భాగంగా ఈరోజు ఉదయం ఆలయ అర్చకులు భాస్కర్ ఆధ్వర్యంలో స్వామివారికి పంచామృతాభిషేకం పంచామృత అభిషేకం,నవగ్రహ హోమం,హనుమాన్ దండక,చాలీసా పారాయణం వివిధ రకాల పూలదండలు మాలలతో స్వామివారిని విశేషంగా ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం స్వామివారికి మంగళహారతి ఇచ్చి భక్తులకు తీర్థప్రసాదాలు వితరణ చేశారు గురువారం ఆంజనేయస్వామి భక్తులకు విశేష అలంకరణలో దర్శనమిచ్చారు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ సభ్యులు తగిన ఏర్పాటు చేశారు.

తదుపరి వచ్చిన భక్తుల అందరికీ మహా అన్న ప్రసాదం కార్యక్రమం నిర్వహించడం జరిగినది భక్తులు,దీక్ష స్వాములు,చిన్నారులు,మహిళలు,గ్రామ ప్రజలు అందరూ పాల్గొని ఇట్టి పవిత్ర కార్యక్రమాన్ని విజయవంతం చేశారు ఆలయ అభివృద్ధికి సహకరిస్తున్న ప్రతిఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు ఇట్లు :శ్రీ హనుమాన్ సేవ సమితి కొడిమ్యాల

# ఘనంగా భాగ్యరెడ్డి వర్మ జయంతి వేడుకలు

**- వచ్చే జయంతిలోగా సుడానిధులతో భాగ్యరెడ్డి వర్మ కాంస్య విగ్రహం ఏర్పాటుకు హామీ**

కరీంనగర్ టౌన్,మే22(తెలంగాణ పత్రిక) దళితుల అభ్యున్నతికి విశేషంగా కృషి చేసిన ఎం.భాగ్యరెడ్డి వర్మ జయంతి వేడుకలను గురువారం కరీంనగర్లో ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ మాతా శిశు సంరక్షణ కేంద్రం వద్దగల భాగ్యరెడ్డి వర్మ విగ్రహానికి మాన్యశ్రీ భాగ్యరెడ్డి వర్మ జయంతి ఉత్సవ కమిటీ, సుడా ఛైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి,జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి,చొప్పదండి శాసనసభ్యుడు మేడిపల్లి సత్యం,మనకొండూర్ మాజి శాసనసభ్యుడు అరేపల్లి మోహన్ లు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్బంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ దళితుల అభ్యున్నతికి, దళిత మహిళల విద్య, అభివృద్ధి కోసం భాగ్యరెడ్డి వర్మ ఎనలేని కృషి చేశారని గుర్తు చేశారు. భాగ్యరెడ్డి వర్మ 1906-1933 మధ్య హైదరాబాదు సంస్థానంలో 26 దళిత బాలికల పాఠశాలలను స్థాపించి,వారి అభ్యున్నతికి గట్టి పునాదులు వేశారని కొనియాడారు. భాగ్యరెడ్డి వర్మ జయంతిని అధికారికంగా నిర్వహించుకోవడం ఆనందంగా ఉందన్నారు. మహనీయులను గౌరవించుకోవడంతో పాటు వారి స్ఫూర్తితో సమాజ హితం కోసం ముందుకు సాగేందుకు ఈ వేడుకలు దోహదపడతాయని అన్నారు. భాగ్యరెడ్డి వర్మ అడుగుజాడల్లో నడుస్తూ, ఆయన ఆశయాల సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. వచ్చే జయంతిలోగా సుడా నిధులతో భాగ్యరెడ్డివర్మ కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని అదే విధంగా ఐలాండ్ సుందరీకరణకు నిధులు కేటాయిస్తామని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు.తదనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు



పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ డివిజనల్ అధికారి మహేశ్వర్, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి పవన్ కుమార్, జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు కొరివి అరుణ్ కుమార్,భాగ్యరెడ్డి వర్మ జయంతి ఉత్సవ కమిటీ సభాధ్యక్షుడు కాడే శంకర్, కార్యనిర్వహణ అద్యక్షుడు బొగ్గుల మల్లేశం,మాల జేఏసీ నాయకులు, మాన్యశ్రీ భాగ్యరెడ్డి వర్మ జయంతి ఉత్సవ కమిటీ సభ్యులు మేడి మహేష్,దండి రవీందర్,దామెర సత్యం జుంజుపల్లి వివేక్, సౌడమల్ల సన్నీ ఎడ్వర్డ్, దార స్వరూప, మెడి అంజయ్య, వెన్నం రాజ మల్లయ్య, గంటల రేణుక, గంటల మహేందర్, మద్దెల రాజేందర్,బూర రేణుక, సంబోధిత లత,యనుమల మంజుల తదితరులు పాల్గొన్నారు.

## చల్లూరు ఐకెపి కేంద్రం కు అడవిపందుల బెడద



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి మే 22 (తెలంగాణ పత్రిక) రాజపేట మండలం చల్లూరు గ్రామ ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రంలోని కుప్పలకు అడవి పందుల బెడద రైతులకు ఇబ్బందులు కలిగిస్తున్నాయి.గురువారం తహసిల్దార్ ఇంద్రాకర్ అనిత రెవెన్యూ బృందం ఆకస్మిక సందర్శనలు కొనసాగిస్తున్న సందర్భంగా చల్లూరు రైతుల ద్వారా ఈ విషయం తహసిల్దార్ కనుగొన్నారు.దీంతో రైతులకు నష్టం కష్టం కలగకుండా వెంటనే స్పందించి ధాన్యం రాశులను కాంటావేసి రైస్ మిల్లులకు తరలించే కార్యక్రమాన్ని అక్కడే ఉండి చేపట్టారు. తాసిల్దార్ వెంట ఆర్ఐ రమేష్,జూనియర్ అసిస్టెంట్ రాజశేఖర్ తదితరులున్నారు.

## జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మన హైదరాబాద్ బాద్షా బాగా రెడ్డి వర్మ 137 వ జయంతి



సంగారెడ్డి మే 22 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం...... ఈరోజు సంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో మన హైదరాబాద్ బాదుషా భాగారెడ్డి వర్మ గారి 137 వ జయంతి కార్యక్రమాన్ని అధికారికంగా నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా. జిల్లా జాయింట్ కలెక్టర్ చంద్రశేఖర్, మరియు సోషల్ వెల్ఫేర్ డిడి అఖిలేష్ రెడ్డి. డివి ఎం సి మెంబర్స్ పంబల్లా దుర్గాప్రసాద్, కాశబాక తిమ్మయ్య, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు బి అశోక్ కుమార్, పట్టణ అధ్యక్షులు ప్రమోద్ కుమార్, కార్యదర్శులు నందకిషోర్, శ్రీకాంత్ నరేష్ యాదగిరి పెద్దలు నాగయ్య, అనంతయ్య రామారావు మొగులయ్య ప్రశాంతి , గీత, తదితరులు పాల్గొన్నారు మన హైదరాబాద్ బాదుషా బాగ రెడ్డి వర్మ గారి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని అధికారికంగా నిర్వహించడం గర్వంగా ఉందని పంబల్లా దుర్గ ప్రసాద్ తెలిపారు. ఎప్పుడు లేని విధంగా జిల్లా జాయింట్ కలెక్టర్ తో సహా అందరూ వచ్చి జయంతి కార్యక్రమంలో పాల్గొనడం జరిగినదని ఆయన తెలిపారు. పోరాట యోధుడైనటువంటి హైదరాబాద్ బాదుషా బాగా రెడ్డి వర్మ జయంతి సందర్భంగా అందరూ హాజరు కావడం జరిగినది.

## కోడిమ్యాల హనుమాన్ దేవాలయంలో జయంత్ ఉత్సవాలు

కొడిమ్యాల మే 22. తెలంగాణ పత్రిక. కొడిమ్యాల మండల కేంద్రంలో గల మన శ్రీ హనుమాన్ దేవాలయంలో హనుమాన్ జయంతి ఉత్సవాలు భాగంగా ఈరోజు ఉదయం ఆలయ అర్చకులు భాస్కర్ ఆధ్వర్యంలో స్వామివారికి పంచామృతాభిషేకం పంచామృత అభిషేకం,నవగ్రహ హెూమం,హనుమాన్ దండక,చాలీసా పారాయణం వివిధ రకాల పూలదండలు మాలలతో స్వామివారిని విశేషంగా ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం స్వామివారికి మంగళహారతి ఇచ్చి భక్తులకు తీర్థప్రసాదాలు వితరణ చేశారు గురువారం ఆంజనేయస్వామి భక్తులకు విశేష అలంకరణలో దర్శనమిచ్చారు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ సభ్యులు తగిన ఏర్పాటు చేశారు.తదుపరి వచ్చిన భక్తుల అందరికీ మహా అన్న ప్రసాదం కార్యక్రమం నిర్వహించడం జరిగినది భక్తులు,దీక్ష స్వాములు,చిన్నారులు,మహిళలు,గ్రామ ప్రజలు అందరూ పాల్గొని ఇట్టి పవిత్ర కార్యక్రమన్ని విజయవంతం చేశారు ఆలయ అభివృద్ధికి సహకరిస్తున్న ప్రతిఒక్కరికీ పేరుపేరునా ధన్యవాదాములు ఇట్లు :శ్రీ హనుమాన్ సేవ సమితి కొడిమ్యాల

## పర్యావరణ పరిరక్షణకై ఉద్యోగులు మరియు ప్రయాణికులు తమవంతు కృషి చేయాలీ

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) మే 22:నిజామాబాదు రైల్వే స్టేషన్ లో ప్రారంభ మైన ప్రపంచ పర్యావరణ అవగాహన దినోత్సవ కార్యక్రమాలు.ప్రపంచం పర్యావరణ పై అవగాహనా దినోత్సవకార్యక్రమలలో భాగంగా దక్షిణ మధ్య రైల్వే హైదరాబాద్ డివిజన్ లో ని నిజామాబాదు రైల్వే స్టేషన్ లో వైద్యధికారిని దీప ఆధ్వర్యంలో లో ప్రారంభ మయ్యాయి. ఈ సందర్బంగా పర్యావరణ పరిరక్షణకై ఉద్యోగులు మరియు ప్రయాణికులు తమవంతు కృషి చేయాలని కోరారు. మొదటిరోజు కార్యక్రమాలలో పర్యావరణ ప్రాముఖ్యత పై రైల్వే ఉద్యోగులకు మరియు ప్రయాణికుల అవగాహన నిమిత్తం సంతకాల సేకరణ, సెల్ఫీ బూత్, ర్యాలీ, పర్యావరణ పరిరక్షణకై తాము కృషి చేస్తాము అని రైల్వే ఉద్యోగులు, మరియు ప్రయాణికులు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమాలు ఈ నెల 22 వతేదీ నుండి జూన్ 5 వ తేదీ వరకు కొనసాగుతాయి అని నిజామాబాదు రైల్వే స్టేషన్ హెల్త్ ఇన్స్పెక్టర్ శ్రీ ప్రేమ సాగర్ పేర్కొన్నారు. మొదటి రోజు ప్రారంభ కార్యక్రమం లో వైద్యాధికారి దీప, స్టేషన్ మేనేజర్ సదా శివుడు, కమర్షియల్ ఇన్స్పెక్టర్ లక్ష్మణ్, సీనియర్ సెక్షన్ ఇంజనీర్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



## రైతులకు తప్పనిసరిగా న్యాయం చేకూరుస్తాం:అదనపు కలెక్టర్ వీరారెడ్డి



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి మే 22 (తెలంగాణ పత్రిక):తుర్కపల్లి మండలం గంధ మల్ల రిజర్వాయర్ కొరకు తీసుకుంటున్న భూములకు రైతులకు ఆమోదితమైన సరైన ధర చెల్లించేందుకు ప్రభుత్వం తప్పక నిర్ణయం తీసుకుంటుందని రైతులు ఎట్టి పరిస్థితుల్లోనూ ఆందోళన చెందరాదని అదనపు కలెక్టర్ వీరారెడ్డి తెలిపారు.గురువారం కలెక్టర్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో అదనపు కలెక్టర్ భువనగిరి ఆర్డీవో కృష్ణారెడ్డి తో కలిసి సంబంధిత అధికారులతో తుర్కపల్లి మండల రైతులతో సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా 14 మంది రైతులు తమ ప్రజాభిప్రాయాలను తెలియజేశారు.ఎంతోకాలంగా భూమిని నమ్ముకుని బతుకుతున్నామని వ్యవసాయ పనులు తప్ప తమకు వేరే పనులు తెలియవని,తాము రిజర్వాయర్ నిర్మాణానికి ఏమాత్రం వ్యతిరేకులం కాదని,అధికారులు ప్రజాప్రతినిధులు తమకు అండగా నిలిచి న్యాయం చేకూర్చాలన్నదే తమ అభిప్రాయం అన్నారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ..రైతులు అధైర్య పడవద్దని ప్రభుత్వం తప్పకుండా న్యాయం చేస్తుందన్నారు. రైతుల అభిప్రాయాలను ప్రభుత్వానికి నివేదిస్తామన్నారు.ఈ సమావేశంలో తుర్కపల్లి మండల అధికారులు ప్రజాప్రతినిధులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలి

**- గ్రామ శాఖ అధ్యక్షులను ఏకగ్రీవంగాఎన్నుకొండి... హుస్నాబాద్ నియోజకవర్గం అంటే మరింత గౌరవం పెంచుతున్న... దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో సంక్షేమ పథకాల అమలు.. కాంగ్రెస్ పార్టీ సమావేశంలో రాష్ట్ర రవాణా,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్...**

చిగురుమామిడి,మే22 (తెలంగాణ పత్రిక):రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయాలని,రాబోయే ఎన్నికల్లో గెలిపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని రాష్ట్ర రవాణా,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ పిలుపునిచ్చారు. గురువారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల కేంద్రంలో జరిగిన కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణ సన్నాహక సమావేశానికి రాష్ట్ర రవాణా,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.సంస్థాగతంగా కాంగ్రెస్ పార్టీ గ్రామగ్రామాన పునవ్యవస్థీకరిస్తూ మండల సమావేశాలు జరుగుతున్నట్లు చెప్పారు.రాబోయే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న ప్రజా సంక్షేమ పథకాలను గడపగడపకు తీసుకెళ్లి మరింత కష్టపడాలని, తన అసెంబ్లీ ఎన్నికల కన్నా మరింత ఎక్కువ కష్టపడతానని మంత్రి చెప్పారు.ఏమైనా గ్రూపు రాజకీయాలు ఉంటే వాటిని పక్కన పెట్టి కలిసికట్టుగా అన్ని స్థానాల్లో గెలిచేలా ముందుకు వెళ్లాలని చెప్పారు. గ్రామస్థాయిలో కార్యకర్తల్లో నాయకుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపేందుకు మూడు సంవత్సరాల పైన పనిచేసిన వారికి ప్రమోషన్ వస్తుందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్, ఎంపీటీసీ,జడ్పిటిసి అన్ని ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరవేయాలని,అందుకు పార్టీ కార్యకర్తలు,నాయకులు సైనికుల్లా పని చేయాలని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటినుండి ప్రజాపాలన ప్రభుత్వంలో ఎన్నో కార్యక్రమాలు చేపట్టామని, అధికారులకు వచ్చిన 48గంటల్లో ఆర్టీసీలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,2వందల యూనిట్ల ఉచిత విద్యుత్,5వందలకే గ్యాస్,2లక్షల రూపాయల రుణమాఫీ, సన్న బియ్యం పంపిణీ,సన్న వడ్లకు 500బోనస్,ఆరోగ్యశ్రీ 10లక్షల వరకు చికిత్స,60వేల ఉద్యోగాలు భర్తీ, కొత్త రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్లు అనేక కార్యక్రమాలను కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిందని వాటిని ప్రజల్లోకి తీసుకువెళ్లాలని పిలుపునిచ్చారు.ఇంద్రమ్మ ఇండ్ల ను ఎంపికను పారదర్శకంగా చేపడుతున్నామని,ఇందిరమ్మ ఇల్లు రాని వారు అధర్య పడవద్దని సెకండ్ విడుతలో అర్హులందరికీ వచ్చేలా కృషి చేస్తామని చెప్పారు. గతంలో దొడ్డు బియ్యం దారిలోనే అమ్ముకునే పరిస్థితి ఉండేదని, ఇప్పుడు సన్న బియ్యం అడిగి మరీ తీసుకుంటున్నారని సంతోషం వ్యక్తం చేశారు. గ్రామాల్లో సీసీ రోడ్లు,తాగునీటి సమస్య లేకుండా అనుచరులు తీసుకుంటున్నామని




పేర్కొన్నారు.హుస్నాబాద్ అంటే ఎక్కడికి వెళ్లిన మరింత గౌరవం పెరిగేలా పనిచేస్తున్నానని పేర్కొన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గం లో అభివృద్ధిలో ఆదర్శంగా నిలుస్తూ సమర్థవంతంగా పనిచేస్తున్నానని, మరింత బలం చేకూరాలంటే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాలను విజయం సాధించేలా కృషి చేయాలని కోరారు.గ్రామ గ్రామాన కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేసేలా గ్రామశాఖ అధ్యక్షులు ఏకగ్రీవంగా ఎన్నుకోవాలని సూచించారు.మండల,గ్రామ,బ్లాక్ అధ్యక్షులకు దరఖాస్తులను కార్యకర్తలు దగ్గర నుండి పీసీసీ పరిశీలకులు రఘునాథ్ రెడ్డి,నమిలా శ్రీనివాస్ లు తీసుకున్నారు.ఈనెల 25వరకు కార్యకర్తల నుండి దరఖాస్తులను స్వీకరిస్తామని ఆసక్తి గల కార్యకర్తలు,నాయకులు 25లోపు తమకు అందజేయాలని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి,మాజీ జెడ్పిటిసి గీకురు రవీందర్,జిల్లా నాయకులు చిట్టుమల్ల రవీందర్,ఐరెడ్డి సత్యనారాయణరెడ్డి,డైరెక్టర్లు కుదుపుద్దిన్, కూతురు రవీందర్ రెడ్డి, భారతి దేవి,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బోయిని వేణుగోపాల్,ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు అందేమేకల పరశురాములు,మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు మహమ్మద్ షాబుద్దీన్,కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు కాంతాల మహిపాల్ రెడ్డి, మహిళ మండల అధ్యక్షురాలు పోలు స్వప్న,నాయకులు దాసరి ప్రవీణ్ కుమార్ నేత,వంగర మల్లేశం,కాటం సంపత్ రెడ్డి, మహమ్మద్ బాబు మియా,అందే సురేష్,జిల్లెల రమేష్,బోయిని నరేష్, పలు గ్రామాల గ్రామశాఖల అధ్యక్షులు,నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## వెల్దుర్తి మండలంలోని కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన తాసిల్దార్ బాల లక్ష్మి



వెల్దుర్తి, ఏప్రిల్ 22, (తెలంగాణ పత్రిక):వెల్దుర్తి మండల పరిధిలోని కుక్కునూరు, జలాల్పూర్, యశ్వంత్ రావు పేట, మంగళపర్తి గ్రామాలలోని ధాన్యం కొనుగోలు కేంద్రాల తహశీల్దార్ బాల లక్ష్మి గురువారం సందర్శించారు. తడిసిన ధాన్యాన్ని పరిశీలించారు ధాన్యం ఆరబెట్టి తిరిగి బస్తాలలో నింపాలని రైతులకు సూచించారు. లారీల ద్వారా రైస్ మిల్లులకు తరలిస్తామని రైతులు ఆందోళన చెందవద్దని సూచించారు. రైతులు పండించిన దాన్యం పూర్తిస్థాయిలో కొనుగోలు చేస్తామని తెలిపారు. అనంతరం పలు రైస్ మిల్లులను పరిశీలించి ధాన్యం విను వెంటనే ఖాళీ చేసి తిరిగి లారీలను పంపించాలని సూచించారుఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ రాజేశ్వరి ఆర్ ఐ నర్సింగ్ యాదవ్ మరియు రైతులు పాల్గొన్నారు

## వైభవంగా సువర్చల సహిత ఆంజనేయస్వామి కళ్యాణం



చిగురుమామిడి,మే22 (తెలంగాణ ప్రత్యేక):లోక కళ్యాణం కొరకు హనుమంతుడి అనుగ్రహం రాష్ట్ర ప్రజలపై ఎప్పటికీ ఉంటుందని రాష్ట్ర రవాణా,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ పేర్కొన్నారు. గురువారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి గ్రామ శివారులోని శ్రీ స్వయంభు పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయంలో హనుమాన్ జయంతి సందర్భంగా సువర్చుల సహిత ఆంజనేయ స్వామి వారి కల్యాణాన్ని ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయానికి వచ్చిన మంత్రికి ఆలయ అర్చకులు శ్రీశ్రీ గురూజీ ఉమేష్ స్వామి ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ఆంజనేయస్వామి



ఆలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. సందర్భంగా మంత్రి మాట్లాడుతూ హనుమాన్ జయంతి సందర్భంగా స్వామివారి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని కోరుకుంటున్నాని,తెలంగాణ ప్రజాపాలన ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలకు ఎలాంటి ఆటంకం లేకుండా ఆశీర్వచనం ఇవ్వాలని స్వామివారిని కోరినట్లు చెప్పారు. రాష్ట్రమంతా మంచి వర్షాలతో పాడిపంటలతో సుఖ సంతోషాలతో రాష్ట్ర ప్రజలు ఉండాలని స్వామివారిని వేడుకున్నట్లు చెప్పారు. స్వామివారి కల్యాణాన్ని తిలకించేందుకు రాష్ట్ర నలుమూలల నుండి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు.ఈనెల 23న నూతనంగా నిర్మించిన ఆలయంలో స్వామివారి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం ఉంటుందని భక్తులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని వారు కోరారు.ఆలయానికి వచ్చిన భక్తులకు పెద్ద ఎత్తున మహా అన్నప్రసాద కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఆలయం వద్ద శ్రీరామోజు రాజకుమార్ భజన బృందం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున భక్తి పాటలు ఆలపించారు.ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి,అర్చకులు ఆకవరం శివప్రసాద్,మోహన్ రెడ్డి,మాజీ సింగిల్ విండో చైర్మన్ చిట్టమల్లశ్రీనివాస్,తేరాల సత్యనారాయణ,ముక్కెర సదానందం,తేరాల అమర్,తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలు అర్హులైన లబ్ధిదారులకు అందేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులకు ఆదేశాలు

నిర్మల్ జిల్లా: ప్రతినిధిమే 22 తెలంగాణ పత్రిక ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలు అర్హులైన లబ్ధిదారులకు అందేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. గురువారం ఖానాపూర్ ఎంపీడీవో కార్యాలయంలో ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుపై స్థానిక ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ తో కలిసి సంబంధిత శాఖల అధికారులతో ఆమే సమావేశం నిర్వహించారు. మండలాల వారీగా పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల నిర్వహణ, అమలు పురోగతిపై అధికారులతో చర్చించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలు అర్హులైన లబ్ధిదారులకు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని, బేస్ మెంట్, స్లాబ్ తదితర పనుల పురోగతిపై నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. రానున్న వర్షాకాలంలో రైతులకు ఎరువులు, విత్తనాలు సమయానికి అందించేందుకు ఏర్పాట్లు చేయాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. ఉపాధి హామీ పనులు నిబంధనల మేరకు పూర్తయ్యేలా చూడాలని, జాబ్ కార్డు ఉన్న ప్రతి కూలికి పనిదినాలు కల్పించాలని సూచించారు. సకాలంలో వేతనాలు చెల్లించాలని అన్నారు. మారుమూల అటవీ, గిరిజన ప్రాంతాల ప్రజలకు రవాణా సౌకర్యం, త్రాగునీరు, విద్యుత్ తదితర అభివృద్ధి పనులకు అటవీ శాఖ అనుమతులు వెంటనే మంజూరుచేయాలని సూచించారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో పారిశుధ్య పనులను నిరంతరం కొనసాగించాలని, రోడ్ల మరమ్మత్తులు వర్షాకాలానికి ముందే పూర్తి చేయాలని ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్ అధికారులను ఆదేశించారు. కడెం ప్రాజెక్టు నిర్వహణ, భారీ వర్షాలు, వరదల వలన లోతట్టు ప్రాంతాల ప్రజలను ముందస్తుగా అప్రమత్తం చేయాలనీ సూచించారు. వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో వారి ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలనీ, రైతులు నష్టపోకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. శాసన సభ్యులు మాట్లాడుతూ, అధికారులు సమన్వయంతో పనిచేసి అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తిచేయాలని సూచించారు. ప్రభుత్వం చేపట్టిన పథకాల అమలులో నిర్లక్ష్యం తగదన్నారు. ప్రజల అభ్యున్నతే లక్ష్యంగా ప్రతి శాఖ వ్యవహరించాలని, బాధ్యతతో పనిచేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, జిల్లా అటవీశాఖ అధికారి నాగిని భాను, ఆర్డిఓ రత్న కళ్యాణి, సిపిఓ జీవరత్నం, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అంజి ప్రసాద్, ఆర్ అండ్





బి, పంచాయతీరాజ్, నీటిపారుదల శాఖల ఇంజనీర్లు అశోక్ కుమార్, శంకరయ్య, విట్టల్, మున్సిపల్ కమిషనర్ జాదవ్ కృష్ణ, తాహసిల్దార్లు, ఎంపీడీవోలు, పంచాయతీ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ హనుమాన్ జయంతోత్సవం...



శేర్లింగంపల్లి నియోజకవర్గం తెలంగాణ పత్రిక మే 22, హనుమంతుని జీవితం గురించి వివిధ గాథలు ప్రచారంలో ఉన్నాయి. ప్రధానంగా రామాయణంలో హనుమంతుడు శ్రీరాముని బంటుగానే ప్రస్తావింపబడింది. కొన్ని పురాణాలు , ఉపనిషత్తులు , సంప్రదాయ గాథలలో మరికొన్ని విషయాలు , కథలు ఉన్నాయి. ఇక జానపద సాహిత్యంలోనూ , వివిధ స్థలపురాణాలలోనూ కొల్లలుగా గాథలున్నాయి. ఈ వ్యాసంలో ప్రధానంగా వాల్మీకి రామాయణ ఇతివృత్తమైన గాథ క్లుప్తంగా ఇవ్వబడింది.

## ఆంజనేయ స్వామి జననం....

పుంజికస్థల అనే అప్సరస అంజన అనే వానర కాంతగా జన్మించెను. అతని తల్లి అంజన కథతో సంబంధం కలిగి ఉన్నది. అంజన అనే ఆడ వానరం మరియు కేసరి అనే పురుష వానరం యొక్క కుమారునిగా జన్మించాడు. గతంలో అంజన బ్రహ్మ న్యాయస్థానంలో ఒక అప్సరసలా ఉండేది. ఆమె బాల్యంలో ఒక ముని తపోభంగం కలిగించినందుకు శపించబడింది. ఆమె బాల్యంలో , కాళ్ళు ముడుచుకుని ధ్యానంచేసుకుంటున్న వానరాన్నిని చూసి , ఆశ్చర్యంతో ఉత్సాహభరితంగా , చిన్నపిల్ల అయిన అంజన వానరం పైన పండ్లు విసిరింది. హఠాత్తుగా ధ్యానానికి భంగం కలిగిన వానరం రూపంలో ఉన్న ముని నిజరూపం పొంది , కోపంతో అంజనను , ఆమె ఎవరితోనైన ప్రేమలో పడిన్నప్పుడు వానరంగా మారమని శాపం ఇచ్చాడు. అంజన చేసిన తప్పు తెలుసుకుని ఆ మునిని క్షమాభిక్ష పెట్టమని యాచించింది మరియు ఆ ముని శాంతపడి ఆమె వానర రూపంలో ఉన్నా , ఆమెను ఎవరైతే ఇష్టపడతారో మరియు శివుని అవతారమైన శిశువుకు ఆమె జన్మ ఇచ్చినప్పుడు ఆమె శాపం నుండి విడుదల అవుతుందని వరమిచ్చాడు. అందువలన శాపవిమోచనానికి అంజన భూమిపైన జన్మించింది. అడవిలో నివాసం ఏర్పరచుకున్న అంజన ఒక రోజు ఒక పురుషుడిని చూసింది మరియు ఆమె అతనితో ప్రేమలో పడింది. ఆమె ప్రేమలో పడిన క్షణం నుండి , వెంటనే ఆమె వానర రూపంలోకి మారింది. ఆ మనిషి అంజన వద్దకు వచ్చి తన నామధేయం, కేసరి , అని వానారములకు రాజును అని తనను తాను పరిచయం చేసుకున్నాడు. అంజన వానర ముఖం కలిగి ఉన్నా అతనిని చూసి ఆశ్చర్యపోయింది మరియు ఇచ్ఛానుసారం వానరం మరియు మానవరూపాలను మార్చుకోగలిగిన శక్తి గల అతనిని చూసి అబ్బురపడింది. అతను తనను వివాహమాడమని అంజనను కోరాడు. అంజన మరియు కేసరి ఆ అడవిలోనే వివాహం చేసుకున్నారు. అంజన శివుడికి పూజలు జరిపి తపస్సు చేసింది. సంతోషించిన శివుడు ఆమెను కోరిక కోరుకోమన్నాడు. అంజన , ముని శాపవిమోచనం కోసం శివుడిని తన కుమారుడిగా జన్మించమని కోరుకున్నది. శివుడు ఆమె అభ్యర్థనను ఆమోదించాడు.ఇంకో వైపు దశరథుడు , అయోధ్య రాజు సంతానం కోసం పుత్రకామేష్టి యజ్ఞం నిర్వర్తిస్తున్నాడు. తృప్తిచెందిన అగ్నిదేవుడు రాజుకు పవిత్రమైన పాయసం ఇచ్చాడు మరియు ద్వైవాంశసంభూతులైన సంతానం కోసం ఆ పాయసాన్ని అతని భార్యలకు పంచిపెట్టమని చెప్పాడు. రాజు , అతని పెద్ద భార్య అయిన కౌసల్యకు ఒక భాగం ఇచ్చాడు. ఆ పవిత్ర పాయస భాగాన్ని ఒక గాలిపటం దూరంగా తీసుకెళ్ళింది. ఆ గాలిపటం ఆ పాయసభాగాన్ని(తీపి ఆహారము) అంజన తపస్య స్థలంలో పడవేసింది. మహాదేవుడు , అంజనా చేతుల్లో ఆ పాయసాన్ని ఉంచమని వాయు , గాలి దేవుడిని ఆజ్ఞాపించాడు. పాయసాన్ని చూసిన అంజన అది శివుని దీవేనలుగా భావించి సంతోషంగా ఆమె దానిని త్రాగింది.ఆమె వానర ముఖంగల శివుని అవతారమైన శిశువుకి జన్మ ఇచ్చింది మరియు ఈ బాలుడు అంజనాదేవికి జన్మించటం వలన ఆంజనేయుడని , కేసరినందనుడని , వాయుపుత్ర లేదా పవనపుత్ర అంటే వాయువు యొక్క కుమారుడని వివిధ పేర్లతో ప్రసిద్ధి చెందాడు. తన బాల్యదశలో కూడా హనుమాన్ చాలా శక్తివంతమ్మైనవాడు. అతను , తన తండ్రిఅయిన కేసరి , తల్లి , అప్సర అంజన యొక్క శక్తి , వాయువేగం గలవాడు. హనుమాన్ జననం వలన అంజన శాపవిమోచనం పొందింది మరియు స్వర్గం తిరిగివెళ్ళింది.భక్తులెందరో హనుమంతుణ్ణి ఆదర్శనీయ దైవంగా ఆరాధిస్తారు. అతణ్ణి మహాహలుడు , బుద్ధిశాలి , కపిశ్రేష్టుడు , సర్వశాస్త్ర పారంగతుడు , స్వామిభక్తి పరాయణుడు , రామదూత అంటూ ఎన్నోవిధాలుగా ప్రస్తుతిస్తారు. తల్లి అంజనాదేవి కనుక అతణ్ని ఆంజనేయుడంటారు. అతని తండ్రి ఎవరనే విషయంలో శివమహాపురాణం , రామాయణం , పరాశరసంహిత మొదలైన గ్రంథాల్లోని వైవిధ్యగాథలతో అతడి దివ్యజననం ముడిపడి ఉంది. హనుమాన్ , ఏడుగురు చిరంజీవులలో ఒకడు మరియు శ్రీరాముడికి ప్రియమైన భక్తుడు. అతను లంక రాజు , రావణుడి బారి నుండి సీతను కాపాడి తిరిగి శ్రీ రాముడికి అప్పగించాడు. హనుమాన్ కథ , మన జన్మ యొక్క రహస్యం , శక్తి గురించి తెలుసుకోవటంలో మనకు సహాయపడుతుంది.జన్మతః బలసంపన్నుడు అయిన ఆంజనేయుడు ఒకమారు ఉదయించుచున్న సూర్యబింబమును చూచి పండు అనుకొని తినుటకు ఆకాశమునకెగిరెను. అప్పుడు జరిగిన ఘటనలలో ఇంద్రుడు తన వజ్రాయుధంతో ఆ బాలుని దవడ 'హనుమ' పై కొట్టెను. అలా కొట్టడం వల్ల ఆ బాలుని దవడకు చొట్ట పడినది. చొట్ట పడిన దవడ కలిగిన వాడవడం చేత హనుమంతుడనే పేరు వచ్చింది. తన కొడుకు దెబ్బ తిన్నందుకు ఆగ్రహించి , వాయుదేవుడు వీచటం మానివేశాడు. అపుడు బ్రహ్మాది దేవతలు హనుమంతున కనేక వరాలిచ్చి వాయుదేవుని శాంతింప జేశారు. ఆంజనేయస్వామి అవతారాలు తొమ్మిది,హనుమంతుడు కూడా దుష్టశిక్షణ , శిష్టరక్షణ కోసం అవతారాలు ఎత్తాడు. అవి తొమ్మిది. హనుమన్నవావతారాలంటారు. పరాశర సంహితలో పరాశర మహర్షి వాటిని వివరించడం జరిగింది.

1. ప్రసన్నాంజనేయస్వామి.
2. వీరాంజనేయస్వామి.
3. వింశతిభుజాంజనేయ స్వామి.
4. పంచముఖాంజనేయ స్వామి.
5. అష్టాదశ భుజాంజనేయస్వామి.
6. సువర్చలాంజనేయ స్వామి.
7. చతుర్భుజాంజనేయ స్వామి.
8. ద్వాత్రింశాద్భుజాంజనేయస్వామి.
9. వానరాకార ఆంజనేయస్వామి

తంత్రశాస్త్రంలో హనుమంతుణ్ణి ఆరాధిస్తే సమస్త క్షుద్రపీడలు పటాపంచలై పోతాయి.దశమహావిద్యలతో సమానమైన శక్తి కలవాడు ఆంజనేయుడు. హనుమంతుడు తంత్రదేవతలందరిలోకి అధికుడు. ఆంజనేయునికి అష్టసిద్ధులు ఉన్న కారణంగా ఆయనను ఉపాసించిన వారికి మానవాతీత శక్తులు లభిస్తాయి.

## ఆయన అష్టసిద్ధులు...

1. అణిమాసిద్ధి : శరీర పరిమాణం ఆవగింజంత చిన్నదిగా చేసుకోగల శక్తి.
2. మహిమాసిద్ధి : శరీర పరిమాణం పర్వతమంత పెంచుకోగల శక్తి.
3. లఘిమాసిద్ధి : శరీరం బరువును నువ్వుగింజ కన్నా తక్కువ బరువుగా చేసే శక్తి.
4. గరిమ : శరీరం బరువును పర్వతమంత బరువు పెరిగేలా చేసే శక్తి.
5. ప్రాప్తిసిద్ధి : ఎక్కడికైనా ప్రయాణించగల శక్తి. దేనినైనా పొందగలిగే శక్తి.
6. పరకామ్యసిద్ధి : ఎవరూ తగ్గించలేని ఆత్మబలాన్ని కలిగిఉండే శక్తి.
7. వశిత్వసిద్ధి : అన్ని జీవులపైనా ఆధిపత్యాన్ని కలిగిఉండే శక్తి.
8. ఈశిత్వసిద్ధి : దేనినైనా సృష్టించగల మరియు దేనినైనా నాశనం చేయగల శక్తి.

శ్రీ హనుమంతుని ప్రదక్షిణాలు ఎలా చేయాలి...

హనుమంతునకు ప్రదక్షిణములు ఇష్టం. ఏ దేవాలయానికి వెళ్ళినా మూడు ప్రదక్షిణాలు చెస్తాం. కాని హనుమంతుని ఆలయానికి వెళ్లినప్పుడు ఐదు ప్రదక్షిణాలు చేయాలి. ప్రదక్షిణన మస్కారాన్ సాష్టాంగాన్ పంచ సంఖ్యాయా, అని ఆర్ష వాక్యం. మామూలుగా ప్రదక్షిణాలు చేసేటప్పుడు కూడా ప్రదక్షిణ శ్లోకాలు చదువు కోవాలి. సకల రోగ , భూతప్రేత పిశాచాది భాధలు తొలగుటకు , అభీష్టకి ప్రదక్షిణాలు సుప్రసిద్దాలు. ప్రదక్షిణాలు చేసి సంతానం పొందిన వారెందరో ఉన్నారు. కాబట్టి భక్తులను ఏ బాధలో ఉన్నా ప్రదక్షిణాలకు ప్రోత్సహించండి. నియమాలు పాటించటం ముఖ్యం. రోజు ఒకే మారు 108 లేదా 54 అదీ చేయలేనివారు 27 పర్యాయాలు చేయాలి. పుష్పములు. వక్కలు , పసుపుకొమ్మలు వంటి వాటిని లెక్కించడానికి వాడటం మంచిది. ప్రదక్షిణాలు చేస్తూ

### చదవాల్సిన ధ్యానం.

శ్రీ హనుమన్ జయ హనుమాన్ జయ జయ హనుమాన్,
శ్లో॥ ఆంజనేయం మహావీరం – బ్రహ్మవిష్ణు శివాత్మకం
తరుణార్క ప్రభంశాంతం – రామదూతం నమామ్యహం
శ్లో॥ మర్కటే శ మహొ త్సాహ – సర్వశోక వినాశన
శత్రూన్సంహర మాం రక్ష – శ్రియం దాపయ మే ప్రభో॥

అని చదువు కొంటూ ప్రదక్షిణాలు చేయాలి. కోరిక మేరకు మండలం , అర్ధ మండలం కాని ప్రదక్షిణాలు చేసి చివరిలో స్వామికి విశేషార్చన జరిపించియాకృత్తె రేభి: ప్రదక్షిణ ౹ఐ౹ శ్రీ సువర్చలా సమేత హనుమాన్ సుప్రిత స్సుప్రసంనో వరదో భూత్వా మామాభిష్ట సిద్ధం దదాతు,అని జలాన్ని అక్షతలతో వదలిపెట్టాలి. ప్రదక్షిణ కాలంలో బ్రహ్మచర్యం , శిర స్నానం , నేలపడక , సత్వికాహారం వంటి నియమాలు పాటించాలి.

### ఆచరణ..

భక్తులకు ఏ బాధలు కలిగినా నియమాలు చెప్పివారు ప్రదక్షిణాలు చేయునట్లు ప్రోత్సహించి వారి బాధలు స్వామిద్వారా తోలగునట్లు చేయాలి. హనుమత్ప్ర దక్షిణ ధ్యానం శిలాఫలకంపై చెక్కించి ఆలయాన అతికించాలి. మామూలుగా ఐదు ప్రదక్షిణాలు చేయమని భక్తులకు తెలపాలి.

### అభిషేకం...

పరమ వైష్ణవ శిఖామణి అయిన హనుమంతుడు రుద్రాంశ సంభూతుడు కాబట్టి ఆయనకు అభిషేకం ఇష్టం. అందులోనూ మన్యు సూక్త అభిషేకిస్తే పరమానంద భరితుడు అవుతాడు , కోరికల్ని తీరుస్తాడు. స్వామి పుట్టిన నక్షత్రం పూర్వభాద్ర రోజు తప్పకుండా చేయాలి. వారం వారం , నిత్యమూ చేయగలగటం మరీ మంచిది.ఆచరణ,మన్యుసూక్తం నేర్చుకొని భక్తులకు దాని విలువ తెలిపి ప్రతి పర్వదినానా దాతల ద్వారా అభిషేకం జరిపింపజేయాలి,

### మంగళ వార సేవ....

మంగళవారంనాడు హనుమంతునకు శరీరంపై సింధూరం పూయటం చాల ఇష్టం. అంతా కుదురనివారు మూతికయినా తప్పక పూయాలి. సింధూరార్చన చేయటం , అరటి పండ్లు నివెదించటం చేయాలి. అందుకు కారణమైన విశేషగాథ ఉంది.

### శనివార సేవ...

హనుమంతుడు శనివారం జన్మించాడు. కాబట్టి ఆయనకు శనివారం ఇష్టమైనది. నాడు యథాశక్తి విశేషార్చన , సహస్రనామాదికం చేయాలి. భక్తులచే అప్పాలు , వడ మాల వంటి విప్రోత్సహించి చే యించి స్వామికి సంతృప్తి కలిగించాలి.

### పంచ సంఖ్య...

హనుమంతుడు పంచ (ఐదు) సంఖ్య ఇష్టం కాబట్టి చెసే ప్రదక్షిణాలు , నమస్కారాలు ఐదు చేయాలి. అరటి పండ్లు వంటి ఏవయినా ఐదు సంఖ్యలలో సమర్పించుట స్వామికి ప్రీతికరం.

### హనుమజ్జయంతి...

హనుమంతుడు వైశాఖ మాసంలో , కృష్ణ పక్షంలో , దశమితిథి పూర్వభాద్రా నక్షత్రం , శనివారం , కర్కాటక లగ్నంలో , వైధృతి యోగంలో జన్మిచాడు. ఇవి ఖగోళాది సకల ప్రమాణాలతో ఏ , కల్పంతర గాథలను బట్టి ఎవరో చేప్పారని భిన్న భిన్న తిథులలో హనుమజ్జయంతి కొందరు జరుపుతున్నారు. సాధారణంగా మే నెలలో వచ్చే వైశాఖ బహుళ దశమినాడు తప్పక జయంతి జరపాలి. వీటిని పంచాహ్నికంగా ఐదు రోజులు ఇలా శక్తి కొలది జరుపవచ్చు.విశేషార్చనలు సామూహిక కార్యక్రమాలు నిర్వహించాలి.ఆచరణ,సంవత్సరంలో ఈ ఒక్క జయంతినాడయినా భక్తులు మారేడుదళం , సింధూరం మల్లెపూలు లేదా తములపాకులు , తులసిదళం , ప్రోత్సహించి లక్షార్చన వంటి వాటితో జరిపించాలి.

# గురుకుల కళాశాలలు ఎత్తివేస్తే ఆందోళన చేస్తాం



సంగారెడ్డి మే 22(తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి.. సంగారెడ్డి జిల్లాలోని రైకోడ్ లోని సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలను ఎత్తివేస్తే ఉద్యమిస్తామని కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మాణిక్యం అన్నారు. గురువారం సంగారెడ్డిలో ఆయన మాట్లాడుతూ సంక్షేమ రంగాన్ని నిర్వీర్యం చేసేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తుందని ఆరోపించారు.విద్యార్థులు లేరన్న సాకుతో కళాశాలలను ఎత్తివేసేందుకు తెలంగాణ ప్రభుత్వం ప్రయత్నిస్తుందని విమర్శించారు కొన్ని కళాశాలలో ముఖ్యమైన గ్రూపులను కూడా తీసివేసేందుకు ప్రయత్నిస్తున్నారని తెలిపారు. జిల్లాలో గురుకుల ఇంటర్ కళాశాలలో ఎత్తివేస్తే కఠిన చర్యలు ఉంటాయని ఆయన తెలిపారు బెస్ట్ అంబులెన్స్ అవైలబుల్ ఫీజుల బకాయిలు వెంటనే విడుదల చేయాలని కోరారు. ఈ యొక్క ప్రభుత్వం చదువుకునే విద్యార్థులను పాడు చేసే విధంగా ఉందని ఆయన డిమాండ్ చేశారు. ఇలాంటప్పుడు ఉన్నటువంటి గురుకుల కళాశాలలను ఎందుకు ఎత్తివేస్తున్నారని ఆయన ప్రశ్నించారు. పైసలు లేని ప్రభుత్వం అని చెప్పుకుంటూ హెలికాప్టర్లలో తిరుగుతూ మంత్రులందరూ ఏం చేస్తున్నారని ఆయన విమర్శించారు. ఏ ఒక్క గురుకుల కళాశాలలో ఎత్తివేసిన జిల్లావ్యాప్తంగా ఆందోళనలు చేస్తామని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి అశోక్ ఇతర నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ అభయాంజనేయస్వామి జయంతి ఉత్సవాలు



కోదాడ : మే 22 (తెలంగాణ పత్రిక )కోదాడ పట్టణ పరిధిలోని శ్రీరంగాపురం అభయాంజనేయస్వామి జయంతి ఉత్సవాల సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించి అనంతరం స్వర్ణ భారతి ట్రస్టు కోదాడ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినటువంటి అన్నదాన కార్యక్రమాన్ని ఆలయ గౌరవ అధ్యక్షులు మాజీ సర్పంచ్ ఎర్నేని వెంకటరత్నం బాబు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కుర్రి గోపయ్య, వైస్ చైర్మన్ శిరం శెట్టి వెంకటేశ్వర్లు, కోశాధికారి వంగవీటి శ్రీనివాస్ రావు, ఆలయ సిబ్బంది. మరియు కాంగ్రెస్ నాయకులు మల్లు వెంకట్ రెడ్డి (జెసిబి), బొల్లి శెట్టి రాము, మల్లు నాగిరెడ్డి, మల్లు గోవింద్ రెడ్డి, అవిరే వెంకటేశ్వర్లు, మరియు స్వర్ణ భారతి ట్రస్టు సభ్యులు తదితరులు భక్తులు పాల్గొన్నారు.

# జనభేరి బహిరంగ సభను విజయవంతం చేయండి



**- బిసి పొలిటికల్ జేఏసీ వనపర్తి జిల్లా అధ్యక్షులు వనం తిరుపతయ్య యాదవ్**

వనపర్తి జిల్లా మే 22 తెలంగాణ పత్రిక: వనపర్తి జిల్లాలో ఎన్నో ఏళు ్లగా పెండింగ్లో ఉన్న సమస్యల పరిష్కారం. హక్కుల సాధనకై బీసీ పొలిటికల్ జెఏసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ ఆధ్వర్యంలో ఈనెల 28న వనపర్తి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో నిర్వహించనున్న జనభేరి బహిరంగ సభను విజయవంతం చేయాలని బీసీ పొలిటికల్ జెఏసి జిల్లా అధ్యక్షుడు వనం తిరుపతయ్య యాదవ్ విజ్ఞప్తి చేశారు. గురువారం పెబ్బేర్ మార్కెట్ లో జనభేరి బహిరంగ సభ గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీ పొలిటికల్ జెఏసి ఆధ్వర్యంలో నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తున్నామని, జిల్లాలోని అన్ని సమస్యలపై పోరాటం చేస్తున్న ఏకైక నాయకుడు రాచాల యుగంధర్ గౌడ్, అని ఇటీవల వనపర్తి జిల్లాలో చేపట్టిన మార్నింగ్ వాక్ కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుందన్నారు. వనపర్తి జిల్లాలోని అన్ని మండలాల్లో నెలకొన్న ప్రధాన సమస్యలు జనభేరి సభలో ప్రస్తావిస్తామన్నారు. అదేవిధంగా సమగ్ర కుల గణన చేపట్టి బీసీ రిజర్వేషన్లు పెంచుతూ అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం. చేసి కేంద్రానికి పంపిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి జనభేరి సభలో కృతజ్ఞతలు తెలుపుతామన్నారు. జనభేరి సభలో ప్రముఖ జానపద కళాకారులు జంగిరెడ్డి, మరియు జానులిరి, ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కావున పార్టీలు, మతాలు, కులాలకతీతంగా ప్రతీ ఒక్కరూ తప్పనిసరిగా హాజరై బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి, వివి గౌడ్, ఆర్.టి.ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు, రాఘవేంద్ర గౌడ్, వనపర్తి టౌన్ అధ్యక్షులు దేవర శివ, ముదిరాజు ఎల్లయ్య, రాజు సాగర్, కృష్ణ, చెలిమిళ్ళ రామన్ గౌడ్, కృష్ణయ్య, మధు గౌడ్, సత్యన, తదితరులు పాల్గొన్నారు.

# అరుగాలం కష్టించి పండించిన పంట అమ్ముకోవడానికి రైతన్నలు నాన్న ఇబ్బందులు పడుతున్నారు

**- కొనుగోలు కేంద్రాల వద్ద పడికాపులు కాస్తున్నామని రైతులు ఆవేదన**

**- కొనుగోలు కేంద్రాల వద్ద అవస్థలు పడుతున్న అధికారులు పట్టించుకోవడం లేదని రైతుల ఆగ్రహం**



వెల్దుర్తి, మే 22, (తెలంగాణ పత్రిక):అరుగాలం కష్టించి పండించిన పంట అమ్ముకోవడానికి రైతన్నలు నాన్న ఇబ్బందులు పడుతున్నారు. నెల రోజులుగా ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద అవస్థలు పడుతున్న అధికారులు పట్టించుకోవడం లేదు. మెదక్ జిల్లా వెల్దుర్తి మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దాన్యం కొనుగోలు కేంద్రం వద్ద గత రాత్రి కురిసిన భారీ వర్షానికి ధాన్యం తడిసిపోయి రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గత నెల రోజులుగా కొనుగోలు కేంద్రాల వద్ద పడికాపులు కాస్తున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే మూడుసార్లు వర్షానికి తడిసిపోయి తాము ఆరబెట్టలేక ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి తడిసిన ధాన్యం కొనుగోలు చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు

## హుజురాబాద్ ఏసిపి గా బాధ్యతలు చేపట్టిన వ్యాసం మాధవి.



**- ఏసీపి ని ఘనంగా సన్మానించిన కాంగ్రెస్ నాయకులు.**

హుజురాబాద్ మే 22 (తెలంగాణ పత్రిక)హుజురాబాద్ ఏసిపి గా బాధ్యత స్వీకరించిన ఏసీపి మాధవి నీ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ స్వప్న కోటి, మాజీ కౌన్సిలర్లు బొంగోని వీరన్న,మారపల్లి బిక్షపతి,మేడిపల్లి రవీందర్, పొన్నగంటి సారంగం,దేశిని రాధా సదానందం పాల్గొన్నారు.

## మన్నె వారి జలాల్పూర్ మూలమలుపు వద్ద అదుపుతప్పిధాన్యం లోడు లారీ బోల్తా



వెల్దుర్తి, మే 22, (తెలంగాణ పత్రిక): మెదక్ జిల్లా వెల్దుర్తి మండలం మన్నె వారి జలాల్పూర్ వద్ద రోడ్డు ప్రమాదం జరిగింది. మంగళపర్తి ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రం నుండి 600 బస్తాల లోడుతో వెల్దుర్తి వెళ్తున్న లారీ మన్నె వారి జలాల్పూర్ మూలమలుపు వద్ద అదుపుతప్పి రోడ్డు కింద వెళ్లి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో లారీ డ్రైవర్ కు స్వల్ప గాయాలు కాగా, ధాన్యం బస్తాలు రోడ్డు కింది పడిపోయాయి వెంటనే స్పందించిన అధికారులు ఘటన స్థలానికి చేరుకొని వేరే లారీలో ధాన్యం బస్తాలను తరలిస్తున్నారు

## ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు



ఇల్లంతకుంట మే 22 తెలంగాణ పత్రిక హనుమాన్ జయంతి సందర్భంగా మండలంలో హనుమాన్ దేవాలయాల్లో ఉదయాన్నే భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇల్లంతకుంట గ్రామంలోని పాటి మీది అంజన్న స్వామికి మకర తోరణాన్ని సొంత ఖర్చులతో ఎర్రోజు వెంకటేశ్వర్లు ఉమా రాణి దంపతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో అంజన్న స్వామి భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు

## ఆంజనేయుస్వామి కి ఆకుపూజ



మఠంపల్లి, మే 22(తెలంగాణ పత్రిక) సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం రఘునాథపాలెం శ్రీ కోదండరామ స్వామి దేవాలయం లో దాస్ ఆంజనేయ స్వామి హనుమాన్ జయంతి సందర్భంగా గురువారం ఆకు పూజ హెూమము విశేషముగాజరిగింది. పూజా కార్యక్రమంలో స్థానిక పూజారి నరగిరినాదిని సత్యనారాయణ చార్యులు, సాయి కృష్ణ , రమా కార్తికే పాల్గొన్నారు. కోదండ రామస్వామి భజన బృందం, భక్తులు హుజూర్ నగర్ వాసవి క్లబ్ అధ్యక్షుడు కరాలపాటి పాపారావు,పందిరి పుల్లారెడ్డి,గుండా కోటేశ్వరావు,కరాలపాటి నరేష్,పెద్దిబోయిన కొండలు, బోనాల నారపరెడ్డి, శ్రీనివాస్, రెడ్డి చర్ల శేషం రాజు, కోట సత్యనారాయణ, బోనాల నారపరెడ్డి, స్వాతి, కరాలపాటి పుల్లమ్మ, ముత్తారెడ్డి, బుంగ సీతయ్య పందిరి రామ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# లేఖలు రాసి దులుపుకోవడం కాదు..

**- బుల్లెట్ దిగిందా? లేదా? చూడండి**
**- జమ్మికుంట-రైల్వే స్టేషన్ ను "అమృత్ భారత్"లో చేరుస్తాం**
**- కరీంనగర్-హసన్ పర్తి నూతన రైల్వే లేన్ నిర్మాణంపై త్వరలో నిర్ణయ%శీ**
**- కరీంనగర్ తిరుపతి రైలు వారానికి 4సార్లు నడిచేలా చర్యలు తీసుకుంటా**
**- ప్రధాని మోదీ చేతుల మీదుగా వర్చువల్ గా కరీంనగర్ సహా 103 రైల్వే స్టేషన్ల ప్రారంభం**





కరీంనగర్ తెలంగాణ పత్రిక మే 22:గతంలో బీఆర్ఎస్ సహా కొంతమంది నాయకులు ప్రతిదానికి లేఖలు రాసి చేతులు దులుపుకున్నరు. ఇప్పుడు ఇంత అభివృద్ది జరుగుతుంటే ఇదంతా మావల్లే జరిగిందని వాళ్లు ప్రచారం చేసుకుంటున్నరు. మాటలు కాదు... బుల్లెట్ దిగిందా? లేదా? చూడాలి" అంటూ కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యానించారు. ఎవరి హయాంలో రైల్వే స్టేషన్లు అభివృద్ధి చెందాయో కరీంనగర్ రైల్వే స్టేషన్ ఆధునీకరణే నిదర్శనమన్నారు. అతి త్వరలోనే జమ్మికుంట రైల్వే స్టేషన్ ను సైతం అమ్రుత్ భారత్ పథకంలో చేర్చి ఆధునీకరిస్తామన్నారు. కరీంనగన్ నుండి హసన్ పర్తి వరకు 61 కి.మీల నూతన రైల్వే లేన్ నిర్మాణంపై సర్వే పూర్తి చేసి డిటైల్డ్ ప్రాజెక్టు రిపోర్టు కూడా తయారు చేశామన్నారు. ఈ నూతన లేన్ నిర్మాణానికి రూ.1480 కోట్ల వ్యయం అవుతుందని డీపీఆర్ లో పేర్కొన్నారని, దీనిపై అతి త్వరలోనే కేంద్రం నిర్ణయం తీసుకుంటుందని అన్నారు . కరీంనగర్ నుండి తిరుపతికి ప్రతిరోజు రైలు నడపాలని తనతోపాటు పొన్నం ప్రభాకర్ సైతం లేఖలు రాశారని, అయితే రద్దీ, సాంకేతిక కారణాల రీత్యా అది సాధ్యపడలేదన్నారు. వారానికి రెండుసార్లు నడుస్తున్న ఈ రైలును వారానికి 4సార్లు నడిచేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. దేశవ్యాప్తంగా ఆధునీకరించిన 103 రైల్వే స్టేషన్లను ప్రధానమంత్రి నరేంద్రమోదీ వర్చువల్ గా ప్రారంభించారు. అందులో భాగంగా కరీంనగర్ రైల్వే స్టేషన్ ప్రారంభ కార్యక్రమంలో కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సంజయ్ తోపాటు రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్సీలు మల్క కొమరయ్య, అంజిరెడ్డి, రైల్వే శాఖ ఉన్నతాధికారులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడతూ దేశవ్యాప్తంగా 25 వేల కోట్ల వ్యయంతో 1350 రైల్వే స్టేషన్లను "అమృత్ భారత్" పథకం కింద ఆధునీకరిస్తున్నం... వీటిలో రూ.2 వేల కోట్ల వ్యయంతో ఆధునీకరించిన 103 రైల్వే స్టేషన్లను ఈరోజు ప్రధాని మోదీ చేతుల మీదుగా వర్చువల్ గా ప్రారంభించుకోవడం సంతోషమన్నారు.గతంలో, ఇప్పుడు రైల్వే స్టేషన్ ఎట్లా ఉందో తెలుసు. బీఆర్ఎస్ పాలనలో లేఖలకే పరిమితమయ్యారే తప్ప చేసిందేమీ లేదు. లేఖలు రాసి దులుపుకోవడం కాదు... బుల్లెట్ దిగిందా? లేదా? చూడాలి. ఇయాళ రైల్వే స్టేషన్ లో సదుపాయాలను చూసి సెల్ఫీలు తీసుకునే పరిస్థితి వచ్చింది. ఏ దేశంలోనైనా రైల్వే, రోడ్లు, ఏవియేషన్ వ్యవస్థ బాగుపడితేనే ఆ దేశ ఆర్థిక వ్యవస్థ పరుగులు పెడతుంది. ఈ మూడు రంగాల అభివృద్ధి తరువాతే అమెరికా అగ్రరాజ్యమైంది. ఇది గమనించే రోడ్లు, రైల్వే, ఏవియేషన్ రంగాలపై మోదీ ప్రత్యేక ద్రుష్టి పెట్టారు.మోదీ పట్టుదల, అకుంఠిత దీక్షవల్లే ఇయాళ రైల్వే స్టేషన్ల రూపురేఖలన్నీ మారిపోతున్నయ్.మోదీ పాలనలో తెలంగాణలో రైల్వే ప్రాజెక్టులకు అత్యధిక ప్రాధాన్యతనిచ్చారు. గత 11 ఏళ్లలో తెలంగాణలో 20కి పైగా ప్రాజెక్టులు2,298 కిలోమీటర్ల మేర పనులు చేపట్టినం. ఒక్క తెలంగాణలోనే 42 వేల 119 కోట్ల రూపాయల విలువైన రైల్వే పనులు ప్రస్తుతం వివిధ దశల్లో కొనసాగుతున్నాయి. ఈ ఒక్క ఆర్థిక సంవత్సరంలోనే బడ్జెట్ లో తెలంగాణ రైల్వే ప్రాజెక్లులకు 5 వేల 337 వేల కోట్ల రూపాయలు కేటాయించినం.కరీంనగర్ రైల్వే స్టేషన్ రూ.27 కోట్లకుపై వెచ్చించి ఆధునీకరణ పనులు పూర్తి చేసినంక స్టేషన్ రూపురేఖలే మారిపోయిన్. ఎయిర్ పోర్టును తలపిస్తోంది. లిఫ్టులు, ఎస్కలేటర్లు, ఫుట్ఓవర్ బ్రిడ్జిలు, ఏసీ వెయిటింగ్ హాళ్లు, నాన్ ఏసీ హాల్స్, ఫుడ్ కోర్టులు, రెస్టారెంట్లు, టాయిలెట్లు, రిజర్వేషన్ కౌంటర్లు, టికెట్ కౌంటర్లు, సోలార్ పవర్ ప్లాంట్, రోడ్డు అభివృద్ధి, ప్లాట్‌ఫారం షెల్టర్‌ల రాత్రిపూట ఇంకా అందంగా కన్పిస్తోంది. ప్రజలంతా ఇక్కడికి వచ్చి సెల్ఫీలు దిగుతున్నారంటే అర్థం చేసుకోవచ్చు.వాస్తవానికి కరీంనగర్ తోపాటు జమ్మికుంట రైల్వే స్టేషన్ ను కూడా అమ్రుత్ భారత్ పథకంలో చేర్చాలని గతంలో రైల్వే మంత్రిని కోరాం. తొలుత కరీంనగర్ కు ఒప్పుకున్నారు. వచ్చేసారి జమ్మికుంట రైల్వే స్టేషన్ ను కూడా అమ్రుత్ పథకంలో చేర్చుతామని రైల్వే మంత్రి హామీ ఇచ్చారు. ఆ దిశగా క్రుషి చేస్తా. వచ్చే నెలాఖరులోగా ఉప్పల్ ఆర్వోబీ నిర్మాణంలో ఒక లైన్ ను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తాం. హసన్ పర్తి కరీంనగర్ రైల్వే లేన్ ఏర్పాటుకు సంబంధించి సర్వే నిర్వహించి డిటైల్డ్ ప్రాజెక్టు రిపోర్టు కూడా రూపొందించాం. 61 కి.మీల మేరకు ఈ రైల్వే లేన్ ను నిర్మించడానికి రూ.1480 కోట్లు వ్యయమవుతుందని డీపీఆర్ లో పేర్కొన్నారు. దీనిపై అతి త్వరలోనే కేంద్రం నిర్ణయం తీసుకోబోతోంది. కరీంనగర్ నుండి తిరుపతి రైలు ప్రతిరోజు నడిపేలా చూడాలని గతంలో నేను కేంద్ర రైల్వే మంత్రిని కోరాను. సాంకేతిక సమస్యలవల్ల సాధ్యం కాలేదు. వారానికి రెండుసార్లు ట్రైన్ నడిపేందుకు అంగీకరించి ఆ మేరకు చర్యలు తీసుకున్నారు. సాంకేతిక ఇబ్బందులను అధిగమించి వారానికి నాలుగుసార్లు నడిపేలా క్రుషి చేస్తామన్నారు.

# కాంగ్రెస్ పార్టీది అంత ఒక్కే కుటుంబం...

**- పాత కొత్త భేదం లేదు పార్టీ కోసం పనిచేసిన వారికే పదవులు**



వనపర్తి జిల్లా ప్రతినిధి మే 22 తెలంగాణ పత్రిక: వనపర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశంలో ఎమ్మెల్యే మేఘారెడ్డి 140 సంవత్సరాల చరిత్ర గల కాంగ్రెస్ పార్టీది ఒకే కుటుంబమని వట్ట వృక్షం లాంటి కాంగ్రెస్ పార్టీ నీడన ఉండే ప్రతి కాంగ్రెస్ వాది పార్టీ బలోపేతం కోసం సైనికునిల పనిచేయాలని వనపర్తి శాసనసభ్యులు సభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. బుధవారం వనపర్తి పట్టణంలోని కళ్యాణ సాయిఫంక్షన్ హాల్'లో నిర్వహించిన వనపర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. వనపర్తి నియోజకవర్గంలో కొంతమంది ప్రతిపక్ష నాయకులు శిఖండి రాజకీయాలు చేస్తూ కాంగ్రెస్ పార్టీలో కుటుంబ తగాదాలు ఉన్నాయంటూ నీతిమాలిన రాజకీయాలు చేస్తున్నారని వారందరికీ ఈ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల విస్తృత సమావేశమే చంపపెట్టు కావాలని ఆయన పేర్కొన్నారు. నిరుపేదల అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ ఎంతో చేస్తుందని ఇలాంటి ప్రజా సంక్షేమం కోరే పార్టీలో పార్టీ కోసం పనిచేసే ప్రతి ఒక్కరికి పదవులు దక్కుతాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. టీపీసీసీ ఆదేశాల మేరకు పరిశీలకులు సంజయ్ ముదిరాజ్, గౌరీ సతీష్ సమక్షంలో నిర్వహిస్తున్న ఈ విస్తృతచారి సమావేశం కాంగ్రెస్ పార్టీ ఐక్యతను చాటి చెప్తుందని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ పదవులు ఆశించే ప్రతి ఒక్కరు ఒక్కొక్కరుగా దరఖాస్తు చేసుకుంటే పార్టీకి సులభతరం అవుతుందని గ్రామ అధ్యక్షుడు, మండలాధ్యక్షుడు, జిల్లా అధ్యక్షులకు సంబంధించి పదవుల ఆశించే వారందరూ గ్రామస్థాయిలోనే పూర్తిస్థాయి సమన్వయంతో పేర్లను ఎంపిక చేయాలని ఎమ్మెల్యే సూచించారు. నేడు కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ప్రభుత్వ పథకాలు నిరుపేదలకు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని. ఆర్టిసి బస్సులో మహిళల ఉచిత ప్రయాణం, ఉచిత విద్యుత్తు, 500 కే వంట గ్యాస్ సిలిండర్ల పంపిణీ, రేషన్ కార్డుల పంపిణీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ద్వారా భూమిలేని నిరుపేదలకు 12 వేల రూపాయల పంపిణీ పథకం, రైతు భరోసా, రాష్ట్రానికే తలమానికంగా చెప్పుకునే సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం, మహిళా సంఘాల భాగస్వామ్యంతో ఏర్పాటుచేసే సోలార్ ప్లాంట్లు, మహిళా సంఘాల బలోపేతం కోసం చేసే ఆర్టీసీ బస్సులో కొనుగోలు, ఈ విధంగా మహిళా అభ్యున్నతి కోసం 10 లక్షల కోట్ల రూపాయలను ప్రభుత్వం ఖర్చు చేస్తుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాల పనితీరును ప్రజల్లోకి తీసుకెళ్ళేందుకు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు సోషల్ మీడియా ప్రతినిధులు వెనుకబడి పోతున్నారని ప్రతి ఒక్కరు పార్టీ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఎమ్మెల్యే సూచించారు. గత పదేళ్ల కాలంలో బిఆర్ఎస్ పార్టీ చేసిందేమీ లేదని, ప్యాకేజీ నెంబర్ 27, బీమా ఫేస్ 1 ఫేస్ 2, గుడిపల్లి రిజర్వాయర్, కల్వకుర్తి ఎత్తిపోతల లాంటి అనేక ప్రాజెక్టుల నిర్మాణంలో డాక్టర్ చిన్నారెడ్డి పాత్ర ఉందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ హయాంలో చేపట్టిన సాగునీటి ప్రాజెక్టులకు అక్కడక్కడ చిన్నచిన్న బొక్కలు పెట్టి తామే వనపర్తి నియోజకవర్గాని సాగునీ రందించామని గొప్పలు చెప్పడం హాస్యాస్పదమన్నారు. మార్చ్ 2 వ తేదీన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి వనపర్తికి వచ్చిన సందర్భంలో 1000 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశామని 500 పడకల ఆసుపత్రి, ఇంటిగ్రేటెడ్ ఎడ్యుకేషనల్ హబ్, 100 కోట్లతో రోడ్ల నిర్మాణం 50 కోట్లతో గ్రామీణ రోడ్ల నిర్మాణం, వసతి గృహాల నిర్మాణం లాంటి మరెన్నో పథకాలకు శంకుస్థాపనలు చేసుకున్న అభివృద్ధి జరగలేదంటూ సోషల్ మీడియా వేదికగా నిస్సిగ్గుగా ప్రచారం చేయడం వారికే సాధ్యమవుతుందని ఎమ్మెల్యే విమర్శించారు. మిగులు బడ్జెట్ ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని వారికి అప్పజెప్తే 10 సంవత్సరాల కాలంలో అప్పుల తెలంగాణ చేసిన ఘనత బిఆర్ఎస్ నాయకులదని ఎమ్మెల్యే దుయ్యబట్టారు. కాంగ్రెస్ పార్టీలో ఎంతో సమన్వయం ఉంటుందని అలాంటి కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం గ్రామాల్లోని కార్యకర్తలు, నాయకులు సైనికుల్ల పని చేయాలని ఎమ్మెల్యే సూచించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులనే గెలిపించాలని వేరే వారికి అవకాశం ఇస్తే కాళ్లలో కట్టే పెట్టి అభివృద్ధికి ఆటంకాలుగా మారతారని ఎమ్మెల్యే తెలిపారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం కొత్త పాత బేధం లేకుండా ఎలాంటి బేశేజాలు లేకుండా ప్రతి ఒక్కరు పని చేద్దామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి, స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి, ఆదిత్య రెడ్డి, టీపీసీసీ పరిశీలకులు సంజీవ్ ముదిరాజ్, గౌరీ సతీష్, వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ గారు, పీసీసీ డెలిగేట్ శంకర్ ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్, వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ చందర్, ప్రభుత్ ప్లీడరు కిరణ్ కుమార్ వనపర్తి జిల్లా దిశా కమిటీ సభ్యులు ధనలక్ష్మి, శంకర్ నాయక్ మాజీ ఎంపీపీ కిచ్చారెడ్డి సింగిల్ విండో డైరెక్టర్ సాయి చరణ్ రెడ్డి వనపర్తి నియోజకవర్గం సమన్వయకర్త లక్కాకుల సతీష్ కాంగ్రెస్ పార్టీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, మండల అధ్యక్షులు, గ్రామ అధ్యక్షులు, మాజీ ఎంపీపీలు, మాజీ జెడ్పిటిసిలు, సింగిల్ అధ్యక్షులు , జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ సంఘాల అధ్యక్షులు, ఎన్ ఎస్ యు ఐ సంఘం నాయకులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్దలు కార్యకర్తలు నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# ఉప్పల్, తీగలగుట్టపల్లి రైల్వే బ్రిడ్జి నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయించండి..

**- కేంద్ర మంత్రి బండి సంజయ్ దృష్టికి తీసుకెళ్లిన వెలిచాల రాజేందర్ రావు**



కరీంనగర్ తెలంగాణ పత్రిక మే 22:గురువారం అమృత్ భారత్ స్టేషన్ పథకంలో భాగంగా 25.85 కోట్లతో పునరాభివృద్ధి చేసిన కరీంనగర్ రైల్వే స్టేషన్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు పాల్గొన్నారు. రైల్వే స్టేషన్ ను వర్చువల్ గా ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించారు. కరీంనగర్లో జరిగిన రైల్వేస్టేషన్ ప్రారంభ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా కేంద్ర హెూమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రైల్వే శాఖ ఉన్నతాధికారులు హాజరయ్యారు. వీరితోపాటు కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వెలిచాల రాజేందర్ రావు మీడియాతో మాట్లాడుతూ కరీంనగర్ నుంచి తిరుపతికి ప్రతిరోజు రైలు నడపాలని కోరుతూ మంత్రి పొన్నం ప్రభాకర్ కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ కి వినతి పత్రం అందజేశారని, ఈ విషయంలో కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ చొరవ తీసుకొని, ఈ అభ్యర్థనకు కార్యరూపం దాల్చేలా కృషి చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ కేంద్ర మంత్రి బండి సంజయ్ ని కోరారని తెలిపారు. జమ్మికుంట రైల్వే స్టేషన్ అభివృద్ధికి, ఉప్పల్ రైల్వే బ్రిడ్జి కంప్లీట్ అయ్యేలా, తీగలగుట్టపల్లి రైల్వే బ్రిడ్జి త్వరితగతిన పూర్తయ్యేలా ప్రత్యేక చొరవ తీసుకోవాలని కేంద్రమంత్రి బండి సంజయ్ ని రాజేందర్ రావు కోరారు. రైల్వే బ్రిడ్జిల నిర్మాణ పనులు ఆలస్యం కావడం వల్ల ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కేంద్ర మంత్రి దృష్టికి రాజేందర్ రావు తీసుకొచ్చారు. వీటిపై ప్రత్యేక దృష్టి సారించి బ్రిడ్జి నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తయ్యేలా చర్యలు తీసుకొని, ప్రజలు ప్రయాణికులు ఇబ్బందులు తీర్చాలని రాజేందర్ రావ్ కోరారు.

## అంకెలూ అబద్ధాలూ...

అబద్ధాలు మూడు రకాలంటారు పండితులు! ఒకటి అలవోకగా చెప్పేవి! రెండు ఆచి తూచి చెప్పేవి! మూడు అంకెలతో చెప్పేవి!ఇంగ్లీషులో "ఫ్యాక్ట్స్ అండ్ ఫిగర్స్" అంటారు గాని దీన్ని మనం వర్తమానానికి వర్తింపజేసి చెప్పాలంటే "అబద్ధాలు అంకెలు" అనాలి. "సత్యమేవ జయతే" అని సాక్షాత్తు జాతీయ చిహ్నం మీదనే రాసుకున్న దేశంలో పాపం అంకెలకు ఈ గతి పట్టింది. చాలా విచిత్రమైన విషయం ఏమంటే మన చట్టసభల్లో "అబద్ధం" అనడం దాదాపు నిషేధం. పొరపాటున ఏ సభ్యుడైనా అంటే అర్జెంటుగా సభాపతి దాన్ని "సత్య దూరం" అని సరిదిద్దుకోమంటారు. బహుశా భవిష్యత్ నాయకుల్ని, ప్రభుత్వాలను, చట్ట సభల్ని దృష్టిలో వుంచుకొనే కాబోలు నన్నయ శకుంతల చేత "నూరు కొడుకుల కన్నా ఒక సత్య వాక్యం గొప్పద"ని నిండు సభలో దుష్యంతుడికి సుద్దులు చెప్పిస్తాడు.ఇలా ఎంత చెప్పుకున్నా ఏం లాభం! ఆధునిక అబద్ధం మాత్రం అంకెల్ని ఆయుధాలుగా మార్చుకొని, సామాజిక మాధ్యమాల స్వారీ గుర్రాలెక్కి వీరవిహారం చేస్తూనే వుంది. పండితుల చేతిలో పడ్డ గణాంకాలు కోరిన రూపంలోకి మారి సత్యాలను సమాధి చేస్తూనే వున్నాయి.ఇదంతా ఒక ఎత్తు. ప్రభుత్వాలది ఒక ఎత్తు. అంకెల గారడీ కోసమే దాని యంత్రాంగమంతా అహోరాత్రాలు శ్రమిస్తూ వుంటుంది. ప్రజల్ని పిచ్చోళ్లను చేస్తూనే వుంటుంది. ప్రభుత్వాలు మారినప్పుడల్లా అవే గణాంకాలు రూపాంతరం చెందుతాయి. ఎదురు దాడికి శస్త్రాస్త్రాలుగా మారతాయి.సున్న, స్థాన విలువ లాంటి అసాధారణ గణితావిష్కరణలు చేసిన భారతదేశంలో ఆమాత్రం గణాంక మాయాజాల కళా వైదుష్యం వుండదా అని సరిపెట్టుకుంటే (గర్వపడితేనో!) అది వేరే సంగతి. దీనివల్ల సత్యం ఎంత సమాధి అవుతోందనుకుంటే మాత్రం గుండె గుభిల్లుమంటుంది.ఈ అబద్ధాలకు, అంకెలకు మన దేశంలో వున్న గాఢాతిగాఢ స్నేహబంధాన్ని ఇటీవల ఒక ఆంగ్ల దినపత్రిక కరోనా మరణాల లెక్కలతో మన కళ్ళ ముందుంచింది. దీని ప్రకారం గుజరాత్ ప్రభుత్వం 2021లో కేవలం 5812 కరోనా మరణాలు జరిగాయని పేర్కొంటే నిజంగా జరిగినవి దీనికి 44 రెట్లు ఎక్కువ! అంటే రెండు లక్షలు. ఇలా చూస్తే అభివృద్ధి సంగతి ఎలా ఉన్నా అబద్ధాల్లో మాత్రం గుజరాత్‌ను మించిన రాష్ట్రం దేశంలోనే లేదు.ఉత్తరప్రదేశ్ కేవలం 14,551 మరణాల్ని లెక్కల్లో చూపిస్తే నిజానికి దీనికి 19.5 రెట్ల మరణాలు జరిగాయి. అంటే 2.6 మరణాల్ని ఈ రాష్ట్రం మాయం చేసేసింది! మధ్యప్రదేశ్‌లో కూడా లెక్కల్లోకి వచ్చిన మరణాలకు వాస్తవ మరణాలకు తేడా దాదాపు 20 రెట్లు వుంది. ఇక తెలంగాణలో 18 రెట్లు%ౌ%బీహార్, ఆంధ్రప్రదేశ్, ఒరిస్సాల్లో ప్రకటించిన మరణాల కంటే 13 రెట్లు ఎక్కువ మరణాలు జరిగాయి. తమిళనాడు కూడా తక్కువేం తినలేదు. రెండు లక్షల మరణాలు తక్కువ చేసి చూపించింది. కేరళ, కర్ణాటకల్లో మాత్రం ఈ తప్పుడు లెక్కలు బాగా తక్కువగా ఉండడం విశేషం.అన్నీ కలిపి చూస్తే మన కేంద్ర ప్రభుత్వం 2021లో ప్రకటించిన కరోనా మరణాలు 3.30 లక్షలు. కానీ వాస్తవంగా జరిగినవి 21.5 లక్షలు. అంటే 6.5 రెట్లు ఎక్కువ !ఇంత నిగ్గు తేల్చడానికి ఆ ఆంగ్ల పత్రిక మొదట కరోనా పూర్వపు 2015-2019 కాలంలో జరిగిన మరణాల వివరాలు సేకరించింది. వీటి ఆధారంగా 2020, 2021 సంవత్సరాల్లో ఎన్ని సాధారణ మరణాలు జరిగే అవకాశం వుందో లెక్కించింది. రిజిస్టర్ జనరల్, జనాభా కమిషనర్ కార్యాలయాలు ఈ రెండు సంవత్సరాల్లో ప్రకటించిన మరణాలకు వీటికి మధ్య ఎంత తేడా వుందో లెక్క తీసి కరోనా మరణాల అసలు సంఖ్యను కూపీ లాగింది. ఇక దీనికి ఆయా ప్రభుత్వాలు ప్రకటించిన మరణాలకీ తేడా ఎంతో రాష్ట్రాల వారీ లెక్కగట్టి వాస్తవాలను బయటపెట్టింది. ఇప్పుడు ఊహించండి అంకెలు ఎంతెంత అబద్ధాలు చెప్పగలవో, ఇలాంటి అబద్ధాల్ని ప్రభుత్వాలే ఎలా వండి వారుస్తున్నాయో, "సత్యమేవ జయతే" నినాదం సత్యంగా మారాలంటే ఎంత కాలమూ, ఎంత శ్రమా, ఎంత నిష్ఠా అవసరం అవుతాయో!

## మాదకద్రవ్యాలు నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు

- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ
- మండల స్థాయిలో డ్రగ్స్ నియంత్రణ పై సమావేశాలు నిర్వహించాలి
- గ్రామాలలో గంజాయి పై సమాచారం అందితే వెంటనే పోలీసులకు తెలియజేయాలి
- డ్రగ్స్ నియంత్రణ పై జిల్లా స్థాయి నార్కో సమన్వయ సమావేశం నిర్వహించిన కలెక్టర్





సిరిసిల్ల, మే22,(తెలంగాణ పత్రిక)జిల్లాలో మాదకద్రవ్యాలు (డ్రగ్స్) నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం వారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా స్థాయి నార్కో సమన్వయ సమావేశాన్ని ఎస్పీ మహేష్ బి గీతే, ఇతర అధికారులతో కలిసి నిర్వహించారు. జిల్లాలో నమోదవుతున్న ఎన్.డి.పి.ఎస్ కేసులు, గంజాయి సాగు నివారణ చర్యలు, మాధక ద్రవ్యాల వాడకం నియంత్రణ చర్యలు, మాదక ద్రవ్యాల నివారణ కోసం శాఖల వారీగా చేపట్టాల్సిన కార్యక్రమాలు, డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే నష్టాల గురించి చేయాల్సిన విస్తృత ప్రచారం వంటి పలు అంశాలను సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ, పాఠశాలలో పరిసరాల్లో ఉన్న పాన్ షాప్ వంటి వాటి పై నిఘా పెట్టాలని అన్నారు. పాఠశాలలు మరియు కళాశాలలు పునఃప్రారంభం జరిగిన తర్వాత డ్రగ్స్ నియంత్రణ పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఎక్కడా కూడా ఓపెన్ డ్రింకింగ్ జరగకుండా చూడాలని అన్నారు. ప్రతి మండలంలో తహసిల్దార్, ఎంపిడిఓ, పోలీస్, మండల వ్యవసాయ అధికారి వైద్య అధికారులు పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించి డ్రగ్స్ నియంత్రణ చర్యలు తీసుకోవాలని అన్నారు.జిల్లాలో ఎక్కడైనా గంజాయి సాగు జరుగుతుందో పరిశీలించి దాని నివారణకు చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లాలో ఉన్న బార్, వైన్ షాప్ ప్రభుత్వ నిర్దేశిత సమయపాలన పాటించేలా చూడాలని అన్నారు. జిల్లాలో ఉన్న సినిమా థియేటర్ల పరిసరాలను రాత్రి సమయంలో ఆకస్మికంగా తనిఖీలు చేయాలని, జిల్లాలో ఉన్న రైస్ మిల్లులు, ఇట్టుక బట్టీల వద్ద అసిస్టెంట్ లేబర్ అధికారి ఆధ్వర్యంలో డ్రగ్స్ నియంత్రణ అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని వీటిలో డ్రగ్స్, గంజాయి వల్ల కలిగే నష్టాలు వివరించే వీడియోలను, పోస్టర్లను ప్రదర్శించాలని అన్నారు.డ్రగ్స్ పరీక్షల నిర్వహణకు అవసరమైన యూరిన్ కిట్లను పోలీసు, ఎక్సైస్ శాఖ అధికారుల వద్ద అవసరమైన మేర అందుబాటులో ఉంచాలని కలెక్టర్ వైద్యారోగశాఖ అధికారికి సూచించారు. కళాశాలలో సడన్ గా వింతగా ప్రవర్తించే విద్యార్థులను గుర్తించాలని, ఎవరైనా డ్రగ్స్ గంజాయి తీసుకుంటున్నట్లు తెలిస్తే వారికి అవసరమైన కౌన్సిలింగ్ అందజేయాలని అన్నారు. డ్రగ్స్ వల్ల కలిగే విపరీత పరిణామాల పై అవగాహన వివరిస్తూనే సమాంతరంగా వాటి నియంత్రణకు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని, మాదక ద్రవ్యాల రవాణా, సాగు, వినియోగం నివారణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని అన్నారు. గ్రామ స్థాయి నుంచి డ్రగ్స్, గంజాయి అలవాటు ఉన్నట్లు ఏదైనా అనుమానం కలిగితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు. ఈ సమావేశంలో కలెక్టరేట్ సెక్షన్ సూపర్డెంట్ ప్రవీణ్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అఫ్జలీ బేగం, అసిస్టెంట్ లేబర్ అధికారి నాజర్ అహ్మద్, డ్రగ్ ఇన్స్పెక్టర్ భవాని, వేములవాడ మున్సిపల్ కమిషనర్ అన్వేష్, ఫుడ్ సేఫ్టీ అధికారి అనూష, ఎక్సైజ్ విద్య శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రణాళికాబద్ధంగా ఆలయ విస్తరణ పనులు...

- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్
- శృంగేరి పీఠం అనుమతితో ఆలయ అభివృద్ధి పనులు
- 30 రోజులలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు ప్రారంభించాలి
- పేదల ఆత్మ గౌరవం పెంపొందించేలా సోంతింటి కల సాకారం
- వేములవాడ మున్సిపాలిటీ పరిధిలో రెండో విడత ఇందిరమ్మ ఇండ్ల మంజూరి ఉత్తర్వులు జిల్లా కలెక్టర్ తో కలిసి పంపిణీ చేసిన ప్రభుత్వ విప్







సిరిసిల్ల, మే 22,(తెలంగాణ పత్రిక)వేములవాడ రాజన్న ఆలయాన్ని ప్రణాళికా బద్దంగా విస్తరణ పనులు చేపడుతున్నామని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తెలిపారు.గురువారం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ వేములవాడ మున్సిపాలిటీ పరిధిలో రెండో విడత క్రింద 484 ఇందిరమ్మ ఇండ్ల మంజూరి ఉత్తర్వులు ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ తో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ, ఇండ్లు లేని నిరు పేదలకు మొదటి విడతలో ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తుందని అన్నారు. గతంలో అనేకసార్లు దరఖాస్తు చేసుకున్నప్పటికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల రాలేదని అన్నారు. రాబోయే 4 సంవత్సరాల పాటు ప్రతి సంవత్సరం అసెంబ్లీ నియోజకవర్గానికి 3,500 చోప్పున ఇందిరమ్మ ఇండ్ల ప్రభుత్వం మంజూరు చేస్తుందని అన్నారు.ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మనం ప్రాంతంలో వేయి కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు సీఎం చేతుల మీదుగా శంకుస్థాపన చేసుకున్నామని తెలిపారు. గతంలో పాలకులు వేములవాడ ఆలయానికి 100 కోట్లు విడుదల చేస్తామని మోసం చేశారని, నేడు ప్రజా ప్రభుత్వంలో వేములవాడ ఆలయ అభివృద్ధి చేస్తున్నామని అన్నారు.వర్షాకాలం ముగిసిన తర్వాత 3వ బ్రిడ్జి నిర్మాణం చేపట్టి పూర్తి చేస్తామని అన్నారు.గుడి చెరువు లో మురుగు నీరు కల్వకుండా 9 కోట్ల ఖర్చు చేసి నివారణ చర్యలు చేపట్టామని అన్నారు. మూల వాగు శుభ్రం చేస్తున్నామని అన్నారు. వేములవాడ ఆలయ విస్తరణకు పకడ్బందీగా చర్యలు చేపట్టామని, ఆలయం మూసివేస్తామని అపోహలు సృష్టిస్తున్నారని, భక్తులు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ప్రతి నిత్యం స్వామివారికి నిత్యకృత్యం కైకంకర్యాలు జరుగుతాయని అన్నారు.గత ప్రభుత్వం సృష్టించిన ఆర్థిక విధ్వంసాన్ని సరిచేస్తూ ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని, రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితి 10 లక్షలకు పెంపు, మహిళలకు ఆర్టిసి బస్సులో ఉచిత బస్సు ప్రయాణం , 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయల గ్యాస్ సిలిండర్ సరఫరా చేస్తున్నామని, రైతులకు 2 లక్షల వరకు పంట రుణ మాఫీ, సన్న వడ్లకు క్వింటాళ్ల 500 బోనస్, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రెసిడెన్షియల్ పాఠశాలలో 40% డైట్ చార్జీలు, 200 శాతం కాస్మోటిక్ చార్జీల పెంపు, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణం వంటి అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల చేపట్టామని అన్నారు.ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద లబ్ధిదారులకు 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందిస్తున్నామని అన్నారు. 400 నుండి 600 చదరపు అడుగుల లోపు ఏంటి నిర్మాణం జరిగితే 4 దశలో గ్రీన్ చానల్ ద్వారా 5 లక్షల సహాయం అందుతుందని అన్నారు. బేస్మెంట్ దశలో 1లక్ష రూపాయల, గోడల దశలో 1లక్ష వేలు, స్లాబ్ దశలో 2లక్షలు ఇంటి నిర్మాణం పూర్తయిన తర్వాత మరో లక్ష రూపాయలు ఆర్థిక సహాయం అందుతుందని అన్నారు.ఇంటి జాగా లేని నిరు పేదలకు కూడా రెండవ దశలో ఇండ్లు తప్పకుండా ఇస్తామని, ఎవరు ఆందోళన పడాల్సిన అవసరం లేదని అన్నారు. గతంలో పేదలకు అసైన్మెంట్ భూముల పంపిణీ చేసింది తమ హయంలో మాత్రమేనని, గత 10 సంవత్సరాల కాలంలో అసైన్మెంట్ కమిటీలు లేవని, నేడు మరోసారి భూ భారతి లో ఎమ్మెల్యేల ఆధ్వర్యంలో అసైన్మెంట్ కమిటీలు ఏర్పాటు చేసి నిరుపేదలకు ఇంటి స్థలాలు అందిస్తామని అన్నారు. రాజీవ్ యువ వికాసం క్రింద 4 వేల మంది యువతకు త్వరలో స్వయం ఉపాధి యూనిట్ల ఏర్పాటు సబ్సిడీ విడుదల చేస్తామని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పూర్తి స్థాయి సహకారం అందిస్తామని, ప్రభుత్వం తరపున ఉచితంగా ఇసుక సరఫరా చేస్తామని తెలిపారు.జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ,భూమి లేని నిరు పేదలకు అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పూర్తి చేసి అందించేందుకు స్థానిక ఎమ్మెల్యే తో కలిసి ప్రణాళికలు తయారు చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వం రాబోయే రోజుల్లో భూమి లేని నిరు పేదలకు ఇంటి పట్టాల పంపిణీ చర్యలు తీసుకుంటుందని అన్నారు.వేములవాడ పట్టణ పరిధిలో నేడు పంపిణీ చేసిన 484 ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులు ఇంటి నిర్మాణ పనులు 30 రోజుల లోగా ప్రారంభించాలని అన్నారు. ఇంటి నిర్మాణంలో పేదలకు పూర్తి సహకారం అందిస్తామని, పెట్టుబడి లేని పేదలకు లక్ష రూపాయలు స్వయం సహాయక మహిళా సంఘాల ద్వారా అందిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో పిడి హౌసింగ్ శంకర్, మున్సిపల్ కమిషనర్ అన్వేష్, మార్కెట్ కమిటీ చైర్మన్ రాజు వైస్ చైర్మన్ రాకేష్ సెస్ డైరెక్టర్ ఉమా ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పర్మిషన్ లేకుండా నడుస్తున్న కాకతీయ యుపిఎస్ఎస్ పాఠశాలను మూసివేయాలి


- విద్యార్థి సంఘ నాయకులు గట్టు సాయిరాం





హుజరాబాద్ మే 22 (తెలంగాణ పత్రిక)జమ్మికుంట పట్టణం లో కాకతీయ యుపిఎస్ఎస్ పాఠశాలకు పర్మిషన్ లేకుండా నడుస్తున్న కాకతీయ యూపీఎస్-ఎస్ పాఠశాలను వెంటనే మూసివేయాలని విద్యా సంఘ నాయకులు గట్టు సాయిరాం అన్నారు. ఈ సందర్భంగా సాయిరాం మాట్లాడుతూ ఇప్పటి వరకు స్పందించని విద్యాశాఖ అధికారులు ఇప్పటి వరకు ఆ యొక్క పాఠశాలకు కనీసం స్కూల్ బోర్డులు లేవు అంతే కాకుండా పాఠశాల తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ నియమ నిబంధనకు విరుధంగా ఉన్న కూడా ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం జమ్మికుంట ప్రజానీ కానికి వచ్చే చర్చనీయా అంశంగా మారింది అని అలాగే ఒక పాఠశాల పేరు పెట్టి దానిపైన మరో పాఠశాల నడిపించడం ఎలా సాధ్యమవుతుందో తెలియడం లేదు దీనికి సహకరిస్తున్నటువంటి డీఈఓ ని వెంటనే విధుల నుంచి తొలగించి ఆ యొక్క పాఠశాలను సీజ్ చేయాలని జిల్లా కలెక్టర్ డిమాండ్ చేస్తున్నాం అన్నారు. లేనియెడల పెద్ద ఎత్తున కలెక్టర్ కార్యాలయం ముందు ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు.

## రాజీవ్ యువ వికాసం పక్కాగా అమలు అవ్వాలి



వనపర్తి జిల్లా ప్రతినిధి మే 22 తెలంగాణ పత్రిక: వనపర్తి జిల్లా అధికారుల సమీక్ష సమావేశంలలో ఎమ్మెల్యే మేఘారెడ్డి. నిరుద్యోగ యువత యువకుల ఉపాధి అవకాశాల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాజీవ్ యువ వికాసం పథకాన్ని క్షేత్రస్థాయిలో పక్కాగా అమలయ్యేలా చూడాలని వనపర్తి శాసనసభ్యులు తూడిమేగా రెడ్డి అధికారులకు సూచించారు. గురువారం వనపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయన సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. యువ వికాసం కోసం దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరి దరఖాస్తులను పరిశీలించాలని. అర్హత గల ప్రతి ఒక్కరికి యువ వికాస పథకం లబ్ధి చేకూరేలా చర్యలు తీసుకోవాలని ఆయన వారికి సూచించారు. ప్రతి గ్రామం నుంచి వచ్చిన దరఖాస్తులను పరిశీలించాలన్నారు అందులో కేటగిరి వైజ్ గా విభజించి విచారిస్తే సులభంగా ఉంటుందని ఆయన అధికారులకు సూచించారు. నిరుద్యోగ యువతీ యువకులకు లబ్ధి చేకూర్చేందుకు ప్రభుత్వం 6600 కోట్ల రూపాయలను కేటాయించిందన్నారు. ఈ సమీక్ష సమావేశంలో స్థానిక సంస్థల కలెక్టర్ యాదయ్య, జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి అఫ్జలుద్దీన్, గిరిజన సంక్షేమ శాఖ అధికారి ఉమాదేవి, బీసీ కార్పొరేషన్ అధికారి పాండురంగ రావు, ఎస్సీ కార్పొరేషన్ సంక్షేమ శాఖ అధికారి మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

## కమ్యూనిస్టు ఉద్యమ చైతన్య పతాకం పర్సా

పర్సా సత్యనారాయణ భారత కమ్యూనిస్టు ఉద్యమంలో ప్రముఖ నాయకుడిగా ప్రసిద్ధిగాంచారు. ఆంధ్రప్రదేశ్‌లోని కమ్యూనిస్టు ఉద్యమానికి చిరస్మరణీయంగా నిలిచిపోయిన నాయకుల్లో ఆయన ఒకరు. శ్రమజీవుల హక్కుల కోసం, సామాజిక సమానత్వం కోసం%ౌ%దుర్మార్గపు పాలకులకు వ్యతిరేకంగా జీవితమంతా పోరాడారు. వెంకట సుబ్బమ్మ, వెంకమరాజు దంపతులకు గుంటూరు జిల్లా, కంభంపాడులో 1924 జూన్ 2న జన్మించారు. పదో ఏడు వచ్చే వరకు సొంత ఊర్లోనే ఉన్నారు. తర్వాత తెనాలి ప్రాంతంలోని నందివెలుగులో ఉన్న తన మేనమామ ఇంటికి వెళ్లారు. 1943లో ఖమ్మం జిల్లా కొత్తగూడెంలో స్థిరపడ్డారు. 19 సంవత్సరాల వయస్సులోనే కమ్యూనిస్టు ఉద్యమంలో చేరారు.

## అగ్నికీలలు మింగేస్తున్నా పాఠాలు నేర్వమా!

హైదరాబాద్‌లో ఇటీవల సంభవించిన ఘోర అగ్ని ప్రమాదం, ఎనిమిది మంది చిన్నారులతో సహా పదిహేడు నిండు ప్రాణాలను బలిగొంది. వేగంగా విస్తరిస్తున్న పట్టణ ప్రాంతాలు అగ్ని ప్రమాదాలకు కేంద్రాలుగా ఎలా మారుతున్నాయో ఈ దుర్ఘటన మరోసారి స్పష్టం చేసింది. వ్యవస్థాపక లోపాలు, మౌలిక సదుపాయాల కొరత, సమిష్టి బాధ్యతలో ఉన్న వైఫల్యాల కారణంగా పదే పదే సంభవిస్తున్న దుస్థితికి ఇది నిదర్శనం. ఇలాంటి ప్రమాదాలు యాదృచ్ఛికంగా జరుగుతాయనుకుంటే పొరపాటే. తరచుగా ఇవి నిబంధనల ఉల్లంఘనలు, మౌలిక లోపాలు,భద్రత పట్ల నిర్లక్ష్యం వంటి పలు అంశాల పర్యవసానమే.